

The Andhra Legislative Assembly

DEBATES

OFFICIAL REPORT

TUESDAY, 20th MARCH, 1956.

VOLUME V — No. 2.

CONTENTS

PRINTED BY DALTON & COMPANY, KURNOOL
FOR THE SUPERINTENDENT, GOVERNMENT PRESS,
ANDHRA STATE, KURNOOL.

1956

Price 6 annas.

ANDHRA LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 20th March, 1956.

The House met in the Assembly Hall, Kurnool, at half past eight of the clock, Mr. Speaker (Hon. Sri R. Lakshminarasimham Dora) in the Chair.

I. QUESTIONS AND ANSWERS.

Short notice Starred Questions

Repairs to Marutla tank of Anantapur Taluk,

578—

S.N. Q. No. 1224-A. Q.—SRI P. ANTHONY REDDI: Will the Hon. the Deputy Chief Minister be pleased to state:

(a) whether estimate for the repairs of Marutla tank of Anantapur Taluk is prepared;

(b) if so, the estimated amount', and

(c) when will the Government commence the work?

THE HON SRI N. SANJEEVA REDDI :—

(a) Yes.

(b) Rs. 74,000 for works or Rs. 84,000 including direct and indirect charges.

(c) The Government are examining the feasibility of taking up the scheme in the first year programme of Minor Irrigation Schemes for the Second Plan period under the Agricultural Sector.

Strike notice given by the Employees' Union of King George Hospital, Visakhapatnam.

578—B

S.N. Q. No. 1203-D. Q.—SRI M. NAGI REDDI: Will the Hon. the Minister for Local Administration and Prohibition be pleased to state:

(a) whether the Government have received any information about the strike notice given by the Employees' Union of King George Hospital, Visakhapatnam; and

(b) if so, the action taken thereon?

[20th March 1956

The Hon. SRI A. B. NAGESWARA RAO:—

(a) Yes, Sir.

(b) The report of the conciliation officer is awaited.

SRI M. NAGI REDDI :—ఈనోటీసు యివ్వడానికి కారణాలు ఏమిటో మంత్రిగారు శెలవిస్తారా ?

THE Hon. SRI A. B. NAGESWARA RAO :—కారణాలు 18 ఉన్నాయి. అవన్నీ చదువడానికి అధ్యక్షులవారు ఆమోదిస్తే తప్పకుండా చదువుతాను.

SRI M. NAGI REDDI :—అధ్యక్షా, ఈ Hospital లోని Nurses గర్భిణీశెలవు అడిగితే "నీవు చట్టబద్ధమయిన భర్తను కల్గిఉన్నావోలేదో ఒక certificate తీసుకురమ్మ"ని ఆ Hospital Superintendent గారు అడుగుతున్నారట. అది నిజమేనా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO:—అదికూడా వారి కోర్కెలలోవుంది. Labour officer గారు, D. M. S. గారు సమ్మతించారు. ప్రభుత్వానికి ఒక Report పంపించారు. ఆ విషయమై ఇప్పుడు ప్రభుత్వం పరీక్షిస్తోంది. రిపోర్టువచ్చినతరువాత వీలయినంత తొందరలో చర్యతీసికొనబడుతుంది.

SRI G. YELLAMANDA REDDI :—ఈ Superintendent గారు Union కార్యదర్శిగారిని explanation అడిగినమాట వాస్తవమేనా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—అధ్యక్షులవారు Permission యిస్తే తప్పకుండా ఆ 18 కారణాలు చదువుతాను.

Mr. SPEAKER :—చదవనక్కరలేదండి.

THE HON. SRI A. B, NAGESWARA RAO :—మొన్న ఫిబ్రవరి నెలలో వారు మళ్ళీ నోటీసుయిచ్చినారు. ఈ 11 Demands ఇదివరకు ఇచ్చిన 18 లో కూడ 6 ఉన్నాయి. వీటినన్నింటిని Labour Officer గారు examine చేస్తున్నారు.

SRI M. NAGI REDDI :—Union members చాలామంది మంత్రిగారి దగ్గరకు రాయబారానికి వెడుతూ ఊరేగింపులో పాల్గొన్నవారి అందరికి నోటీసులు ఇవ్వడం, Members అందరికి నోటీసులు ఇవ్వడం ఇటువంటివన్నీ జరిగాయి. కాబట్టి ఇకముందైనా ఇటువంటివి జరగకుండా ఉండుటకుగాను ప్రభుత్వం చర్యతీసుకుంటుందా ?

20th March 1956]

THE HON. SRI A. B. NAGESWARA RAO :—దీనిని గురించి తప్పకుండా చర్యతీసుకుంటుందా ? లేదా ? అనేది Conciliation Officer గారి దగ్గరనుంచి Report వచ్చినతరువాత ఏ సంగతి గౌరవనీయ సభ్యులకు సమాధానం చెప్పడానికి అవకాశం ఉంటుంది.

SRI S. VEMAYYA :—ప్రభుత్వానికి ఈ నివేదన ఎప్పుడు అందింది ? Conciliation Officer గారి Report ఎప్పుడు అందచేయాలని మంత్రిగారు ఆదేశించారు ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—25-8-55 తేదీన 14 రోజుల వ్యవధియిచ్చి ఒకనోటీసు ఇచ్చినారు Conciliation Officer గారు, D. S. M. గారు కలిసి 2-12-55 తేదీని చర్చించారు. తిరిగి 16-2-56 తేదీన 2 వ నోటీసు ఇచ్చినారు. Conciliation Officer గారి Report ఎప్పుడు వస్తుందో తెలియదు.

SRI G. YELLAMANDA REDDI :—కార్మికుల కోర్కెల విషయంలో ఈ Superintendent ను గురించి ప్రభుత్వంవారు ఏమైనా తెలుసుకున్నారా ? అలాంటప్పుడు Strike notice ఇవ్వకుండా ముందుగానే ఈ సమస్యను పరిష్కారం చేయడానికి ప్రభుత్వం ఎందుకు పూనుకోలేదు ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—ప్రభుత్వానికి Strike notice వచ్చిన తరువాతనే ఇది వచ్చినది. ఇది Essential service కాబట్టి strike జరుగకుండానే immediate గా Labour Officer గారు జోక్యం కలిగించుకొని దానిమీద action తీసుకుంటున్నారు. కాని మొదటిలో ప్రభుత్వం దాకా నోటీసు రావలసిన అవసరం లేకపోయింది.

SRI P. SUNDARAYYA :—సమ్మె నోటీసు యివ్వనిదే Conciliation Officer గారిని నియమించడానికి ప్రభుత్వానికి అధికారంలేదని, అందుచేత గత జూలైలో సమ్మె నోటీసు ఇచ్చినతరువాత Conciliation Officer వెళ్లి చూడమన్నారని చెపుతున్నారు. ఆ Officer నియమించిన తరువాతకూడ 5 నెలలుగా ఎందుకు ఆలస్యం జరుగుతున్నదో మంత్రిగారు వివరిస్తారా?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—వారు అడిగిన వివరాలన్నీ ఇప్పుడు నా దగ్గరలేవు. వేరే ప్రశ్నవేస్తే తప్పకుండా చెపుతాను. నా దగ్గర ఉన్న information ప్రకారంగా 25-7-'55 న వారు ఇచ్చినట్టువంటి 14 రోజులవద్ద నోటీసు అందినది. అది Public Maternity Service కనుక

Labour Officer గారు interfere అయ్యి strike జరుగకుండా చేశారు. ఇప్పుడు D.M.S. గారు, వారి కోర్కెలను నెరవేర్చడానికి ప్రయత్నం చెస్తున్నారు. వారిని తొందరపడవద్దని సలహా యిచ్చినారని నాదగ్గర ఉన్న information ను బట్టి తెలుస్తున్నది.

SRI P. SUNDARAYYA :—1955 జూలై నెలలో సమ్మె నోటీసు ఇచ్చిన తరువాత Conciliation Officer వెళ్లి జోక్యం కల్గించుకొనిన తరువాత మళ్ళీ డిశంబరు ఆఖరువరకూ చర్యతీసుకోకపోవడం, మళ్లా వాళ్లు 8 నెలలో, 10 నెలలో ఆగి అప్పటికికూడా వారి కష్టాలు ఈడేరక, మళ్లా ఫిబ్రవరి నెలలో సమ్మె నోటీసు ఇవ్వవలసివచ్చిందంటే ఈ Conciliation Officers ఏమి చేస్తున్నారో ప్రభుత్వం పరిశీలిస్తుందా?

The Hon Sri A. B. NAGESWARA RAO :—ప్రభుత్వం శ్రద్ధ వహించి తప్పకుండా పరిశీలిస్తుంది. వా రడిగిన వివరాలన్నీ కావాలంటే వేరే ప్రశ్నవేస్తే తప్పకుండా చెబుతాను.

Starred Questions.

Adjustment of the excess collections in various Zamindaries

579—

*734 Q.—SRI K. SITARAMASWAMY: Will the Hon. the Minister for Revenue be pleased to state:

(a) whether the Government have issued any order for the adjustment of the excess collections in various Zamindaries from fasli 1357 to 1359 as per Rent Reduction Act after the abolition of the Zamindaries;

(b) if so, whether the orders were put into effect by the concerned officers; and

(c) if orders were not put into effect in any of the villages and especially in the villages of Panchadi, etc., (Salur Taluk in Srikakulam district) what action the Government propose to take?

THE HON. SRI K. CHANDRAMOULI :—

(a) The answer is in the affirmative.

(b) The orders are being implemented by all the subordinate Officers while making land revenue collections from the ryots.

20th March 1956]

(c) In respect of the villages is question action is being taken to adjust the excess collection made from the ryots by the previous administration towards the Land Revenue due from them for Fasli 1365 (Current fasli). No further action by the Government is therefore called for in the matter.

SRI G. YELLAMANDA REDDI :—అధ్యక్షా, estates లో excess collection గురించి సుమారు 4 సంవత్సరములనుంచి ప్రభుత్వంవారి దృష్టికి తీసుకొనిరాబడుతున్నది. కాని ఇంతవరకు సక్రమమయిన పద్ధతిలో advertisements జరుగలేదు. 1947 సంవత్సరము ప్రాంతంలో వెంకటగిరి estate లో కొన్ని లక్షలవరకు excess పన్ను వసూలు చేసినారు. ఆ రైతులకు ఇప్పుడైనా ఆసొమ్ము ముదరాయిచ్చేటట్లుగా ప్రభుత్వం చర్య తీసుకుంటుందా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—ఈ ప్రశ్నకు ఇదివరకే సమాధానం చెప్పిఉన్నాము.

SRI G. YELLAMANDA REDDI :—ఈ విషయమున అసెంబ్లీలో దాదాపు 2 సంవత్సరములనుంచి చెప్పబడుతోంది. కాని ఇంతవరకు adjustments ఏమీ జరగలేదు. ఇప్పటికయినా ప్రభుత్వం స్పష్టమైన orders పంపిస్తుంది అని అడుగుతున్నాను.

THE HON. SRI K. CHANDRAMOULI :—స్పష్టమైన orders ఇదివరకే ఉన్నాయి. వీటిని ఫసలీల adjust చేస్తున్నామని మనవిచేసినాను.

SRI P. GUNNAYYA :—అధ్యక్షా! ఈ ప్రశ్న మా జిల్లాకు సంబంధించినట్లుగా ఉన్నది బొబ్బిలి, ఇంకా మరికొన్ని Estates లోని రైతులదగ్గర నుంచి ఈ Estates abolish అవ్వకముందు చాలా ఎక్కువశిస్తు వసూలుచేశారని రైతులు బాధపడుతున్నారు. జమీందారులకు నోటీసుఇచ్చి రైతులకు ఇవ్వవలసిన డబ్బు వెంటనే ఇప్పించటానికి మంత్రిగారు ప్రయత్నంచేస్తారా ?

MR. SPEAKER :—Orders ఇచ్చామని చెప్పినారండీ.

SRI P. SATYANARAYANA :—జమీందారీ ప్రాంతాలలో ఈ Rent Reduction Act వచ్చిన తరువాతకూడా రైత్వారీ శిస్తులకంటె ఎక్కువ వసూలు చేయకుండా ఈసర్ఛార్జి విషయంలో వారికి consideration చూపిస్తారా?

THE HON. SRI K. CHANDRAMOULI :—ఇదివరకు కొన్నిచోట్ల నుంచి ఈ ప్రశ్నవచ్చినది. కొన్నిచోట్ల Rent Reduction Act వచ్చినప్పటికీ

కూడా రైత్వారీ ప్రాంతాలలో ఉండేపనికన్నా ఎక్కువ పనులున్నాయి. ఆ విషయమై ఆ చట్టాన్ని Amend చేయాలో, ఏమిటో ప్రభుత్వం ఆలోచిస్తున్నది. త్వరగా నిర్ణయం చేస్తాము.

SRI S. VEMAYYA :—రైతులవద్ద ప్రభుత్వము వసూలుచేసిన Excess collection లో ఎంత మొత్తాన్ని నమోదుచేస్తున్నరో సెలవిస్తారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—వేరే ప్రశ్న వేయండి.

Recommendations made by the Andhra State Handloom Committee.

580—

*810 Q.—SRI PRAGADA KOTAIAH : Will the Hon. the Minister for Planning and Industries be pleased to state the action taken on the following recommendations ~~made by~~ the Andhra State Handloom Committee at its third meeting held at Madras on 30th December, 1955 : (a) Levy of yarn cess on yarn used for weaving of cloth by both composite and weaving mills and powerlooms ; and (b) formation of a separate financing institution for the Handloom Industry to finance the Co-operative Handloom sector ?

THE HON. SRI D. SANJIVAYYA :—

The suggestions made at the 3rd meeting of the State Handloom committee held on 30—12—1955 are under consideration.

SRI S. VEMAYYA :—Consideration లో ఉన్నదని అన్నారు. ఎంత కాలంలో ప్రభుత్వం దానిని పరిష్కరించడానికి పూనుకుంటుందో సెలవిస్తారా ?

THE HON. SRI D. SANJIVAYYA :—ఈ రెండింటిమీదకూడా Suggestions ఉన్నాయి. అభిప్రాయంకోరకు Director of Control Commodities ను అడిగినాము. ఆయనదగ్గరనుంచి ఇంకా Report రాలేదు రాగానే నిర్ణయించుకొంటాము.

20th March 1956]

Utilisation of the Handloom Cess Fund for the year 1956-57.

581—

* 846-D Q.—SRI PRAGADA KOTAIAH: Will the Hon. the Minister for Planning and Industries be pleased to state:

(a) whether the proposals for the utilisation of the handloom cess fund for the year 1956-57 have been forwarded to the Government of India; and

(b) if so, whether these proposals will please be placed on the Table of this House?

THE HON. SRI D. SANJIVAYYA :—

(a) No, Sir. The All India Handloom Board has allotted a sum of Rs. 71,56,077 as the ceiling share of this State from the cess fund for the year 1956-57 for the development of handloom industry. The Registrar of Co-operative Societies has been asked to prepare and submit schemes for the year 1956-57 and his report is awaited.

(b) Does not arise.

Quantity of power purchased from the Mysore Government.

582—

*473 Q.—SRI N. C. SESHADRI: Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state :—

(a) the quantity of power purchased by this Government from the Mysore Government for use in our State for the years 1954-55 and upto now;

(b) whether all this Electric Power was supplied to us as per the agreement between the two States; and

(c) the areas to which the above power is supplied?

THE HON. SRI G. LATCHANNA :—

(a) *Year*		*Units in millions.*
1954-55	...	12·482
For the period from 1—4—1955 to 30—11—1955.		9.922

This consists of Jog Power mostly and a little power from Sivasamudram.

(b) Jog Power is being supplied under the agreement entered into by the Composite Madras State with Mysore. As regards Sivasamudram power no agreement has yet been executed.

(c) Kurnool and Anantapur Districts.

(a) 1954-55 సంవత్సరములో 12-482 మిలియన్ యూనిట్ల Power 1-4-55 నుండి 30-11-55 వరకు 9.922 మిలియన్ల యూనిట్ల Power తీసుకోవడమైనది. ఇందులో చాలభాగం 300 Power station నుండి, తక్కువభాగం Sivasamudram power station నుండి తీసుకోవడమైనది.

(b) ఉమ్మడి మద్రాసు రాష్ట్రంతో మైసూరు ప్రభుత్వం చేసుకున్న ఒడంబడిక ప్రకారం Jog విద్యుచ్ఛక్తి Supply అవుతున్నది. Sivasamudram విద్యుచ్ఛక్తి విషయంలో ఒడంబడికేది ఇంకా ఏర్పాటుకాలేదు.

(c) కర్నూలు అనంతపురం జిల్లాలలో ఈ సరఫరా జరుగుతున్నది.

SRI N. C. SESHADRI :—అధ్యక్షా, ఉమ్మడి మద్రాసురాష్ట్రంలో ఉన్నప్పుడు, మైసూరు రాష్ట్రంతో ఒక Agreement చేసుకొన్నారు. కాని ఇటీవల బళ్లారితాలూకాతోపాటు ఏడు తాలూకాలను మైసూరు రాష్ట్రంలో చేర్చడంవల్ల వాటికి ఉపయోగిస్తున్నా విద్యుచ్ఛక్తినికూడా మద్రాసు రాష్ట్రంలో చేసుకొన్న Agreement లో చేర్చిన విషయం ఈ ప్రభుత్వానికి తెలుసునా ? Agreement ప్రకారం ఆ Power నుకూడా ఇతర స్థలాలకు తీసుకుపోవడానికి గాను మైసూరు ప్రభుత్వంతో ఏమైన చర్చలు మన ప్రభుత్వం జరిపిందా? లేకపోతే ఎందుకు జరపలేదు ?

THE HON. SRI G. LATCHANNA :—1-10-53 న మొట్టమొదట ఉమ్మడి మద్రాసు 'రాష్ట్రానికి మైసూరు ప్రభుత్వానికి Agreement జరిగింది. ఆ Agreement వల్ల 4 వేలకిలోవాట్ల Power బళ్లారి, అనంతపురం, కర్నూలు జిల్లాలకు సరఫరా చేస్తున్నది. ఆంధ్రరాష్ట్రం ఏర్పడినతరువాత బళ్ళారితోపాటు 7 తాలూకాలు మైసూరు రాష్ట్రంతోచేరిన పిమ్మట 1954 జూలై నెలలో Andhra Government అధికారులు, Mysore government అధికారులు ఒకసమావేశంజరిపి బళ్ళారితోపాటు ఏడు తాలూకాలో చేరినందువల్ల 2 వేలకిలో వాట్లు మాత్రమే ఆంధ్రకు సరఫరా చేయవలసిఉంటుందనే నిర్ణయానికి రావడం దానిని ఉభయ (ఆంధ్ర, మైసూరు) ప్రభుత్వాలు Ratify చేయడం జరిగింది. దాని ప్రకారం 2 వేలకిలోవాట్ల విద్యుచ్ఛక్తి Supply మనకు జరుగుతున్నది. ఇంతే

గాక అదనంగా 700 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి Sivasamudram project నుంచి 1956 జూన్ 30వ తేదీనుండి ఉమ్మడి మద్రాసు ప్రభుత్వమే కొంటున్నారు. దీనికి ఎటువంటి Agreement లేదు. దానిని గురించి ఇప్పుడు ఉత్తరప్రత్యుత్తరాలు జరుగుతున్నాయి. అదనమైన సరఫరానుకూడా మైసూరు ప్రభుత్వంనుంచే తీసుకుందామనే ప్రయత్నం మన ప్రభుత్వం చేసినది. కాని పరిస్థితులనుబట్టి ఇవ్వలేమని మైసూరు ప్రభుత్వం సమాధానం ఇచ్చినది.

SRI M. SATYANARAYANA RAJU .—ఈ విద్యుచ్ఛక్తిని unit ఒక్కొక్కటి ఏ రేటున కొంటున్నారు. అక్కడి ప్రజలకు ఏ రేటున supply చేస్తున్నారు ?

THE HON. SRI G. LATCHANNA .—ఇది rates కు సంబంధించినది కాబట్టి వేరే ప్రశ్నవేస్తే సమాధానం చెప్తాను.

SRI E. AYYAPPU REDDI :–Agreement ఎంత కాలము అమలులో ఉండగలదు? తుంగభద్ర ప్రాజెక్టులయొక్క power అమలులోకి వచ్చిన తరువాత కూడా ఈ agreement ను ప్రభుత్వము అమలుపరచదలచుకొన్నదా?

THE HON. SRI G. LATCHANNA :–ఇంతకాలమని agreementకు limit లేదు. మనకు కావలసిన విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అయినప్పుడు agreementను అమలులో ఉంచవలసిన అవసరం ఉండదు.

SRI K. SUBBA RAO :—మైసూరు రాష్ట్రంలోను Sivasamudram నుండి హిందూపురం ప్రాంతానికి, Electric Power Supply చేయడానికి గాను ఎన్ని కిలోవాట్లని agreement కా వున్నది. ఎంత సప్లయి చేస్తున్నారు, అసలు ప్రభుత్వం ఎంత తీసుకొంటున్నది?

THE HON. SRI G. LATCHANNA :—శివసముద్రమునుండి విద్యుచ్ఛక్తి తీసుకోవడంలో ఎటువంటి agreement లేదని మనవిచేశాను. 1700 కిలోవాట్లు శివసముద్రమునుండి తీసుకొంటున్నారు. అది హిందూపురం ప్రాంతానికికూడా సరఫరా అవుతోంది.

Diesel generating stations in the State.

583—

* 1044 Q.—SRI P. GOPALAKRISHNA REDDI : Will the Hon the Minister for Electricity and Social Welfare be pleased to state :

(a) whether the Government propose to install diesel generating stations in the State ;

(b) if so, where they will be installed ; and

(c) the estimated cost of each station?

THE HON. SRI G. LATCHANNA :—

(a) The answer is in the affirmative.

(b) Patapatnam, Narsipatnam, Kanigiri, Cumbum and Markapur.

(c) Rs. 1,07,500, 1,68,600, 1,98,100, 1,51,400 and 1,77,200 respectively.

(a) ఉన్నది.

(b) పాత పట్టణం, నర్సీపట్టణము, కనిగిరి, కంభం మార్కాపురంలో.

(c) 1,07,500
1,68,600
1,98,100
1,51,400
1,77,200

SRI M. NAGI REDDI :—పోయిన సంవత్సరము శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులకు యిచ్చిన list లో రెండు చింతలలో ఒక diesel power station కడతామని ఉన్నది. అది కట్టలేదు. ఈ సంవత్సరము ఇచ్చిన list లో దాని పేరుకూడా లేదు. కాబట్టి దానిని కట్టడానికిగాను ప్రభుత్వం ఏమైన పునరాలోచిస్తుందా?

THE HON. SRI G. LATCHANNA :—మొట్టమొదట రెంటచింతల లోనే diesel station కట్టాలనే proposal ఉన్నది. కాని దానికి ఇటీవల regular line తీసుకురావడానికి estimates తయారౌతున్నవి. అందుచేత మామూలుగా Hydro Power మాత్రమే రెంటచింతలకు సరఫరా చేయబడుతోంది.

SRI D. KONDAIAH CHOWDARY :—కనిగిరిలో మీరు పెట్టబోయే diesel station కనిగిరి town కు మాత్రమే supply చేస్తున్నదా? లేక చుట్టుప్రక్కల గ్రామాలలోకూడా విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి ఉపయోగపడుతుందా?

THE HON. SRI G. LATCHANNA :—ఇది వివరాలకు సంబంధించిన ప్రశ్న. వేరే ప్రశ్న వేయండి.

20th March 1956]

SRI P. GUNNAYYA —అధ్యక్షా, పాతపట్టణంలో పెట్టబోయేటటువంటి Electric Engine ద్వారా తాలూకా అంతా supply చేస్తారా? లేక ఒక్క పాతపట్టణానికి మాత్రమే supply చేయడానికి Government పూనుకొంటుందా ?

THE HON. SRI G. LATCHANNA .—ఇది వివరాలను సంబంధించిన ప్రశ్న. వేరే ప్రశ్న వేయండి.

SRI M. NAGI REDDI .—రెంటచింతలను Hydro electricity వస్తుంది అన్నారు. దానిని ఎక్కడనుంచి తీసుకొనివస్తారు ? మధ్యలో ఉన్నటువంటి పల్నాడు తాలూకాలోని అన్ని గ్రామాలకు ఇవ్వడానికికూడా ప్రభుత్వము ఆలోచిస్తున్నదా ?

THE HON. SRI G. LATCHANNA .—రెంటచింతలలో ఒక స్కీమును investigate చేస్తున్నారు. Estimates తయారౌతున్నాయి. అవి final stage వస్తేనేగాని వివరాలు చెప్పడం కష్టం.

SRI G. YELLAMANDA REDDI :—ఈ stations కట్టడం ఎప్పటినుంచి ప్రారంభిస్తారు ?

THE HON. SRI G. LATCHANNA .—April 1 వ తేదీ తరువాత rural electrification డబ్బుతో ఒక్కొక్కటి ప్రారంభం అవుతుంది.

Urban and Rural Housing Societies in the State.

534—

* 798 Q.—SRI P. VENKATASUBBAYYA : Will the Hon. the Minister for Co-operation and Commercial Taxes be pleased to state :

(a) the number of Urban Housing Societies and the Rural Housing Societies in the State ; and

(b) whether a new scheme has been sanctioned to enable Low Income Groups to construct Houses on the Co-operative basis and if so, the details of the scheme ?

THE HON. SRI D SANJIVAYYA :—

(a) As on 31—12—1955 there were 112 Co operative Urban Housing Societies and 30 Co-operative Rural Housing Societies in this State.

(b) In addition to the schemes financed by the State Government on their own account, they have taken up the working of a scheme sanctioned by the Government of India to enable applicants from 'Low Income Groups' to construct houses. This scheme also is worked through Co-operative Societies. A note* giving details of this scheme is placed on the table of the House

SRI B. RAMA REDDI:—అధ్యక్షా, House Building Societyలో ఇండ్లు కట్టడం contractors ద్వారా చెయించడంవల్ల కొన్ని లోపాలు ఉంది. అప్పు తీసుకొనే వారి అభిరుచులకు అనుగుణంగా కట్టడం లేదని complaints ఉన్నాయి. అప్పును నేరుగా ఇండ్లు కట్టించుకొనేవారికి ఇచ్చి ఇండ్లు కట్టించుకొనేందుకు సదుపాయంచేస్తే బాగుంటుందని చాలమంది అంటున్నారు. అటువంటి ప్రయత్నం ఏమైనా ప్రభుత్వంవారు చేస్తారా?

THE HON. SRI D. SANJIVAYYA:—చాలా సొసైటీలనుంచి అటువంటి complaints మా దృష్టికికూడా వచ్చాయి. Bye-laws ను amend చేసి ఎవరైతే ఇండ్లు కట్టించుకొంటున్నవారికే కట్టుకొనే అధికారము, అప్పు ఇస్తున్నారు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—సత్తెనపల్లిలో కూడా extend చేయడానికి అవకాశం ఉన్నదా? Society వారు కట్టడానికి వీలులేకపోతే houses కట్టుకోవడానికి అవకాశం ఇస్తారా?

THE HON. SRI D. SANJIVAYYA:—Low income housing scheme కు individual loans ఇవ్వడానికి అవకాశంలేదు. Societies ద్వారానే ఇస్తున్నామని నేను జవాబులో చదివాను.

SRI P. VENKATASWAMI REDDI:—Rural housing societies విషయంలో within the radius of three miles కంటె ఎక్కువ extend చేయడానికి వీలులేదని rule లో ఉన్నది. దీనిని 10 మైళ్లవరకు extend చేస్తే తప్ప, 3 మైళ్లలోపల గ్రామాలలో ఎక్కువగా ఉండటానికిగాని, ఇండ్లు కట్టుకోవడానికిగాని సదుపాయంఉండదు. కాబట్టి దీని విషయమై ప్రభుత్వంవారు ఏమైన ఆలోచిస్తారా?

THE HON. SRI D. SANJIVAYYA:—ఇంకా ఎక్కువ societyలను ఏర్పాటు చేస్తారు. 10 మైళ్ళ లోపల ఉండేటటువంటి గ్రామాలకు వర్తింప చేసే దానికంటె క్రొత్త సొసైటీలనే ఏర్పాటు చేయవచ్చు.

---

* Vide appendix at pages 250-251 infra.

SRI N. VENKATARAMAIAH :—Low Income Societies క్రింద Local Board Staff కు ఇచ్చినటువంటి facilities Co-operative Banks వారికికూడ ఇస్తారా?

THE HON. SRI D. SANJIVAYYA :—లేదండీ.

SRI N. C. SESHADRI :—"The scheme is at present confined to six major Panchayats" అన్నారు. ఇతర Major Panchayats కు ఎందుకు దీని benefits ఇవ్వకూడదు? ఏమైనా ఆక్షేపణలు ఉన్నాయా?

THE HON. SRI D. SANJIVAYYA :—మొట్టమొదట ఈ scheme అయిదు మునిసిపల్ పట్టణాలకు అనగా, కర్నూలు, తిరుపతి, గుంటూరు, విజయవాడ, విశాఖపట్టణము, వీటికి వర్తింపచేశాము. తరువాత మిగతా మునిసిపల్ పట్టణాలకు చేయమంటె అన్ని municipal towns కు extend చేశాము. ఆ తరువాత 31-3-1956 తేదీలోగా 50.25 లక్షలు ఖర్చుపెట్టవలసివచ్చింది. ఆ కారణంచేత కొన్ని Major Panchayats కు కూడ ఇస్తే బాగుంటుందని చెప్పి ఈ ఆరు పంచాయితీలకు ఇచ్చాము. వచ్చే సంవత్సరం, అంటె 1st April నుంచి ఇతర పంచాయితీల విషయంకూడా ఆలోచిస్తాము.

SRI P. SREERAMULU :—Rural Housing Schemes ఎక్కడైతే ఉన్నాయో దానికి మూడు మైళ్ళ లోపల ఉన్నటువంటి గ్రామాలకు వర్తిస్తుందని చెప్పారు. మూడు మైళ్ళలోపల ఉన్న గ్రామాలకు automatic గా వర్తిస్తుందా? లేకపోతే specific గా మరల ఈ గ్రామాలను అందులో చేర్చడానికి ఉత్తరువులు పొందవలెనా?

THE HON. SRI D. SANJIVAYYA :—మామూలుగా automatic గానే చేరతాయండి.

SRI P. GUNNAYYA :—ప్రభుత్వమువారు ఏపద్ధతులపైన ఈ ఇళ్లు కట్టడానికి ఏర్పాటు చేస్తున్నారో, ఆ పద్ధతులలోనే శ్రీకాకుళంజిల్లాలోకూడ ఏమైనా ఇళ్లు కట్టించడానికి ఏర్పాటుచేస్తారా ?

THE HON. SRI D. SANJIVAYYA :—ఆ పద్ధతులన్నీ ఇందులోనే ఉన్నాయి. కాని శ్రీకాకుళంజిల్లాలోని విషయాలు కావాలంటే వేరే ప్రశ్న వేయండి.

SRI S. VEMAYYA :—ఇక్కడ ఈ House యొక్క table మీద పెట్టినటువంటి note లో ఆఖరు paragraph ప్రకారం ఇది మునిసిపాలిటీలకు,

major panchayats కు మాత్రమే పరిమితమైయున్నది. Major panchayats మాత్రమే కాకుండా, minor panchayats లో కూడ ఎక్కువ population ఉంటె అక్కడ societies పెట్టుకొంటామని ప్రజలు ముందుకు వచ్చినట్లయితే వారికికూడ అటువంటి అనుకూలము ఇచ్చేదానికి ప్రభుత్వము ఎందుకు ఉత్తరువులు జారీ చేయకూడదో సెలవిస్తారా ?

THE HON. SRI D. SANJIVAYYA :—State government యొక్క funds తోనే rural Housing Society ఏర్పాటు చేసుకోవచ్చు. తరువాత, Low Income Group Housing కూడ extend చేయడానికి ప్రయత్నిస్తాము.

SRI P. SREERAMULU :—ఈ Rural Housing Schemes ఇంకా ఎక్కువ గ్రామాలలో, అవసరమున్నచోట్ల ప్రజలు కావలెనని ముందుకువస్తే అవి ఏర్పాటు చేయడానికి ప్రభుత్వము సిద్ధంగా ఉన్నదా ?

THE HON. SRI D. SANJIVAYYA :—సిద్ధముగా ఉన్నాముగాని ఒక్క చిక్కు ఉన్నది. ఇప్పుడు 30 societies ఉన్నా, కట్టిన ఇళ్ళసంఖ్య చూస్తే 126 మాత్రమే ఉన్నది. Budget లో ఇచ్చినటువంటి provision ను utilise చేసుకోలేకుండా పోతున్నాము. అందువల్ల ఇంకా ఎక్కువ సొసైటీలు ఏర్పాటు చేసేముందు ఉన్న సొసైటీలను పటిష్టం చేయడానికి, ప్రయత్నించేస్తే చాలా సంతోషము.

SRI N. SRINIVASA RAO :—అధ్యక్షా, తాలూకా headquarters గాను, major panchayats గాను ఉన్నవి చాలా ఉన్నాయి. అందుచేత ఎక్కువ జనాభా కలిగినటువంటి వాటికి preference ఇవ్వడానికి ప్రభుత్వంవారు ప్రయత్నంచేస్తారా ?

THE HON. SRI D. SANJIVAYYA :—ఎక్కువ జనాభాకలిగి తక్కువ గృహవసతి కలిగినటువంటి వాటికి first preference ఇస్తాము.

SRI P. GOPALAKRISHNA GUPTA :—Low Income Group క్రింద Central Government ప్రవేశ పెట్టినటువంటి ఈ system ప్రకారం ఇచ్చేటటువంటి అప్పులకు Department వారు collateral securities గా చాలా మితిమించినటువంటి rates కోరుతున్నారు. ఇది ప్రభుత్వమునకు తెలుసునా ? అయితే, అతిక్రూరంగా ఈ collateral securities కోరగూడదని Department వారికేమైనా ఆదేశము పంపుతారా ?

20th March 1956]

THE HON. SRI D. SANJIVAYYA :—ఇటీవల నేను మదనపల్లి వెళ్ళినప్పుడు గుప్తాగారు ఇది నాదృష్టికి తెచ్చారు. వెంటనే అక్కడఉన్న ఉద్యోగులతో సంప్రతించి ఆ క్రూరత్వాన్ని తగ్గించవలసిందని చెప్పాను.

SRI P. VENKATASUBBAYYA —ఈ కొత్త Scheme క్రింద ఇళ్లుకట్టేటప్పుడు, ఒక colony మోస్తరుగా ఏర్పాటుచేస్తారా ? లేక విడివిడిగా స్థలాలు ఉన్నప్పుడు ప్రత్యేకంగా ఇళ్లుకట్టడానికి అనుమతి ఇస్తారా ?

THE HON. SRI D. SANJIVAYYA :—Low Income Group క్రింద విడివిడిగాకూడ ఇళ్లుకట్టుకోడానికి అవకాశమున్నది.

SRI S. K. V. KRISHNAVATARAM :—ఇప్పుడు ఇళ్లుకట్టుకోడానికి ఏర్పాటు చేస్తున్నారు. తరువాత, పెళ్లిళ్లు చేసుకోడానికికూడ డబ్బుఇచ్చే పథకం ఏమైనా ప్రభుత్వము ఆలోచిస్తుందా ?

THE HON. SRI D. SANJIVAYYA :—ఇప్పుడు బడ్జెటు సమావేశము జరుగుతున్నది. దాంట్లో ఏదైనా provision చూపిస్తే అదిగూడ ఏర్పాటుచేస్తారు.

Protected water supply scheme to Sullurpet.

585—

* 1057 Q.—SRI P. GOPALAKRISHNA REDDY : Will the Hon the Minister for Local Administration and Prohibition be pleased to state :

(a) whether the Government have received any representation regarding protected water supply scheme to Sullurpet in Nellore District ; and

(b) if so, the action taken thereon and whether it will be included in the Second Five Year Plan ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—

(a) The answer is in the affirmative.

(b) The Water Supply Scheme of the Sullurpet Panchayat has not yet been investigated. It has been proposed to sanction the investigation of the scheme shortly.

The question of including the scheme in the Second Five Year Plan will be considered after the scheme is investigated, designed and administratively sanctioned.

SRI G. YELLAMANDA REDDI:—ఈ Scheme కు ఖర్చు ఎంత అవుతుంది ? అందులో పంచాయితీబోర్డు ఏమైనా భరిస్తుందా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—ఈ Scheme కు, 1,60,000 రూపాయలు ఖర్చుఅవుతుంది. దీనిని maintain చేయడానికి 6,600 రూపాయలున్ను, investigation కు 3,400 రూపాయలు అవుతుంది. ఇది self-financing scheme క్రింద ఉండాలని ఉద్దేశము. అందువల్ల ప్రభుత్వము కొన్ని సూచనలు చేశారు. Tax ను అయిదు అణాలనుండి ఎనిమిది అణాలకు increase చేసుకొమ్మని సూచనఇచ్చారు. కాని పంచాయితీబోర్డులు ఆరుఅణాల వరకే చేసుకొంటామని చెప్పారు. అది ప్రభుత్వము ఆలోచించి, వారియొక్క ఆర్థిక స్థితినిబట్టి ఈ scheme ను sanction చేయడానికి అంగీకరించారు.

SRI D. KONDAIAH CHOWDARY :—త్రాగుడునీరు దొరకకుండా ఉండేటటువంటి పంచాయితీబోర్డులలో, అవి నాల్గవవంతుగాని, మూడవ వంతుగాని భరించుకొనే పక్షములో, వాటికి preference ఇచ్చి, వెంటనే అక్కడ schemes investigation చేసి పని జరిపిస్తారా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—ప్రస్తుతంఉన్న ప్రభుత్వముయొక్క ప్రణాళిక ప్రకారం, అయిదువందల జనాభాకు తక్కువగా ఉన్న వాటికే ప్రభుత్వము grant చేస్తుందిగాని, అంతకుమించిన జనాభావున్న వాటికి grant ఇవ్వడానికి వీలులేదు.

SRI G. YELLAMANDA REDDI :—సగము పంచాయితీబోర్డు పెట్టుకొన్నప్పుడు, planning క్రింద, development క్రింద సగము ప్రభుత్వము ఇవ్వడానికి అవకాశమున్నదని తెలుస్తున్నది. అలాంటప్పుడు ఆ సగము పంచాయితీబోర్డులు పెట్టుకోడానికి వాటికి అప్పులు మంజూరు చేసినట్లయితే, అవి instalments గా తీర్చడానికి అవకాశముంటుంది. కాబట్టి అలాంటి proposals వచ్చినప్పుడు ప్రభుత్వము వాటిని అంగీకరించుటకు ఆలోచిస్తుందా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—ప్రభుత్వానికి అటువంటి ఆలోచన ఏమిలేదు. Water supply and drainage schemesలో definite గా ఒక scheme ఉన్నది. దానిప్రకారం, Central Government దగ్గర loan తీసుకవచ్చి ఈ పంచాయతీలకు, మునిసిపాలిటీలకు ప్రభుత్వము అప్పుఇస్తుంది. ఈ అప్పు కేంద్రప్రభుత్వమువద్ద 30 వాయిదాలమీద తీసుకొని, 40 వాయిదాలమీద పంచాయితీలకు, మునిసిపాలిటీలకు ఇస్తుంది. కాబట్టి grant అనే విషయమేమి ప్రభుత్వము ఆలోచించడంలేదు.

Handloom Research Institute in the State.

586—

* 779 Q.—SRI P. VENKATASUBBAYYA. Will the Hon. the Minister for Planning and Industries be pleased to state

Whether the All India Handloom Board has allotted a sum of Rs. 71 lakhs to this Government and whether this Government propose to start a Handloom Research Institute in this State ?

THE HON. SRI D. SANJIVAYYA.—Yes, Sir. The All India Handloom Board has allotted a sum of Rs. 71,56,077 as the ceiling share of this State from the Cess Fund for 1956-57 for Handloom Development Schemes. Under the schemes for 1955-56 forwarded to the All India Handloom Board provision has been made for the starting of a Research Institute. The sanction of the Board is awaited.

SRI P. VENKATASUBBAYYA :—ఈ Research Institute start చేయడానికి స్థలనిర్ణయమేదైనా చేశారా ? కడపజిల్లాలో పుల్లంపేట weavers కు చాలా ప్రసిద్ధమైనటువంటి స్థలం కాబట్టి అక్కడ దీన్ని స్థాపించడానికి ఆలోచిస్తారా ?

THE HON. SRI D. SANJIVAYYA :—స్థల నిర్ణయం ఇంకా జరుగలేదండి.

SRI N.C. SESHADRI:—ఈ Handloom Research Instituteను Handloom institutions బాగా develop అయినచోట్లగాక handloom weavers జాస్తిగాఉండి అక్కడవారికి ఏ విధమైన benefits లేకుండా ఉండే స్థలాలు చూచి, తగినటువంటి చోట పెట్టడానికి ప్రభుత్వము ఆలోచిస్తుందా?

THE HON. SRI D. SANJIVAYYA :—గౌరవసభ్యులు చెప్పినటువంటి సూచనకూడ దృష్టియందుంచుకొని నిర్ణయం చేస్తాము.

SRI S. VEMAYYA :—ఈ ఆర్థిక సంవత్సరంలోనైనా ఆ institute స్థాపించడానికి ప్రభుత్వము ఆలోచిస్తుందా ?

THE HON. SRI D. SANJIVAYYA :—Board యొక్క sanction రావాలి. వారికి వ్రాశాము.

SRI N. SRINIVASA RAO :—sanction రాగానే ప్రయత్నం చేస్తారా ? సూచనలన్నీ దృష్టియందు ఉంచుకోవడం కాకుండా, సత్వరంగా దీనిని సృష్టిచేయడానికి ప్రయత్నం చేస్తారా ?

THE HON. SRI D. SANJIVAYYA :—సృష్టించుటకు నేను బ్రహ్మను కానండి.

SRI G. YELLAMANDA REDDI:—ఈ Research Instituteలో ప్రధాన కార్యక్రమం ఏమిటి ? ఖాదీ, handloom రెండూకలిసి ఉంటాయా ?

THE HON. SRI D. SANJIVAYYA :—ఇది handloom కు సంబంధించినదే. ఇక్కడ evolving of designs, patterns ఇవన్నీ కూడా ఉంటాయి.

Lady Doctor to Badvel Headquarters Hospital.

587—

* 273 Q.—SRI B RATNASABHAPATHY · Will the Hon. the Minister for Planning and Industries be pleased to state. whether it is a fact that a Lady Doctor was not posted to Badvel Headquarters Hospital, even though a Maternity ward and quarters for the residence of the Lady Doctor and others were constructed long ago ?

THE HON. SRI A. B. NAGESWARA RAO .—

A Woman Assistant Surgeon has since been posted in the Government Hospital, Badvel, Cuddapah District and she joined duty on the 8th December 1955 forenoon

SRI G. YELLAMANDA REDDI .—అధ్యక్షా, ఆంధ్రరాష్ట్రములో Lady Doctors posts ఎప్పుడూకూడా ఏహాస్పిటల్‌లో చూచినప్పటికినీ ఖాళీగానే ఉంటున్నవి. ఈ ఉద్యోగానికి ఎవరూకూడా రావటములేదుగనుక యీ విషయము ప్రభుత్వమువారు విచారించి, Lady Doctors రావటానికి గట్టిచర్య తీసుకుంటుందా ? ఖాళీలను పూర్తిచెయ్యటానికి ప్రభుత్వము ఏమిచర్య తీసుకుంటున్నది ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—హాస్పిటల్సులో Lady Doctors కావాలని ప్రభుత్వము ఎన్నిసార్లు advertise చేసినప్పటికినీ women assistant surgeons దొరకటములేదు. 1955 సంవత్సరము second half-year లో applications call for చేసి, 23 మందిని సర్వీసుకమిషనువారు

సెలెక్టుచేసి తీసుకున్నారు. అందులో మొదటిసారి 13 మందిని appoint చేయడమైనది. తరువాత 10 మందిని appoint చేశాము. ఎక్కడైనా గవర్నమెంటు సర్వీసుకు Lady Doctors వస్తామనిఅంటే, వారిని తీసుకోటానికి ప్రభుత్వం సిద్ధముగా ఉన్నది.

SRI N. SREENIVASA RAO :—Lady Doctors కు యిచ్చే scale of pay చాలా తక్కువగాను, ఘోరముగాను ఉండడమువల్ల ప్రభుత్వం advertise చేసినప్పటికిని రావడములేదు కొబట్టి, scale of pay అయినా పెంచినట్లయితే, గౌరవసభ్యులసహాయములేకుండా వాళ్లే voluntary గా రావటానికి సిద్ధంగా ఉంటారేమో తెలుసునా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO —ఆవిషయము ప్రభుత్వానికి తెలుసును. కాని ప్రభుత్వానికి ఆర్థికపరిస్థితులు బాగుగాలేవు కొబట్టి ప్రభుత్వానికి డబ్బువచ్చేపద్ధతి గౌరవసభ్యులు చూపిస్తే, ఆవిధంగా చేయటానికి ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరము ఉండదు.

SRI P. GUNNAYYA :—అధ్యక్షా, పురుషులతోబాటు స్త్రీలుకూడ ఎంతో డబ్బుఖర్చుపెట్టి బి. ఎ. దాకా చదివి ప్లీడరుపనిచేయలేక, ప్రజాసేవచేయాలనే ఉద్దేశ్యముతో డాక్టరుపరీక్షచదివి ప్యాసు అయినారు. కాని వారు పెళ్లిచేసుకున్నప్పుడు, భార్య, భర్తలను యిద్దరికీకూడ ఒకేచోటులో ఉద్యోగాలు యివ్వకపోవడమువల్ల, వేరేచోట్లలో ఉండవలసి ఉంటుందనే ఉద్దేశ్యముతో, Lady Doctors ఉద్యోగానికి రావడములేదు. అందువల్లనే యీ Lady Doctors Posts ఖాళీగాఉండడము సంభవిస్తున్నది. కొబట్టి భార్యభర్తలుగా ఉన్నవారు డాక్టరుపనికివస్తే, యిద్దరినీ ఒకేచోట ఉంచటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—భార్యభర్తలు యిద్దరు డాక్టరుపనిచేస్తూంటే, యిద్దరినీ ఒకేచోట ఉంచవలెనని జి. ఓ. ఉన్నది. కాని యిద్దరిలో ఎవరైనా ఒకరు తప్పుచేస్తే, అందులో తప్పుచేసినవారిని క్రమశిక్షణకొరకు మరొకచోటుకు transfer చేయువలసివస్తుందికాని, లేకపోతే, యిద్దరూగూడ ఒకేచోట్లలోనే ఉంచబడుతారు.

SRI A. KALESWARA RAO :—Lady Doctors తగినంతమంది దొరకడములేదని మంత్రిగారు చెబుతున్నారు. దీనికి కారణము వేరేవున్నది. Intermediate ప్యాసుఅయిన ఆడపిల్లలకు మెడికల్‌గాని యింకా యితర కాలేజీలలోగాని తగినంతమందికి admission దొరకడములేదు. అందువల్ల స్త్రీలు ఎక్కువమందిరావడములేదు. కొబట్టి స్త్రీలకు పెద్ద standard అవసరములేకుండా,

ప్యాసుఅయినట్టి సర్టిఫికేటు వున్నవారికి పురుషులతోబాటు equal గా admission దొరికేటట్లుచేస్తే, ఎక్కువమంది స్త్రీలు రావడానికి అవకాశముంటుంది. కాబట్టి స్త్రీలను ప్రత్యేకంగా minimum educational qualification ఉన్నవారిని మాత్రం పురుషులతోబాటు Medical Colleges లో ఎంతమందికి వీలుగావుంటే అంతమందికి స్త్రీలను చేర్చుకోటానికి అవకాశము కలుగజేయటానికి ప్రభుత్వం ఏర్పాటుచేస్తుందా ? ఉద్యోగాలలో చేరినతరువాత వారియొక్క బుద్ధికుశలతనుబట్టి వారే పైకివెళ్ళేవారు వుంటారుగదా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—స్త్రీలకు ప్రత్యేక సౌకర్యాలు కలుగజేయటానికి యిదివరకే నూటికి ఇరవైమందికి admission ఇవ్వటానికి ప్రభుత్వము ఏర్పాటుచేసింది. ఇంతవరకు మన ఆంధ్రరాష్ట్రములో ఉన్న ఆంధ్ర యూనివర్సిటీగాని, వెంకటేశ్వర యూనివర్సిటీగాని, Medical Colleges గాని, యితరయూనివర్సిటీలు, కాలేజీలకంటె ఎక్కువవిశిష్టత, ప్రాముఖ్యత సంపాదించి, గౌరవప్రతిష్టలతో సాగుతున్నవి. అటువంటి ప్రతిష్టలు తగ్గిపోవాలని సభ్యులకు ఉద్దేశ్యముంటే, minimum educational qualifications ఉంటే చాలునని కాశీశ్వరరావుగారు సూచించారుకాబట్టి, అది ప్రభుత్వము ఆలోచిస్తుంది.

SRI D. KONDAIAH CHOUDARI :—భార్యభర్తలలో ఎవరు అయినా తప్పుచేస్తే క్రమశిక్షణకోసము విడదీసి వేరేచోటుకు transfer చేస్తున్నారని అంటున్నారు. ఇది ప్రకృతికి విరుద్ధముగా ఉంటున్నది కాబట్టి, ఇది అక్రమశిక్షణగాభావించి, సక్రమశిక్షణ యిస్తారా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—ప్రభుత్వము యిచ్చేది సక్రమశిక్షణయే. ప్రభుత్వముదృష్టిలో corruption charges గాని negligence of duties గాని, ఉన్నప్పుడే, ప్రభుత్వం క్రమశిక్షణ యిస్తుంది.

SRI C. VIJAYABHASKARA REDDI:—క్రమశిక్షణఅంటే, భార్య తప్పుచేస్తే, భర్తకూడ శిక్షింపబడుతాడు అనేది ప్రభుత్వానికి తెలుసునా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—భార్య తప్పుచేస్తే, భర్తకూడ శిక్షింపబడుతాడు అనేది నాకు తెలియదు.

SRI P. SUNDARAYYA :—అధ్యక్షా, భార్యభర్తలుకూడ డాక్టర్లుగా వున్నప్పుడు యిద్దరికి ఒకేచోటులో ఉద్యోగము యివ్వాలని ప్రభుత్వము G. O. ను ప్యాసుచేసి, యిద్దరిలో ఎవరైనా ఒకరు తప్పుచేస్తే ప్రభుత్వము క్రమశిక్షణ యిచ్చేటప్పుడు యీ యిద్దరిని విడదీయడమనేది punishment అయితే కావచ్చుకాని,

అట్లాచేస్తే, ఆ జి. ఓ. యొక్క effect ను పాడుచేస్తుంది Lady Doctors ను రాకుండాచేసే పద్ధతిమానివేసి, క్రమశిక్షణకొఱకు యిద్దరినిగూడ యింకొకచోటుకు, transfer చేయవచ్చుగదా! ఆవిధంగా చేయకుండా ఒకరిని అక్కడనేఉంచి, ఒకరిని మరొకచోటుకు transfer చేసి విడదీసేదానికన్న, యిద్దరిని ఒకేచోటుకు transfer చేస్తే, అది క్రమశిక్షణక్రింద యిద్దరు పంచుకున్నట్లు అవుతుందిగదా. ఈవిషయము ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

THE HON SRI A. B. NAGESWARA RAO :—గౌరవసభ్యులు చెప్పినదానితో నేను ఏకీభవించలేను. భార్యభర్తలు ఇద్దరుపనిచేస్తున్నప్పుడు, అందులో ఎవరైనా ఒకరు తప్పుచేస్తే తప్పుచేయనివారు ఆతప్పుకు ఎట్లా బాధ్యతవహించగలరు ! అందువల్ల తప్పుచేసినవారిని transfer చేయటానికి అవకాశము వుంటుందిగాని, తప్పుచేయనివారిని transfer చేయటానికి అవకాశము లేదు.

SRI P. SUNDARAYYA .—మంత్రిగారి సమాధానముచూస్తే, భార్యభర్తలలో ఎవరైనా తప్పుచేస్తే, యిద్దరిని విడదీయడమనేది ప్రభుత్వముయొక్క పాలసీగా అర్థమవుతున్నది. అంతేనా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—ప్రస్తుతము వున్న జి. ఓ. ప్రకారము, అంతే.

SRI M. NAGI REDDI :—పల్లెప్రాంతాలకు స్త్రీ డాక్టర్లుగాని, పురుష డాక్టర్లుగాని రావడములేదు. అలాంటి సందర్భములో అసలువారికి Medical Colleges లో సీట్లు యిచ్చేముందు పల్లెప్రాంతాలలో నాలుగు, అయిదు సంవత్సరాలదాకా పనిచేస్తేనే సీట్లుయిస్తామనే నిబంధన ప్రభుత్వము ఎందుకు ఏర్పాటు చేయకూడదు ? అటువంటి విధానము ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—అటువంటి విధానము ప్రభుత్వం ఆలోచించడము లేదుగాని, పల్లె ప్రాంతాలకుగూడా డాక్టర్లు వెళ్ళే అవకాశము ఏదైనా ఉన్నదేమోనని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. వీలు అయినంత వరకు రాష్ట్రములో ఉన్న అన్ని హాస్పిటల్సులోనూ డాక్టర్లను వేయటానికి ఏవిధముగా అవకాశము ఉన్నదో చూచి, ఆ ప్రకారము చేయటానికి ప్రభుత్వంయొక్క ఆలోచనలో ఉన్నది. వీలు అయినంత త్వరలోనే అది అమలుపరచబడుతుంది.

SRI P. SUNDARAYYA :—భార్యభర్తలలో ఎవరైనా తప్పు చేస్తే, వారిని విడదీయడమే ప్రభుత్వము క్రమశిక్షణ అని భావిస్తున్నప్పుడు, వారు పల్లెప్రాంతాలలో నాలుగు సంవత్సరాలు కాదు, నలభై సంవత్సరాలు వారికి ఉచితముగా

డబ్బు యిస్తాము, అక్కడ ఉండండి అని చెప్పినప్పటికినీ, వారు పల్లెలలో పని చేయటానికిరారు అనేది ప్రభుత్వంగుర్తించి, ఇటువంటి పనికిమాలిన అపభ్రష్టమైన శిక్షణ చర్యను రద్దుచేయటానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—ప్రభుత్వం ఆలోచిస్తుందండి. (Laughter.)

SRI V. KURMAYYA :—ఇంతవరకు స్త్రీలకు నూటికి ఇరవై సీట్లు యిస్తున్నారు. దీనివల్ల ఎక్కువమంది స్త్రీలు తరఫీదు పొంది రావటానికి సావకాశము లేదు కాబట్టి ఇరవై సీట్లకు బదులు నలభై సీట్లకు పెంచితే, అప్పుడు ఎక్కువమంది రావటానికి సావకాశము ఉంటుంది కాబట్టి, సీట్లు నలభైకి పెంచే అవకాశము ప్రభుత్వం ఆలోచిస్తుందా?

THE HON. SRI A. B. NAGESWARA RAO:—ప్రస్తుతము ప్రభుత్వానికి అటువంటి ఆలోచనలేదు. ఉప్పుడు గౌరవసభ్యులు సూచించారు కాబట్టి ఇకమీదట ఆలోచించటానికి అవకాశము ఉంటుంది.

Sri M. R. APPA RAO :—అధ్యక్షా, నూటికి ఇరవైమందికి స్థానాలు ఇస్తున్నప్పుడే అందులో ఏ 15 మందో తరఫీదు అయినప్పటికీగూడ, వారు హాస్పిటల్సులో పనిచేయడములేదు. అందుచేత యిప్పుడు పనిచేస్తున్నవారికి జీతాలు పెంచీ, encourage చేస్తే బాగుంటుందేమో గాని, సీట్లు ఎక్కువచేసినందు వల్ల ప్రయోజనము ఉండదేమోనని నా అభిప్రాయము. ప్రభుత్వము యీ విషయము ఆలోచిస్తుందా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO:—ఇది ఆర్థిక సంబంధమైనది అని నేను యిదివరకే మనవిచేశాను. కాబట్టి ప్రభుత్వానికి ఎక్కువగా డబ్బువచ్చే పద్ధతి చూపిస్తే, Lady Doctor కు జీతాలు పెంచటానికి ప్రభుత్వం వెనుకాడదు.

SRI B. RAMA REDDI :—అధ్యక్షా, సుందరయ్యగారు ప్రశ్న వేస్తే, మంత్రిగారు జవాబు చెబుతూ, "ఆలోచిస్తాము" అని అన్నారు. "ఆలోచన" అంటే మా అనుభవములో ఇప్పటివరకూ చూస్తే, దానికి negative meaning మాత్రమే ఇస్తున్నది. కాబట్టి, "ఆలోచిస్తాము" అని అంటే, అది ఎగరగొట్టాలనా, లేకపోతే అది అట్లాగే ఉంచి, యథాప్రకారముగా సాగించాలనా? దీనికి మంత్రిగారు ఏమి చెబుతారు?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—అది ఎగరగొట్టాలనే అభిప్రాయముకాదు. ఆలోచన అంటే, ఆలోచనే.

20th March 1956]

Sri T. JIYYAR DAS :—అధ్యక్షా, ఈ తల్ల క్రిందల తపస్సు ఎందుకండి? గ్రామాదులకు డాక్టర్లు వెళ్లడములేదు అని ప్రభుత్వానికి తెలిసినప్పుడు, సుప్రసిద్ధ ఆయుర్వేద వైద్యులు గ్రామాలలో ఎంతోమంది ఉంటున్నారుగదా. వారిని తరిఫీదు చేయించి, యీ ఖాళీలలో వేయించటానికి ప్రభుత్వము ఎందుకు ఆలోచించకూడదు ?

The Hon. Sri A. B. NAGESWARA RAO :—ఈ ప్రశ్న ఆడ డాక్టర్లకు సంబంధించినది, సభ్యులు అడిగినది మొగ డాక్టర్ల విషయము కాబట్టి వేరే ప్రశ్నవేస్తే, సమాధానము చెబుతాను.

Mr SPEAKER : This does not relate to Ayurvedic Doctors. Please put a separate question.

Sri N. K. LINGAM ·—అధ్యక్షా, ఇటువంటి దంపతులు రాష్ట్రములో ఎంతమంది ఉన్నారు? ఇప్పటికి ప్రభుత్వము ఎంతమందిని విడదీసిందో చెబుతారా ?

The Hon. Sri A. B. NAGESWARA RAO :—నాకు తెలిసినంత వరకు ఎవరినీకూడ విడదీయలేదు. అవకాశములేనందున ఇద్దరినీ ఒకే చోటులో వేయటానికి వీలులేకుండా ఉండే కేసు ఒకటి మాత్రము నాకు తెలుసును. ఆ విషయములో గూడ వారిని యిద్దరినీ ఒకే చోటులో వేయటానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

Sri P. SATYANARAYANA ·—ఎక్కువమంది విద్యార్థినులు చదువుకొని ఉద్యోగాలకు రావటానికి వీలుగా ప్రభుత్వము ఋణముగా నైనా డబ్బు యిచ్చి తరిఫీదు చేయించే పద్ధతి ప్రభుత్వము ఆలోచిస్తుందా?

The Hon. Sri A. B. NAGESWARA RAO :—ప్రస్తుతము ప్రభుత్వానికి అటువంటి ఆలోచన లేదండి.

Increase of the Bed strength of the Government Hospital Rayachoti.

588—

* 703-Q.—Sri Y. ADINARAYANA REDDI : Will the Hon. the Minister for Planning and Industries be pleased to state :

(a) (i) Whether there are any proposals from the District Medical Officer, Cuddapah for the improvement of

he Government Hospital, Rayachoti about increasing the Bed Strength of the Hospital ; and

(ii) about adding a maternity ward to the same ; and

(b) if so, the action taken thereon ?

THE HON. SRI A B. NAGESWARA RAO .—

(a) (i) The answer is in the negative.

(ii) The answer is in the affirmative

(b) Plans and estimates for the construction of a maternity ward in the Government Hospital, Rayachoti have been called for from the Director of Medical Services and their receipt is awaited.

SRI Y. AUDINARAYANA REDDI :—రాయచోటి హాస్పిటల్‌లో యిప్పుడు bed strength నాలుగు మాత్రమే యున్నది. అవి 12 కి ఎక్కువ చేయటానికి D.M.O. గారు వ్రాసినట్లుగా తెలిసింది. దాన్ని గురించి ప్రభుత్వానికి తెలుసునా?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—D.M.O. దగ్గర నుంచి అటువంటిది యేమీ రాలేదు.

SRI N. SRINIVASA RAO :—హాస్పిటల్ భవన నిర్మాణానికి లక్షలకొలది డబ్బు ఖర్చుచేస్తున్నప్పటికిన్నీ, bed strength ను increase చేయడములో మాత్రము చాలా delay చేస్తున్నారు. ఉదాహరణకు మా యేలూరు హాస్పిటల్ ఇప్పుడు పెద్దదిగా కట్టియున్నారు. అక్కడగూడ bed strength త్వరలో increase చేయటానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—1956-57 సంవత్సరపు బడ్జెటు సభ్యుల ఎదుటనే ఉన్నది, బహుశః ఈ విషయములో యీ నెల 26, 27 వ తేదీలలో కళా వెంకట్రావుగారు సమాధానము చెబుతారనుకుంటాను. ప్రభుత్వంయొక్క ఆర్థిక స్థితిగతులను చూచుకుని పెద్ద హాస్పిటల్సులో 1956-57 లో bed strength increase చేయుటానికి, ప్రభుత్వం నిశ్చయించింది.

[*Note* :—An asterisk*at the commencement of a speech denotes revision by the Member.]

II. POINTS OF INFORMATION Re :—

(i) Discussion of the States Reorganisation Bill, 1956 in the Assembly.

SRI P. NARASIMHAPPA RAO :—On a point of information, Sir, నిన్న Chief Minister గారు లేరని ఉపముఖ్యమంత్రిగారు చెప్పారు. State Re-organization Bill ఇంతవరకు కూడా membersకు రాలేదు. కారణ మేమిటో తెలియదు. అది ఏరోజు discussion కు పెడతారు? ఇప్పుడు 'ఆంధ్ర తెలంగాణా' అనే పేరు సరిగాలేదు. ఆంధ్రా అనైనాపిలవాలిలేక తెలంగాణా అనైనాపిలవాలి. ఇక్కడి నాయకులు, హైదరాబాదు నాయకులు కలిసి ముందుగా సంప్రదించి తరువాత ఎసెంబ్లీలో బిల్లు తీసుకువస్తారా? లేక తరువాత ఎప్పుడైనా ప్రవేశపెడతారా ముఖ్యమంత్రిగారు సెలవివ్వాలని కోరుతున్నాను.

THE HON. DR. B. GOPALA REDDI :—ఇప్పుడీ supplementary demands ను present చేసిన తరువాత, వివిధ పక్షనాయకులతో కూడా మాట్లాడి ఏరకంగా ఈ చర్చ సాగించాలో, ఏఏ దినాలలో సాగించాలో, ఎన్ని దినాలు సాగించాలో, ముందుగా తెలంగాణా నాయకులతో సంప్రతించాలా, అవసరంలేదా ఈ విషయాలన్నీ కూడా చర్చించుతాము, Socialist party నాయకులు రాజాగారు కూడా వస్తారిప్పుడు. ఇక మీపార్టీ వారూ, Communist party వారూ, అందరం కలుసుకుని ఏరకంగా, ఎప్పుడు చర్చ సాగించాలో నిర్ణయించుకుందాం.

SRI B. RAMA REDDI :—అధ్యక్షా, ఒక మనవి. ముందు మాట్లాడిన సభ్యులకు 15 నిముషాలనుంచి 25 నిముషాలవరకూ మాట్లాడుటకు కాలవ్యవధి ఇస్తున్నారు. వెనుక మాట్లాడేవారికి కాలవ్యవధి ఇవ్వక పోవడంవలన వారి భావాలకు చిత్రవధ జరుగుతోంది. ఈ విషయంలో time adjust చేసి అందరకూ 10 నిముషాలిస్తే అందరూ మాట్లాడడానికి అవకాశం ఉంటుంది.

MR. SPEAKER : **I cannot do it.**

(ii) Calendar Reform Committee.

SRI. A. KALESWARA RAO :—ఆంధ్ర గవర్నమెంటువారు 21 వ March నూతన సంవత్సరాదిగా నిర్ణయించారని, పత్రికలలో పడ్డది. అది నిజమేనా? దాని ప్రకారం రేపు సెలవిస్తారా అని ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను.

THE HON. DR B. GOPALA REDDI :—ఇది technical question. సమాధానం చెప్పమంటే చెబుతాను. ఇది ఆంధ్రా గవర్నమెంటువారు చేస్తున్నదికాదు. కేంద్ర ప్రభుత్వంవారు ఇటీవల Calender Reform కోసం డాక్టర్ మేఘనాథ్ సాహా గారి అధ్యక్షతను ఒక కమిటీని appoint చేశారు. అందులో కొంత మంది Mathematics Professorsను కూడా సభ్యులుగా వేశారు.

ఆ కమిటీవారు report తయారు చేశారు. ఆ report అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకూ పంపించారు. ఆ report పరిశీలనచెయ్యడానికి మేము ఇక్కడ ఒక కమిటీ వేశాం. ఇదిచాలా technical విషయం కొబట్టి ఆ కమిటీలో member లుగా Professors of Mathematics, Andhra University, Professor of Mathematics, Sri Venkateswara University, విజయనగరం కాలేజీలోయున్న ఒక జ్యోతిశ్శాస్త్ర పండితులు Dr. A. L. Narayana గారు, Development Commissioner నరసింహంగారు (ఆయన Mathematics student కనుక) వీరందరినీ వేసి ఆ కమిటీకి Chairman గా కళా వెంకట్రావుగారిని నియమించాం. ఈ కమిటీవారు చర్చించి Central Government వారు వేసిన కమిటీ నిర్ణయాలను అంగీకరిస్తున్నామని చెప్పినారు. March 21-వ తేదీనాడు సరిగా Equator మీదినె సూర్యుడు వస్తాడనీ ఆ రోజున ప్రపంచమంతా పగలూ రాత్రీ సమానంగా ఉంటుందనీ, కొబట్టి దానిని National New Year Day గా పరిగణిస్తే బాగుంటుందనే సూచనకూడా కమిటీవారు చేశారు. సూర్యుడు మేషంలోనె వచ్చినప్పుడు అది సంవత్సరాదని దక్షిణాదిని అనుకుంటున్నారు. అది scientific గా correct కాదు. దానికిన్నీ దీనికిన్నీ 23 దినాలు వ్యత్యాసంవస్తున్నది. అందువల్లనే దీన్ని సరిచేసేఉద్దేశ్యంతోనే కేంద్ర ప్రభుత్వంవారు ఈ కమిటీ వేశారు. దాని Chairman అయిన Meghnath Saha గారు చాలా శ్రద్ధతీసుకున్నారు. ఆ కమిటీవారు చాలా valuable report తయారు చేసినారు. దాన్ని మనవాళ్ళు ఒప్పుకొన్నారు. ఆ report మీద Government of India వారు ఇంకా చర్యతీసుకోవాలి. March 21st ని 'విషు' అంటారు. మన పంచాంగం ప్రకారం విషులో ప్రవేశించిననాడు National New Year Day క్రింద చేద్దామని అనుకుంటున్నారు. దానిప్రకారంగా మిగిలిన అన్ని calculations కూడా జరగవలసియుంటుంది. దానిప్రకారం గోదావరి పుష్కరాలుకూడా May 22 తేదిని అవుతుంది. కాని మిగతా పంచాంగాలలో వ్రాసినట్లు May 3-వ తేదినాడు కాదు. శ్రీ వెంకటరావుగారు ఊరిలో లేనందువల్ల నేను ఇక్కడ ఆ కమిటీకి Chairman గా ఉన్న దానివల్ల ఈ విషయాలన్నీ తెలుసుకున్నాను. ఆ report కూడా చదివాను.

SRI A. KALESWARA RAO:—దీనికిన్నీ మనశకానికీ ఏమన్నా సంబంధం ఉందా ?

THE HON. DR. B. GOPALA REDDI:—మన శాలివాహనశకం యొక్క ఆరంభంకూడా ఈ March 21 తేదినాడే జరగవలెనని ఇప్పుడుకూడా ఆ కమిటీ శిఫార్సులలో ఉన్నది. శాలివాహన శకం మొదటిదినం March

21 లేక leap year వస్తే 22 అని ఉన్నది. దీనికి special-గా ఒక observatory పెట్టాలనీ, అది హైదరాబాదులో పెడితే బాగుంటుందనికూడా ఒకశిఫార్సుచేశాం. అక్కడ Solar Observatory ఒకటి ఉన్నది. దీన్ని గురించి ఇంకా ఏమైనా information కావాలంటే ఇంకా ఎప్పుడైనా చర్చ జేసుకోవచ్చును.

III. ADJOURNMENT MOTION Re

Non-inclusion of certain areas of Bellary District in the Andhra State.

MR. SPEAKER : Sri Sriramulu has given notice of an adjournment motion, which is as follows

"I move that the business of the House should be adjourned to discuss a matter of urgent public importance, namely, the omission of the inclusion of the town of Bellary, and the taluks of Bellary, Siruguppa, Hospet and the other Tungabhadra area in the Andhra State in the States Reorganisation Bill, 1956."

This is a central subject. This Government has nothing to do with it, except that it fought for it. The matter will come up in the course of the discussion of the States Reorganisation Bill, and then the Hon. Member will have an opportunity to discuss the matter. So the motion is ruled out of order.

IV SUPPLEMENTARY STATEMENT OF EXPENDITURE FOR 1955-56.

THE HON. DR. B. GOPALA REDDI :—అధ్యక్షా, ఈ Supplementary Demands-పై నా ఉపన్యాసం తెలుగులో చెప్పనందులకు సభవారు మన్నిస్తారని ఆశిస్తున్నాను.

Mr. SPEAKER : Sir, I rise to present the second and the last batch of Supplementary Estimates for the current year. Hon. Members may remember that the first batch of Supplementary Estimates was presented in October 1955. The Supplementary Estimates presented then were solely fo 'New Service' Schemes. A brief explanation of the scope of the term 'New Service' is given in the pamphlet 'Guide to

the Budget ', Copies of which were circulated to members of the Legislative Assembly a fortnight back. The present batch of Supplementary Estimates relate not only to 'New Service' schemes but also to excesses over grants voted by the Legislative Assembly. Details of the estimates are given in the explanatory note, copies of which have been placed on the table of the House.

2. These Supplementary Estimates fall under 29 different Grants. The total of all the supplementary Grants relating to the Revenue Account is Rs. 217·50 lakhs under 'Voted' and Rs. 62 92 lakhs under 'Charged'. The Supplementary Grants under Capital and Debt heads amount to Rs 607·78 lakhs under 'Voted' and Rs. 954·02 lakhs under 'Charged'

But the above sums do not all represent net increases over the Budget appropriations. In the case of subsidies and loans to weavers' societies, assistance is received to an equal extent from the Handloom Cess Fund. Similarly, a full grant is expected from the Government of India under Article 275(1) of the Constitution, towards the State Government's contribution of Rs. 2 lakhs to the share capital of the Andhra Schedule Tribes Finance and Development Corporation. Grants from the Centre are also due in respect of additional expenditure on N.E S. schemes and Local Development Works. Sale proceeds of chemical manure are taken in reduction of expenditure in the accounts, but this amount cannot be deducted from the amount of Supplementary Estimates representing the additional expenditure on the purchase of the chemical manure, as according to the principle of 'Gross budgeting' laid down by the Controller and Auditor General, Vote of Legislative Assembly has to be obtained fer the gross amount required under each grant without taking receipts or recoveries in reduction. In certain other cases, supplementary grants have been necessitated by a change in classification. In such cases, there are savings under the old grants corresponding to the increase under the new grants in which the charges are now included.

3 Under Capital and Debt heads, most of the additional expenditure is covered in full by Central assistance in the form of loans—e.g. Nagarjunasagar Project, Irrigation Works in scarcity areas, loans to weavers' societies etc. There is no net increase on account of ways and means advances, as a corresponding credit has been afforded under receipts , these advances are received and repaid within the financial year. Apart from the factors mentioned above, there are savings under a number of grants both in the Revenue Account (Rs. 50·37 lakhs) and under Capital and Debt heads (Rs. 66·14 lakhs). These savings cannot be reappropriated to grants where there is excess expenditure, but these savings would go to reduce the net excess taking the over all position

4. Making allowance for the various factors already mentioned, including the savings under certain grants, the net increase in Revenue Account comes to Rs 162·44 lakhs and under Capital and Debt heads to 179 55 lakhs. Even these are likely to be overpitched, especially the excess under Revenue Account where the savings are likely to be more than the amount so far surrendered by Heads of Departments.

In view of the difficult financial position, instructions were issued to all Heads of Departments to take steps to ensure that the Budget appropriation is not exceeded under any of the heads under their control. The excesses mentioned above have occurred in spite of the efforts made by the Heads of Departments to keep down expenditure. In fact, these excesses are more or less of the nature of committed expenditure. For example, there are excesses in the grants for Jails and Pensions due to payments to Madras and Mysore Governments towards pension charges and expenditure on Andhra prisoners confined in jail in those States. These payments could not be properly estimated and provided for in the current year's Budget. The terms on which payments to Mysore Government have to be made for prisoners confined in their jails were under correspondence for a long time. Again, excess payments have to be made to local

bodies under 'Entertainments Tax' on account of increase in collections. As Hon. Members are aware 90 per cent of the collections are paid to local bodies, the balance of ten per cent being retained towards collection charges For Nagarjunasagar Project, a lump provision of Rs. 10 lakhs was made in the current year's budget, as the expenditure could not be estimated properly. The excess in the expenditure on account of examinations conducted by the Public Service Commission and the Commissioner for Govt Examinations owing to increase in the number of candidates is unavoidable. This excess is more than covered by increase in receipts. Sir, I present the Supplementary Statement of Expenditure for 1955-56.

V. BUDGET FOR THE YEAR 1956-57 (contd.)

Voting of Demands for 1956-57 (contd.)

Demand No. XXII—Welfare of scheduled Tribes, Caste and other Backward Classes.

THE HON. SRI G. LATCHANNA : Mr Speaker, Sir, on the recommendation of the Governor I beg to move .

"That Government be granted a sum not exceeding Rs. 89,52,700 under Demand XXII-Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes."

22 వ Demand ప్రకారముగా ఈ Social Welfare, Scheduled Castes, Tribes and other Backward Classes పద్దుక్రింద మన ప్రభుత్వం రు. 89,52,700/- మించకుండా పద్దును ఆమోదించవలసినదిగా శాసన సభవారిని కోరుతున్నాను. ఈ డిమాండుకు సంబంధించిన కార్యక్రమాలు, విధానాలు అన్నికూడా గౌరవసభ్యులకు చిరపరిచితమైనవి ప్రతి ఒకరూకూడా ఈ పద్దులోని వివరములు తెలుసుకొని ఉన్నారు. Scheduled areas కు సంబంధించినంతవరకు మన రాష్ట్రములో శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలోను మాత్రమే సుమారుగా 6766 ఎకరాలభూమి ఏజన్సీ ప్రాంతముగా పరిగణింపబడుతూఉన్నది. అందులో మనకు 5 లక్షల జనభాకల్గినట్టి కొండజాతి ప్రజలు ఉన్నారు. వీరుగాక మనకు గుంటూరు కర్నూలుజిల్లాలకు సంబంధించిన నల్లమలై అడవిప్రాంతాలలో సుమారుగా 4000 చెంచులుఉన్నారు. మన రాష్ట్రములోఉన్న ఈ ప్రజల మంచిచెడ్డలు పరిశీలించి వారియొక్క అభివృద్ధిని గురించి

ఒక పథకాన్ని తయారుచెయ్యడానికీగారు ఉమ్మడి మద్రాసు రాష్ట్రము 1950 లో మలయప్పన్ అధ్యక్షులుగా ఒక కమిటీని నియమించడము, ఆ కమిటీవారు ఆయా ప్రాంతములలో పర్యటనచేసి ఈ కొండ జాతి ప్రజల అభివృద్ధికిగాను ఒక రిపోర్టు వ్రాయడం సభ్యులకు తెలిసినవిషయము. ఆ పథకాన్ని అనుసరించి రాష్ట్రప్రభుత్వమేమి, కేంద్రప్రభుత్వమేమి ఏజన్సీ అభివృద్ధి కార్యక్రమాలను క్రమక్రమముగా అమలు పరుస్తున్న విషయము సభ్యులందరూకూడా గమనించి ఉంటారని నా విశ్వాసము. దానిప్రకారముగా జరుగుతూఉన్న కార్యకలాపాలు తృప్తికరముగా, తొందరగా, త్వరగా జరగడానికిగాను కొండజాతి ప్రాంతాలవారు. Backward Classes హరిజనులు మొదలగు యావన్మందికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు అన్నీ ఒక Director క్రిందఉంటే ఇబ్బంది కల్గిస్తున్నదని ఈ Agency ప్రాంతాల అభివృద్ధి తగినంతత్వరగా జరగడములేదని ప్రభుత్వం ఆలోచించి వెంటనే ఫిబ్రవరిలో ప్రత్యేకముగా Director of Tribal Welfare గారిని నియమించినది. అంతేకాక ఇద్దరు Deputy Director లు వారి అజమాయిషీక్రింద పనిచేస్తారు. ఒకరిని శ్రీకాకుళం విశాఖపట్నంజిల్లాలనుకలిపి అరుకులోను, మరొకరిని తూర్పు, పశ్చిమగోదావరిజిల్లాలనుకలిపి భద్రాచలములోను ఏర్పాటుచేయడం జరిగింది. డైరెక్టరు కేంద్రస్థానము కాకినాడలో ఉంటుంది. ప్రత్యేకముగా ఏజన్సీ, ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాలు పరిశీలించడానికి ఈ సిబ్బందిని నియమించడం జరిగింది. 1951-52 నుంచి కేంద్రప్రభుత్వం ఏజన్సీ ప్రజల అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక గ్రాంట్లు ఇస్తూన్నది. 1951-52 లో రెండులక్షలు, అదేమాదిరిగా ప్రతిఏటా 1,2 లక్షలు ఏజన్సీప్రాంత అభివృద్ధిగురించి free grant లు ఏర్పాటుచేస్తు వస్తున్నది. పంపిన 1954-55 స్కీములను పూర్తిచెయ్యడానికిగాను 15 లక్షల గ్రాంటునుకూడా మంజూరుచేసింది. ఈ 15 లక్షలగ్రాంటు కేంద్రప్రభుత్వము రాష్ట్రప్రభుత్వము 50% : 50% Basis మీద ఖర్చుపెడుతాయి. ఇదిగాక అదనముగా కేంద్రప్రభుత్వము మన రాష్ట్రప్రభుత్వము నూతన ప్రణాళికలు అమలు జరపడానికి ప్రత్యేకమొత్తాలు శాంక్షను చెయ్యడం జరిగింది.

ఇదిగాక Scheduled Tribes Financial and Development Corporation కు కేంద్రప్రభుత్వం అదనముగా మూడు లక్షలుగ్రాంటు ఇచ్చింది. ఈ మూడు లక్షలలో రెండులక్షలు కార్పొరేషనుయొక్క కార్యక్రమము నిర్వహించడానికి; వ్యాపార నిర్వహణకుగాను, గోడౌన్సుకట్టడానికి రెండులక్షలు, రవాణా సౌకర్యములకు, లారీలు కొనడానికి ఒకలక్షరూపాయలు శాంక్షనుచేసినారు. దానిని అనుసరించే ఇప్పుడు శ్రీకాకుళంలోను తూర్పుగోదావరిలోను రెండు సెంటర్లు ప్రారంభించబోతున్నారు. ఈనెల 21వ తేదీనాడు All India Scheduled castes

Sri G. Latchanna] [20th March 1956

Tribes Commissioner అయిన Srikant గారు కురుపాములో ఈ కార్పొరేషను గోడౌనుకు ప్రారంభోత్సవము జరుపబోతున్నారు. ఇదిగాక మన ప్రభుత్వం 1955-56 లో రు. 87,673 లకు స్కీములు sanction చేసింది. కేంద్రప్రభుత్వం 78,558 రూ మంజూరుచేశారు. చెంచుజాతివారి అభివృద్ధికి మన ప్రభుత్వం రు. 92 వేలుఖరీదుగల స్కీములను తయారుచేసింది. కేంద్రప్రభుత్వము రు. 46,175 మంజూరు చేసింది. పశుసంపత్తి ఏజన్సీప్రాంతాల అభివృద్ధిపరచుటకు మన ప్రభుత్వం రు. 138,620 ల స్కీములు తొమ్మిదింటిని మంజూరుచేసింది. ఇందుకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గ్రాంటుమాత్రము రు. 89,310

Cottage Industries, Medical, Roads, Public Health, Land Colonisation, Rural water supply, Fisheries, Co-operation, Women Welfare administration ఈ విధముగా సుమారుగా రు. 80,72,115 విలువగలిగిన స్కీములు 55-56 కు సంబంధించి మంజూరు చేసింది. అందులో కేంద్రప్రభుత్వం ఇస్తున్న గ్రాంటు రు. 16,38,974. ఇదిగాక రాష్ట్ర ప్రభుత్వ గ్రాంటులనుండి 1950-51 నుంచికూడా ఇంతవరకు ప్రత్యేకమైన స్కీములు ఏజన్సీప్రాంతాలలో అమలులోవున్నవి. ఈస్కీముల మొత్తంవిలువ రు. 25,27,000లు అంతేకాక మనప్రభుత్వం ఏజన్సీప్రాంతాలలో ప్రజలయొక్క విద్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటూవున్నది. మన ఏజన్సీప్రాంతాల లెఖ్ఖల ప్రకారముగా చదువు కొనే వయస్సుగల పిల్లలసంఖ్య 63000. ప్రస్తుతము మనము 1900 పిల్లలకుమాత్రమే చదువుకు ఏర్పాటుచెయ్యడము జరిగింది. ఇంకను అదనముగా 15 ఎలిమెంటరీ పాఠశాలలు ఏజన్సీప్రాంతాలలో ఏర్పాటుచెయ్యడానికి రెండవప్లానులో ఏర్పాటు చెయ్యబడతవి. రహదారి సౌకర్యాల అభివృద్ధికిగాను మనము ఇపుడు ప్రత్యేకశ్రద్ధ తీసుకొంటున్నాము. సుమారు 80 మైళ్లు నిడివికల్గినట్టి 40 లక్షల విలువకల్గినట్టి రోడ్ల కార్యక్రమము అమలులో ఉన్నది. వీటిని ఇంకను అభివృద్ధిపరచడానికి ద్వితీయపంచవర్ష ప్రణాళికలోకూడ ప్రత్యేకమైన కేటాయింపు చేయబడ్డది. Colonisation అనేది hill tribes కు చాలా అత్యవసరమైన కార్యంగా వున్నది. అడవుల అభివృద్ధి జరగాలంటే కొండజాతులవారిని స్థిర నివాసులుగా ఏర్పాటుచేయడం అత్యవసరమని ప్రభుత్వం గుర్తించి ఇంతవరకు గన్నవరం, పోచవరం, అమీనాబాదు, జీలుగుమల్లి మున్నగుప్రాంతాలలో సుమారు 287 కొండజాతుల కుటుంబాలకుగాను 2814 ఎకరాలభూమిని colonisation స్కీముక్రింద ఇచ్చి పనులు జరిగింపబడు చున్నవి. 1955-56 లో తాడంగి, మరిపుజ్జు, మామిడిపలస, ముంపగుచ్చువారిపల్లె, కొత్తపల్లె మున్నగుప్రాంతాలలో సుమారు 800 కుటుంబాలకుగాను 12,92,000

రూపాయలు విలువగలిగినటువంటి colonisation schemes చేప్పడి ఉన్నవి. తర్వాత ఆరోగ్యానికి సంబంధించినంతవరకు ఏజెన్సిలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవడం, దానికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతున్నది. "యాస్" అనే ఒక ప్రమాదకరమైన జబ్బును నివారించడానికి, మలేరియాను కరికట్టడానికిగాను ప్రభుత్వం తగినశ్రద్ధ తీసుకొంటున్నది. ఏజెన్సీ ప్రాంతాలతో 1378 గ్రామాలలో anti-malarial operation జరుగుతున్నవి. తరువాతను anti 'Yas' operations శ్రీకాకుళం జిల్లాలోకూడ 1956-57 లో విస్తరింపజేయడానికి ప్రభుత్వం ఒక స్కీమును తయారుచేసింది. అది కేంద్రప్రభుత్వం ఆమోదననుకూడ పొందింది.

Sri V. C. CHUDAMANI DEO :—ఆరోగ్యమునుగురించి చెప్తున్నారే ఈ యాస్ అనేజబ్బువల్ల చాలమంది కొండవాళ్ళ కాళ్ళుచేతులు తెగిపోతున్నాయి. రెండుమూడు సంవత్సరాలుగ agitate చేసినప్పటికి ఇప్పటివరకు ప్రభుత్వంవారు "యాస్" గురించిగాని, మలేరియాగురించిగాని ఎట్టిశ్రద్ధ తీసుకోలేదు.

The Hon. Sri G. LATCHANNA :—ఇప్పుడే నేను మనవిచేశాను. నావాక్యమును వారు పూర్తిగా వింటే ప్రశ్నవేసియుండరని నా విశ్వాసము. శ్రీకాకుళం జిల్లాలో anti-Gas operations 1956-57 లో అమలుపరచడానికి స్కీముతయారైంది. అది కేంద్రప్రభుత్వంయొక్క అమోదంకూడ పొందింది. తర్వాత కర్నూలు, గుంటూరు జిల్లాలకు సంబంధించినట్టి నల్లమల అడవులలోవున్న 4000 చెంచులకు ప్రత్యేకమైన స్కూళ్లు ఏర్పాటుచేయబడ్డాయి వారికి ఒక co-operative society దోరణాలలో ఏర్పాటు చేయబడాలి. Anti-Malaria operatians, women welfare centres, మొదలైన ఏర్పాటు చేయడానికిగాను 1956-57 లోకూడా ప్రత్యేకమైన ప్రణాళికలు తయారుచేయబడ్డాయి. ముఖ్యంగా ప్రభుత్వం ఈ కొండజాతిప్రజలు ఆర్థికంగా ఇతరులచేత దోపిడిచేయబడుతున్నారన్న విషయం తెలిసికొని దానిని నివారించడానికిగాను ఈ ప్రభుత్వం Financial and Development Corporation అనేది ఏర్పాటుచేసి కొండజాతిప్రజలయొక్క సంపదను సరైన మార్కెటుధరలకుకొని వారికితగు ఋణసౌకర్యాలు కల్పించి తగినవరుమానం వారికి ముట్టజెప్పుతూ వారు ఇతరులకు చెల్లించవలసిన ఋణాలనుకూడ ఈ Corporation తీర్మానముచేస్తూ వారు ఇతరవ్యక్తులచెత, సాహుకారులచేత అక్రమంగా దోపిడిగాకుండా నివారించడానికిగాను ఈ Financial Marketting Corporation ను ప్రభుత్వం ఏర్పాటుచేసింది. దీనిని కేంద్రప్రభుత్వం ఆమోదించింది. అది ఇప్పుడు experimental గా శ్రీకాకుళం, విశాఖపట్టణంజిల్లాలోఉండు కేంద్రాలలో అమలుపరచబడుతున్నది. రేపు 21 వ తేదీనాడు ప్రారంభోత్సవం జరుగబోతున్నది. తర్వాత ఈ ఏజన్సీప్రజలయొక్క

మంచిచెడ్డలనన్నీ పరిశీలించడానికిగాను మరి ప్రభుత్వంజేస్తున్న కార్యకలాపాలమీద అనధికారులయొక్క సలహాలను, సంప్రదింపులనుకూడ ప్రభుత్వం పొందాలనే ఆలోచనచేత ప్రత్యేకంగా ఒక Advisory Committee ని వేశాము. ఈ Advisory Committee లో పార్లమెంటులోఉన్న మెంబర్లు, తర్వాత ఈ శాసనసభలోఉన్నట్టి కొండజాతిప్రజల ప్రతినిధులు, సభ్యులుగా ఉన్నారు. ఆ విషయాన్ని శాసనసభ్యులందరుకూడా గమనించి ఉంటారని నా విశ్వాసం.

ఇకపోతే మన షెడ్యూల్డు క్లాసులకు, హరిజనులకు సంబంధించినంతవరకు ప్రభుత్వం చేస్తున్న కార్యకలాపాలను గురించి గత ఏడాదే చాల వివరంగా చర్చలు జరిగాయి. ప్రతిరోజూకూడ దానికి సంబంధించిన ప్రశ్నలు, జవాబుల ద్వారా మన సభ్యులందరికికూడా దాని వివరాలన్నీ తెలుసును. ప్రభుత్వం ఇంతవరకుకూడా ప్రత్యేకమైన శ్రద్ధతో వారికి కావలసినటువంటి విద్యాభివృద్ధిని గురించి ప్రాధాన్యత ఇస్తూ hostels ను ఏర్పాటుచేయడం, private schools ను ఏర్పాటుచేయడం Harijan welfare schools ను ఏర్పాటుచేయడం scholarships ఇవ్వడం వీటన్నిటి క్రిందను తగిన శ్రద్ధ తీసుకుని ఎక్కువగా ప్రభుత్వం పనిచేస్తున్నది. అంతే కాకుండా మంచినీటి వసతులు కల్పించడానికి గృహవసతులు కల్పించడానికి, ప్రభుత్వం శ్రద్ధ తీసుకొంటున్నది. రహదారులు, స్మశానవాటికలు, pathways కల్పించడం ఇవి ప్రభుత్వం ఇప్పుడు చేస్తున్నట్టి ప్రధాన సౌకర్యాలలో ముఖ్యమైనవి. విద్యకుకూడ ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వబడుతున్న సంగతి గౌరవ సభ్యులందరికీ కూడ తెలిసినదే. ఇప్పుడు సుమారుగ 465 హరిజన్ Welfare schools ఈ రాష్ట్రంలోఉన్నాయి. ఇందులో 22 కొత్తగా గత ఏడాది ఏర్పాటుజేయబడినట్టివి. ఈ 465 Harijan welfare schools లో 31,785 మంది పిల్లలు చదువుకొంటున్నారు. దీన్ని గురించి అవుతున్నట్టి ఖర్చు 12,72,000 రూపాయలు. ఈయొక్క Harijan welfare schools ను వచ్చేఏడాది అభివృద్ధిపరచడానికి ప్రస్తుతం మన ప్రభుత్వం ఆలోచించడమే కాకుండా ఈ వచ్చే ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో 62 Buildings ను 2,50,000 రూపాయలు విలువతో కట్టడానికి ఒక స్కీము తయారుచేసినారు. అది కేంద్ర ప్రభుత్వంయొక్క ఆమోదం పొందింది. ప్రభుత్వం నడుపుతున్నట్టి Hostels ఆంధ్ర రాష్ట్ర నిర్మాణమయ్యేసరికి 9 గతఏడాది అంటే 1954-55 లో 4 Hostels ఏర్పాటుచేసారు. తర్వాత 1955-56 లో 9 Hostels మొత్తం ఇప్పుడు ప్రభుత్వం నిర్వహిస్తున్న hostels 22 అని మనవి చేస్తున్నాను. ఈ 22 hostels గురించి ప్రభుత్వం జేస్తున్నట్టి ఖర్చు 2,22,400 రూపాయలు. తర్వాత మన రాష్ట్రంలో ప్రస్తుతం 318 subsidised hostels నిర్వహింపబడుతున్నవి. ఈ hostels కుగాను 12,60,300 రూపాయలు grants

క్రింద ఖర్చు అవుతున్నది. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో 100 టికి 10 చొప్పున ఈ grants ను అభివృద్ధిపరుస్తూ hostels లో విద్యార్థులకు ఎక్కువ వసతి కల్పించడానికి ప్రభుత్వం మరో స్కీము తయారుచేసింది. ఇవిగాక scholarships ప్రభుత్వం ఏర్పాటు జేస్తున్నది. ఈ scholarships ల క్రిందను సుమారు 10,00,000 రూపాయలు ప్రతి ఏటా ఖర్చు అవుతున్నది. 1,40,000 రూపాయలు ఖర్చు అగుచున్నది. Second Five Year Plan లో Additional Grants ను scholor ships ను ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం ఆమోదించింది. తరువాత మంచినీటి సౌకర్యంగురించి bath rooms మున్నగు ఏర్పాట్ల గురించి ప్రతిఏటా మనప్రభుత్వం 368 వేల రూపాయలు ఖర్చు పెడుతున్నారు.

ఇండ్లవసతుల గురించి ప్రభుత్వం యీ ఏడాది వారికున్నటువంటి grant అంతా కూడా తొందరగా—చాలా కాలంనుంచి విచారణలోవున్న ఈ యిండ్ల వసతుల సమస్యలంతా—పరిష్కారం చేయాలని అదనంగా సిబ్బందినివేసి యీ grantలను ఖర్చు పెట్టాలని వారిని హెచ్చరించడం జరిగింది. Emergency Rules క్రింద acquisition proceedings జరిపించి యిండ్ల సమస్యను తొందరగా పరిష్కారం చేయాలని చెప్పడంవల్ల యీ ఏడాది ఎక్కువగా యిండ్లు వెంటనే ఏర్పాటు చేయడానికి ప్రభుత్వానికి అవకాశం కలిగిందని చెప్పడానికి సంతోషిస్తున్నాను.

తరువాత removal of untouchability గురించి కేంద్రప్రభుత్వంవారు కొన్ని శాసనాలు చేసినారు. మన రాష్ట్ర ప్రభుత్వంకూడా యిదివరకు 1938లో ఒకశాసనం చేసిన సంగతి, 1947లో మరొక శాసనం చేసిన సంగతి మీకుతెలిసినదే. అదికాక కేంద్ర ప్రభుత్వం యిటీవల 1955లోనే ఒక చట్టం చేసినది. అది జూన్ ఒకటవ తేదినుంచి అమలులోవున్నది. ఈ చట్టాన్ని ఖచ్చితంగా అమలుపరచడానికి పోలీసు అధికారులకు కలెక్టర్లకు ముందుగా హెచ్చరికలు చేయడం యీ చట్టం యొక్క మంచిచెడ్డలు ప్రజలందరుగుర్తించేటట్లు ప్రభుత్వం ప్రతినెల 30-తేదిన హరిజనోత్సవ కార్యక్రమాలు సాగిస్తున్న విషయంకూడా గౌరవసభ్యులకు తెలిసినదే. దానినిగురించి Government of India వారు 205 వేల రూపాయలు grant 1955—56కు కూడా మంజూరు చేయడం జరిగింది.

ప్రభుత్వం యికముందు చేయబోయే కార్యక్రమాల గురించి క్లుప్తంగా మనవి చేస్తున్నాను. ఇంతవరకు చెప్పిన కార్యక్రమాలు కాక అదనంగా యిండ్ల స్థలాలు ఏర్పాటేకాకుండా యిండ్ల నిర్మాణం చేసుకోడానికికూడా ఒక పథకం తయారు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. అంతేకాకుండా వారియొక్క ఆదాయాన్ని

Sri G. Latchanna] [20th March 1956

అభివృద్ధి పరచడానికిగాను చేతి వృత్తులు co-operative పద్ధతులమీద అభివృద్ధి పరచడానికి, కొన్ని గృహపరిశ్రమలు అభివృద్ధి చేయడానికి ఒక పథకం తయారు చేయడం జరిగివున్నది.

Harijan Welfare Committee అనే ప్రత్యేకమైన కమిటీ రాష్ట్రానికి ఏర్పాటయినది. ఆ Committee లో వున్నటువంటి సభ్యులందరూ హరిజన సభ్యులే కాకుండా జిల్లాలలో ఒకరిద్దరు non-officials కూడా Committee సభ్యులుగా వుండి ప్రభుత్వం చేస్తున్న కార్యకలాపాలగురించి సలహాలు యిచ్చే కృషి జరుగుతున్నదని మీ కందరికి తెలుసును.

Backward Classes కు సంబంధించినంతవరకు ప్రభుత్వం విద్యాభివృద్ధికి గాను ప్రత్యేక సహాయంచేస్తున్నది. మనకు యిప్పుడు యీ రాష్ట్రంలో 7,004 మంది backward classes ప్రజలున్నట్టుగా మన లెక్కలను బట్టి తెలుస్తున్నది. వీరికిగాను ప్రభుత్వం ఇస్తున్నటువంటి 5 లక్షల రూపాయలు scholarships మున్నగువాటికి ఖర్చుపెట్టడానికి ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్నది. ఈ ఏడాది 4,53,200 రూపాయలు 1333 students కు scholarships క్రిందను Boarding grants క్రిందనూ ఇవ్వడం జరిగిందని మనవిచేస్తున్నాను. వచ్చే ఏడాది Backward classes వారికికూడా యిండ్ల వసతుల ఏర్పాటుకు ఒక లక్ష రూపాయలు budget లో కేటాయించిన సంగతి సభ్యులు గమనించి వుంటారని ఆదేవిధంగా High schools లో చదువుకుంటున్న విద్యార్థులకుకూడా scholarships యివ్వ డానికిగాను 10 వేల రూపాయలు అదనంగా ప్రభుత్వం మంజూరు చేసినసంగతి గమనించివుంటారని ఆశిస్తున్నాను. ఆవిధంగా 5 లక్షలు కాకుండా 650 వేల రూపాయలు వచ్చే ఏడాది Bakward classes కు ఇండ్ల వసతి గురించి, High school లో చదువుతున్న పిల్లలకు scholarships ఇవ్వడానికి అదనంగా 20 వేల రూపాయల grant మంజూరు చేసినది ప్రభుత్వం. ఇదికాక విముక్త జాతుల యొక్క అభివృద్ధి ప్రణాళిక గురించి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నది. మన రాష్ట్రంలో 2,02,343 మంది విముక్త జాతి ప్రజలున్నారని లెక్కలనుబట్టి తెలుస్తున్నది. వీరి విద్యాభివృద్ధికిగాను 29 Feeder Reclamation Elementary Schools ప్రభుత్వం నిర్వహిస్తున్నది. వీరి పిల్లలకు ప్రత్యేకంగా మంచి అలవాట్లు ఏర్పాటుచేయడానికి నెల్లూరులో ఒక ప్రత్యేకమైనటువంటి విద్యార్థివసతి గృహం కేంద్ర ప్రభుత్వ సహకారంతో మన ప్రభుత్వం నిర్వహిస్తున్నది. దానిలో పిల్లలను తల్లిదండ్రులనుండి వేరుచేసి చక్కని అలవాట్లు విద్యగడపడానికి ప్రత్యేక ప్రయత్నం జరుగు తున్నది. విద్యార్థి వసతి గృహానికి బాలానంద పేరుతో Training Centre గా అభివృద్ధి పరచడానికి ఈ పంచవర్ష ప్రణాళికలో కూడా ప్రత్యేక

scheme ను ప్రభుత్వం ఆమోదించివున్నది. వీరియొక్క ఆరోగ్యాభివృద్ధిగురించి State Government 25 వేల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. వీరికి ఒక ప్రత్యేకమైనటువంటి Advisory Board ను వేయడం అవసరమా అనే విషయం ప్రభుత్వ పరిశీలనలోనున్నది. సాధ్యమైనంత త్వరలో వీరికి ఒక ప్రత్యేక రాష్ట్రసలహా సంఘాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని నేను మనవిచేస్తున్నాను. రెండవ పంచవర్ష ప్రణాళికలో విముక్త జాతులకు సంబంధించి 59 వేల రూపాయల విలువైన schemes లు కేంద్ర ప్రభుత్వంయొక్క ఆమోదం పొందినవని తెలియజేయడానికి సంతోషిస్తున్నాను.

1956-57 లో Sugalis Yenadis మున్నగు విముక్త జాతులకు సంబంధించి విద్యాభివృద్ధికి 50,600 వేల రూపాయలతో ఒక స్కీము ఉన్నది. బిట్రగుంటలోని School అభివృద్ధి పరచడానికి నిర్వహించడానికి 11,200 రూపాయలకు ఒక scheme, విముక్త జాతుల అభివృద్ధి ప్రణాళికలకు సంబంధించి 160 వేల రూపాయలు ఒక scheme, విముక్త జాతులకు గృహవసతులు ఏర్పాటు చేయడానికి 22 వేల రూపాయల స్కీము, తరువాత Government Aid కు సంబంధించి 71 వేల రూపాయలకు ఒక స్కీము ఉన్నాయి. మొత్తం 3,15,700 రూపాయలు విముక్త జాతుల అభివృద్ధికిగాను 55-57 లో ఖర్చుపెట్టడానికి ప్రభుత్వం పథకం తయారుచేసినది. అది కేంద్ర ప్రభుత్వం ఆమోదంపొందినది. ఈవిధంగా మన ప్రభుత్వం తమకున్నటువంటి అవకాశాలలో తన శక్తి కున్నంత వీలునుబట్టి మన రాష్ట్రంలో ఎక్కువగు కష్ట జీవులై సాంఘికంగా, ఆర్థికంగా, బాధలలో వున్నటువంటి మన ప్రజలయొక్క అభివృద్ధిగురించి ప్రభుత్వం చేస్తున్నటువంటి కృషి తమకందరకు తెలిసినదే. కనుక ఈ Budget Demand ను అందరూ ఏకగ్రీవంగా ఆమోదిస్తారని ఆశిస్తూ సభ్యులు Cut motions ద్వారా ఇచ్చే సలహాలను అన్నింటినీ ...

MR. SPEAKER :—Cut motions ను గురించి తరువాత చెప్పవచ్చు.

THE HON. SRI G. LATCHANNA :—అందుచేత ఈ cut motions కు సంబంధించి Speaker గారు వాటిని ప్రతిపాదించిన తరువాత మనవి చేస్తాను.

Mr. SPEAKER :—జవాబులో తమరు వివరాలు సెలవీయవచ్చును.

SRI P. GUNNAYYA :—On a point of information, Sir. Finance Minister గారు Education Demand పై చేసిన ఉపన్యాసంయొక్క కాపీలు సభ్యులందరికీ అందజేశారు. అది చదువుకొని సలహా లివ్వడానికి మాకు

అవకాశం కలిగింది. అలాగే Social Welfare Demand పై మంత్రిగారు చేసిన ఉపన్యాసం కాపీలు కేపటికయినా యిచ్చే ప్రయత్నంచేస్తారా?

MR. SPEAKER :—ఇది statement కాదు. ఉపన్యాసం విన్నాంకదా అందరము.

SRI P. GUNNAYYA :—ఆ ఉపన్యాసంయొక్క కాపీ యిస్తారా?

THE HON. SRI G. LATCHANNA :—అధ్యక్షా, ఇప్పుడు నేను ప్రత్యేకంగా notes వ్రాసుకొనివచ్చి దానిమీద సభ్యులకు నాకు తెలిసిన విషయాలు తెలియజేయడమైనది. నా ఉపన్యాసం కాపీలు కావాలంటే, రెండు మూడు రోజులలో ఇవ్వడానికి అభ్యంతరములేదు.

MR. SPEAKER : Motion moved :

"That the Government be granted a sum not exceeding Rs .89,52,700 under Demand XXII—Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes."

SRI P. SUNDARAYYA : Sir, I move the cut motion (No. 394) standing in my name.

"To reduce the allotment of Rs.89,52,700 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100."

ఇండ్ల వసతి కనీస వేతనాలు వ్యవసాయ కూలీలకు, హరిజనులకు గిరిజనులకు ఏర్పాటు చేయకుండా కనీస విద్య, వైద్య సౌకర్యాలు కలిగించకుండా ఉండే ప్రభుత్వ విధానాన్ని చర్చించడానికి.

SRI S VEMAYYA : Sir, I move the cut motion (No 400) standing in my name.

"To reduce the allotment of Rs 89,52,700 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100.

(To urge Government not to demand any contribution from Harijans and other poorer backward communities which was contemplated in G.O. Ms. No. 1436, dated 27—7—1955.)

SRI A. KALESWARA RAO: Sir, I move the cut motion (No 405) standing in my name.

"To reduce the allotment of Rs 89,52,700 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100.

(To criticise the Government for not making provision for giving pattas to the poor people who had been living in Government vacant sites and for granting house sites to the houseless poor in Vijayawada).

SRI M NAGI REDDI. Sir, I move the following cut motion (No. 420):

> " To reduce the allotment of Rs. 89,52,700 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100."

వలయప్పన్ కమిటీ సిఫార్సులను ప్రభుత్వము అమలు పరచుటను గురించి ప్రభుత్వము చర్చించుటకు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA: Sir, I have given notice of a cut motion, which I do not find in the list of cut motions, to discuss the Government's policy regarding granting of house-sites.

MR SPEAKER: You can now move the cut motion.

SRI VAVILALA GOPALAKRISHNAYYA. Sir, I move:

> " To reduce the allotment of Rs. 89,52,700 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100."
>
> (To discuss the Government's policy regarding the grant of house-sites)

SRI G. SURYANARAYANA: Sir, I move the cut motion (No. 428) standing in my name.

> " To reduce the allotment of Rs. 89,52,700 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100."

(హారిజనులకు యిండ్లస్థలములు సక్రమముగా యివ్వని విషయము గురించి.

SRI M SATYANARAYANA RAJU : Sir, I may be permitted to move a cut motion to discuss the Government's policy in not granting house-sites to Harijans properly.

MR. SPEAKER : It is the same as the one moved by Sri G. Suryanarayana. So, I will take it that the cut motion is moved by you and Sri G Suryanarayana.

Now, the cut motions and the Demand are before the House for discussion.

I want to fix eight minutes for each Member because there are as many as 28 members offering to speak on this Demand. I want to give equal opportunities to all as there is a complaint that the earlier speakers are getting more time and the speakers at the close of the debate are getting less time.

SRI V. KURMAYYA :—అధ్యక్షా, ఇది హరిజనడిమాండు కాబట్టి హరిజన మెంబర్లు మాట్లాడుటకు ఇంకా కొంచము ఎక్కువ t me ఇప్పించవలసిందిగా కోరుతున్నాను.

So, I request the Hon. Speaker to allow some more minutes for the Harijan members because the subject relates to Harijans, Scheduled Castes, Tribes and other backward classes.

Mr. SPEAKER : I wish to bring to the notice of the hon Member Sri V. Kurmayya that the list I have with me contains only 3 names of non-Harijans and the others are all Harijans and Backward Class Members. So, let the 8-minute rule, stand.

SRI S. VEMAYYA :—అధ్యక్షా, మంత్రిగారు మనకు అందించినటువంటి బడ్జెటు allotment, గత సంవత్సరముకంటే ఈ సంవత్సరము తగ్గిపోయిందని నేను మనవిచేస్తున్నాను. ముఖ్యంగా అక్కడ అంకెలను చూచినట్లయితే 1955—56 సంవత్సరముకంటే ఇప్పుడు 17 లక్షలకు తగ్గినట్లుగా కన్పిస్తున్నది. ముఖ్యంగా విద్యాశాఖమీద, పబ్లిక్ హెల్తుమీద ఎక్కువగా తగ్గింది. ఇప్పుడు ఇచ్చిన బడ్జెటు మెమోరాండములో 27 లక్షలు తగ్గింది. అది సివిల్ వర్క్సు క్రింద allot చేశాము అని నోటు ఇచ్చారు కాని రెండవ పంచవర్ష ప్రణాళికలో మాత్రము కొంత చూపించారు. ముఖ్యముగా ప్రభుత్వము అవలంబించే విధానము సక్రమంగా

లేదు మన రాష్ట్రంలో దగ్గరదగ్గర 70 లక్షలు వెనుకబడిన జాతులు, 22 లక్షలు షెడ్యూల్డుతరగతులు, 4 లక్షలు షెడ్యూల్డు ట్రైబ్సు ఉన్నారు. వీరంతరు మొత్తం రాష్ట్ర జనాభాలో సగభాగమువరకు ఉన్నారు. వీరిక్రింద allot చేసిన ప్రణాళిక చాలా తక్కువగా ఉన్నది. గత ప్రభుత్వము హరిజనుల ఇండ్ల స్థలములకొరకు 10 లక్షల రూపాయిలు Contribution Fund మాదిరిగా ఒక fund ఇచ్చారు. అది ఈ మార్చి 31-వ తేదితో అయిపోతుంది. Staffనుకూడా తీసివేస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ సంవత్సరము మీరు అటువంటి fund ఏమీలేకుండా చేశారు. 1947 సంవత్సరములో ప్రకాశంగారి ప్రభుత్వంలో కోటిరూపాయిలు fund ఇచ్చారు. దీనిని ఖర్చుపెట్టిన తర్వాత fund replace చేయు విధానము dis-continue చేశారు. గత సంవత్సరం ప్రభుత్వముకూడా 10 లక్షల రూపాయిలు fundను, హరిజన upliftకు అని చెప్పి set apart చేసినారు. చివరకు దానిని కూడా discontinue చేశారు. అది సబబుగా లేదని మనవి చేస్తున్నాను. హరిజనుల ఇండ్లస్థలముల గురించి పదేపదే చెప్పడం జరుగుతున్నది. ఈ ప్రభుత్వం గత ఒకటి, రెండు సంవత్సరములనుంచి Acquisition Actను amend చేస్తాము అని చెబుతున్నారు. ఈ Land Acquisition Act హరిజనులకు సంబంధించినటువంటి, వెనుకబడిన జాతులకు సంబంధించినటువంటి, ప్రభుత్వ కార్యక్రమాలకు చాలా ఇబ్బందికరంగా ఉన్నది. దానిని సవరించమని పదే పదే చెబుతున్నాము. కాని ఇప్పటివరకు సవరించలేదు. ఎంతకాలమునకు సవరిస్తారో నాకు అర్థము కావడములేదు. ఎంతత్వరగా సవరిస్తే ప్రభుత్వ కార్యకలాపాలకున్ను house sites ను అంత త్వరగా పరిష్కరించడానికి వీలవుతుందని మనవి చేస్తున్నాను. దీనివల్ల అనేక విషయాలలో ప్రతి అడుగడుగుకు ఆలస్యము అవడము కూడా జరుగుతున్నది. మంత్రిగారు నేను ఎన్నో Cut motions ఇచ్చాను అన్నారు. ప్రతి విషయము ప్రభుత్వదృష్టికి తీసుకురావడముకొరకు అన్ని డిమాండ్లమీద 400 cut motions ఇచ్చినాను. ఈ డిమాండుకు సంబంధించినంతవరకు ఎక్కడెక్కడ నీటివసతులు, లేక, ఇండ్లస్థలాలు లేక బాధపడుతున్నారో వాటినన్నింటిని ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చుటకు వీటినన్నింటిని ఇచ్చినాను. నేనుఇచ్చినవన్నీ ఇక్కడ రాలేదు. ఇండ్లస్థలముల సమస్య 10 సంవత్సరములనుంచి పెండింగులో ఉన్నది.

నిన్నటిరోజు కర్నూలుజిల్లా, నంద్యాలతాలూకా కోరడమద్ది గ్రామం కొంత మంది హరిజనులు మంత్రిగారిని వారి బంగళాలో కలుసుకొని 1946 సం॥మునుంచి ఇప్పటివరకు దరఖాస్తులు పెట్టుకున్నాకాని ఆ స్థలములు వారికి ఇవ్వలేదని చెప్పు కొన్నారు. వారికి దరఖాస్తులు పెట్టుకోవడానికి తిరగడానికి దాదాపు 1000

Sri S. Vemayya] [20th March 1956

రూపాయలవరకు ఖర్చుపెట్టుకున్నాము అనికూడా చెప్పారు. వారిదగ్గరనుంచి Contribution కూడా తీసుకున్నారు. కాని ఇంతవరకు ఆ స్థలములు వారికి ఇవ్వలేదు. ఆ స్థలములలో ఇప్పుడు వారు గడ్డివాములు వేసుకొన్నారు. స్థానికంగా ప్రక్కన ఉన్నవారు వారిని బాధపెడుతున్నారు. దానికి ప్రభుత్వమువారు ఎటువంటిచర్యలు తీసుకోవడములేదు. కనీసం House sites ఇచ్చే విషయములో గ్రామంలోఉన్న స్థలాలను acquire చేసి, వాటిల్లో ఇదివరకే ఇండ్లుకట్టుకున్నవారికి నసముకలుగకుండా గ్రామకంఠములలోవున్న కొళ్లీస్థళము, లేనివారికి యివ్వవలసివున్నది. ఈ Sites వెంటనే Applications call for చేసి, అర్జీలు పెట్టుకున్నవారికి ఇవ్వడానికి ప్రభుత్వానికి ఏమి అడ్డంకువచ్చిందో నాకర్థము కావడములేదు.

అనేక గ్రామాలలో పోరంబోకు భూములలోను పట్టా భూములలోను యిండ్లుకట్టుకొని వున్నారు. వాటిని వెంటనే village poramboke గా transfer చేయాలనే సమస్య ప్రతీచోటా ఉంటున్నది. ఈ విషయంలో ప్రభుత్వం చర్యతీసుకొనుటకు ఎటువంటి ఆటంకములూలేవు. స్థానికంగాఉన్న establishment తో పనిచేయడానికి వీలవుతుంది. అదేవిధంగా ఇళ్లస్థలాల విషయంలోకూడా ప్రభుత్వం ఏమీచేయుటలేదు. అనేకచోట్లనుండి ప్రజలు ఇళ్ల స్థలాలకొరకు దరఖాస్తులు పెట్టుకొంటున్నారు. వాళ్ళమీద కేసులు పెట్టడం జరుగుతున్నవి. అది specific గా చెప్పుటకు ఇప్పుడు నాకు ఎంతో వ్యవధిలేదు. కనక ఆ విషయం వదిలివేయుచున్నాను. నీటి పారుదల విషయంలో ఒక ఉదాహరణ చెబుతున్నాను. 1935 సం॥లో Pydison అనువారు Labour commissioner గా ఉన్నప్పుడు Pydisonpet కట్టినారు.

అక్కడి ప్రజలు అప్పటినుంచి యింతవరకూ మంచినీటి బావులకొరకు ధరఖాస్తులు పెట్టుకుంటున్నారు. నేను 1952 సం॥నుంచికూడా ఆ విషయమును మంత్రివర్గముయొక్క దృష్టికి తీసుకొనివస్తున్నాను. ఒక బావిఉన్న గ్రామంలో ఇంకొకబావి త్రవ్వించడం జరుగుచున్నదిగాని ఆవూరికి యింతవరకు బావిని provide చేయలేదు. ఈ విధంగా బావులున్నచోటులోనే త్రివ్విస్తూ లేనిచోట్ల అసలు త్రవ్వకుండాఉండడం జరుగుచున్నది. బావులు త్రవ్వించడంలోకూడా అనేక అన్యాయములు జరుగుచున్నవి. బావి త్రవ్వించడానికి Contractors ను నియమిస్తారు. scheduled Castes కు సంబంధించిన ప్రదేశంలో బావి త్రవ్వాలని ఉంటే ఆ Contractors, Caste Hindus కి అనువయినచోట్ల ఈ బావిని త్రవ్వకోవడం జరుగుచున్నది. అందుచేత scheduled కులాలవారు నీటికి ఇబ్బంది పడు

చున్నారు. వీళ్లు మళ్లా దరఖాస్తు పెట్టుకుంటారు. మళ్లీ బావి త్రవ్వడానికి sanction అయినప్పటికీ వాళ్లకు అందుబాటులో ఉండేటట్లు బావులు త్రవ్వడం జరగదు. ఈ విధంగా వీరు నీరు అందుబాటులోలేక బాధపడుతున్నారు. ఆత్మకూరు తాలూకాలోని గండ్లవీడు గ్రామంలో హరిజనులకు వెనుకబడిన జాతులకొరకు ఒక నూతిని త్రవ్వించారు. నీరు తోడుకొనుటకు హరిజనులు వెళ్లినారు. అక్కడ వీరినందరిని నీరుతోడుకోనివ్వకుండా ఆటంకపరచినారు. ఆ బావి scheduled castes కొరకు త్రవ్వినారు. కాని అక్కడ ఇట్టి అన్యాయంజరిగినది. గవర్నమెంటు బావులు అనేకచోట్ల ఉన్నాయి. ఆ బావిలోని నీరు అన్నికులాల వారు ఉపయోగించుకోవచ్చును. అస్పృశ్యతా నివారణకుగాను కొన్ని చట్టాలున్నాయి. ఈ చట్టంలోని అంశములను ప్రజలు సరిగా పాటించుటలేదు. ప్రభుత్వోద్యోగులు ఈ విషయమై జోక్యం కల్గించుకొనుటలేదు. ఈ అస్పృశ్యతను తొలగించుటకుగాను ఏదో చట్టంచేశామని మంత్రిగారు అనేకసార్లు చెప్పినారు. కేంద్ర ప్రభుత్వంవారు చేసినచట్టంకూడావున్నది. అదికూడ ఇంతవరకు సరిగా అమలు జరగడంలేదు. కోవూరుకు ప్రక్కన పోతిరెడ్డిపాలెం అనే గ్రామం ఉన్నది. అక్కడ ఒక హరిజనుడు చనిపోయినాడు. ఆ శవమును Public way మీదుగా తీసుకుపోనీయకుండా ఒకపూటవరకు Caste Hindus ఆపివేసినారు. డొంక మార్గానకూడ తీసుకుపోనీయలేదు. పోనీ, వారి పొలాలలోకి తీసుకొని వెళ్లుటకు సరియైనదారిలేదు. Government public way లోనుంచికూడ పోనీయకుండా అటకాయిస్తోంటే ప్రభుత్వం వారిమీద ఏమీచర్య తీసుకోలేదు. దీనినిగురించిన్నీ ఆత్మకూరు తాలూకా గండ్లవీడు బావినుగురించికూడా నేను రిపోర్టు వ్రాశాను. "మేము పరీక్షించాము, వారికి warning యిచ్చినాము, కేసుపెట్టవలసిన అవసరంలేద"ని జవాబుమాత్రం పంపించారు.

ఇప్పుడు Prohibition Act ఉన్నది. దానికి ప్రత్యేకమయిన సిబ్బందిని నియమించినారు. దానినిగురించి కొన్ని కేసులుకూడా పెట్టినారు. కాని ఈ untouchability క్రింద ఎన్ని కేసులు పెట్టినారు ? అసలు దీనినిగురించి ఏమి జరుగుతోంది ? un-touchability act ను ఎవరైనా పాటిస్తున్నారా ? అని ప్రశ్న వేసుకుంటే, జవాబు లేదని తెలుస్తుంది. ఎవరూకూడ సరిగా ఈచట్టం పాటించుట లేదని తెలుస్తుంది. దీనినిగురించి ప్రభుత్వోద్యోగులు ఏమీ జోక్యంకలిగించుకోడంలేదు. హరిజనులకు, Caste Hindus కునూ మధ్య తగాదాలువస్తున్నాయి. మనరాష్ట్రంలో ఈ untouchability Act వచ్చి ఎంతకాలమయింది ? ఇంతవరకు ఎన్ని కేసులలో ప్రభుత్వం సహాయంచేసింది ? ఈవిధంగా హరిజనులకు Caste

Sri S. Vemayya] [20th March 1956

Hindus కు మధ్య తగాదాలువస్తుంటే ఒక్క జిల్లాలో, ఒక్క కేసులోనైనా హరిజనులకు legal assistance యిచ్చినట్లు కనబడదు.

ఈ legal assistance అనేది నామకార్థంగా పేపర్లమీదనే ఉండిపోయిందికాని దీనిని అమలుపరచడానికి ప్రభుత్వం చర్యతీసుకోలేదు. దానిని ఇప్పటికయినా అమలుచేస్తారా ? అని అడుగుచున్నాను. వెనుకబడిన జాతులకు లోగడ free గా house sites యిచ్చుటగాని, బావులు త్రవ్వించడంగాని జరిగేది. ఇప్పుడు అటువంటివారి దగ్గర contribution వసూలుచేయమని చెబుతున్నారు. అనేకచోట్ల హరిజనులుకూడ కొంత contribution ఇచ్చి బావి త్రవ్వించుకొని, మాకు సహాయంకావాలి అన్నట్లయితే, ప్రభుత్వం సహాయంచేసే పరిస్థితిలోలేదు. Feasible గా వీళ్లందరిదగ్గర contribution తీసుకోవాలని G. O. లో ఉన్నది. ఆయాప్రదేశాలలో ఉన్నటువంటి ఉద్యోగస్థులు ఆ G. O. సంగతి ఎవ్వరికీ చెప్పటలేదు. "మీరు contribution ఇస్తేనేగాని మీకు ఇళ్లస్థలాలుగాని, బావులుగాని ఇవ్వము" అని చెబుతున్నారు. హరిజనులు, వెనుకబడిన జాతుల వారు అందరూకూడ ముఖ్యంగా వ్యవసాయముపై ఆధారపడి ఉంటారు. వ్యవసాయ రంగంలోకూడ రైతులకు లాభదాయకమైన చట్టాలను ప్రభుత్వంచేయలేదు. Board standing order 15 లో paragraph 88 లో reservation of lands అని ఉన్నది. Composite state లో నున్నప్పుడు దానినిగురించి హరిజనులకు 6 లక్షలఎకరాల భూమిని ప్రత్యేకించారు. ఈ రిజర్వుచేసిన భూములను ఇతరులెవ్వరూ సాగుచేయకూడదని షరతుఉంది. అన్యాక్రాంతముచేసిన భూములను resume చేసి స్వాధీనంచేసుకుంటారు. నెల్లూరుజిల్లాలోని బుచ్చిరెడ్డిపాలెం ఫిర్కాలో, అల్లూరుఫిర్కాలో అన్యాక్రాంతముచేసిన భూములు చాలా ఉన్నవి. అక్కడవున్నటువంటి హరిజనులకు ఇవ్వబడిన భూములను వీరు అమ్ముకోడం, ఇతరులు కొనుక్కోడం ఇటువంటివి జరుగుతున్నాయి. వీటినన్నింటిని resume చేయాలని Board standing order లోవుంది. దానిని పురస్కరించుకొని ఎన్ని రిపోర్టులుచేసినాకూడ అక్కడవున్నటువంటి స్థానికాధికారులు ఎంతమాత్రం శ్రోక్యం కలిగించుకోడంలేదు. ఎందువల్ల ఈ భూములను resume చేసి, re-assign చేయడంలేదో నాకు అర్థంకావడంలేదు. ఎక్కడైనా చెరువులు, తోటభూములు disband చేసినపుడు హరిజనులకు కొంతభూమిని తప్పకుండా ప్రత్యేకించాలని Board standing order లో ఉంది. దానిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఉద్యోగస్తుడు పనిచేయాలనివుంది. రాజకీయబాధితులకు అనేకచోట్ల చెరువు భూములు పట్టాలకుయిచ్చి వేశారు. కొత్తసంగల్లు

20th March 1956] [Sri S. Vemayya

బుచ్చిరెడ్డిపాలెం దగ్గరవున్న రేబాల గ్రామంలో కొంత అడివినికూడ deforest చేశారు. మా జిల్లాలోని వావిళ్ల, పురిణి, మొదలయిన తాలూకాలలో కొన్ని చెరువులను disband చేశారు. ఆవిషయంలో హరిజనులకు ఏమైనా భూములు కేటాయించారా అని నా ప్రశ్న.

మేము కొంతమంది ఉద్యోగస్థులకు ఆ Board standing order ను గురించి చెప్పినను ఎందుకు లెక్కచేయకున్నారో తెలియలేదు ? ఇలా భూములను reserve చేసేపద్ధతి బ్రిటిష్‌వారి కాలంలో 1921 నుండి ఉన్నప్పటికి ఇప్పుడు రాజకీయ బాధతులకు మాత్రమే రిజర్వుచేస్తున్నాము, హరిజనులకు లేదని చెప్పుతున్నారు. కాని Board standing order చూసినట్లయితే శివాయిజమానుంచీ అతనియొక్క అనుభవం గమనించక వారిని evict చేయడానికి ఎంతమాత్రం అవకాశంలేదని, దానిని పట్టాలు ఉచితంగాగాని Market value మీదగాని ఇవ్వాలని చెప్పి తెలుస్తుంది. ఇప్పుడు హరిజనులకు కాకుండా రాజకీయ బాధితులకు మాత్రమే ఈ reservation చేయడం జరుగుతున్నది. దానిని ఎంత త్వరగా తొలగించితే అంత మంచిదని మనవిచేస్తున్నాను. Board standing orderలో ఉన్నటువంటి విధానాన్ని ఈ reservation పద్ధతిలో అవలంబించాలని చెప్పుచున్నాను. తరువాత ఇదివరకు ఇచ్చినటువంటి భూములను వారి స్వాధీనంలో లేకుండాపోయిన భూములను resume చేసి హరిజనులకు reassign చేయాలని మనవి చేస్తున్నాను. కోవూరు తాలూకా బుచ్చిరెడ్డిపాలెం ఫిర్కాలోని కొత్తవంగల్లు, కొండూరుపాలెం గ్రామాలలోని భూములను ఇతర కులాలవారికి ఇవ్వడం జరిగింది. వాటిని మళ్లా హరిజనులకు ఇప్పించవలసిందని మనవి చేస్తున్నాను.

ఈ hostels విధానంలో ఒక విషయమును ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. హరిజనుల hostels నన్నింటినీ ప్రభుత్వం వారు స్వాధీనంచేసుకొని నడిపినట్లయితే బాగుంటుందని మేము సలహా యిచ్చినాము. ఆ hostels ను గవర్నమెంటువారు తీసుకుంటే బాగావుండదు. కాబట్టి మేము తీసుకొని నడుపుతామని కొంత మంది అంటున్నారు. ఇప్పుడు Government hostels లో సరియైన వసతులు లేక వారు చాలా ఇబ్బందులు పడుచున్నారు. 10% Additional grants ఇచ్చే పద్ధతి ఉన్నప్పటికిన్ని hostels లోకూడ అయ్యాది కొందరకు ఇవ్వడం, అసలు కొందరకు ఇవ్వకపోవడం జరుగుతున్నది. Additional grants ను uniform గా అన్ని hostelsకూ యివ్వాలని చెప్పి మనవి చేయుచున్నాను. ఈ Scholarship, Boarding grants ఇచ్చే పద్ధతిలో "Labour Inspector కు ఏమీ సంబంధంలేదు. నేను ఇచ్చినట్లయితేనే తీసుకోవాలి"ని Head Master అనడం,

Voting of Demand for Grant for the year 1956-57—(contd.)
Demand No. XXII—Welfare of Scheduled
Tribes, Castes and other Backward Classes.

Sri S. Vemayya] [20th March 1956

"Head master కాదు, నేనే ఇవ్వాలని" Labour Inspector అనడంవలన మేనేజరు ఏమీ చెప్పలేక పోవడం జరుగుతోంది. ఇది త్రిశంకు స్వర్గంవలె తయారైనది. ఈవిధంగా 3 ప్రభుత్వాలు నడుపుతున్న పద్ధతిగా వుంటున్నది. విద్యార్థులు ఇబ్బంది పడుచున్నారు. Head master ఎవరినీ లెఖ్ఖ పెట్టకుండా అధికారం చలాయిస్తున్నాడని అక్కడి ప్రజలు నాకు రిపోర్టుచేశారు. దీనిని త్వరగా rectify చేయడానికి ప్రభుత్వం పూనుకోవాలని మనవి చేస్తున్నాను.

[At this stage Mr. Deputy Speaker occupied the Chair.]

*Sri V. KURMAYYA.—ఉపాధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ Demandను బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచాను. ప్రభుత్వము Tribal Communitiesకు చేస్తున్న సేవ చాల అమోఘం. హరిజనులకంటే ఎక్కువగా బట్టలు లేకుండా Hospitals లేకుండా తరతరాలుగా బాధ పడుతున్నట్టి కొండజాతులను ఉద్ధరించటకుగాను కాంగ్రెసు ప్రభుత్వం మంచి స్కీములు వేసి మన రాష్ట్రానికి దాదాపు 25 లక్షల రూపాయలను రాబోయే సంవత్సరానికి కేటాయించి వాళ్ళను ఉద్ధరించడానికి ప్రయత్నం చేయడం అటువంటి portfolio ను ముఖ్యంగా Backward classesకు చెందినటువంటి లచ్చన్నగారికే ఇవ్వడం చాల సంతోషకరమైన విషయం. 1948 సంవత్సరంలో నేను మంత్రిగా ఉండగా Tribal communities కు ఎక్కువ కృషి చేయాలనే ఉద్దేశ్యంతో Thakkar Babaకు వ్రాస్తే అక్కడ ఆదిమవాసుల ప్రథమ సమావేశం జరిపారు. అప్పటినుంచి Tribal communitiesకు సేవచేయుటకుగాను కేంద్రప్రభుత్వం మన Constitution ప్రకారం వచ్చిన తరువాత ఒకకమిటీనివేసి ఆ కమిటీద్వారా కొన్ని లక్షలు వారియొక్క భావి భాగ్యోదయానికి ఖర్చుపెట్టినందుకు, Tribal Communitiesమాత్రమేగాక భారత దేశంలోని ప్రజలందరుకూడా సంతోషించవలసిన విషయం. Tribal communities వచ్చిన తరువాత హరిజనులన్నా హరిజన సమస్యలన్నా హరిజనుల కష్టముపట్ల ప్రభుత్వానికి ఎటువంటి నిర్లక్ష్యం ఏర్పడిందో ప్రభుత్వం వారికి చేస్తున్న సహాయం అంతాకూడా సభ్యులకు మంత్రులకుకూడా తెలుసునని మనవిచేస్తున్నాను. Supplementary questions ద్వారాగాని, ఉపన్యాసాలలోగాని హరిజనుల ప్రశ్న రాకుండా ఉన్నరోజులేదు. వారిది ఒక పెద్దసమస్యగా ఉన్నది. హిందూ జాతిలో హిందువులచే అనగా త్రొక్కబడేటటువంటి ఒక పెద్దజాతి హరిజనులు. దానిని ఏ విధంగా ఉద్ధరించాలనే ప్రశ్న సంఘ సంస్కర్తలైన శంకరాచార్యులు, రామానుజాచార్యులు, బుద్ధుడు మొదలైనవారి

20th March 1956] [Sri V. Kurmayya

దగ్గరనుంచి గాంధీమహాత్ముని వరకుకూడా వచ్చినది. గాంధీగారి యుగంలో, అస్పృశ్యతా నివారణను కాంగ్రెసు నిర్మాణకార్యక్రమంలో ఒక దానినిగా చేర్చి హరిజనుల అస్పృశ్యతను రూపుమాపడానికి కాంగ్రెసు కంకణం కట్టుకొన్నది. అస్పృశ్యతా నివారణ చట్టం, దేవాలయ చట్టం మొట్టమొదటగా మద్రాసు ప్రభుత్వం చేసి ఇండియాలో పేరుపొందింది. Legislature నాయకుల దగ్గరనుంచి ఇతరులు అంపరకూడా "హరిజనులకెంత చేసినాకృతజ్ఞతలేదు" అని చెప్పుతున్నారు. హరిజనులకు Adult Franchise ఇచ్చిన తరువాత హరిజన సంఘాలమీద అగ్ర జాతులలో ద్వేషం ప్రబలింది. ప్రభుత్వమే systematicగా వాళ్లకు అపకారం చేయడానికి ప్రయత్నిస్తున్నదేమోననికూడా అనిపిస్తోంది. వారియొక్క ఉద్దేశ మేమిటో మాకు తెలియదు. ఈ budgetను బట్టిచూస్తే అలాగే తోస్తున్నది. అట్ట అడుగునఉండి అణగద్రొక్కబడి అస్పృస్యులుగా ఉన్నప్పటికీ భూమిని దున్ని పంటలు పండించి దేశానికి తిండిపెట్టేటటువంటి వాళ్లు హరిజనులు. ఏకులంలోనైనా బ్రాహ్మణులు, క్షత్రియులు, కమ్మవారు, వైశ్యులు, చివరకు కాపులలోను స్త్రీలు ఊడ్పులు ఊడుస్తారా అని అడుగుతున్నాను ఆ విధంగా చేసేది హరిజన స్త్రీలు, Backward classes స్త్రీలు. ఈ స్త్రీలు ఊడ్పులు ఊడ్చి పంటలు పండించితే ధాన్యాన్ని మాత్రం మీరందరుకూడా గరిసెలలో పాతరలలో నిలవచేసుకొని వాళ్లకు తిండిలేకుండా చేయడం న్యాయంకాదు. హరిజనులకు Scholarships అవసరంలేదు. పాఠశాలలు అవసరంలేదు. 50 లక్షల రూపాయలుకూడా ఖర్చు పెట్టనవసరంలేదు. ఒక్కరోజు మాలపల్లెలోనిగుడిసెలలో కాపురముండవలెనని చెపుతున్నాను. అటువంటి గుడిసెలలో కాపురముంటూ అంటరానివారుగా ఉండి దేశానికి తిండి పెట్టి పోషించేటటువంటి జాతికి 50 లక్షలు ఖర్చు పెట్టుతున్నామని చెప్పుకోనడం ప్రగల్భాలు కొట్టడమేనని అనుకుంటున్నాను. "అస్పృశ్యతా నివారణ చేయటకుగాను అహర్నిశలు కష్టపడి తనకు జన్మలేదు, జన్మ ఉన్నట్లయితే పాకీవాళ్లకులంలో జన్మిస్తానని" గాంధీగారు శపథం పూనారు. ఆ విధంగానే గాంధీగారు భంగీ Colonyలో నివాసం ఏర్పరచుకొన్నప్పుడే స్వరాజ్యం వచ్చిందిగాని బిర్లామందిరంలోనో లేక వార్ధా ఆశ్రమాలలో ఉన్నప్పుడు గాని మనకు స్వరాజ్యంరాలేదు. పాకీవాడికి, మాలవాడికి తిండి గలిగిననాడే నిజమైన Welfare state అవుతుందిగాని లేకపోతేలేదు. 1954-55 వ సంవత్సరంలో హరిజనులకొరకు ఒక కోటి ఒకలక్షరూపాయలు ఖర్చుపెట్టారు. 55-56 సంవత్సరానికి వచ్చేటప్పటికి Revised budgetలో కోటి రెండులక్షల రూపాయలపైన ఉన్నది. ఈ సంవత్సరం 85 లక్షల రూపాయలే ఖర్చుపెట్టదలచినది.

Sri V. Kurmayya] [20th March 1956

దీనినిబట్టి ఎన్నిలక్షలు తగ్గినాయో సభ్యులే ఆలోచించవలసిఉన్నది. దీనిలోకూడా హరిజన Demand మీద తగ్గినాయి. Backward communities కు ఇంకా 7 లక్షలు పెరిగినాయి. హరిజనులకు గత సంవత్సరంకంటె ఈ సంవత్సరం 10 లక్షలు తగ్గినాయి. Backward classes కు, విముక్త జాతులకు, Tribal communities కు ఎక్కువైనది. దీనినిబట్టిచూస్తే హరిజనులయందు నీరసభావం ఏర్పడిందేమోనని మేము ఊహించవలసివస్తోంది. మా ఊహ నిజంకావచ్చు. ఇండ్లస్థలాలకుగాని, బావులు త్రవ్వించడానికిగాని, బావులు repair చేయించడానికి గాని ఇందులో provide చేసినట్లేమి కనబడలేదు. అది ఎందుకు చెయ్యలేదో నాకు తెలియదు. దాదాపు 9 లక్షల 90 వేల రూపాయలు Scholarships క్రిందఉండేది. దానినికూడా తీసేశారు. రాబోయేటటువంటి General budget లో General funds నుంచికూడా రెండవ పంచవర్ష ప్రణాళికలో ఏర్పాటుచేసిన ప్రకారం అన్నికులాలలో 9 లక్షలమందికంటె ఎక్కువమంది చదువుకోనేవారు ఉన్నారు. అందువల్ల రాబోయే supplementary budget లోనైనా ఇంకా ఎక్కువ మొత్తం కేటాయించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. ఇండ్ల స్థలాల విషయంలో ఏమాత్రంకూడా పనిజరగడంలేదు. acquisition proceedings మొదలైనకారణాలు అనేకంఉన్నాయి. హరిజన Hostels విషయంలో కూడా వేమయ్యగారు చెప్పినట్లు Hostel manager కూడా Head master సంతకం తీసుకురావాలని ప్రభుత్వం అంటున్నారు. సంతకం లేకపోతే Hostel manager దొంగ attendance వేసుకొంటారేమోననే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఆ విధంగా అడుగుతున్నారు. Head master వాళ్లకు attendance ఇవ్వక పోగా "పిల్లలు నామాటవినాలిగాని మేనేజరుమాట వినకూడదని" పిల్లలకు చెప్పుతున్నారు. అందుచేత Manager మాట వినకుండా, సెలవుకూడా పెట్టకుండా పిల్లలు వెళ్ళిపోతున్నారు. officers వచ్చి Manager ను అడిగితే అతను "మీరేమో అధికారమంతా Head master కు ఇచ్చినారు, డబ్బంతాకూడా Head master కట్టుకుంటున్నాడు, అందువల్ల పిల్లలు మాతో చెప్పకుండా పారిపోతున్నారని" సమాధానం చెప్తున్నాడు. తాలూకాఫీసులో ఉండేటటువంటి గుమాస్తాలను Service commission కు వచ్చేఉద్యోగస్థులనుగాక Social service లో పనిచేసేటటువంటి వాళ్ళనుగాని లేక స్వరాజ్యముకొఱకు త్యాగముచేసి జైళ్లకు వెళ్ళినవారినిగాని Manager లుగా గాని లేక Warden లుగా గాని ప్రభుత్వవసతిగృహములలో వేసినట్లయితే ఆ వసతి గృహములు బాగా నడుస్తాయేమోనని నేను ప్రభుత్వానికి సలహాయిస్తున్నాను. ప్రభుత్వం నడిపేటటువంటి

Hostels లోకూడా పిల్లలకు మంచిభోజనమే పెడుతున్నారుగాని పిల్లలు Hostel లో ఉండడంలేదు. మంత్రిగారు ఒకసారి మా ఊరు Hostels surprise visit చేస్తారు. అప్పుడు ప్రభుత్వంహాస్టల్ ఎట్లున్నది, ప్రవేటుహాస్టల్ ఎట్లున్నది వారే స్వయముగా చూచినారు. ఒక Social reformer వార్డెనుగా ఉన్నట్లయితే పిల్లలను బైటికివెళ్లనీయకుండా ఎక్కడికైనవెళ్ళితే సెలవతీసుకుని వెళ్ళేటట్లుచేస్తాడు. Government ఉద్యోగస్తులు గనుక అయితే వారి జీతము వారికి వస్తుంది గనుక absent అయినప్పటికి ప్రెజెంట్ attendence వేసుకోవడానికి వీలుఉంది. కాబట్టి అదికూడా విచారించవలెనని ప్రభుత్వాన్ని కోరుతూ ఈ అవకాశం నాకు ఇచ్చినందుకు అధ్యక్షులవారికి ధన్యవాదా లర్పిస్తూ విరమిస్తున్నాను.

SRI K. SANTHAPPA.—ఉపాధ్యక్షా, నాకు మాట్లాడే అవకాశము ఇచ్చినందుకు మొదట మీకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను. ప్రస్తుతము మా ప్రజలుచేత ఉత్పత్తి అయ్యేటటువంటి తంగేడుచెక్క విషయముగురించి ప్రభుత్వానికి కొంత మనవిచేస్తున్నాను. ఈ తంగేడుచెక్క విషయంలో, మద్రాసు రాష్ట్రంనుంచి అరవవాండ్లు మన ఆంధ్రరాష్ట్రములోకి వచ్చి వేలాలుపాడి వారి జనులను చాలా హింసచేస్తున్నారు. ఆంధ్రదేశంలో చాలామంది వ్యవసాయవృత్తిలో జీవించేవాళ్లు. ఆ వ్యవసాయానికి సంబంధించిన పనులకు చర్మాలు కావాలి. చర్మాలుకు కట్టువేసేదానికి తంగేడుచెక్క కావాలి. వాళ్లు తంగేడుచెక్కకుపోతే, అక్కడ కంట్రాక్టర్లు కేసులుపెట్టి, Magistrate Court లో శిక్షలు, జుల్మానాలు వేయిస్తున్నారు. కనుక హరిజనులకు Labour Societies పెట్టి, ఆ సంఘములద్వారా హరిజనులకే ఆ contract ఇవ్వవలెనని ప్రార్థిస్తున్నాను.

రెండవది, మాతాలూకాకు విద్యుచ్ఛక్తిలేదు. కాని అది తాలూకాచుట్టు కంచ ఉన్నట్లువున్నది. రాయదుర్గము, ధర్మవరము, మైసూరురాష్ట్రంలోని పావగడ, గుత్తితాలూకాలోని ఉరవకొండ, ఇవన్నీ మాతాలూకాచుట్టూ వున్నాయి. మా కల్యాణదుర్గంతాలూకా పీటిమధ్య వున్నది. దీనిచుట్టూవున్న తాలూకాలలో విద్యుచ్ఛక్తి వున్నదిగాని మధ్యనున్న మా తాలూకాలోలేదు. అక్కడకూడ విద్యుచ్ఛక్తి సరఫరాచేయిస్తామని 1954 సంవత్సరంలో సంజీవరెడ్డిగారు public speech లో వాగ్దానం చేసివుండిరి. వారి వాగ్దానాన్ని చెల్లించవలసిందని లచ్చన్నగారిని ప్రార్థిస్తున్నాను.

మూడవది హరిజనుల అస్పృశ్యత. మేము హిందువులలో పనికిరానివాళ్లుగా వున్నాము. వారిదృష్టిలో, తూకానికితీసుకొని పారవేసిన రాళ్లమాదిరిగా మమ్ములను చూస్తూవుంటారు. మాటలలో అంతా ఈ అంటరానితనము ఉండకూడదు అని చెప్పుతారుగాని ఆ విధముగా జరుగదు. నెలకొకమారు హరిజనదినోత్సవాలు జరుపుతూ వున్నారుకాని, వాటివల్ల ఏమి లాభము? కృతయుగము, త్రేతాయుగం, ద్వాపరయుగము, కలియుగము ఈ విధంగా యుగయుగాలనుంచి ఊరికి దూరంగానే వుంటున్నాము. మురుగు గుంటలలో ఇళ్లుకట్టుకొంటున్నాము. చనిపోయినపశువులను తినిపిస్తున్నారు ఇదంతా ఎవరుచేసింది. దీనికంతా ఎవరు కారణము అంటే హిందువులు. కాని ఎవరైనా క్రైస్తవులుపేరు పెట్టుకొనివస్తే రాండి సార్ లోపలికి అని లోపలికిపిల్చి మర్యాదచేస్తారు. అదేవిధముగా, మహమ్మదీయులుకుగూడ మర్యాదచేస్తారు. మీ మతమును దూషించేవాళ్లను గౌరవిస్తారుగాని, హిందుమతానికి చెందినటువంటి వారిని మమ్ములనుదూషిస్తారు. మీవలెనే మేముకూడ బొట్టుపెట్టుకుంటాము, జుట్టుపెట్టుకొంటాము, పాముకుమొక్కుతాము, రాయికిమొక్కుతాము, తేలుకుమొక్కుతాము, మీరేమిచేస్తే అదంతా మేము చేస్తాముకాని మమ్ములను దగ్గరకు రానివ్వరు. మాపరిస్థితిగురించి రెండుపాటలు తమకు వినిపిస్తాను.

(1) అంటుదోషము చూనలేల
వర్ణాశ్రమధర్మాలు వదలితిరుగుటచేత
వచ్చేనువెలి మీకంటారు॥
వేదాలు బ్రాహ్మణులు వదిలేరు।
క్షాత్రధర్మాలు మానిరి క్షత్రియులు॥
కులవృత్తిమరచేరు కోమట్లు।
శూద్రవరులు సేద్యముమాని రిపుడు॥
ఇందు వర్ణాశ్రమధర్మా లెందున్నవోతండ్రీ॥ అంటు॥

(2) పన్నెండుమాసాలు పాలేరుతనమున్న
పస్తుబడుచు బ్రతకాలండి॥
నాలికూలిచేసి తీరాలండి
పిల్లగాడు పశువులు కాయలండీ
మేమంతా కష్టపడ్డామండి
దేవా, కూడుగుడ్డలేక కొంపకూల్చేరు॥ అంటు॥

(3) కాపులెల్ల పాలికాపులైన మమ్ము
అమ్మాయి లని తిట్టేరు॥
దరిజేరు పైబడి తన్నుతారు।
రక్తమాంసాలన్ని పిండుతారు।
పంటలన్ని పండించుకొంటారు।
దేవ, మాలమాదిగలంటె మండిపడిపోతారు॥ అంటు॥

(4) కాయకూరలు మేము కొనుకలిస్తేను
కమ్మగా పుచ్చుకొంటారు
పండ్లు, ఫలములు మేమిస్తే తింటారు।
ధనము మేమిస్తే తీసుకొంటారు।
మాచేసేవ చేయించుకొంటారు।
మాగుణము, ధనము చెడిపి కూడుతింటారయ్యో॥ అంటు॥

(5) పొలముపనులు చేసేతరుణాలలో మమ్ము
తాకిన తప్పులేదంట।
వారు మేము కలబడవచ్చునంట।
కాళ్లుతగిలిన పర్వలేదంట।
మాతో చేతులు కలుపొచ్చునంట।
ఇంట్లోధాన్యాలు పోయొచ్చునంట।
మాతో ఏమిపనిలేనప్పుడు
ఎడగా ఉండలంట॥ అంటు॥

(6) దారిలో మముజూచి దూరదూరముగాను
తొలగిపొయ్యెదరయ్యోరామ।
మేము మీబోటి నరులాముగామా।
తరిమి కరిచే త్రాచుబాములామా।
పట్టిలాగే రేగు కంపలామ।
కసికుట్టే కందరీగలామ।
అయ్యో చిన్నబుచ్చరేల
ఇదిమీకు ధర్మమా॥

Sri K. Santhappa] [20th March 1956

(7) నలుగురితోబాటు నాటకములు
జూడాగబోతె రానీరు।
హరికథలాలకించ రానీరు।
ఆటపాటలు మము జూడినీరు।
సభలలో సరసకూర్చనివ్వారు।
దేవ, మాలమాదిగలంటె మండిపడిపోతారు॥ అంటు॥

(8) మాకళ్లదుమ్మెని మాకున్నమాన్యాలు
గదుముకొని కలుపుకొంటారు।
అప్పులిచ్చి కొంప ముంచుతారు।
పిచ్చకుంచాలతో మాకిస్తారు।
హెచ్చుగావారు పుచ్చుకొంటారు।
మాలమాదిగలంటె మండిపడిపోతారు॥ అంటు॥

(9) గవర్నమెంటువారు గయ్యాళిభూములు
మాకిచ్చినారు।
ధర్మచదువు చెప్పించుచున్నారు।
మాపేరెత్తితే మీకు పెద్ద ద్వేషమేబాబు॥ అంటు॥

(10) సీతకొరకై రామభూపాలు
దిక్కుగానక తిరిగినాడు।
సీత జాడదెచ్చిన వాడెవ్వాడు।
రావణుని జంప మూలమెవ్వారు
రామదుఃఖము బాపినది మావారు
దీనులాకెల్ల దిక్కుమావారు
మాయతిథులైవచ్చి మమ్మణగద్రొక్కేరుమీరు: అంటు

(11) గాంధీ మహాత్ముడు, కరుణతో మమ్ములను
కాపాడమని చెప్పినాడు
గాంధి, గాంధి యని కలువరిస్తారు
వారి శిష్యులామని తిరుగుతారు
గాంధీబోద మరువలేదంటారు
దేవ, మాలమాదిగలంటే మండిపడిపోతారు॥ అంటు॥

అటువంటి పనలన్నీ చేస్తున్నారు. మమ్ములను పల్లెటూళ్లలో కాఫి హోటళ్ళ లోనికి రానివ్వరు, మంగలిషాపులోకికూడ రానివ్వరు. ప్రభుత్వమేమో ఊరకే చెప్పుతూవుంది మేము అందరితో కలిసిపోయినామని అంటున్నారు. ఈ కలియుగ మంతా అంత్యమైన తరువాత కలుస్తామేమో తెలియదు. 1950 సంవత్సరానికే మా reservation అయిపోయిందట, మేము అగ్రజాతులలో కలుసుకొన్నామట! ఎన్నడుకలుసుకొన్నామో! ఎట్లుకలుసుకొన్నామో ఆ లెక్కలన్నీ వారికేతెలుసు గాని మాకేమి తెలియదు. కనుక ఈ పరిస్థితులన్నీ ప్రభుత్వంవారు గమనించి, ఈ అస్పృశ్యతా నివారణకు శ్రద్ధగా కృషిచేయవలెనని ప్రార్థిస్తున్నాను.

SRI S. RANGANATHA MUDALIAR: Mr. Deputy Speaker, Sir, of late there has been a tendency in this Assembly to convert itself into a sort of Kalakshepam centre and I wish to know whether it is in order. I am afraid this development may go to the other extreme making the whole assembly proceedings a farce.

Sir, the change from the Harijan department to the Social Welfare Department indicates a progressive development in the ideas of the State in regard to the general welfare of all the depressed, oppressed and backward classes in the State For some time in the past, there has been an over-emphasis in the matter of development schemes in the case of Harijans. So much so, from the point of view of the several advantages afforded by the State to our Harijan brothers, this has developed a tendency to crystalise themselves into a caste different from others. This development of tendency, I should like to inform the Harijan members, will go a long way to defeat the Gandhian ideals of anti-untouchability. Of course, they are entitled to all advantages; that they are backward, there is no doubt about it; and other communities are one with them in the idea that they must come up to the level of others. But this sort of over-emphasis will make them into a hard caste and if they only confine themselves to the advantages, they will continue to remain as Harijans and nothing more. And asking for all advantages only for themselves is also not fair. The State

Sri K. Santhappa] [20th March 1956

(7) నలుగురతో బాటు నాటకములు
జూడాగబోతె రానీరు।
హరికథలాలకించ రానీరు।
ఆటపాటలు మము జూడినీరు।
సభలలో సరసకూర్చునివ్వారు।
దేవ, మాలమాదిగలంటె మండిపడిపోతారు॥ అంటు॥

(8) మాకళ్లదుమ్మేసి మాకున్నమాన్యాలు
గదుముకొని కలుపుకొంటారు।
అప్పులిచ్చి కొంప ముంచుతారు।
పిచ్చికుంచాలతో మాకిస్తారు।
హెచ్చుగావారు పుచ్చుకొంటారు।
మాలమాదిగలంటె మండిపడిపోతారు॥ అంటు॥

(9) గవర్నమెంటువారు గయ్యాళిభూములు
మాకిచ్చినారు।
ధర్మచదువు చెప్పించుచున్నారు।
మా పేరెత్తితే మీకు పెద్ద ద్వేషమేబాబు॥ అంటు॥

(10) సీతకొరకై రామభూపాలు
దిక్కుగానక తిరిగిననాడు।
సీత జాడదెచ్చిన వాడెవ్వాడు।
రావణుని జంప మూలమెవ్వారు
రామదుఃఖము బాపినది మావారు
దీనులాకెల్ల దిక్కు మావారు
మాయతిఘులైవచ్చి మమ్మణగద్రొక్కెరుమీరు: అంటు॥

(11) గాంధీ మహాత్ముడు, కరుణతో మమ్ములను
కాపాడమని చెప్పినాడు
గాంధి, గాంధి యని కలువరిస్తారు
వారి శిష్యులామని తిరుగుతారు
గాంధీబోధ మరువలేదంటారు
దేవ, మాలమాదిగలంటే మండిపడిపోతారు॥ అంటు॥

అటువంటి పనులన్నీ చేస్తున్నారు. మమ్ములను పల్లెటూళ్లలో కాఫీ హోటళ్ళ లోనికి రానివ్వరు, మంగలిషాపులోకికూడ రానివ్వరు. ప్రభుత్వమేమో ఊరకే చెప్పుతూవుంది మేము అందరితో కలిసిపోయినామని అంటున్నారు. ఈ కలియుగ మంతా అంత్యమైన తరువాత కలుస్తామేమో తెలియదు. 1950 సంవత్సరానికే మా reservation అయిపోయిందట, మేము అగ్రజాతులలో కలుసుకొన్నామట! ఎన్నడుకలుసుకొన్నామో! ఎట్లుకలుసుకొన్నామో ఆ లెక్కలన్నీ వారికేతెలుసు గాని మాకేమి తెలియదు. కనుక ఈ పరిస్థితులన్నీ ప్రభుత్వంవారు గమనించి, ఈ అస్పృశ్యతా నివారణకు శ్రద్ధగా కృషిచేయవలెనని ప్రార్థిస్తున్నాను.

Sri S. RANGANATHA MUDALIAR: Mr Deputy Speaker, Sir, of late there has been a tendency in this Assembly to convert itself into a sort of Kalakshepam centre and I wish to know whether it is in order. I am afraid this development may go to the other extreme making the whole assembly proceedings a farce.

Sir, the change from the Harijan department to the Social Welfare Department indicates a progressive development in the ideas of the State in regard to the general welfare of all the depressed, oppressed and backward classes in the State For some time in the past, there has been an over-emphasis in the matter of development schemes in the case of Harijans. So much so, from the point of view of the several advantages afforded by the State to our Harijan brothers, this has developed a tendency to crystalise themselves into a caste different from others. This development of tendency, I should like to inform the Harijan members, will go a long way to defeat the Gandhian ideals of anti-untouchability. Of course, they are entitled to all advantages; that they are backward, there is no doubt about it; and other communities are one with them in the idea that they must come up to the level of others. But this sort of over-emphasis will make them into a hard caste and if they only confine themselves to the advantages, they will continue to remain as Harijans and nothing more. And asking for all advantages only for themselves is also not fair. The State

has to take into consideration several other castes which are much worse, socially and economically, than our Harijan brothers. What about those endless, countless and unknown wandering tribes ? There are Dasaris, hunters, who go by the name of Sugalis and there are Korachas , we see everywhere groups of men, women and children with their donkeys with heavy loads passing on the roads, camping in open places and they look like people for whom there is no one to look after Those people also are entitled for consideration. There is tremendous wastage of man-power in our country, particularly in this State also. That man-power has to be conserved. These Dasaries and hunters have to be rehabilitated and they must be compelled to take to settled life and give up their nomadic life and their living conditions must be improved. There are also many other backward communities who are not so vocal in representing their grievances. Educational facilities are practically none so far as they are concerned, the reason being that all available funds are diverted to Harijan welfare ; and the proportion of scholarships given to these backward classes is unfortunately very low. Therefore, Sir, it is up to Government to apportion their gifts and their patronage equally among all backward communities. In our State, it is very necessary to start a number of rescue homes, particularly in important town centres, say, Visakhapatnam, Vijayawada, Kurnool and Tirupati also where a number of women have been leading very bad lives. These people have to be gathered and settled in rescue homes.

There are countless street-wanderers in every important town, in every important railway junction, boys who have no parents and who do not know their parents, father or mother ; they are being marched every day by the police and some are being sent perhaps to the borstal schools ; what happens to others, we do not know. These boys have to be taken care of by the State and we must have borstal schools of the type that we have in Ranipet and in Tanjore. It is

high time that we stop students of this State going to other States and depending on their good sense. It is very necessary that the Hon. Minister should give his immediate attention to the need for starting rescue homes and at least 2 or 3 borstal or reformatory schools in this State. Then, with regard to the backward class students and scholarships that are awarded to them, there is some difficulty. There is a backward class by name Agamudias in Chittoor district and I belong to that community They are entitled ts certain number of scholarships. They are Tamils and their language is Tamil; they cannot continue University course in Andhra State, because there is no provision for study of Tamil in the Andhra University or the Sree Venkateswara University. Thus, these students are compelled to go to Madras and it is a job for them to get admission there. Admissions are refused there because these people belong to Andhra State, they cannot enter universities in Andhra State either for the reason that there is no provision for the study of Tamil. In these circumstances, they are compelled to join the Madras University or Annamalai University. In the matter of getting scholarships, they were getting scholarships till they entered colleges elsewhere in Madras or Annamalai. Now, the Director of Public Instruction says that inasmuch as they have gone to another University in another State, they are not entitled to scholarships and scholarships are refused. These are very hard cases and they are not many. But all the same, an advantage given to the very few is very great, Therefore I request the Government to look into these cases and see that scholarships are continued to be given until provision is made for such students in the Universities of Andhra for study in their mother-tonue. Otherwise these boys would be left in the lurch with the result that many will give up their studies and return home. Thank you, Sir.

SRI T. JIYYAR DAS :—ఉపాధ్యక్షా, ఆంధ్ర దేశములో హరిజనోద్ధరణ మొట్టమొదట 1905 వ సంవత్సరములలో శ్రీ గూడూరు రామచంద్రరావు గారిచేత ప్రారంభించబడింది. ఆయన తమ ధనమనః ప్రాణములు యీ హరిజను సమస్యకే సమర్పించారు. తరువాత 1921 వ సంవత్సరములో బాపూజీ మరల యీ ఉద్యమాన్ని ప్రారంభించారు. ఆయన ఆంధ్ర దేశానికి పంపించిన సందేశములలో రెండు వాక్యము మాత్రము మీకు చదివి వినిపించదలచాను. "Two of the strongest desires that keep me in flesh and bone are the emancipation of the untouchables and the protection of the cows. When these two desires are fulfilled, there is Swaraj and therein lies my Moksham". అని వ్రాశారు. ఈమాట వీరు వ్రాసి యిప్పటికి 34 సంవత్సరాలు అయినది. ఆయన తీవ్రంగా యీ ఉద్యమాన్ని నడిపారు. అయినప్పటికి మాదుస్థితి ఎక్కడ ఉన్నదంటే, 1905 వ సంవత్సరమునాటికి, అంతకుముందు, ఎట్లా ఉన్నదో, అదే మాదిరిగా ఇప్పుడున్నదని మంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఈ హరిజన సమస్య క్రింద మంత్రిగారు 89 లక్షల చిల్లర కేటాయించారు. కాని ఈ మొత్తం మాకు చాలదని మనవిచేస్తున్నాను. కారణము ఏమిటంటే జనాభా ప్రాతిపదికగా హరిజనులకొరకు రాష్ట్రము మొత్తము మీద కేటాయించవలసినది బడ్జటులో 5 వ వంతు అంటే పది కోట్ల రూపాయలు ఇస్తే, మాకు ప్రభుత్వం ఆర్థికంగా సహాయము చేయటానికి పూనుకునే ఉద్యమము అప్పటికి పూర్తిఅవుతుందని నేను మనవిచేస్తున్నాను. లేకపోతే ఆర్థికంగా మమ్ములను ప్రభుత్వం అభివృద్ధి పరచనంతకాలము మా దైన్యానికి ఉండే స్వరూపమే మారదని మాత్రము ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. అందరికి ఉన్న దుస్థితికంటే, వీరిలో ఉండే ప్రత్యేక దుస్థితి యేమిటంటే, యీ "అస్పృశ్యత" అనేదే. ఈ అస్పృశ్యతను నివారణ చేయనిదే ప్రభుత్వం ఏ రూపములోనైనా ఎన్నిరకరకాల, సంక్షేమ కార్యక్రమాలు యీ హరిజనులకోసము కూర్చినప్పటికినీ, మాకు క్షేమకరము కావనే నేను ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఈ అస్పృశ్యత అనేది ఎటువంటిది అంటే, దీనికి ఒక ఉదహరణ చెబుతున్నాను. ఏ మనుష్యుడైన బహు మూత్రవ్యాధితో బాధపడుతూ ఉన్నప్పుడు అతనికి రాచపుండువస్తే, ఆ రాచపుండు తగ్గటానికి పైన ఎన్నికట్లు కట్టినను అదిపోదు, కారణము యేమిటంటే, ఈ రాచపుండు ఎందువల్ల పుట్టిందో, దానికి మూల స్వరూపము గ్రహించి, అది బహు మూత్ర వ్యాధి అని తెలుసుకుని, ముందు దానికిమందుయిస్తే, యీ బహు మూత్ర వ్యాధి తగ్గి, దానివల్ల వచ్చిన రాచపుండు తగ్గుతుంది. ఈ సందర్భములో ఒకరు వ్రాసిన పద్యము ఒకటి నాకు జ్ఞాపకము వస్తున్నది. ఏమిటంటే

అంగ వ్రాతములో చికిత్సకుడు

దుష్టాంగంబు ఖడించి, శేషాంగ శ్రేణికి

రక్షణ చేయు శ్రీ. య|| ను మీరుకూడా కనిపెట్టాలి. కాబట్టి దేనికైనా సరే, అసలు మూల స్వరూపము యేమిటో, గుర్తించి, ముందు దీనికి చికిత్స చేసుకోవాలి గాని, అది తెలుసుకోకుండా పైన పైన చికిత్సచేస్తే ప్రయోజనము ఉండదు. అదేమాదిరిగా ఈ అస్పృశ్యత ఎక్కడినుంచి వచ్చిందో, ముందు దీని నివారణ చేసుకోవాలి. అంతేగాని, ప్రభుత్వము హరిజనులకోసము స్కూళ్లు పెట్టించారు, హాస్టల్సు పెట్టించాము అనేమాదిరిగా సముద్రములో నొక కాకిబందువు వేసినట్లుగా ఈ హరిజన సమస్య తీరదు. కాబట్టి దేశములో అస్పృశ్యత అనేది దానిని తీసి వేయాలంటే, ముందు-జనాంగములో అత్మ పరివర్తనరావాలి. అస్పృశ్యతా నివారణ పూర్తిగా జరుగాలంటే చిత్త ప్రవృత్తి మారితేనే యిది జరుగుతుంది కాని, అంతవరకు యిది జరగదు'' అని అంటున్నాడు. కాబట్టి యీ సంగతి ప్రభుత్వానికి ముఖ్యంగా మనవిచేస్తున్నాను.

THE HON. SRI A. B. NAGESWARA RAO :—ఇంతవరకూ యేమీ రాలేదని మీ అభిప్రాయమా?

SRI T. JIYYAR DAS :—హరిజనోద్ధరణ అనే మహా సముద్రములో ప్రభుత్వము చేసినసేవ ఒక బిందువే అని మనవిచేస్తున్నాను. ఆ వ్యత్యాసమును మీలో మీరే తూకము వేసుకోవలసిందిగా మనవిచేస్తున్నాను. నిజస్థితి తెలియాలంటే, గ్రామ సీమలకు వెళ్లి చూడండి. మంత్రి నాగేశ్వరరావుగారికి అస్పృశ్యత నివారణకు గీటురాయి తెలుసుననుకుంటాను. బహుశః మేము యిక్కడ శాసన సభకు వచ్చే టప్పుడు తెల్ల చొక్కాలతోను, తెల్లతలపాగలతోను వచ్చి, సభ్యులందరితోబాటు సరిసమానంగా యిక్కడ సభలో కూర్చుంటూ ఉంటే, దేశములో ఉన్న హరిజన సమస్య అంతా తీరిపోయిందనీ అస్పృశ్యత నివారణకి యిదే కాబోలు దీనికి తుది స్వరూపము అని వారు అనుకోవచ్చు కాని, అది సరియైన అభిప్రాయము కానే కాదని మాత్రము రూఢిగా చెప్పుచున్నాను. గ్రామసీమలకు వెళ్ళి పరీక్షచేయమని మనవి చేస్తున్నాను. పరిస్థితులు ఏ మాత్రము చక్కబడినవో ప్రస్తుతము గ్రామాలను స్వయముగా చూచి తెలుసుకోవచ్చును. హరిజనులకు దేవాలయ ప్రవేశము, ప్రతి గ్రామములోనూ ముప్పదవ దినమునకూడ హరిజనోత్సవములు జరుపుట వీటి చిహ్నములు అని మంత్రిగారు చెప్పారుకాని యీనాడు దీనియొక్కస్వరూపము ఏవిధముగా ఉన్నదంటే, క్రిందటి మాసముకాక, అంతకు క్రిందటి మాసములోనే మాలో

Sri T. Jiyyar Das] [20th March 1956

సుప్రశిద్ధ హరిజన నాయకుడు, పండితుడని పేరుగాంచిన శ్రీ నూతక్కి వెంకటేశ్వర్లు గారు తన గ్రామములో ఉన్న దేవాలయములో హరిజన ప్రవేశము చేయించినందులకు, అది జరిగిన మూడవరోజున ఆ గ్రామములో ఉన్న సవర్ణులందరూ చేరి ఆయనను చేతులు బంధించి, దేవాలయములో హరిజన ప్రవేశముచేయించేందుకు నీవు. కార్యకర్తవా? ఇందుకు నీకు ఏమి శిక్ష ? అని ఆయనను అక్కడనే, on the spot బంధించారు. ఈ విషయము యిక్కడ హరిజనుడుగా ఉన్న మంత్రిగారికి వెంటనే మనవిచేయడమైనది. ఇది, అక్కడ జరిగిన పరిస్థితి. నేటివరకూ హరిజన దినోత్సవాలు జరిపిస్తూ, అస్పృశ్యతా నివారణచేయించుచు ఉన్న ప్రభుత్వము ద్వారా జరుగుతున్న ఫలితము యిదే. అని మనవి చేస్తున్నాను. అయితే అస్పృశ్యతా నివారణకు ప్రభుత్వము ఏ శాసనాలు చేసినప్పటికినీ ఏ రూపములునైనాసరే అస్పృశ్యులుగా పరిగణించు వారిని శిక్షించుటకు మమ్ములను ప్రభుత్వము ఏదైనా ఒక విశిష్టమైన మార్గము కనిపెట్టాలని కోరిక. లేకపోతే, దీనికి వేరొక మార్గములేదని అంటున్నాను, అస్పృశ్యతను మన వాచాసా కర్మగా పాటించెదరు. వారిని శిక్ష స్మృతిక్రింద కఠినముగా ప్రభుత్వము శిక్షిస్తేగాని, అస్పృశ్యత నశింపదు. అది జరగనంతవరకూ, శాసనాలు, చట్టాలు, ఏ విధంగాను దీనికి మార్గములు కావని మనివిచేస్తున్నాను.

అయితే సంక్షేమకార్యక్రమాలు ప్రభుత్వము జరిపించుచున్నది గదా వీనికి తోడు శాసన సభ్యులు, మంత్రులు, దేశనాయకులు శాంతియుత విప్లవమును ప్రవేశపెట్టాలి. ఒకే చోటులో తరతరాలుగా మేము హిందులను నమ్ముకున్నందుకు మీ హిందువులు జరుపు ప్రతి పేరింటమును మీరు ఎవరినైతే ఆహ్వానిస్తున్నారో, వారితో బాటు మమ్ములను గూడ ఆహ్వానించండి మీ మధ్యను హిందువులతో బాటు హరిజనులకు కూడ పసుపు కుంకములు సమర్పించండి. కొంతవరకైనా యిది ఆచరణలో పెట్టటానికి వీలు అయితే మీ చిత్తవృత్తి మారెనదనుటకు గీటురాయి అవగలదు. దానికి మంత్రులు, శాసనసభ్యులు అందరూ తోడ్పడండి. మీ ఈ చర్యను అనుకరించుచూ చూస్తే, మిగాతా వారందరుకూడ ఆచరించి అస్పృశ్యతా స్వరూపాన్ని మార్చుతారేమోనని నా అభిప్రాయము, అస్పృశ్యత అనునది రాక్షసి స్వరూపముగలది. అస్పృశ్యత అనేది సైతాను స్వరూపము. దాన్ని తొలగించటానికి మీ అందరు • పూనుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పుడు బడ్జటులో హరిజనులకు గాను కేటాయించిన సొమ్ము చాలదని మనవిచేస్తూ శెలవు తీసుకొంటున్నాను.

* Srimati B. RUKMINI DEVI :—ఉపాధ్యక్షా, సాంఘిక సంక్షేమ శాఖామంత్రిగారు ప్రవేశ పెట్టిన ఈ Demandను బలపరుస్తూ కొన్ని విషయాలు వారి దృష్టికి తీసుకు వస్తున్నాను. ఈ సంవత్సరం షెడ్యూల్డు కులాల సముద్ధరణకై రు. 5119700 కేటాయించారు. ఈ డబ్బు ఏ మాత్రంచాలదు. గత సంవత్సరం కంటె ఈ సంవత్సరం 15 లక్షలు తగ్గించబడింది. దానిని తిలకించి నట్లయిన హరిజనులు అన్నిరంగాలలో అభివృద్ధిపొందినారని ప్రభుత్వం తలంచినట్లున్నది. కాని ప్రభుత్వం తలచినది సమంజసంగాలేదు. ఈ నాటికి కూడా గ్రామ సీమలలో అంటరాని తనం శాశ్వత నివాసం ఏర్పర్చుకుని హరిజనులు అన్ని విధాలా వెనుకపడియున్నారని చెప్పడం అతియోక్తి ఏ మాత్రం కాదు. అభివృద్ధి ప్రణాళికలు వేసి హరిజనుల ఆర్థిక సాంఘిక సాంస్కృతిక పురోభివృద్ధికి కృషిసలుపుటకు గాను ఎక్కువ మొత్తం కేటాయించుటకుబదులు తక్కువ మొత్తం కేటాయించుట చాలా విచారకరం. పంచవర్ష ప్రణాళికలు ఏర్పాటుచేసి దేశాభివృద్ధికై కృషిసలుపు ఈ సమయంలో దినదినాభివృద్ధిగాంచు హరిజనుల సంఖ్యనైనను తిలకించి మంత్రిగారు ఈ పద్దుక్రింద ఎక్కువ మొత్తం కేటాయించడం మంచిది, హరిజనులకు ఇండ్ల స్థలాలకుగాను ఈ సంవత్సరం రెండు లక్షల రూపాయిలు కేటాయించబడినట్లు మొన్న జరిగిన కమిటీ మీటింగులో మంత్రిగారు సెలవిచ్చారు. గత సంవత్సరం 10 లక్షలు కేటాయింపబడినప్పుడే 100 కి 25 మందికి కూడా ఇండ్ల స్థలాలు లభ్యం కావడంలేదు. ఈ రెండు లక్షల రూపాయిలలో ఎంత మంది హరిజనులకు ఇండ్ల స్థలాల సమస్య తీర్చగలరో మంత్రిగారు పునరాలోచించి ఈ రెండు లక్షల గ్రాంటు పది లక్షలకు పంచునట్లు చేస్తారని ఆశిస్తున్నాను మానవ జీవితమును తీర్చి దిద్దగల్గినది విద్య. అటువంటి విద్య హరిజనులలో చాలా తక్కువ. ప్రభుత్వం హరిజనుల విద్యాభివృద్ధికిగాను ఇప్పుడు తీసుకొనుచున్న శ్రద్ధకంటే ఇంకా ఎక్కువ శ్రద్ధ తీసుకోవలసియుంటుంది. గతసంవత్సరం ఈ షెడ్యూల్డు కులాల సముద్ధరణకు 66 లక్షలు కేటాయింప బడినపుడే 100 కి ఏ 10 మందికి మాత్రమే క్రొత్తగా దరఖాస్తులు పెట్టుకున్న విద్యార్థులకు scholarship లు లభ్యం కావడంలేదు. యీ ఈసంవత్సరం ఈ scholarship లు, stipend లకుగాను 949100 కేటాయించారు. ఈ మొత్తం తిలకించినట్లయితే ఇదివరకే scholarship లు grant చేసిన విద్యార్థులకు మాత్రమే సరిపోతుంది గాని క్రొత్తగా దరఖాస్తులు పెట్టే విద్యార్థులలో ఏ ఒక్కరికీ కూడా ఈ scholarship వస్తుందోరాదో తెలియడంలేదు. కాబట్టి మంత్రిగారు ఈ విషయం గురించి చదువుకునే హరిజన విద్యార్థులందరకూ scholarship లు వచ్చేటట్లు ఏర్పాటు చేస్తారని నమ్ముతున్నాను. హరిజన విద్యార్థుల కోసం

Srimati B. Rukmini Devi] [20th March 1956

నడపబడే ఈ Hostels విషయమై ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ తీసుకోవలసి యుంటుంది. ముఖ్యముగా హరిజన బాలికల Hostels విషయంలో ఇంకా ఎక్కువ శ్రద్ధ తీసుకోవలసియుంటుది, రాయలసీమ అంతటికీ ఒకే ఒక బాలికల Hostel ప్రభుత్వంవారిచే అనంతపురంలో నడపబడుచున్నది. అది కూడా 1947 సంవత్సరం జూన్ నెల లోస్థాపింపబడింది. కాని ఈ నాటివరకూ దానికి స్వంత భవనంలేదు. ఆ Hostel ఇప్పుడు బాడుగ గృహంలోనే యుంటున్నది. ప్రస్తుతం ఈ బాలికల Hostel ఉన్న బాడుగ గృహం ఆ బాలికలు విద్య నభ్యసించే పాఠశాలకు 1½ మైళ్ల దూరంలో ఉన్నది. ప్రతిదినం బాలికలు 1½ మైళ్లు పోవడం 1½ మైళ్లు రావడం చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ ఇబ్బందులను గుర్తించి ఆ Hostel కు ఒక స్వంత భవనం నిర్మింపవలెనని ప్రభుత్వంవారిని కోరుతున్నాను. ప్రస్తుతం ఆ Hostel లో కళాశాల విద్య నభ్యసించే విద్యార్థినులున్నారు. కాని ఆ Hostel కు Matron గా Secondary Grade Trained Teacher ఉన్నది. అందువల్ల Higher Forms చదివే విద్యార్థినులకుగాని, కళాశాల విద్యార్థినులకుగాని ఏ మాత్రంకూడా tuition సౌకర్యాలు లేక వారి విద్యాభ్యాసమునకు అంతరాయ మేర్పడి, వారు విద్య చాలించుకుని ఇళ్లకు వెళ్లిపోవుట తటస్థించుచున్నది. డబ్బు కూడా వృధాయగుచున్నది. అందువలన ఈ Hostel కు Tutor-cum-Matron గా ఒక B.A.,L.T. పాసయిన మహిళను నియమించుట చాలా అవసరమని మంత్రిగారి దృష్టికితెస్తూయున్నాను. షెడ్యూల్డు కులాల సముద్ధరణకై గృహనిర్మాణ, కుటీర పరిశ్రమలు చాలా అవసరం. సంక్షేమ పాఠశాలలలో మధ్యాహ్న భోజన వసతి కల్పన మొదలగు స్కీములకు ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో ఏర్పాటు చేయుట చాలా ముదావహం. ఈ శాఖలో పనిచేయు ఉద్యోగుల మందకొండితనం, ఈ షెడ్యూల్డు కులాల అభివృద్ధికై జరిపే కార్యకలాపాలలో వారు జరుపు ఆలస్యం చాలా క్లిష్టమైన పరిస్థితులకు దారితీస్తున్నది. అందువల్ల ఈ ఉద్యోగులలో ఉండే ఈ రెండు దుర్గుణాలనూ తొలగించి ఈ షెడ్యూల్డు కులాల అభివృద్ధికిగాను జరపబడు కార్యకలాపాలు సక్రమంగా జరుగునట్లుగానూ, పనులు సత్వరంగా జరిగేటట్లుగానూ చేయుటకు మంత్రి గారు తగిన చర్య తీసుకొందురని ఆశిస్తున్నాను.

Sri G. SURYANARAYANA :—ఉపాధ్యక్షా ! ఈ నాడు ప్రభుత్వంవారు హరిజనాభ్యుదయ కార్యక్రమాలు చాలా చేస్తున్నారు. కాని ఆ కార్యక్రమాలవల్ల వచ్చే లాభం హరిజనులకు అందుబాటులోనికి వస్తున్నట్లు కనిపించడంలేదు మనకు స్వతంత్రం వచ్చినప్పటినుంచీ ఇండ్ల స్థలాలు ఉచితంగా

20th March 1956] [Sri G. Suryanarayana

ఇస్తాము, మీరు అర్జీలుపెట్టండని ప్రతి తాలూకాలో ప్రభుత్వం తన ఉద్యోగుల ద్వారా ప్రకటన చేసింది. అనేక ప్రదేశాలలో అర్జీలు పెట్టుకున్నారు. కాని Harijan Welfare Department plan లు తీసుకోవడమే గాని మంజూరు చేయలేదు. విశాఖ జిల్లాలో నేను తిరిగి పరిస్థితులు చూశానుకాని ఈ నాటికి ఇండ్ల స్థలాలు ఎక్కడా ఇచ్చినట్లు కనిపించడంలేదు. పేద ప్రజలకూ హరిజనులకూ బంజరు భూములు ఉచితంగా ఇస్తున్నామని చెప్పడమే గాని, ఎంతమాత్రం ఇచ్చినట్లు లేదు. కాని ఒకటిమాత్రం జరుగుతోంది. ఆయా గ్రామాలలో గ్రామాధికార్లు ఈ హరిజనులకు కొన్ని భూముల సర్వేనెంబర్లు ఇచ్చి, అర్జీలు పెట్టించడం, అక్కడున్న పెద్ద భూఖామందులకూ, వీరికీ తగాదాలువచ్చి Court లకు ఎక్కడం జరుగుతోంది తప్పితే హరిజనులకు గోష్పాదమంత బంజరైనా లభించడంలేదు. ఈ Harijan Welfare Officer లకు మాబోటి M.L.A. లు గాని, అక్కడి స్థానిక ప్రజలు గాని ఏవైనా అర్జీలు పెట్టుకుంటే మాకు Revenue Department తో ఏమీ సంబంధంలేదు, అదంతా Revenue Department చూడాలిగాని మాకేమీ సంబంధం లేదంటారు. మాకు ఆ అధికారం ప్రభుత్వం ఇవ్వలేదంటారు. అటువంటప్పుడు ఆ Harijan Welfare Deprrtment ఎందుకో నా కర్థం కాలేదు. ఈ Harijan Welfare కి ప్రభుత్వం ప్రతి సంవత్సరం డబ్బు కేటాయించినా ఆ డబ్బంతా staff మీద ఖర్చవుతోందికాని, అది హరిజనులకు అందుబాటులోకి రావడంలేదు. ప్రభుత్వం అస్పృశ్యతా నివారణచట్టాలుచేసి ఉద్యోగస్థులు ఈ విషయమై తగిన చర్యలు తీసుకోవాలని అన్నప్పటికీ కలక్టరుగారి దగ్గరకుపోతే నాకేమీ తెలియదంటారు. ఎక్కడైనా అభ్యంతరం పెడితే, అది పోలీసువారితో చెప్పుకుంటే ఆ Rules ఏమిటో మాకు తెలియవండి అంటారు. మాకేమీ తాఖీదులు పంపలేదు ప్రభుత్వం యేమేమి చేయగలం అంటారు. ఈ మధ్యనే పాతపట్నం తాలూకాలో schoolmaster లు అందరూకూడా tea-party చేసుకున్నారు. అక్కడ ఇద్దరు హరిజన teacher లున్నారు. వారికి కొబ్బరి చిప్పలతో కాఫీ ఇవ్వడానికి ఏర్పాటుచేసి, కొబ్బరి చిప్పలు తెచ్చుకోమన్నారు. ఇదేనా గవర్నమెంటు చట్టాలు అమలు జరిగేవిధం ? ఇదేనా అస్పృశ్యతా నివారణ అక్కడున్న Police Sub-Inspector గారికి complaint ఇస్తే ఆయన Head constable ను పంపారు.

SRI P. GUNAYYA :—గౌరవసభ్యులు పాతపట్నం తాలూకాలో మాష్టర్లను ఆహ్వానంచేసినట్లు ఏదో చెప్పేరు. గ్రామం ఏదో మాస్టర్ల పేర్లు ఏవో చెప్పగలరా ?

[20th March 1956

SRI G. SURYANARAYANA :—ఈనాడుకూడా అన్యాయాలు జరుగుతున్నవి. వాటిని అరికట్టవలయును. మామూలుగా కబుర్లు చెప్పడమేగాని హరిజనులకు చట్టములు సరిగా అమలుజరుపలేదు. ఈ అంటరానితనము అనేరోగము తొలగించడములేదు. వెనుకబడిన జాతులు ఉన్నారు. కాని వారికి ఈ అస్పృశ్యత బాధలేదు. మాలమాదిగలు చిరకాలంనుంచి భారతదేశములో అంటరానితనము వచ్చినప్పటినుంచి మురికిగూడెములలో ఉంటున్నారు. వారు బాధపడవలసినదే. వారికి గత్యంతరములేదు. వీధులలో మర్యాదలేదు మానవసంఘములోకి ప్రాతినిధ్యములేదు. వీధులలో భాగవత రామాయణముచెప్పుతూఉంటే హరిజనులు 2, 3 గజాలదూరములో కూర్చొడానికి అవకాశములేదు. ఏదో హరిజన చట్టములు చేస్తున్నారు. వాటిని అమలుచెయ్యడానికి అనేకమైన సలహాకమిటీలు వేస్తున్నారు. డబ్బు వ్యయముచేస్తున్నారు. ఆ డబ్బు దేనికి వ్యయముచేస్తున్నారు ? హరిజనులు అభివృద్ధిలోనికి వచ్చారాఅంటే అదీలేదు. అంటరానితనము ఏమీపోలేదు. హరిజన M.L.A లు హరిజన పరిస్థితులనుగురించి చెప్పుకువస్తున్నారుగాని అమలు జరుపడముమాత్రము దూరముగా పోతున్నది. ఇది సరైనపద్ధతిలోకి తీసుకువచ్చి ఈ చట్టములను అమలుపరచవలెనని నేను ప్రభుత్వాన్ని కోరుచున్నాను. ఈ చట్టముల అమలు చెయ్యడముగురించి Harijan Welfare Committee లో మాట్లాడడానికి అవకాశము లేకపోయింది. అస్పృశ్యత నివారణకావలెనుఅంటే ప్రతి గ్రామములో పంచాయితీమెంబర్లు పెద్ద పెద్ద గ్రామాలలో కమిటీలు ఏర్పాటుచేసి అక్కడఉన్న హరిజనులను ప్రతినెల 30-వ తేదీన సమావేశపరచవలెను హరిజన Day జరుగుతుఉందిగాని ఇది ఎట్లాజరుగుతుంది తాసిల్దారు వచ్చి tom tom కూడా వేయించరు. ముగ్గురు నలుగురు హరిజనులను పిలిపించి ఈ విధముగా బాగుపడండి అని చెప్పడముతప్ప ఇంకేమీలేదు. హరిజన మానవులు, అస్పృశ్యులుగా ఉన్నారు. ఇది చాలా విచారకరమని అయినా తాసిల్దారుగారు చెప్పరు. ఆ పార్టీలో తాసిల్దారుగారు పెదమొఖము పెడతారు. అందరు టీ త్రాగుతారు. వర్ణాంతర వివాహములు చేసుకొనవలెనని నేను చెప్పను. ఉద్యోగస్థులు హరిజన అస్పృశ్యతగురించి ఏమీచర్యలు తీసుకోలేదు. హరిజన day నాడు బహిరంగసభ పెట్టించి అక్కడ ప్రజలకు తెలియపరుస్తుఉండాలి. హరిజన చట్టములగురించి ఆనాడే హరిజన్ అస్పృశ్యతపోతుందని నేను అనుకొంటున్నాను.

మంచినీటి బావులు అందుబాటులోలేవు. డబ్బుమాత్రము ఖర్చుఅగుతుంది. విశాఖపట్టణంజిల్లాలో విద్యాభివృద్ధిలేక వెనుకబడిఉన్నది. అది అందరికి తెలుసును.

20th March 1956] [Sri G. Suryanarayana

మంత్రులకు M. L. A లకు తెలుసును. అనేకజిల్లాలనుండి D.S.P లు, కలెక్టర్ల ఉద్యోగాలు సంపాదించుకుంటున్నారు. గాని వైజాగునుంచి ఒకరుకూడా సంపాదించుకోలేదు. అంటే విద్యాభివృద్ధి ఎంతలో ఉన్నదో తెలుసుకొనవచ్చును. విశాఖపట్నంజిల్లా దృష్టిలోపెట్టుకొని హరిజన బాలబాలికల విద్యాభివృద్ధికి తగుఏర్పాట్లు చెయ్యాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను.

కొండప్రాంతాలలో ఉన్న కొండజాతులస్థితి చాలా అధ్వాన్నముగా ఉన్నది. రహదారి సౌకర్యములులేక ఇండ్లస్థలాలులేక చాలా శ్రమపడుతున్నారు. కొండ భూములు ఉన్నవికదా అనవచ్చును. శృంగవరపుకోట తాలూకాలో కొన్ని గ్రామాలలో కొండజాతివారున్నారు. అరకు, అనంతగిరివారికి రహదారీ సౌకర్యములులేక వారు పండించిన పదార్థాలను విజయనగరం తీసుకొనివచ్చుటకు చాలా అవస్థలు పడుతున్నారు. వారికి ఇంకొకమార్గములేదు. గోపాలపల్లివద్ద వంతెన నిర్మించవలెనని ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను.

Sri N. SIRNIVASA RAO:—ఉపాధ్యక్షా, హరిజన వంశ పారావార సుధాకర జగదేక పూజ్యురాలగు అరుంధతీ సాధ్వీభావింప "మా ఆడపడుచుకాదా." కనుక బ్రాహ్మణోత్తములై ఉండి ఉత్తమోత్తమ స్త్రీని వివాహము చేసుకొన్న కాలానికిచెందిన వారైన మీరు నాపై కంట్రోలుపెట్టకుండా ఇంకా అధనముగా నాలుగు నిమిషాలు ఇస్తారని మనవిచేస్తూ నేను ఉపన్యాసాన్ని ఉపక్రమిస్తున్నాను.

Mr. DEPUTY SPEAKER :—హరికథా కాలక్షేపంవలె కాకుండా మీరు విషయం చెప్పండి.

Sri N. SRINIVASA RAO —హరికథగానే పరిస్థితిఉంది అని పిస్తున్నది. ఎందుచేతనంటే ఇప్పుడు తీసుకొనివచ్చిన చట్టములుకంటె ముందుగానే "గీతను బోధసేయునెడ కిరీటికి శ్రీకృష్ణుడు చెప్పలేదే నాచేతనే నాలుగుజాతులు సృజింపబడెను. గుణకర్మభేధమే హేతువనుచు మనకెల్ల ప్రమాణమేకదా పోలిక చెప్పరయ్యా ఇక పంచముజాతి ఇదెట్లు వచ్చెనో".

మనుధర్మ సూత్రములోనే "బ్రాహ్మణక్షత్రి వయశ్యక్షత్ర యోవర్ణవిజాతయఃచతుర్ద ఏకజాతస్తుశూద్రో, నాస్తి పంచమః" అని మన బ్రహ్మ చట్టం చేసి నాలుగుజాతులలో మమ్ములను అమాల్గమేటు చేసేశారు. అందుచేత ఇప్పుడు కొత్తగా అస్పృశ్యతా నివారణ చట్టము ఈ వ్యవహారములు అన్నీకూడ అలాగే కాగితాలమీద ఉంటేవే తప్ప శాస్త్రరీత్యా మీరు మమ్ములను హిందువులుగానే పరిగణించరు. అదిప్రాతిపదికగానే

Sri N. Srinivasa Rao] [20th March 1956

తీసుకోనేవారు హిందువులనుండి విడిపోతే నా ప్రాణాలను బలిగొంటానని గాంధిగారు చెసినట్లు గాంధిగారు కఠోర తపస్సు చేసినది తమకందరకూ తెలిసినదే. అంతే కాకుండా పంచములు మ్లేచ్ఛులు విష్ణుభక్తిమెరసి వైష్ణవుల పూజచేయు నాళ్వారులైరి. మంగయాళ్వారు ఒక మ్లేచ్ఛ పుంగవుడే. మరి తిరుపణ్యాల్వారు మాలవాడు. ఇప్పుడు తిరుపతిదేవస్థానములో 12గురు ఆల్వారులలో ఇద్దరు హరిజనులు ఉన్నారు. దేవస్థానం కమిటీలో ఇద్దరు executive ఆఫీసర్లలో ఒకరులేరు. దేవుని దగ్గర ఉండే జవానులేమా వాళ్ళు ఇద్దరు ఉంటే ఇపుడు మీరు వేస్తున్న కమిటీలలో కనీసము proportionate గా నైనా వెయ్యక పోవడము నిజముగా ఈ చట్టాన్ని దిఃఖరించడము మనుధర్మాన్ని దిఃఖరించడము, గీతను దిఃఖరించడము, భగవంతుని దిఖరించడము. కనుక ఈ చట్టములు చేస్తే ఇవన్ని సక్రమముగా జరిపించే బాధ్యత కాంగ్రెసువారిదే కాదు, అన్నిపార్టీలవారిది. దేశంలో వర్గరహిత సమాజము ఏర్పాటు చేస్తామని సంస్కరణలు తీసుకువస్తామని చెప్పేవారికి ఈ అస్పృశ్యత పోగొట్టవలసిన అవసరం ఉన్నది. అయితే మాకమ్యూనిస్టు మిత్రులు చాలా forwardగా వచ్చి కొంత మంది హరిజన పిల్లలను వివాహము చేసుకొన్నారు. గాని ఏమి పాపము చేశారో దురదృష్టవశాత్తు విధి బలీయం అయిఉంది. హిందూ మత సాంప్రదాయము చాలా గట్టిది. వారి మనస్సులో Marxism ఉన్నప్పటికీ ఆఖరికి ఆర్యుల సిద్ధాంతములు అమలు జరుగుతూ ఉన్నవి. ప్రత్యక్షముగా మా సోదరిని వివాహము చేసుకున్నాడు. ఏడు సంవత్సరాలు అయినదిగాని ఆయన ఇంటిలో నట్టింట భోజనం పెట్టిన పాపాన పోలేదు. నేను బావమరదిగాడిని, కవిగాడిని, ఆర్టిస్టును, అయినకూడా ఎప్పుడూ మా బావమరదిగారింట భోజనం చేసిన పాపాన పోలేదు. అందుచేత ఈ అంతర వివాహములు చేసినప్పటికికూడ హరిజనలు హరిజనలు కావడం జరుగుతుందే కాని హరిజనస్త్రీలు వారి ఇండ్లలో కాపురం చెయ్యడంలేదు. ఆంధ్రాలో ఇటువంటివి మూడు పెళ్ళిళ్లు జరిగినవి. ఆ పెళ్ళికొడుకులలో మూడవ పెళ్ళికొడుకు మా ఇంటికి వచ్చారు. ఇది కాంగ్రెసువారు చెయ్యవలెను సోషలిస్టులు చెయ్యవలెను. ఈనాడు ఎవరు అంతర వివాహములు చెయ్యవద్దనరు. ముఖ్యముగా సోషలిస్టులైన సూర్యనారాయణగారు, నేనుకావలెను అంటున్నాను. చదువు సంస్కృతి కల్గినట్టి మా రాజేశ్వరరావుగారి అమ్మాయి, కూర్మయ్యగారి అమ్మాయి చక్కగా చదువుకున్నారు, వారి అబ్బాయిలకు ఈ పిల్లలను చేసుకొనకపోతే మరి ఎవరికిచెప్పేది. మనమంతా ఉపన్యాసములు కొడుతూవుంటే ఆచరించేవారు ఎవరు. సుందరయ్యగారి అబ్బాయికి మా అమ్మాయిని తీసుకొనక వెంకటేశ్వర్లుగారి కూతురును నా కొడుకుకు ఇవ్వకపోతే

ఎంతకాలమూ పార్టీ మీటింగులలో మాట్లాడడమే అవుతుంది. కమ్యూనిస్టులు పార్టీలకు వెళ్ళినావారికి వారే మనకుమనమే. వారి స్మశానాలువేరు, మనస్మశానాలువేరు. వారిబావులువేరు మనబావులువేరు. ఇది అంతా separate system మాత్రము అవుతుంది.

హరిజనబంధుశ్రామికవర్గంనుంచి కష్టించి స్వయంప్రభతో మంత్రి అయినట్టి మా సర్దారు లచ్చన్న ఈ portfolio కు మంత్రిగా ఉండడం ఎంతో గర్వించదగినది, అభినందింపవలసినది. అయితే మహాత్మాగాంధీజీ అడుగుజాడల్లో బెనారస్ విశ్వవిద్యాలయంలో పంక్తిభోజనముచేయకుండా వేరుగా ఎంచుకుతినిన మా కూర్మయ్యగారు పట్టభద్రుడై, మంత్రియై తానుపడ్డకష్టాలను దృష్టిలోపెట్టుకొని ఈ హరిజన portfolio ను నిర్మాణంచేసినసంగతి యావత్ భారతదేశానికి తెలుసు. అయితే ఆయన తయారుచేసినచట్టాలు, ప్రత్యేకించిన అలాటుమెంటులనుదాటి ఒక్క అడుగైనా ఈ రథం ముందుకువెళ్లకపోవడం విచారకరమైనసంగతి. శ్రీ లచ్చన్నగారు కృషిచేసేవారే. కానీ గురుతరమైన electricity లాంటి అనేక రకములైన వ్యవహారాలను వారిపై పెట్టినందువల్ల వారిదృష్టి electricity మీద వెళ్లినంతవేగంగా, దానివిషయంలో current pass అయినట్లుగా ఈ హరిజనసమస్యలపైన ప్రవహించడంలేదు. అలా తనదృష్టిని హరిజనసమస్యలపై కేంద్రీకరించగల్గితే ఇప్పుడేకాదు వేయి యుగాలకన్న లచ్చన్నగారు కార్యక్రమాలను ధైర్యంగా చేయగలరు. కానీ ఏంచేస్తారు, "దేవుడిచ్చినా, పుజారి వరం ఇవ్వడని" ఈ డబ్బునంతా తీసుకువెళ్లి Director గారిచేతుల్లోపెట్టారు. మహాప్రభో! "లావొక్కింతయులేదు, ధైర్యము విలోలంబయ్యె" అని చెప్పకుందామంటే సెక్రటరీదగ్గరకు మేము Madras కు పరుగెత్తాలి. మాకువచ్చే 150 రూపాయలజీతంలో కర్నూలుకేవచ్చి చూడడమా! ఇక్కడనుంచి మళ్లీ Madras కు పరుగెత్తి అక్కడవారికి చెప్పుకోవటమా! అందువల్ల నేనుచేసిన సూచన ఏమిటంటే capital ఎక్కడవుందో అక్కడే ఈశాఖకు సంబంధించిన డైరక్టరువుండాలి. ఇదేమి కోట్లకొలదిమనుషులతో కూడినదికాదు, accommodation ఎక్కువ అక్కరలేదు. చిన్న తాలూకా ఆఫీసులాంటిదాంట్లో Harijan Welfare Director's Office ను పెట్టవచ్చు. అందుచేత మమ్మ 26 గురుని బాధింపక వెంటనే దాన్ని దగ్గరగా వుండేటట్లు తీసుకొనివచ్చినట్లయితే ఏ భూములవిషయమో hostel విషయమో, grant విషయమో మాట్లాడుకోవటానికి సావకాశం వుంటుంది. శ్రీ లచ్చన్నగారు ఈ సూచన నోటుచేసుకోవాలని మా ప్రార్థన.

మనం ఒకప్రక్కన socialist ప్రణాళిక planned economy పెట్టుతుంటే తిన్నవాడే తిన్నట్లుగా, ఈగుంటూరుజిల్లాలో ఎన్నో ఎక్కువ hostels ఉన్నాయి.

Voting of Demand for Grant for the year 1956-57—(contd)

Demand No XXII—Welfare of Scheduled Tribes, Castes and other Backword Classes

Sri N. Srinivasa Rao] [20th March 1956

అన్నిట్లో అది first యే కాదటండి! ఈ hostel లో కూడ first యే. ఇప్పటికి నాల్గు ఐదు సంవత్సరాలనుంచి కొన్నిచోట్ల hostels పెట్టుకున్నాం, గ్రాంట్లు ఇవ్వమంటే డబ్బులేదంటున్నారు. ఈ సంవత్సరం local గా ఒక elementary school కు 60 scholarships ఇచ్చారు. తిన్నవాడే తింటే అజీర్ణరోగం వస్తుందని కమ్యూనిస్టుసోదరులు రోజూ పారం చెప్పుతూనే ఉండిరి. ఇచ్చినచోటే మళ్ళీ 60 గ్రాంట్లు ఇచ్చేబదులు మైలవరం, తిరువూరు, మున్నగు ఉత్తరాది ప్రాంతాలలో ఉండేవారికి 10-15 గ్రాంట్లు ఇవ్వడానికి డబ్బులేదని లచ్చన్నగారంటే మహాత్మా! లక్షలు, కోట్లు, వ్యయం చేస్తున్న, ఓ మహా ప్రభో! దీన బంధూ; దయా సింధూ, 10 గ్రాంట్లు ఇవ్వలేవటయ్యా! అని వేడుకుంటున్నాము. మహా ప్రభో అదేమిటో కొంత పరిశోధనచేసి 60 గ్రాంట్లను 20 వరకు తగ్గించమని ప్రభుత్వానికి సూచనలు చేస్తున్నాను. ఆ 60 లో 20 ఉంచండి, వేసిన విస్తరితియ్యడం ఎందుకు ? ఆ 40 ని తెచ్చి 4 Hostels కు నాలుగు పదులుగా ఇవ్వండని ప్రార్థన. ఇకపోతే ఈ జాబితా ప్రకారం దీనికి ఒక బోర్డు ఎవరో ఒక మెర్సినరీని పెట్టకుండా ఒక బోర్డును ఏర్పాటు చేయండి. ఈ బోర్డు ఏర్పాటుచేసి ఈ డబ్బును అజమాయిషి అంతా బోర్డు క్రింద పెట్టినట్లయితే ఆ బోర్డు పనిచేస్తుంది. తర్వాత Harijana Advisory Committee గాదు, దాన్ని Stock Taking Committee గా పెట్టి ఏఏ జిల్లాలలో ఎన్ని Hostels పెట్టారో, హెచ్చు మంది శాసన సభ్యులున్నారు కాబట్టి ఆయా ప్రాంతాల్లో ఆయా పరిసరాలో ఎక్కడ Harijan Hostels కావాలనేటటువంటి వాటి విషయమై సూచనలు ఇవ్వగలిగినటువంటి ప్రజాభిమానం చూరగొన్నటువంటి మీ అనుయాయులు అయినవారు ఉన్నారు. కాబట్టి దాన్ని Statutory Committee గా మార్చి ఇక పెట్టబోయే నూతన Hostels ను వారియొక్క సలహా ప్రకారం చేయాలని ప్రార్థన. ఇక రెండవది జిల్లా Harijan Welfare Committee లున్నాయి. ఆ Committees లో కూడ proposals వచ్చినాయి. తాడేపల్లి గూడెంలో 10 గ్రాంట్లు. పాలకొల్లుదగ్గఱ 114 గ్రాంట్లు. ఇంకా రెండు Hostels. 5 మైళ్ళ radius లో 1000 గ్రాంట్లు ఉన్న ప్రాంతాలు ఉన్నాయి. 50 మైళ్లు 100 మైళ్లు radius లో 10 grants కూడా లేనట్టి పరిస్థితి ఉంది. ఎవరు మంత్రిగారైతే, ఎవరు Director గారైతే వారి ప్రాంతంలోనే ఈవిధానమా అని ప్రజలు అనుకొంటున్నారు. కానీ నేను అనను అనుకోండి. మంత్రిగారికి interest ఉంటే శ్రీకాకుళంలోనే చాలా లేచిపోయి ఉండేవి. కానీ అక్కడకూడ తక్కువ

గనే ఉన్నవి. అందుచేత మీరు క్రొత్తగా ఇవ్వబోవువాటిలో దూర ప్రాంతాలను మెట్ట ప్రాంతాలను, వెనుకబడిన ప్రాంతాలను దృష్టిలో ఉంచుకొని మీరు న్యాయం చేయక పోయినట్లయితే 'కంచే చేను మేసినస్థితి' అయిపోతుంది మాయొక్క గాథమేమిక్కడ చెప్పడం తప్ప మా ఉపన్యాసాలు కేవలం రిపోర్టర్లు వ్రాసుకో లేక బాధపడడమే అవుతుంది తప్ప అది కార్యాచరణలోనికి రావడంలేదని వినయ పూర్వకంగా Speaker ద్వారా మనవిజేస్తున్నాను.

హిందూ సంఘములో ఉంచాలన్న దృష్టితోగదా మమ్మల్ని separate elections లేకుండా అంబేత్కారులతో వ్యతిరేకముచేశారు. ఇప్పుడు మీరు పెట్టే Government Hostels లో B.E.D, వారినో, లేకపోతే secondary grade pass అయిన వారినో క్రైస్తవ సోదరులను తీసుకొచ్చి పెట్టితే వారు కమ్యూనిస్టుల్లాగా underground పనులు మొదలెట్టారు. అందులో Bible చదివించడం, బొట్టు మాన్పించడం చేస్తున్నారు. మహా ప్రభో! గాంధీ మహాత్ముడు మమ్ములనుహిందు వులుగా చేయవలెనని ఆయన చేసిన పనులు మీకు తెలియదా? ఏదో G.O. ప్రకారం B.E.D. చదవాలి, B.E.D. చదివిన హరిజను దొరకున్నాడు. అట్లా ఉండడం తక్కువ. అందుచేత (క్రైస్తవులను తీసుకొచ్చి) వార్డన్లుగా పనులిస్తున్నారు. కాబట్టి మమ్ములను convert చేయడానికి ప్రయత్నించవద్దు అని కోరుతున్నాము. "గౌర వనుకోరి ఇస్లాము, క్రైస్తవాది పరమతంబులవారి ఏ భంగిమీరరయుచున్నారో" మమ్మట్టులే అరయుడు అన్నాడు మహాత్ముడు మంగిపూడి వెంకటశర్మ. అంతేగాదు "హరిజనులను ఉద్ధరించవలసిన విషయంబు జల్లిమాటలచేత జరగబోదని". నేను గాదు, మంగిపూడి వెంకటశర్మగారు నిరుద్ధ భారతంలో రచించారు. కనుక ఈ స్కీములన్నిటిని అమలు జరిపేటప్పుడు హిందూ మత సాంప్రదాయం కలిగినట్టివారిని. మీరు వేయాలి. Social Workers గా పేరు బడసిన పుతుంబాక శ్రీరాములు, కోదండరామయ్య, కాశేశ్వరరావు చెఱకువాడ నరసింహంపంతులులాంటి వారిని, ఎన్నో సంవత్సరాలనుంచి హరిజనోద్ధరణ గురించి పనిచేస్తున్నవారిని వేయాలిగాని అతీగతీ కానకుండ అబ్బరామ్‌గాడినో, నిబ్బిరామ్ గాడినో అందులోవేస్తే వాడు underground గా Bible నంతా బోధించటానికి పూనుకుంటాడు. అందుచేత దయచేసి అక్కడ qualification గాక సాంఘిక సేవా, నిజాయతి సంఘ సంస్కరణ, మన్ననగు స్వభావంగల వ్యక్తులను wardens గా వేయాలిగాని B.E.D. చదివినావాడు మాత్రం బియ్యం కడగటానికే పనికివస్తాడు కానీ ఇంకదేనికి పనికిరాడని మనవిచేస్తున్నాను. కనుక అది note చేసుకోవాలని ప్రార్థన. పోతే తమకు నేను ఇచ్చేటటువంటి సూచన ఏమిటంటే Director గార్ని

Sri N. Srinivasa Rao] [20th March 1956

efficient గా పనిచేయగలిగిన ఏ Department లోనైనా వేసి వారికి మారుగా ఇందులో కొంత అనుభవం గల్గినవార్ని వేయడానికి మీరు పూనుకుంటే less trouble ఉంటుంది. లేకపోతే మీరు ఆంధ్రదేశంలో పర్యటనకెళ్లితే ప్రతిచోట హరిజనుల దగ్గఱనుంచి దీనినే వినడం జరుగుతుంది. ఇక ఆహారవిషయం నమస్కారము చేసి చెప్పేదేమిటంటే అస్పృశ్యతా నివారణలాంటి లేక National Extension Service లాంటి లేక మద్యపాన నిషేధంలాంటి వ్యవహారాలకి private agencyలను encourage చేయడంకోసం Central Governmentలో లక్షలాది రూపాయలను కేటాయించి కృషిచేస్తారంటే ఈ State లో మాత్రం private agency లను తీసిపారవేసి "Government ద్వారానే" మేము చేస్తాము, ఒక Harijan Hostel Manager పావలా ఎందుకు తినాలి. ఇక్కడ మా గుమాస్తా మేము వేసిన warden R.I., Harijan Welfare Officer ఆపైన అడపాదడపా చెక్కింగు" చేసేవారు తినాలిగాని అంటే భావ్యంగాదు. నిజంగా పనిచేసేవాడు, వాని భార్య కొంచెంతింటే తినవచ్చును నేను కాదని చెప్పను కాని recognition లేకుండా 10 ఏండ్లుకూడా తమ Hostels ను నడుపుకొంటున్న సంగతి మీకు తెలుసును. ఆ నేకమంది తమబోంట్లదగ్గఱకు వచ్చి, ముష్టి ఎత్తి Recognition కోసం పనిచేసిన సంగతి మీకు తెలుసు. ఆ వివరాలను కూడ తమరు గుర్తించి, ఇప్పుడు లెక్కల్లో తమరు ఇచ్చిన ప్రకారం చూచినట్లయితే 22 Hostels కు 12,00,000 రూపాయలు ఖర్చుఅవుతుందన్నారు. 312 Hostels కేమో కొంచం ఇంచుమించుగా 2,00,000 రూపాయలన్నారు. అందుచేత Government నడిపేటప్పుడు వేళచందా తీసుకోవలసిన పనిలేదు. ఇప్పుడిక్కడ ఈ Harijan Manager ఏంచేస్తున్నాడంటే Public చందాలు కొంతవసూలు చేసుకొని రావడం Buildings కోసం కొంత వసూలుచేసి హాస్టలును సక్రమంగా నడిపిస్తున్నాడు. కర్నూలులో చూచినట్లయితే, జిల్లా కాంగ్రెసు కమిటీవారు కొనిచ్చిన స్థలంలో ఇక్కడ building నిర్మాణం చేయబడిఉంది. ఈ hostel మీద ఏవిధమైన remark లేదు. నే నక్కడే ఉంటున్నాను. కాని Government Hostel ను రాత్రి 9 గంటలకు ఎవరైనావచ్చి చూచినట్లయితే ఒకటే అల్లరి. Discipline లేదు, పద్ధతిలేదు. Warden అక్కడ ఉండడు. భోజనం కూడా చాల్లేదని మొన్న కూర్మయ్యగారు, రెడ్డికామయ్యగారు వెళ్ళి తనిఖీచేసి report చేసిన తర్వాత మాకు భోజనం సరిపోతున్నదన్నారు పిల్లలు. తనిఖీచేయక ముందు భోజనం ఏమైంది. తనిఖీచేసినతర్వాత సరిపోవడం విచిత్రంగాదా? మరి వేమయ్యగారు Government Hostel అని బ్రహ్మాండమైన ఆందోళన చేసారే

మరి ఇందులో ఉంచేటటువంటి భావాన్ని కూడ వారు తెలుసుకోవద్దా? కనుక సంఘ సంస్కరణలు చేస్తున్నవారికి నేరాలు లేనట్టివారికి ఇప్పటికైనా తొందరలేదు, అదనపు Budget ఎందుకు పెట్టాలి? వారిదివారికిస్తే చాలు హాస్టళ్ళపై యాజమాన్యం యిచ్చి అవి సక్రమంగా పనిచేయుటకు ప్రయత్నించేయాలని, విశాలాంధ్ర వస్తుంది ఇంకా ఎన్నో బ్రహ్మాండమైన Hostels, Schools, పెట్టవలసిన అవసరముంది. అందుచేత private agency ని కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి encouragement ను మన ప్రభుత్వం ఇవ్వడానికి ప్రయత్నించేయవలసిందని, private management లో తప్పులున్నవారిని శిక్షించాలని అసలు private agency ఏ పనిరాదని చెప్పడం మన Central Government policy కే విరుద్ధం, అని మన గాంధి మహాత్ముడు పెట్టినటువంటి policy కి విరుద్ధం అని మనవి చేస్తూ ఈ సావకాశం ఇచ్చి అడపాదడపా bell కొట్టి తొందరగా ముగింపచేసినట్టి Deputy Speaker గారికి నమస్కారములు అర్పిస్తూ ముగిస్తున్నాను.

* SRI S. NARAYANAPPA :—ఉపాధ్యక్షా, ఈ Social Welfare Demand ను మంత్రి శ్రీ లచ్చన్నగారు తెచ్చినందుకు నేను వారిని అభినందిస్తున్నాను. వారు తెచ్చిన Demand ను బలపరుస్తూ కొన్ని సూచనలను మాత్రం చేయదలచుకున్నాను. హరిజనులలో దాదాపు యింతవరకు మాట్లాడినటువంటి సభ్యులలో చాలమంది వారికున్నటువంటి కోపంఅనండి తాపం అనండి లేక అనుభవించిన కష్టాలనండి నిక్కచ్చిగా సామాన్యమైనటువంటి భావలో యితర సభ్యులకు నచ్చేటట్లు పూసగుచ్చినట్లు వారు చెప్పినారు. ఈ కష్టాలను తీర్చుటకు ప్రభుత్వం వెనువెంటనే కావలసిన డబ్బును కేటాయించి హరిజనులకు విద్యా సౌకర్యం, ఇండ్లవసతి, యిండ్లస్థలాల విషయంలో వెంటనే ప్రభుత్వం శ్రద్ధవహించి పనిచేసి వారిపై ఆదరాభిమానాన్ని చూపించవలసినటువంటి అగత్యం ఎంతయినా వున్నది. ఇది కాకుండా వెనుకబడినటువంటి జాతుల అభ్యుదయంకూడా యిందులోనే కలిపి యీ శాఖను మంత్రివర్యులు నిర్వహిస్తున్నారు. వెనుకబడిన జాతులు చాల వున్నాయి. ఇప్పటికి దాదాపు 86 జాతులవారు ప్రభుత్వపు List లో చేరినారు. రాయలసీమప్రాంతములో నున్నటువంటి పెట్టిబలిజజాతివారు ఎక్కువ జనాభాకలిగి విద్యావిషయంలోను, ఆర్థికంగాను వెనుకబడినటువంటివారు. వీరిని వెనుకబడిన జాతులలో చేర్చవలెనని ఎంతో కాలంగా ఆందోళన జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో నున్నప్పుడు ప్రభుత్వంయొక్క దృష్టికి తీసుకువచ్చినాము.

Sri S. Narayanappa] [20th March 1956

ఆంధ్రరాష్ట్రం ఏర్పడ్డతరువాత ఈ సమస్యగురించి మంత్రి లచ్చన్నగారికి ముఖ్య మంత్రిగారికి చెప్పినాము. ఇంతవరకు యీ సమస్య పరిష్కారంకాలేదు. వెనుకబడ్డజాతుల అభివృద్ధి సలహాసంఘాలుకూడా యీ సమస్య చర్చించారు. వారు గుర్తించారు. అయితే ఏ యిబ్బందులవల్ల ప్రభుత్వం మంజూరు పొందకుండా అయిపోయినవి. తప్పకుండా వెంటనే రాయలసీమలో నున్నటువంటి సెట్టి బల్జీలు, తోటిబల్జీలు, గాజులుబల్జీలు, పూలబల్జీలు వీరందరు ఆర్థికంగా, సాంఘికంగా వెనుకబడివున్నారు కనుక వీరిని వెనుకబడిన జాతులలోచేర్చి విద్యాసౌకర్యం కల్పించేటటువంటి ప్రయత్నం మంత్రి వర్యులుచేస్తారని ఆశిస్తున్నాను. ఇదికాకుండా వెనుకబడిన జాతులవారి యిండ్ల సౌకర్యంకొరకు 'ఒకలక్షరూపాయలు మాత్రం కేటాయించినట్లు మంత్రిగారు చెప్పారు. అది Budget లో కూడా వున్నది. ఈ ఒకలక్షరూపాయలు ఆంధ్రదేశంలోవున్న దాదాపు 35 percent జనాభా వెనుకబడిన జాతుల యిండ్లస్థలాల సౌకర్యాలకు ఏ మాత్రం సరిపడదు. ఇంకా ఎక్కువడబ్బు కేటాయిస్తారని ఆశిస్తున్నాను ఇది కాక యీ వెనుకబడినటువంటి జాతుల విద్యార్థులకు కాలేజీలలో కొంతవరకు విద్యావేతనాలు యిచ్చినందుకు ప్రభుత్వాన్ని అభినందించవలసినదే. అయితే అనంతపురంజిల్లా Government Arts College లో చాలమంది విద్యార్థులు వెనుకబడిన జాతులవారు తమ hostel లో చెల్లించవలసినటువంటి డబ్బును చెల్లించడానికి చాలా యిబ్బందులకుగురై బయటతిరిపమెత్తి యీ డబ్బు సేకరించవీలు లేక నానా అగచాట్లు పడుతున్నారు. కొంతమంది విద్యార్థులకు scholarships మంజూరయినది. ఇంకా చాలమంది విద్యార్థులకు scholorships మంజూరుకాక బాధపడుతున్నారు. 32-వ తారీఖు సమీపిస్తున్నది. కాబట్టి మార్చిలోపలయినా స్కాలర్ షిప్‌లు grant లు సంపూర్ణంగా మంజూరుచేయించి విద్యార్థులు పడుతున్నట్టి బాధలు తొలగించే ప్రయత్నంతప్పకుండా మంత్రిగారు చేస్తారని ఆశిస్తున్నాను. వెనుకబడిన జాతుల విద్యార్థులకు High School లోకూడా కొంత విద్యావేతనాలు కల్పించడం వెనుకబడినజాతుల బాలికలకు ఉచిత విద్యాసౌకర్యం యిచ్చేప్రయత్నం చేసినందుకు ప్రభుత్వాన్ని అభినందించవలసిన అగత్యంవున్నది. ఆడపిల్లలకు విద్యాసౌకర్యం కలిగించే ప్రయత్నం చేసినందుకు, తరువాత యీ High School లో సంపూర్ణంగా వచ్చేసంవత్సరం III From వరకు విద్యాసౌకర్యం ఉచితంగా యివ్వడమే కాకుండా వెనుకబడిన జాతుల విద్యార్థులకు సంపూర్ణంగా విద్యాసౌకర్యానికిగాని విద్యావేతనాలు యిచ్చేటందుకు డబ్బును కేటాయించి వారి విద్యాభివృద్ధికి తోడ్పడాలని కోరుతూ మరొకతూరి మనవిచేస్తూ యిచ్చినటువంటి అవకాశానికి ఉపాధ్యక్షులకు కృతజ్ఞత తెలియజేస్తూ విరమిస్తున్నాను.

20th March 1956]

*SRI Md. TAHASEEL:—ఉపాధ్యక్ష మహాశయా, మంత్రిగారి ఉపన్యాసంలో Agency ప్రజలకు విద్య, వైద్య సౌకర్యాలు, తరువాత colonization schemes ప్రవేశపెట్టి ప్రజలకు సహాకారం చేస్తున్నాం అని చెప్పారు. అయితే కొన్ని ప్రాంతలలో యివి పెట్టినప్పటికీ అవి ఏ విధంగా అసలు జరుగు తున్నదీ అది మాత్రం ప్రభుత్వంవారు గమనించడంలేదేమో అనుకోవలసివస్తుంది. ఎందుచేతనంటే పోచవరం కొలనీ అనిచెప్పి ఒకటి ఏర్పాటు చేస్తున్నారు. అది 5 సంవత్సరాలక్రితం ప్రారంభం చేశారు. ఇప్పటివరకు అది పూర్తికాలేదు. రేపు మార్చి 31 వ తేదీకి పూర్తికావాలని గవర్నమెంటువారియొక్క ఉత్తరవులున్నాయి. అయితే కొంతకాలంవరకు యీ Colony ని Government వారే నడిపి సాధ్యం కాకనో ఏ కారణాలవల్లనో దానిని contractకు యిచ్చారు. అయితే ఆ contractకు యిచ్చినప్పుడుకూడా కొంత దూరంగా ఆలోచించి అక్కడ ఉన్నటువంటివాళ్లకో లేకపోతే ఎక్కడనుంచయినావచ్చి ఆ ప్రాంతములో నున్నటువంటి వాళ్లకో ఇచ్చినట్లయితే కొంతవరకు ఆ పని జరిగేది. దానిమూలంగా ప్రజలుకూడా సుఖపడేవారు. ఆ విధంగా కాకుండా కూనవరంలోనున్న Ranger గారి అన్నగారున్నారు. ఆయనకూడా dismissed ranger అనుకోండి. అయితే ఆ ranger స్థానికంగావున్న కరణంగారు, ఒక భూస్వామి యీ ముగ్గురికి contract ఇవ్వడం మూలంగా వాళ్లు ఆ పనులు తొందరగా కావాలనిచెప్పి అక్కడి గిరిజనులు హరిజనులు అందరిని వెట్టిపనికి తీసుకువెళ్లడం జరుగుతున్నది. అయితే Government con-tarctorకు డబ్బుయిస్తారు. అటువంటి పరిస్థితులలో వెట్టిపని చేయించడానికి అవసరం ఏమికలుగుతుందో మాకు తెలియదు, డబ్బుయిచ్చేపక్షంలో తొందరగా అవాలంటే గోదావరికి దగ్గరగావున్న గ్రామాలలో పనిలేనివారుబండ్లుతోలేవారు కలప నరికేవారు అనేకలున్నారు. వారిచేతనే పనులు చేయించేపక్షంలో తొందరగా పని జరుగుచుండేది. అలాకాకుండా ఆఫీసర్ల బంధువులకు contraetలు యివ్వడంవల్లమాత్రం పనులు తొందరగా జరుగవు. తరువాత యింకో విషయంపరిచి మంత్రిగారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను. పాసికొండలు ప్రక్కన కొండమొదలు అనే గ్రామం వున్నది. అయితే దానికి రహదారి సౌకర్యం ఏమీలేదు. దాని చుట్టుపక్కల 20 గ్రామాలు, 2000 జనాభానున్నవి, అక్కడ హాస్పిటల్సు లేవు. అక్కడ Dispensing Hospitals ఏర్పాటు చేస్తే వైద్య సౌకర్యం లభిస్తుంది. తర్వాత అక్కడ Higher Elementary Schools కూడా అవసరం. వెంకటాపురం తాలూకాలో బస్తరు state కలిసేచోట చంద్రపట్లు అని ఒకగ్రామం వున్నది.

ఆ గ్రామంలో higher elementary school పెట్టాలని చెప్పి hostel ఏర్పాటు చేయాలని Malayappan Committee Report లో కూడా వున్నది. దానినికూడా వెంటనే ఏర్పాటు చేయడం అవసరమని భావిస్తున్నాను. చట్టి గ్రామంలోకూడా Higher Elementary School పెట్టాలని Malayappan committee Report లో వున్నది. 10 సంవత్సరాలలో పూర్తికావాలని ఆ రిపోర్టులో సలహా యిచ్చారు. అయితే ఆ రిపోర్టు ప్రభుత్వానికి సమర్పించి సుమారు 5 సంవత్సరాలు కావస్తున్నది. ఇంకా 5 సంవత్సరాలు దానికి time వున్నది. అయితే యీ 5 సంవత్సరాలలో నయినా పూర్తవుతుందని నమ్మకంలేదు. కనీసం పది సంవత్సరాలకో లేక 15 సంవత్సరాలకయినా వెల్లడి ప్రదేశంలో సమానంగా యీ గిరిజనుల విద్యాభివృద్ధి అయేటట్టుగా schools పెట్టి hostels పెట్టాల్సిన అవసరం వున్నది. అనేక చిన్న ప్రాంతములలో schools open చేస్తామని మంత్రిగారు ఉపన్యాసంలో చెప్పారు. అయితే schools పెట్టినంతమాత్రాన ఆ పిల్లలు చదువుకుంటారని నాకు నమ్మకంలేదు,

నేను గ్రామాలకు వెళ్లిచూస్తే అక్కడ పాఠశాలలు ఉన్నాయిగాని, అందులో చదువుకునే పిల్లవాళ్లులేరు. ఉపాధ్యాయుడువచ్చి 4 గురు 5 గురికి హాజరు చేసుకొని ఇంటికి వెళ్ళిపోతాడు. ఆ మాష్టర్లకు వృధాగా నెలకు 50, 60 రూపాయిలు జీతం ఇస్తున్నారు.

మధ్యాహ్నం భోజనముపెట్టే హాస్టల్స్ గల స్కూళ్లు ఉన్నాయి. అక్కడ 50, 60 మంది పిల్లలు భోజనంచేసి చదువుకొంటున్నారు. అందువల్ల మంత్రిగారు ఆ విషయం గురించి ఆలోచించి ఇంకా కొన్ని హాస్టల్సు అటువంటివి ఏర్పాటు చేయించాలని కోరుచున్నాను.

గ్రామాలలో ఆస్పత్రులుకూడా చాలా అధ్వాన్నముగా ఉన్నాయి. 20, 30 గ్రామాలకు చూచుకొంటే 20 మైళ్ల ఏరియాలో ఒక చిన్న dispensary పెట్టినారు. ఇంతవరకు ప్రభుత్వంవారు అనుసరిస్తున్న విధానంకాకుండా కనీసం ప్రతి గ్రామానికి ఒక dispensary పెట్టి వారికి వైద్యసౌకర్యాలు కల్పించవలసిన అవసరం ఉన్నాయి. ప్రభుత్వంవారు యాస్ డిపార్టుమెంటును ఒకదానిని ఏర్పాటు చేసినారు. అది భద్రాచలం, నూగూరు తాలూకా, రంపచోడవరం తాలూకాలో పనిచేసింది. అది చాలాబాగా పనిచేసినది. డాక్టర్లు మొదట ఆ గ్రామాలకు వచ్చినప్పుడు ఆ డాక్టర్లచే మొగవారే ఇంజెక్షన్లు చేయించుకున్నారు. ఆడవారు పారిపోయినారు. కొంతమందిని తీసుకవచ్చి చేయించడం జరిగింది. ఇంజక్షనులు చేయించుకున్న వారందరూ ఇప్పుడు బాగాఉన్నారు అందువల్ల మరల ఒక

పర్యాయము ఆ డిపార్టుమెంటును ఆయా గ్రామాలకు పంపించి ఇంతవరకు ఇంజక్షనులు యివ్వని వారికి యిస్తే బాగుంటుంది. ఈ విషయం మంత్రిగారు ఆలోచిస్తారని ఆశిస్తున్నాను

వెంకటాపురం తాలూకాలో అడవులలో గిరిజనుల వద్దనుంచి పుల్లరి వసూలు చేసే విధానము ఒకటి ఉన్నది. ఈ విషయం గత బడ్జట్టు సమావేశములో కూడా మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాము. ఈ మధ్య దానిని హెచ్చించారు, కనుక అక్కడ ఉన్న గిరిజనులు చాలా బాధపడుతున్నారు. అందువల్ల దానిని వెంటనే ఆపుచేయించవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను.

ట్రైబులు అడ్వయిజరీ కమిటీలలో ప్రజలకు ప్రాతినిధ్యము వహిస్తున్నటువంటి వారిని మెంబర్లుగా వేశారు. అయితే నేనుగూడా భద్రాచలం నియోజక వర్గంనుంచి వచ్చినవాడిని, గిరిజనులకు ప్రాతినిద్యము వహిస్తున్నాను. నన్ను అందులో మెంబరుగా నియమించలేదు. అందువల్ల మంత్రిగారు ఇప్పటికైనా ఆలోచించి నన్ను గూడా ఆ కమిటీలో మెంబరుగా తీసుకోవాలని కోరుతున్నాను.

SRI T. V RAGHAVULU .—Mr Deputy Speaker, I rise to support the Demand tabled up for discussion before this House to-day. I feel it my duty to congratulate the Government upon the bold policy so far as it relates to the Social Welfare. No doubt, Sir, the Hon. Minister concerned has taken trouble to give us statistical information regarding the activities so far taken by this Government. I am glad that Government have been taking so much of special interest in this direction But one thing I would like to tell on the floor of the House without fear of contradiction and that is the problem of Harijans, one of socio-economic nature. It is made up of mingled tissues of social as well as economic interests order. In this connection, it has been the impression not in so many members' minds, but in the minds of one or two members here and there that there it too much of over-emphasis upon the solution of this problem. I would like to inform this House that it is neither the correct nor proper attitude. As a matter of fact, I would like to invite the attention of the members of this

House to the provision made in Article 46 of the Government of India Act It has been clearly laid down Sir, that the State shall promote the economic and Social interests of the weaker Section and especially the Schedule Castes and Schedule Tribes So it has been told in this House that if the so-called ameleorative measures are continued in the same fashion as before for a pretty long time, Harijans may develop a kind of mentality that they should always keep aloof which is bound to lead towards that mentality of separatism and all that. But I would like to tell that these ameleorative measures are taken more or less as crutches are given for a lame-man only during the period of sickness I do not think anybody would prefer to have crutches for ever simply because it would enable him to walk He would prefer always to see that he should get better and that he should use both his legs So also Harijans for the moment are not under this idea that they should always keep aloof and that they should coutinue to agitate for any special concessions, In the matter of education, the Government have spent no doubt very very beneficient funds and I must thank the Government for their benign policy in this regard But one thing which I would like to tell you is this. It is true many enactments have been passed to put an end to untouchability and a provision to that effect has already been made in the Constitution But I would like to remind the Hon Members of this House one thing which the Chairman of the Drafting Committee Dr Ambedkar a gentleman who has been responsible for the framing of this Constitution and who has taken special efforts to make this Constitution has said. What he has said on the floor of the Parliament at a time when he was about to hand over the report of the Constitution is that unless and until the caste is pulled down and caste disappears in our mental outlook and unless and until there is that Social intercourse between man and man and the so-called barriers created by untouchability are pulled down, this

Constitution would be a dead letter on the Statute Book and nothing would happen and nothing would be of any help to anybody, and much less to Harijans So, everything is allright It is true enactments have been passed and by virtue of those enactments, Harijans are placed on a par with other caste Hindus. But that does not mean that untouchability has vanished. It is true it is a Social thing and it is not always possible for Government to take action against each and everybody who observes untouchability. But I would like to make an appeal to my Harijan friends and Harijan leaders that it is their duty to educate and that they can agitate for the rights so far given expression to in the various enactments. It is the duty of the Harijans to feel that they are in no way inferior to others and that they should be prepared to come forward to assert their rights. Unless and until we come forward to assert our rights, no court can take cognisance of these things and no officer can do this job.

So I wish to emphasise that Harijans also should come forward to co-operate in the implementation of these provisions of the various State Legislatures as well as the provision in the Constitution. In this connection, I would like to impress upon the Government that they have taken good many steps to ameleorate the Harijans. I am glad Harijans have placed themselves under a heavy debt of gratitude, for the very many steps taken by them to help us emerge from the abyss of Social degradation, misery and poverty and I hope everyone of us will be able to help solve this problem and help us recover the lost title-deeds to humanity. Thank you.

SRI M. RAJESWARA RAO :—ఉపాధ్యక్షా, హరిజనులయొక్క అవసరాలనుగురించి, ఇబ్బందులనుగురించి చాలామంది మిత్రులు చెప్పారు. అవి అంత exaggerate గా లేవు. అందుచేత నేను minor details లోకి పోకుండా ప్రస్తుతం హరిజనుల అభివృద్ధికోసం అవలంభిస్తున్న విధానములో ఉన్న లోపములను, ఇకముందు అవలంభిస్తున్న ముఖ్యమైన విధానాలనుగురించి మాట్లాడదలచుకున్నాను.

ఇంతకుముందు మాట్లాడినవారు ముఖ్యముగా హరిజనులయొక్క అస్పృశ్య
తనుగురించి, పేదరికాన్ని గురించి మాట్లాడినారు. ప్రభుత్వముచేసే కార్యక్రమాలు
అన్నీ అస్పృశ్యతానివారణకోసమే ఉద్దేశించబడాలని సూచించినారు. అస్పృశ్యతా
నివారణకొఱకు ఏరూపంలో ప్రభుత్వ కార్యక్రమములు అన్నీ రూపొందించాలనేది
ఈనాడు ముఖ్యమైనప్రశ్న. ఈనాడు ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి విధా
నాలనుబట్టి, కార్యక్రమములనుబట్టిచూస్తే విద్యవల్ల ఈ హరిజనులయొక్క అస్పృశ్య
తను నివారించవచ్చును అనుకొంటున్నారు. అది పెద్ద పొరపాటు. ఆవిధంగా
ఎన్నటికి వారి అస్పృశ్యత నివారణకాదు. హరిజనులకొఱకు బడ్జెట్టులో 50 లక్షలు
కేటాయించారు. అందులో దాదాపు విద్యకొఱకు 45 లక్షలు ఖర్చుపెడుతున్నారు.
5 లక్షలుమాత్రమే ఇండ్లస్థలాలకు, నీటివసతులకు ఖర్చుపెడుతున్నారు. హరిజనుల
కోసం విద్యకొఱకు ఖర్చుపెడుతున్నడబ్బును ప్రత్యేక డిమాండుద్వారా చూపిస్తు
న్నారు. అదిశోచనీయమైనవిషయము గవర్నమెంటువారు 1948 సంవత్సరములో
ఒక కమిటీనివేశారు. కులవిచక్షతలేకుండా విద్యమీద ఖర్చుపెడుతున్నారుగదా?
ప్రత్యేకంగా హరిజన uplift క్రింద వారి విద్యఖర్చుచూపించ నవసరములేదని వారు
రిపోర్టులో చెప్పారు.

ఈనాడు ఉచితంగా III form వరకు విద్య గరపుతామంటున్నారు.
మరల హరిజనుల విద్యకొఱకు 48 లక్షలు ఖర్చుపెడుతున్నాము అని డిమాండులో
చూపిస్తున్నారు. ఇది కేవలం ప్రచారముకోసం చేస్తున్నారని మనవిచేస్తున్నాను.
అసలు education మూలంగా ఈనాడు అస్పృశ్యతను నివారించగలమా లేదా
అని ముందు ఆలోచించికోవాలి. ఇప్పుడు ఉన్నటువంటి విధానాన్నిబట్టిచూస్తే
ఈనాడు మీరు హరిజనులకు స్కూళ్లుపెట్టినా, హాస్టల్సుపెట్టినా, ఇండ్లు కట్టించి
యిచ్చినా, మాలపల్లెలప్రక్క కట్టిస్తూ, ఇది మాలమాదిగలది అని చెబుతున్నారే
గాని, పట్టణములమధ్య, గ్రామములమధ్య కట్టించడములేదు. హరిజనులను, సవర్ణు
లలో కలపడానికిమాత్రమే ప్రభుత్వ కార్యక్రమములను తయారుచేస్తున్నదని నేను
చెప్పడానికి సాహసిస్తున్నాను. ప్రభుత్వంవారు వేసిన కమిటీలో నేనుకూడా
ఉన్నానుకాబట్టి దానినిగురించి ఇంకా వివరములు చెప్పడంభావ్యంకాదు. ఈ
నాడు ప్రభుత్వము అవలంబిస్తున్న విధానములవల్ల అస్పృశ్యత తగ్గడానికిబదులు
హెచ్చు అయ్యేందుకు దోహదము అవుతుందేమో అని నేను భయపడుతున్నాను.
అందువల్ల ప్రభుత్వం దానివిషయములో జాగ్రత్తగా ఉండాలని మనవిచేస్తున్నాను.
ప్రస్తుతం మీరు అవలంబిస్తున్న విధానమువల్ల కొంతమంది చదువుకొని పట్టణాలలో

ఉద్యోగాలు చేస్తున్నంత మాత్రముచేత హరిజనాభివృద్ధికలిగించుకోవడానికి వీలు లేదు ముఖ్యముగా హరిజనులు, సవర్ణులతో కలపడనికి ముఖ్యమైన ఆయుధము ఆర్థికాభివృద్ధేనని నేను మీదృష్టికి తీసుకువస్తున్నారు. Untouchability Act ను తీసుకొనివచ్చి, Temples లో enter అయ్యేఅవకాశం కల్పించే Act లు తీసుకు వచ్చినందువల్ల, మన శ్రీనివాసరావుగారు చెప్పినట్లు అంతర వివాహాలు చేసుకొన్నందువల్ల, అస్పృశ్యతపోతుందని నేను ఎప్పుడూ అనుకోవడములేదు. మానవుడికి, మానవుడికి మధ్య ఎప్పుడుఅయితే ఆర్థికంగా వ్యత్యాసముపోతుందో అప్పుడే అస్పృశ్యత నివారణ అవడానికి వీలుంటుంది

Separatist tendency తోటి మనం ఉన్నంతకాలం అస్పృశ్యత నెరవేరదు.

హరిజనులలో 100 కి 75 మంది వ్యవసాయకూలీలు ఉన్నారు. కొంతమంది చర్మ పరిశ్రమ చేసుకుంటున్నారు. వ్యవసాయముమీద ఆధారపడి ఉన్న వారికి భూసంస్కరణాలు అమలుజరిపి, భూములు ఇస్తారనే నమ్మకము మాకులేదు. అందుచేత మీరు భూసంస్కరణలను తీసుకువచ్చినా, రాకపోయినా, Tenancy Legislation ను పెట్టి హరిజనులకు ఉపయోగపడేటట్లు చేయండి. Land మీద rehabilitation చేయుటకొఱకు ఈనాడు భూములుఇచ్చుట రాజకీయ బాధితులకు ఏ విధంగా ప్రాముఖ్యతచూపిస్తున్నారో ఆ విధంగా హరిజనులకు కూడా ప్రాముఖ్యం చూపిస్తే బాగుంటుంది.

వ్యవసాయకూలీలుగా 100 కి 75 మంది ఉన్నారని మీరు చెప్పారు. వారికి నిర్ణతమైన కూలీలభించేట్లుగా, నికరమైన జీవనాధారం కల్గించేట్లుగా ఈనాడు మీరు Agricultural Wages Actను uniform గా అమలు జరిపినట్లయితే, అప్పుడైనా వారు ఇంకొకరిమీద ఆధారపడకుండా జీవనాధారం కొరుకుతుంది. కొంతమంది హరిజనులు నేతపరిశ్రమ, చర్మకారి పరిశ్రమ చేసుకుంటున్నారు. చర్మపరిశ్రమను ఈనాడు లక్షలకొలది డబుఉన్న పెట్టుబడిదారులే కడుపుతున్నారు. వాటిమీదే నిత్యం ఆధారపడి ఉన్న ప్రజలకు ఏ మాత్రము ఉపయోగము లేకుండాఉన్నది. దీని విషయములో ప్రభుత్వాన్ని ఎన్నో పర్యాయములు మనవిచేసుకున్నాము, స్కీములు ఇచ్చాము మంత్రిగారు తగినచర్య తీసుకుంటామని క్రిందటి పర్యాయము ప్రకటించారు, కాని ఇంతవరకు ఎటువంటి చర్యతీసుకొనలేదు. ఇకనైనా ప్రభుత్వమువారు వెంటనే తగినచర్య తీసుకొని, చర్మపరిశ్రమ చేసుకునేవారు, తగిన పథకాన్ని తయారుచేసివారికి జీవనాధారం కల్పించవలసినదిగా కోరుతున్నాను. పోయిన

పర్యాయము అసెంబ్లీలో నేను ఒక ప్రశ్నవేసినప్పుడు సంవత్సరమునకు మేము 2 లక్షల రూపాయలు ఖరీదుగల చర్మముతో తయారుచేసిన వస్తువులు కొంటున్నామని చెప్పారు లక్షలు, లక్షలు పెట్టుబడి పెట్టి వ్యాపారము చేస్తున్నటువంటి, కొన్నారు కంపేనివంటి కంపెనీలలో కొంటున్నారుగాని, ఆ వృత్తిమీదే ఆధారపడినటువంటి, చిన్న చిన్న పనివారివద్ద కొనడములేదు. ఈ వృత్తిమీదే ఆధారపడినటువంటివారికి ఒక కో-ఆపరేటివ్ సొసైటీలు ఏర్పాటుచేస్తే, వారికి జీవనాధారం కలుగుతుంది అని మనవిచేస్తున్నాను. దర్జీలకు సంబంధించినటువంటి అనేకవస్త్రపరిశ్రమలుకూడా పెద్ద పెద్ద పెట్టుబడిదారులు చేసుకుంటున్నారు. కాని చిన్న చిన్న మగ్గములు పెట్టి పనిచేసుకునేవారికి జీవనాధారము దొరకడములేదు. ఆనాడు ఇటువంటి పనులు చేసుకొనేవారంతాకూడా చేపలు పట్టుకొని జీవిస్తున్నారు. కొంతమంది రిక్షాలు లాగుకొని, పాలేవృత్తి చేసుకొని జీవిస్తున్నారు. ఇటువంటి పరిస్థితులలో వారికి వారు చేసుకునే వృత్తిలో తగిన ప్రోత్సాహముఇచ్చి, తగిన సదుపాయాలు కలుగ చేయువారిని ఆర్థికంగా అభివృద్ధిలోకి తీసుకువచ్చినరోజు నే అస్పృశ్యతఅనేది నివారణ అవుతుందని భ్రమించవచ్చును. ప్రస్తుతం ఉన్నటువంటి విధానములోనే, మీరు అస్పృశ్యత పోగొట్టుతాము, సవర్ణులతో కలిసిఉండేటట్లు చేస్తాముఅంటే, అది నమ్మతగిన విషయముకాదు. ఇటువంటి పరిస్థితులలో public co-operation ఎక్కువగా అవసరంఅని మేము పదే పదే చెబుతున్నాము. బహిరంగ సమావేశములు కాంగ్రెసువారు, ఏర్పరచుకున్నా, కమ్యూనిస్టులు ఏర్పరుచుకున్నా, ఒక్కరూకూడా హరిజన వాడలకు దగ్గరలో ఏర్పాటుచేయటములేదు. ఆ విధంగా చేసినట్లయతే కూడా కొంతవరకు అస్పృశ్యత నివారణ అవుతుంది అనుకొంటున్నాను.

నేను హాస్టల్సును గురించి ఏమీ చెప్పదలచుకోలేదు. ఈ సందర్భములో మంత్రిగారు ఒక పర్యాయము తాము అవలంభిస్తున్న విధానములవల్ల అస్పృశ్యత నిరాకరించబడుతున్నదా, లేదా అని ఒక పర్యాయము పర్యావలోకనము చేసుకొని, అట్లలేనిచో ఇంకో విధంగా రూపొదించాలని ఆలోచించుకొని తగినచర్యలు తీసుకోనకపోతే, ఈనాడుఉన్న హరిజనులసమస్య సమస్యగానే ఉండిపోతుందని, ఇది దేశానికికూడా ప్రమాదకరంగా పరిణమిస్తుందని నేను ప్రభుత్వానికి ఈ సందర్భములో మనవిచేస్తున్నాను.

ఈ సందర్భంలో నేను మంత్రిగారికి hostels ను గురించి ఏమీ చెప్పదలచుకొనలేదు. ఈనాడు మనం అవలంబిస్తున్న విధానం అస్పృశ్యతా నివారణకు దోహదంఇస్తుందా, లేనిచో దీనిని ఏవిధంగా రూపొందించాలి, అని ఆలో

చించి, తగిన కృషిచేయకపోయినట్లయితే హరిజనుల సమస్య అట్లాగే ఉండి పోతుంది. ఈ సమస్యవలన ప్రభుత్వానికీ, ప్రజలకూకూడ ప్రమాదం కలిగే స్థితి ఏర్పడుతుంది అని ప్రభుత్వానికి మనవిచేయుచున్నాను. ఇదివరకు మద్రాసు అసెంబ్లీలో కూడ చెప్పినాను.

ఈనాడు ప్రభుత్వం హరిజనులపై ప్రతీకార చర్యలకో పనిచేస్తోందని చెప్పటకు వీలులేదు. ప్రభుత్వం హరిజనులకోసం సేవచేస్తూనే ఉన్నది. వారు చేస్తున్న సేవకు తగిన ఫలితాన్ని ప్రజలు పొందలేకపోతున్నారనే ఆవేదనతో చెప్పతున్నాను, కాని లచ్చన్నగారు మనస్ఫూర్తిగా హరిజనుల అభివృద్ధికొరకు పాటుపడుతారనే విశ్వాసం ఉంది. కాబట్టి వారు శాసన సభ్యుల యొక్క సలహాను తీసికొని ఒక Statutory Committee ని వేయాలి. కమిటీని వేసిన తరువాత ఆకమిటీ రిపోర్టు లను పరిశీలించి అమలుజరుపకపోయినట్లయితే లాభం ఉండదు జాగ్రత్తగా పరిశీలించి తగిన విధంగా చర్యతీసుకోవాలి. ఇప్పుడు hostels ఎందుకు బాగా లేవు? ఇంతమంది సభ్యులు ఇక్కడ ఎందుకు విమర్శిస్తున్నారు? అనేది ఆలోచించు కోవాలి. హైద్రాబాద్‌లో హరిజన Uplift Fund ను Trust Fund గా create చేసినారు, Statutory Committee లను వేసినారు. వారు అస్పృశ్యతా సమస్యను పరిష్కరించుకొన్నారు. అక్కడ ఇటువంటి విమర్శలు జరుగుటలేదు. మన ప్రభుత్వంవారు ఈ hostels ను ఏ director కో ఎవరికో ఇవ్వడంకంటె హరిజన శాసనసభ్యులతో statutory committee ని వేసి Trust Fund create చేసినట్లయితే ఆ కమిటీవారు వారి ఇష్టమువచ్చినట్లు చేసుకొన్నప్పటికీకూడ ప్రభుత్వంమీద ఇట్టి విమర్శలు రావలసినఅవసరంలేదు. మనం హరిజనుల అభివృద్ధి కొరకు పనిచేస్తూకూడ కాంగ్రెసు ప్రభుత్వంలో ఉండి వారిచేత అవమాన పూరిత మయిన మాటలు పడనక్కరలేదు. అందుచేత statutory committee ని నియమించి, ఆ కమిటీ ద్వారానే హరిజనులకొరకు కేటాయించిన డబ్బును ఖర్చు చేయించినట్లయితే ప్రభుత్వానికి ఎంతవరకు శక్తి సామర్థ్యాలున్నాయో ఎంతవరకు చేయగలుగుతుందో సభ్యులు తెలుసుకోగలుగుతారు. ఈ విషయంలో ప్రభుత్వం వారు జాగ్రతగా ఆలోచించి సరియైన, నిర్దుష్టమైన విధానాన్ని త్వరలోనే అవలంబించి, మాకు తెలుపగలరని ఆశిస్తూ విరమిస్తున్నాను.

SRI B. RAMA REDDI :—మాననీయ ఉపాధ్యక్షా ! పూర్వం హరిజనుల సముద్ధరణ శాఖ అనేపేరుతో ఉన్నటువంటి దానిని సంఘసముద్ధరణ శాఖయని పేరు మార్చినవారు ఎవరో కాని కేవలం విశాల దృక్పథంతోనే ఈపేరు మార్చినట్లుగా

భావిస్తున్నాను. ఈనాడు సంఘంలో అణచిపెట్టబడినవారు ఒక్క హరిజనులు మాత్రమే కాదు. ఏ జాతులవారు అయినను సంఘములో బలవంతులచేత అణగద్రొక్కబడి బలహీనలుగా ఉన్నవారినందరిని సముద్ధరణచేయుటకొరకు పాటుపడితే నేగాని ఈనాడు సంఘం బాగుపడదనే ఉద్దేశ్యంతో, కేవలం విశాల దృక్పథముతో ఈ పేరు మార్చినారు. అందుకు వారికి నా ధన్యవాదాలు. ఇప్పుడు కొంతమంది హరిజన సోదరులు ఆవేశంతో మాట్లాడినారు సంఘములో వారికంటె అధ్వాన్నస్థితిలో ఒక జాతి ఉన్నది. ఇప్పుడు కొంతమంది ఆవేశంతో మాట్లాడినారు. కొంతమంది మాత్రం విషయాన్ని ఆలోచించి సలహాలు ఇచ్చినారు. ఈ సంఘసముద్ధరణముగురించి మిత్రులు ఈవిధంగా చెబుతున్నారు.

"అంగ వ్రాతములో చికిత్సకుడు
దుష్టాంగంబు ఖండించి శేషాంగ
శ్రేణికి రక్ష సేయుక్రియ"

అనే పదాలతో నేను నూటికి నూరు పాళ్లు ఏకీభవిస్తున్నాను. కాని అంగ వ్రాతములో ఏదైనా ఒక అంగము చెడిపోయినదని దానిని బాగుచేసినట్లయితే మిగిలిన అంగములన్నీ చెడిపోయినా పర్వాలేదా అని నేను వారిని సవాల్ చేస్తున్నాను. అన్ని అంగములు బాగా ఉండే పద్ధతిలో చేసినట్లయితే శరీరం సౌష్టవంగా ఉంటుంది. అనేక వేల సంవత్సరములనుండి సంఘంలో జీర్ణించిపోయిఉన్న ఈ సంఘ వ్యత్యాసమును కొద్ది రోజులలోనే బాగుచేయలేదని ప్రభుత్వాని విమర్శించడం విశాల దృక్పథానికి చాలాలోటు అని నాభావం. కాని హరిజన సముద్ధరణ కూడదనే స్వభావంకలవారు హిందూ సంఘములో ఎవరూలేదని నేను గంటాపదంగా చెప్పగలను. సవర్ణ హిందువులలో హరిజనాభ్యుదయమునకు పాటుపడేవారున్నారని నేను సగర్వంగా చెప్పగలను. ఈవిధంగా సవర్ణ హిందువులు హరిజనాభ్యుదయం కొరకు సహాయపడుతుంటే కొంతమంది సభ్యులు దురభిప్రాయపడడం మంచిదికాదని మనవిచేయుచున్నాను. హరిజనులకు సహాయం చేయుటలేదని రాజకీయాలలో అనుభవంగల జియ్యర్ దాసుగారు అన్నప్పటినుంచి నామనస్సుకు చాలా కష్టంగా ఉంది. హరిజనులకు కేటాయించిన డబ్బునుంచి ఇతరవిధంగా ఖర్చుపెట్టున్నట్లు కనిపించుటలేదు. ప్రభుత్వంవారు చేస్తున్న సహాయమును వారు మరచిపోకూడదు. పంచమ జాతి అని విశ్వామిత్ర సృష్టిచేసినమాట నిజమే. హరిజనులు అభివృద్ధి కావాలని కోరుతున్నారు. చేసినటువంటి సహాయమును పొంది, ఇంకా కొంచెం కావాలని కోరడం సమంజసమే. కాని "మీరు హరిజనులకొరకు ఏమీ చేయలేదు" అని

ప్రభుత్వమును విమర్శించడం మంచిదికాదని మనవిచేస్తున్నాను. ఇతర సంఘీయు లందరూ బాగుపడలేదు. సంఘసముద్ధరణ అని పేరుపెట్టినారు కాని హరిజనుల కంటే నీచాతినీచంగా ఎంచబడుతున్న జాతులుకొన్ని ఉన్నవి. వీరికి ఒక జాతి, కులంలేదు. ఈ రకంవారు అన్ని జాతులలోనూ ఉన్నారు. అది భిక్షుక జాతి.

SRI V. KURMAYYA :—వాళ్లకు అస్పృశ్యతలేదు కదండీ. అస్పృశ్యత విషయంలో హరిజనులు తక్కువగా చూడబడుతున్నారని అనుకొంటు న్నారు. అందుచేత జీయ్యర్‌దాసుగారు చెప్పినమాట హరిజనులు హిందువులుగా చూడబడలేదు అని.

SRI B. RAMA REDDI :—హిందువులుగా హరిజనులు చూడబడుట లేదని కూర్మయ్యగారు ఎందుకు దురభిప్రాయపడుతున్నారో నాకు తెలియదు. హరిజనులు ఎప్పటికయినా హిందువులే. వారు హిందువులుకారనిచెప్ప సాహసించే వారు ఎవ్వరూలేరు. వారుకూడా హిందువులుగానే ఉంటారని నేను అనుకొంటు న్నాను. ఇప్పుడు హరిజనులు అస్పృశ్యులుగా ఎంచబడుతున్నారని అంటున్నారు వీధులలో తిరిగే భిక్షుకజాతివారు కుక్కలకంటేకూడ నీచంగా చూడబడుతున్నారు వారి దుర్దశ చూసి హరిజనులుకూడ విచారించాలి. గ్రామంలో ఏ చెట్లక్రిందనో రాత్రిళ్లు పడుకునే ఆ భిక్షుకజాతికి సరిగా బట్టలుండవు. భార్యయొక్క గుడ్డను భర్తకు, పిల్లలకు కప్పి అవస్థపడుతూఉంటే ఆ జాతిని చూసినట్లయితే ఏమాన వుడూ దుఃఖించకుండా ఉండలేడు.

THE HON. Sri D. SANJIVAYYA :—ఎన్నిసార్లు చూచినారండీ మీరు ?

SRI B. RAMA REDDI :—విధిలేక ఎన్నోసార్లు చూడవలసివచ్చింది. అటువంటివన్నీ దృష్టిలోపెట్టుకొని వారిని బాగుచేయవలసిందని సంఘసంక్షేమశాఖా మాత్యులయిన లచ్చన్నగారికి నేను మనవిచేయుచున్నాను. వ్యభిచారముచేసే జాతి ఒకటున్నది. వ్యభిచరించుట నేరంక్రింద జమకట్టి వారిని జైళ్లకు పంపుతున్నారు. వారు జైలునుంచివచ్చిన తరువాత ప్రపంచంలో స్వేచ్ఛగా వదిలిపెడుతున్నారు. ఇందువల్ల వారికిచేసిన మేలు ఏమిటో నాకు అర్థంకావడంలేదు. కావున వారు జైళ్లనుంచి వచ్చినతరువాత వారికి వృత్తులు కల్పించాలని మంత్రిగారికి విన్నవించు కొంటున్నాను. హరిజన సంఘముద్ధరణకొరకై ప్రభుత్వంవారు hostels నడుపు తున్నారు. ఈ hostels చాలా అధ్వాన్నంగా నడుస్తున్నాయి. నేను నర్సు

Sri B. Rama Reddi] [20th March 1956

సత్యమయిన ఉదాహరణను చెప్పుతున్నాను. ఇది మా బద్వేలు హరిజన హాస్టలులో జరుగుతున్నది. నేను స్వయంగా వెళ్ళిచూచినాను. ఆ hostel లో బియ్యమునకు బదులుగా పురుగులుపడిన నూక పశువులకుకూడా వేసుకోనటువంటి రాగిపరక, 8 మందికనిచెప్పి 18 మిరపకాయలు, కొస్తఉప్పు, 6 ఎర్రగడ్డలు ఉన్నాయి. నేను ఆ బియ్యపునూకను తీసుకొనివెళ్ళి ఆ Department కు సంసంధించిన officer గారికి చూపించినాను. ఇప్పటికి 5 మాసాలుఅయింది. దానిమీద ఏ విధమైన చర్య తీసుకోలేదు. ఆ ఉద్యోగస్తుని మార్పించి Harijan Welfare Department కు హరిజనులమీద అభిమానంఉన్నట్టి ఒకరిని నియమిస్తే బాగుంటుందని మంత్రిగారికి మనవిచేయుచున్నాను. ఈ విషయంలో త్వరగా చర్యతీసుకోవాలని కోరుతున్నాను. హరిజన సంఘసముద్ధరణ విషయంలో ఒకచిన్న మనవిచేయుచున్నాను. ఈ విషయంలో తొందరపాటు పనికిరాదని హరిజన సోదరులకు మనవిచేస్తున్నాను బాల్యవివాహములు, సహగమన నిషేధం మొదలయినవి చట్టరూపంగాచేసి ఎన్నిసంవత్సరాలు అయింది? హరిజన సముద్ధరణ విషయమై చట్టరూపంగాచేసి ఎన్ని సంవత్సరాలు అయింది? ఈ రెంటిలో అప్పటినుంచి ఇప్పటివరకు జరిగిన అభివృద్ధిలో తేడాలు చూచుకున్నట్లయితే హరిజన సముద్ధరణ శరవేగముతో జరుగుతున్నదని ఎవరైనాసరే ఒప్పుకోకతప్పదని నేను భావిస్తున్నాను. సంఘసముద్ధరణకూడదనే వారిలో నేను ఒకనినికాదు కాబట్టి దానిని గురించి ఆవేశపడకుండా ఒకవిధమయిన శాంతిపద్ధతితో, హిందూసంఘమును, ప్రభుత్వమును విమర్శించకుండా చేసిన సహాయమును పొందుతూ ఉండవలసినదిగా హరిజన సోదరులను కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందులకు ఉపాధ్యక్షులవారికి నా అభివందనము లర్పిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

*SRI N. K. LINGAM :—ఉపాధ్యక్షా, ఇది చాల ముఖ్యమైనటువంటి Demand. కాని చాల బాధాకరంగా ఉన్నది. శాంతినికేతనంలో విద్య గరపినటువంటి ప్రధానామాత్యులుగారు ఈ సమయంలో లేకపోవటం చాలా చింతగా ఉన్నది. హరిజనులకు ఏపని చేయవలెనన్న డబ్బు ప్రధానం. ఆయొక్క portfolio అంతా ప్రధానమంత్రిగారిచేతిలో ఉంది. ముఖ్యంగా మేము ఏమి అడిగినాగాని డబ్బులేదని అంటారు. 26 మంది శాసనసభ్యులు హరిజనలోకం నుంచి వచ్చారు. వారేమి ఆవేదనపడుచున్నారో వినడానికికూడా మంత్రివర్గానికి ఇష్టము లేదని భావించుకోవలసిఉంది. దేశంలో ఉండేటటువంటి జనసంఖ్యలో 33% అంటరానివారుగా వున్నారు. వారిని హరిజనులు - అనండి హరిజనక్రైస్తవులు

అనండి. ఎవరైనప్పటికి వారు ఊరిబయట నివసిస్తున్నారు. అటువంటివారియొక్క మొర వినడంకూడ మంత్రిగారికి ఇష్టంలేదని నేను అనుకుంటున్నాను. హరిజనులనుగూర్చి అనేకమంది సభ్యులు చాలా సూచనలు ఇచ్చారు. బాల్యంనుంచి విద్యార్థులందరినికలిపి వసతిగృహాలలో భోజనాలుపెడతే అంటరానితనం నిర్మూలన అవుతుందనే ఉద్దేశంతో కేంద్రప్రభుత్వమువారు anti - untouchability grants క్రింద 1954-55 సంవత్సరములో 8.88 లక్షలు grant గా ఇచ్చారు. 1955-56 వ సంవత్సరంలో 8.66 లక్షలు grant గా ఇచ్చారు. 1955 వ సంవత్సరంలో 1 లక్షా 33 వేల 22 వందలు ఖర్చుచేయబడ్డాయి. ఈ సంవత్సరము, గతసంవత్సరము 1 లక్ష 29 వేల 9 వందలు ఖర్చుచేయబడింది. ఈ పంపకవిధానాన్నిచూస్తే చాల శోచనీయంగా వుంది. ఇది అంతా కేంద్రప్రభుత్వం ఇచ్చినటువంటి ఆదేశానికి వ్యతిరేకంగా ఉన్నదని నేను భావిస్తున్నాను. దేశంలో హరిజన hostels 100 ఉన్నాయి. వెనుకబడినజాతుల hostels 100 వున్నాయి. అన్నీకలిపి సవర్ణులుగా ఉన్నటువంటివాళ్లకి 100 hostels ఇచ్చినట్లు ఉన్నది. అంకెలను నేను సక్రమంగా చెప్పలేదు, ఉజ్జాయింపుగా చెప్పాను. 2, 3 లక్షలరూపాయలను ఖర్చుపెట్టి ఆంధ్రదేశ 4 ప్రాంతాలలో 4 Government hostels పెట్టి అన్నివర్గాలకు చెందిన విద్యార్థులను చిన్నతనంనుంచి అక్కడనే పోషించితే దేశంలో అంటరానితనం పోగొట్టడానికి అవకాశం ఉంటుందని నేను భావిస్తున్నాను. హరిజనామాత్యులు దానిని పరిశోధించి ఇటువంటి hostels పెట్టడానికి పూనుకొంటారని నేను ఆశిస్తున్నాను. ఆంధ్రదేశంలో 466 హరిజన పాఠశాలలు ఉన్నాయని అందులో 31,185 మంది విద్యార్థులు చదువుతున్నారని ఈ హరిజనామాత్యులుగారు చెప్పారు. అందులో చదివే విద్యార్థులు అంతా హరిజనులుకారని నేన మనవిచేస్తున్నాను. ఇవన్నీ పేరుకుమాత్రం Harijan welfare schoolsగా పరిగణింపబడుతున్నాయిగాని అందులో అన్నివర్గాలు విద్యార్థులు విద్య నేర్చుకుంటున్నారని నేను ప్రభుత్వదృష్టికి తీసుకువస్తున్నాను. 1946-47 వ సంవత్సరంలో కాంగ్రెసుప్రభుత్వము ఏర్పడినపుడు గాంధిగారి సిద్ధాంతం ప్రకారము కాంగ్రెసు నిర్మాణకార్యక్రమంలో ప్రపంచానికి చూపాలని శ్రీ టంగుటూరి ప్రకాశంగారు ప్రధానమంత్రిగా ఉన్నపుడు మాలమాదిగజాతుల ఉద్ధరణకొఱకు కోటిరూపాయలను కేటాయించారు. 1946 సంవత్సరంలో హరిజనులసంఖ్య తక్కువగా ఉన్నప్పుడే వారికొఱకు ఇప్పుడున్నటువంటి కాంగ్రెసుప్రభుత్వమే కోటి రూపాయలు కేటాయించినది. కనుక ఇప్పుడుకూడా అంటరానితనముసు నిర్మూలించడానికిగాని, ఇండ్లస్థలాలకుగాని నిమ్నజాతుల ఉద్ధరణకొఱకుగాని కోటి

Sri N. K. Lingam] [20th March 1956

రూపాయలనైన ఈప్రభుత్వము కేటాయించవలెనని నేను మనవిచేస్తున్నాను. గత సంవత్సరము అంటరానితనాన్ని నిర్మూలించుటకుగాను కేంద్రప్రభుత్వము ఆంధ్ర ప్రభుత్వానికి కొంతడబ్బును కేటాయించి, ప్రచారకులనుపెట్టి, పల్లెలలో ప్రచారం చేయించింది. ఈ ప్రభుత్వం అటువంటి ప్రచారకులకుగాను ఎటువంటి కేటాయింపు చేయనందుకు మేము చాల విచారిస్తున్నాము. అంటరానితనమే ప్రధానమైన విషయమైనట్లయితే దానిని పోగొట్టుటకు ప్రభుత్వం పూనుకోవాలని కోరుతున్నాను. 400 harijan hostels పెట్టామని అందులో 10 వేలమంది విద్యార్థులు ఉన్నారని 2 లక్షలరూపాయలు ఇండ్లస్థలాలకు కేటాయించమని కేవలం అంకెలనుచూపి ప్రపంచానిని మధ్యపరుస్తూ report లు చదవడం ఎంతమాత్రము పనికిరాదు. మాలమాదిగయొక్క అంటును పోగొట్టడానికి ఎక్కువకృషి చేయవలసి ఉన్నదని నేను మనవిచేస్తున్నాను, ఈ సంవత్సరము ఇండ్లస్థలాలకుగాను 2 లక్షల రూపాయలు ఆంధ్రప్రభుత్వము కేటాయంచినది. గతసంవత్సరము 10 లక్షలు కేటాయించినప్పుడే మా నియోజకవర్గంలోని 9 ఫిర్కాలలో 9 గ్రామాలకుకూడా ఇండ్లస్థలాలు కేటాయించలేదు. సుమారు 400 గ్రామాలలో 10 గ్రామాలైనా ఇండ్లస్థలాలు కావాలని ప్రభుత్వానికి అర్జీలుపంపించారు. వీటన్నింటికి ప్రభుత్వం సిబ్బందినివేసి లెక్కలు తయారుచేసినారు. 2 లక్షలరూపాయలలో 10 గ్రామాలకు ఇండ్లస్థలాలను ఎన్నియుగాలకు ఏర్పాటుచేస్తారో తెలియదు. కాబట్టి హరిజనుల ఇండ్లస్థలాలకుగాను ఇంకా ఎక్కువమొత్తాన్ని కేటాయించాలని నేను ప్రభుత్వానికి సూచిస్తున్నాను. హరిజన ఉద్ధరణకొఱకు police, revenue, మొదలైన అన్ని department లలోను ఉద్యోగం ఇవ్వకపోతే మేము బాధపడంగాని ఇచ్చిన ఉద్యోగాలనుంచి తీసివేయకుండా ఉండుటకుగాను ప్రభుత్వము ఏమైనా హామీ ఇవ్వాలని నేనుప్రార్థిస్తున్నాను. మీరుక్రొత్తగా ఇవ్వకుంటే మేము బాధపడముగాని, Collector, Sub Collector, Sub Inspector మొదలైన ఉద్యోగాలనుంచి dismiss చేయబడి శాసనసభచుట్టూ, సభ్యులచుట్టూ, మంత్రుల భవనాలచుట్టూ తిండిలేక ఎండిపోయినముఖములతో రోజురోజు తిరుగలేక సతమతమౌతున్నారు. అటువంటి వాళ్లకు రక్షణ కలిగించవలెనని, ఇక్కడ ఉన్నటువంటి హరిజనశాఖను నిర్వహించి, ఈహరిజనోద్ధరణచేయబోయేటటువంటి మంత్రి లచ్చన్నగారు మాలమాదిగకులంలో పుట్టినటువంటి సంజీవయ్యగారు వీరిద్దరుకూడా హరిజనులయొక్క కష్టాలనువిచారించి వెంటనే సరైనటువంటి న్యాయం కలుగచేయవలెనని నేను ప్రార్థిస్తున్నాను. ఈ

సలహాలను స్వీకరించి ఈ కార్యక్రమం మొదలుపెట్టుతారని నేను ఆశిస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు సభాధ్యక్షులకు నాధన్యవాదా లర్పిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

SRI P. ANTHONY REDDI . Mr Deputy Speaker, Sir, before I begin my remarks, I would like to heartily endorse the opinion expressed by my friend, Mr. Rajeswara Rao.

It is said that the strenght of a chain is the strength of its weakest link. So also we can say that the prosperity of a nation is the prosperity of its lowest class If a research student of economics were to come to our country he would not go to these Birlas and Dalmias of our country to see how rich they are , rather he would go to a remotest villages to see how well off the Malas and Madigas are. Probably he may perhaps go to the remotest parts of the Badrachalam forests to see what the Doras and Koyas are earning, to see, how happy they are.

According to our Constitution we are weded to the principle of establishing a Welfare State, and the Government must do everything in its power to raise the social status of our lowest in order to reduce the difference between the highest class and the lowest. Sir, classes have always existed and will always exist in all countries throughout the world. But to taint a man as a low casteman because of his birth and to deny him the chance to rise up the social ladder has no where existed. Slavery has existed in the past, wherein slaves were treated worse than beasts; but even in those days, the slaves had their right to buy their freedom. We know now slaves have been emancipated. But in our country we have a system which is worse than slavery, and to abolish which we have done mighty little. We blame the Americans for the colour bar and we blame the South

... but do we not

colour bar and racial discrimination and more worthy to be condemned ? I mean, untouchability, which Gandhiji had dubbed as 'the blackset spot of our social system." We touch a dog, we touch a cat and we wash a cow, but to touch a human being, one like us, one who lives with us, one who lives in the midst of us, and to touch him, we say, taints us, and we should be cleansed from it by a wash. As long as this 'dark spot' that disfigures our social system exists, I think we have no right to point our fingers at the Americans or at the South Africans

Our Constitution forbids untouchability in any form. Taking the lead given by the Father of the Nation the Government of India have made untouchability a culpable offence The Central and State Governments have done much to remove untouchability, and, I think, they have done the right thing in encouraging the education of the lowest class of people. As you know, an educated Harijan is never an untouchable. So noting this principle the Government have provided facilities for the education to these low caste people and have also provided boarding facilities to these people.

Here, I wish to bring to the notice of the Hon. Minister that providing separate hostels for Harijans alone is not helping in any way anti-untouchability, but rather it is confirming untouchability. Therefore I suggest to him to abolish all these separate hostels, and instead have social welfare hostels, wherein all poor pupils are admitted. Government may reserve a certain percentage of seats, say, fifty to sixty per cent purely for the untouchables, but other caste pupils, if they are poor should be made also to join these hostels If such a provision is made I am sure it will greatly help the abolition of untouchability and also lead to the abolition of caste distinctions. Such hostels do exist to-day in our State. For instance, our Deputy Speaker has a hostel

caste or creed. There you find the Brahman the Vysya, the Reddi, the Kamma, the Mala, the Madiga and the Muhammadan living like brothers All hostels attached to the basic training schools admit all pupils without distinction of caste of creed. The boarding houses that are being run by the Christians are following the same principale. So why not the Government make a similar experiment and lead to the abolition of untouchability ?

SRI N. K. LINGAM :—హరిజనవసతి గృహాలను రద్దుచేయమంటారా ?

MR. DEPUTY SPEAKER :—ఆవిధంగా వారు చెప్పలేదు.

SRI P. ANTHONY REDDI : I would like to inform my hon. Friend that when I said 'abolish the Harijan Hostel' I meant only, abolish the name, not the actual hostel ; the building we require , for we have to locate the new hostel in the same building Therefore, Sir, I would appeal to the Hon Minister to take these suggestions of mine and try to put them into practice.

Next, Sir, it is a well known fact that our Government are holding Sarvodaya Days every month in every district. Probably the Government intend that these Sarvodaya celebrations will greatly help in the abolition of untouchability. But I regret to inform the Hon. Minister that they are not achieving the purpose for which they are intended. Usually for these Sarvodaya Days the officials come to the function just at the last moment, and they address the Harijans and the villagers on the removal of untouchability, and then a common dinner is arranged. Probably no Harijan is asked to sit amidst these officials and the public. If at all, the Harijans find a place they are asked to sit in it, is in one corner, and there the matter ends. The report will say that the Sarvaodaya Day celebrations were a grand success. But the next day, if you go to the very same place, you will see the old things happening as usual. In some cases the Harijans have become the targets

Sri P. Anthony Reddi] [20th March 1956

of abuse and of beating. Therefore I have to submit that these Sarvodaya Days are an absolute failure. Instead of that if the Government had spent the same amount on some ameliorative works like building some model huts for these poor Harijans, or laying a road in the Harijan cheri, or building a decent latrine for the poor Harijan women, it would have been of much more help to the poor Harijans.

The third point, I would like to mention is that this Harijan uplift and welfare work are purely social in character. Government taking up this type of work, I think, will not be feasible, nor is it likely to lead to success. People who take up social service work must be those who have full faith in the work they are going to launch. They must be able to understand the difficulties of the poor classes, they must be able to sympathise with them and then they must be willing to take up this work with a missionary zeal. But unfortunately the present Social Welfare Officers are chosen by the Collector at random. Whether they have faith in this work or not they are posted to the job, and they do it more with a sense of obedience rather than with a sense of duty and love. Therefore I would request the Hon. Minister hereafter at least to choose the right people for this kind of job and then only the uplift work will be on the road to success. Otherwise, the work will be doomed to failure.

Fourthly I would like to inform the Hon. Minister that unless the Harijan is made independent of the local landlords and the rich people any work of social uplift for these Harijans will not be a success. To-day they are absolutely dependent on the rich people, and any amount of propaganda and any amount of help Government may render them will not be effective. Therefore any programme of uplift for these poor classes should include a programme to increase their earning capacity. Take the case of the Madigas. They are as a class, cobblers. To-day we have a good market in foot wear. We

are importing a lot of foot — wear from various parts of the country and sending our money there Instead why not start centres where these cobblers, are trained in making decent chappals and shoes? And then arrange for marketing facilities for selling the foot-wear. If this is done I am sure, the economic status of the Madigas will be greatly enhanced, and their dependence on the higher class will be less. This will go a long way in bringing about their uplift. Then, again take the case of the Malas. The Malas are professional weavers Why not the Government help trained them to weave skilfully and arrange, as they have done in the case of the handloom weavers, marketing facilities for what they produce, and I am sure, if this done, they too will rise up economically and become independent of the higher classes. If these suggestions are put into effect, I am sure, the social welfare work will be greatly advanced

Sir, I have given a few suggestions, which, I think, if carried out will go a long way to bring about the uplift of these low caste people. I would request the Hon. Minister to experiment them. Let him at least start a new experimental stations here and there throughout the State, and see at least for one year how far they work. If they prove a success, let the Hon. minister make it State-wise. Before I close I would just quote the words of, Oliver Goldsmith as they are in the nature of an advice to social workers who said that in the field of social work practice is more, you can preach a better sermon with your life than with your lips."

And I conclude Sir, with the words of Abraham Lincoln, that great social reformer ever to be remembered, "with malice towards none, with charity for all, let us with firmness in the Right, as God gives us to see the Right, let us finish the work we are in to bind up our nation's wounds". Thank you.

SRI G. RAMU NAIDU :—సభాధ్యక్షా, కొండ ప్రజల, కొండ ప్రజా సంఘము తరఫున బీద రైతుల గురించి నేను మనవిచేసుకొంటున్నాను.

Sri G. Ramu Naidu] [20th March 1956

కొండలలో ఉన్నటువంటి కరక్కాయ, అడ్డాకు, శీకాయి మొదలైన ఫారెస్టు ఫలసాయం కంట్రాక్టుకు ఇవ్వడంవల్ల అక్కడఉన్న ప్రజలకు చాలా నష్టము సంభవిస్తున్నది. కంట్రాక్టుదార్లు ఆ ప్రజలవద్ద ఈ ఫారెస్టు ఫలసాయాన్ని అండాలతోటి, డబ్బాలతోటి పది అణాలు, ఎనిమిది అణాలు చొప్పున కొల్చుకొని పోతున్నారు. దీనివల్ల ప్రజలకు చాలా నష్టంగా ఉంటున్నది. ఈ విధంగా చేయకుండా పదిమందికి ఎవరికైనా రాయల్టి అయినాఇస్తే ఆ పదిమంది షావుకార్లయినా బ్రతుకుతారు. లేక దీనికి ఒక రేటుఅయినా నిర్ణయించాలి, లేక డిపార్టుమెంటువారైనా ఆ పనితీసుకొంటె సరిపోతుంది. కనుక ప్రభుత్వమువారు ఈ కంట్రాక్టు పద్ధతి తీసివేసి, పదిమంది కోరుకొన్నప్పుడు, వారికి Royalty ఇవ్వో, లేక వాటికి ఒక ధర నిర్ణయించో సదా ఒక విధంగా అక్కడ ప్రజలకు నష్టంలేకుండా చేసేటట్లు ఆర్డర్లు జారీ చేయవలసిందని కోరుతున్నాను. ఇప్పుడున్న కంట్రాక్టు పద్ధతివల్ల కంట్రాక్టర్లు మాత్రము బ్రతికిపోతారుగాని, అక్కడ ప్రజలకుగాని, గవర్నమెంటుకుగాని ఏమి లాభములేదు.

తరువాత సాలూరు ఫారెస్టు, అరుకు విషయమైకూడ మనవిచేస్తున్నాను. అక్కడ గన్నెలు, ఉరిసెలు, లొంపేరు, ఇరిగాయి, పెద్దవలస, శిరోన్‌గూడ మొదలగు కొండ ప్రదేశాలు ఉంటున్నవి. ఆ అడవిక్రింద దిబ్బలంటూ, మెరకలంటూ చాలా ఉన్నాయి. ఈ పర్వత ప్రదేశమంతా రిజర్వుచేయడంవల్ల, అక్కడ ప్రజలు ఉండడం కష్టంగా ఉంటున్నది. రిజర్వు ఉండాలి, ప్రజలుగూడ ఉండాలంటె చాలా కష్టము. ప్రజలకు అక్కడ భూమి లేకపోయి ఆ దిబ్బనిండా చేరి ఉన్నారు. ఆ భూమిఅంతా కంపలు, తుప్పలతోకూడి ఉన్నది. ఆ కంపలుగాని, తుప్పలుగాని ఎవరైన నరికితే 60 రూపాయలు, 70 రూపాయలు, వంద, రెండువందలు రూపాయలు ఈ విధంగా fine వేస్తున్నారు. దానివల్ల ఆ ప్రజలు చాలా గోలెత్తిపోతున్నారు. వారంతా నా దగ్గరకువచ్చి ఈ విషయంగురించి మనవిచేశారు. కనుక ప్రభుత్వమువారు ఆ ప్రజలకు అటువంటి కష్టాలు పెట్టకుండా వారు అక్కడ ఉండడానికి సదుపాయము కలిగించవలెనని మనవిచేసుకొంటున్నాను.

అనంతగిరిలో ఆస్పత్రి ఉన్నది, మలేరియా ఆస్పత్రికూడ ఏర్పాటుచేశారు. అక్కడ Telephone కూడ ఉన్నది. అక్కడ ఒక బంగళాఉన్నది. కాని అనంతగిరి ఊరికిని, ఆ బంగళాకుపోయే main roadకు మధ్యను ఒక గడ్డ ఉన్నది. దానివల్ల అనంతగిరి ఊరినుంచి బంగళాకు పోయేదానికి, వచ్చేదానికి దారిలేకుండా ఉన్నది. ఏ ఆఫీసరు ఆ బంగళాకు రావాలన్నా అదే దారిన రావాలను గాక.

20th March 1956] [Sri G. Ramu Naidu

అంతేకాకుండా, ఆ ఊరినుంచి గొంగత్తి, మెడపర్తి, రాయపాడు, నేలపాళెం, పులుసుమామిడి, పెద్దబడ్డ, దానికొట్ట, ఈ ప్రాంతాలకు పోవుటకుకూడ అదే దారిన పోవలసియుంటుంది, అక్కడను వారి ప్రజలుకూడ అలాగే రావలసియుంటుంది. కనుక ఆ ఊరునుంచి రావడానికి, పోవడానికి అక్కడ ఒక bridge కట్టించాలని మనవిచేస్తున్నాను. తరువాత మాచుగడ్డనుంచి బోచుగడ్డకు మధ్య స్థలములో పాతాళగంగ అనే గడ్డ ఉంటున్నది, అక్కడకూడ ఒక bridge కట్టించాలి. కొయ్యా, గూగుడు, గాడా, బస్కి ఒక్క దావరపిల్లి, గూర్జే, యెండా ఈ ప్రదేశాల ప్రజలంతా main road కు రావాలంటే అదేదారి. కనుక అక్కడ ఒక bridge కట్టించాలని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా సాలూర ఫారెస్టు, సంకర్మెట్టా ఫారెస్టు, ఈ ఫారెస్టులలో అక్కడకూడ ప్రజలు ఉండడానికి వీలులేకుండా వారికి చాలా బాధ కలిగిస్తున్నారు. ఆ ప్రజలు అక్కడ దిబ్బలలో ఉంటున్నారు. అది సాగుచేసుకోడానికి కూడ వీలులేదు. ఆ భూమి అంతా కంప. కర్రలతో కూడుకొనియున్నది. కనుక ఆ ప్రజల కష్టాలు గుర్తించి వారికి తగు సహాయం చేయవలెనని ప్రభుత్వానికి మనవి చేసుకొంటున్నాను.

SRI P. VENKATASUBAYYA :—ఉపాధ్యక్ష మహాశయా, ఇప్పుడు ఈ బడ్జెటులో చూపినటువంటి పద్దుల ప్రకారం, హరిజన సంక్షేమ శాఖ క్రింద 51,18,700 రూపాయలు చూపబడింది. మొత్తము, హరిజనాభివృద్ధి కార్యక్రమములకుగాను 35,40.900 రూపాయలు మాత్రమే ఖర్చు అవుతు ఉన్నది. అందులో 15,78,800 రూపాయలు అధికారులు సిబ్బంది వగైరాలకుగాను ఖర్చు అవుతుఉన్నది. ఇరవైఆరు లక్షల హరిజనాభా కలిగినటువంటి రాష్ట్రములో వారి కొరకు 150 మంది ఉద్యోగస్తులు ఉంటున్నారు. ఈ ఉద్యోగులకొరకు, కేటాయించినదాంట్లో మూడింటవ భాగముపోతే, మిగిలిన 35,40,900 రూపాయలు మొత్తము 26 లక్షల హరిజన జనాభాకు ఖర్చు చేయబడుతున్నదన్నమాట. దీన్నిబట్టి ఈ సిబ్బందికి అయ్యే ఖర్చు ఎక్కువ అనిపిస్తూ ఉన్నది. కనుక సాధ్యమయినంత వరకు ఈ సిబ్బందిని తగ్గించి, వారికి పెట్టేటటువంటి ఖర్చు అంతాకూడా సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు పెడితే బాగుంటుంది. ముఖ్యంగా Director of Harijan Welfare Office అనేటటువంటిది ఒక చిన్న Post Office మాదిరిగా ఉంటున్నదని నా అభిప్రాయము, వాళ్లు చేసేటటువంటి పని ఏమిలేదు. ప్రభుత్వము ఉత్తరువులు పంపిస్తే, అక్కడ Director Office లో ఉన్నటువంటి గుమాస్తాలు, Deputy Director మొదలైనవారంతాకూడ జిల్లాలలో అయ్యేటటువంటి ఖర్చులు

Sri P. Venkatasubbayya] [20th March 1956

పంచిపెట్టడము ఇది వారుచేసే పని. స్వతహాగా ఉత్తరువులు pass చేసేటటువంటి అధికారము Minister కు ఉంటుందేమో గాని Director of Harijan Welfare కు ఉండదని నేను భావిస్తున్నాను. కనుక ఆ Director కు, సిబ్బందికి అయ్యేటటువంటి ఖర్చు అంతాకూడ వృధా అయిపోతున్నది. కాబట్టి ఈ Director post తీసివేసి పూర్వము ఉన్నట్లుగానె ఒక Revenue Board Member కు ఈ కార్యక్రమము అప్పజెప్పి, దీనికొరకు అక్కడ ఒక సూపరెంటెండెంటు, 4, 5 గురు గుమాస్తాలను వేస్తే ఈ కార్యక్రమము సవ్యంగా జరిగిపోతుందని అందులో ఏమి ఆటంకము ఉండదని భావిస్తున్నాను.

తరువాత హరిజనులకు ఇండ్లస్థలాలు ఉచితముగాయివ్వటానికి Harijan Uplift Fund అనేపేరుతో 1954—55 వ సంవత్సరములో శ్రీ ప్రకాశం పంతులుగారు అభిమానించి పదిలక్షల రూపాయిలు కేటాయింపుచేశారు. అది మరుసటి సంవత్సరము 1955—56 వ బడ్జటులో కనిపించలేదు. తర్వాత యీ సంవత్సరము 1956—57-వ బడ్జటులోకూడ దానినిగురించి ఒక్కసూచనకూడ చేయలేదు. ఆనాడు కేటాయించబడిన పదిలక్షల రూపాయిలు ఏమైనవని ప్రశ్నలకాలములో ఒక ప్రశ్నకూడ వేశాను. అది ఎట్లాఖర్చుచేయబడింది ? ఎంతమందికి ఇళ్లస్థలాలు యిచ్చారు ? ఇంకా ఎంత మందికి యివ్వవలసి ఉన్నది ? ఈవివరాలు అన్నీ మంత్రిగారు జవాబుయిచ్చేటప్పుడు చెబుతారని అనుకుంటున్నాను.

తర్వాత పాఠశాలభవనాలు, మరామ్మత్తులక్రింద 49,700 రూపాయిలు గత సంవత్సరం ఖర్చుచేస్తే, ఈ సంవత్సరము పదివేల రూపాయిలు మాత్రమే ఆ పద్దు క్రింద చూపించారు. ఇది చాలా తగ్గించినట్లు కనిపిస్తున్నది. ఆరోగ్యభవనాలకు గతసంవత్సరము 6,28,700 రూపాయిలు ఖర్చుచేస్తే, యీ సంవత్సరము దానిని 5 లక్షలకు తగ్గించారు. హరిజనసంక్షేమ శాఖక్రింద గత సంవత్సరము ఖర్చుచేసిన మొత్తమునకు యీసంవత్సరము చేయదలచిన ఖర్చు మొత్తము చాలా తక్కువగాఉన్నది. గతసంవత్సరము అభివృద్ధికార్యక్రమాలకంటే, యీసంవత్సరము ఎక్కువ జరిగినదేమో ననిపిస్తుంది. ఇకపోతే సిబ్బంది, సాదరఖర్చులక్రింద 12,03,100 రూపాయిలు చూపించారు. తరువాత మిగిలిన District Staff క్రింద 270,000 రూపాయిలు, వారిపైన ఉండే Officers కు 92,600 రూపాయిలు చూపించారు. వీటికి అన్నింటికి చేరి మొత్తము 15,60,700 రూపాయిలు అయితే, ఇందులో Development Scheme , అక్కడ వీటికోసమువేసిన ఆఫీసర్లక్రింద 12,03,100 రూపాయిలు చూపించారు. ఈ Development Schemesలో ఎంతమంది ఆఫీసర్లు పని

చేస్తున్నారో తెలియడములేదు. తర్వాత, సిబ్బందిక్రింద, అన్నిశాఖలకు సంబంధించి ఉండే Hill Tribes, Backward Classes యీ ఉద్యోగస్థులు అందరికికూడ యీ హరిజనశాఖ ఖర్చుకు సంబంధించినది ఖర్చుపెట్టుతున్నారేమోనని అనిపిస్తున్నది. కాబట్టి మంత్రిగారు జవాబు చెప్పేటప్పుడు వీటిఅన్నిటికి వివరాలు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

తర్వాతహరిజన హాస్టల్సు నిర్వహణ విషయములో యీ హాస్టల్సు అన్నీ ప్రభుత్వముస్వాధీనము చేసుకోవాలనే సూచన యింతకుపూర్వమే చేయబడింది. ఈ సూచనకనుగుణముగా యిప్పటికి 20 హాస్టల్సును ప్రభుత్వము స్వాధీనము చేసుకున్నది. తక్కినవికూడ ప్రభుత్వము స్వాధీనము చేసుకుంటే బాగుంటుందని కొందరు సభ్యులు సూచించారు. నేనుకూడా యిదేసూచన చేస్తున్నాను. హరిజనహాస్టల్సు అన్నిగూడ పిల్లలబాగు ఓగులు బాగుగ తెలిసిన Social Workers మేనేజిచేస్తే బాగుంటుందనిన్నీ అధికార్లు అయినవారు మేనేజిచేసే సందర్భములో అంతగా పిల్లలయందు ప్రేమాస్పదముతో విచారించరేమోననిన్నీ ఒక మిత్రుడు సెలవిచ్చారు. అయితే ఒక్క విషయము మాత్రము నేను ప్రభుత్వానికి మనవి చేయవలసియున్నది. ఇంతవరకు యీ హాస్టల్సుకు గ్రాంట్లుయిచ్చే విషయములో ప్రభుత్వము మూడు మాసముల కొక పర్యాయము, instalment లో యిస్తున్నారు. ఈ విధముగా గ్రాంటులను బట్వాడా చేయడమువల్ల, మేనేజిమెంటులో ఉన్నవారు యీ డబ్బునంతా దుర్వినియోగము చేయడము జరుగుతున్నది. ఎందుకంటే, ఒక్కసారిగా వందల కొలది, వేలకొద్ది సొమ్ము చూడగానే, దుర్వినియోగముచేయటానికి అవకాశము ఉంటున్నది. ఈ మాదిరిగా ఒకే పర్యాయము డబ్బు యివ్వకుండా నెలకొకసారి యిచ్చే ఏర్పాటుచేయడము, అదిగూడ అక్కడ Special Revenue Inspector ఎట్లాగుఉంటూనే ఉన్నారు గనుక వారికి యీ డబ్బును అప్పగించి, హాస్టల్సుకు కావలసిన provisions అన్నీకొని, stock చేసి, హాస్టల్సుకు కావలసినప్పుడల్లా, రెవిన్యూ యిన్స్పెక్టరు క్యాంపుకు వచ్చినప్పుడు ఆ provisions ను సప్లయి చేసేటట్లు, ఏర్పాటుచేస్తే, యీ డబ్బు దుర్వినియోగము కాదనినా దృఢనమ్మకము, ఈ విధముగా చేస్తే, అధికార్ల భయముఉంటుంది. లెక్కలు సరిగా maintain చేయటానికి, supervisors కు అవకాశము ఉంటుంది.

An Hon. MEMBER :—స్టాకుచేస్తే ఎలుకలు తినవా ?

SRI P. VENKATASUBBAYYA :—ఎలుకలు తింటే, మనము అనుకున్నంత తినవు. ఒకవేళ తింటేగూడ, యీ మాత్రపు దుబారా తిండి తినవు.

Sri P. Venkatasubbayya] [20th March 1956

కాబట్టి నేను చేసేసూచన మంత్రిగారు పరిశీలించి అమలుపరిస్తే, హాస్టల్సుకు ప్రభుత్వము యిచ్చేడబ్బు దుబారా కానేకాదని నిస్సంశయముగా చెప్పగలను. ప్రభుత్వము అక్కడ హాస్టల్సులోఉండే పిల్లలకోసము డబ్బుయిస్తున్నారుకాని, ఆడబ్బు వారికి చేరడములేదు

తరువాత మా బద్వేలులో ఒక హరిజనహాస్టలు 1954-55 సంవత్సరములో ప్రారంభించబడింది. ఆనాడు కృష్ణస్వామిగారు కలెక్టరుగా ఉన్నారు. ఆయన 23 రోజులకు ఒక్కసారి లెక్కవేసి 250 రూపాయలు గ్రాంటుయిచ్చారు. ఆ సమయములో అప్పటి హాస్టలు కార్యదర్శి appeal చేయడము 1,150 రూపాయలకు మించి ఖర్చుచేయడము జరిగింది. అంతకు ముందువున్న కార్యదర్శి చనిపోయినందువల్ల, ఆయన కుమారునివద్ద ఒక agreement కూడ వ్రాయించుకోవడమయింది. అప్పటి కార్యదర్శి వెంకటస్వామిగుప్తఅనే ఆయన యీ డబ్బునంతా దుర్వినియోగము చేశాడు అని ప్రబలమైన వదంతులు లేచినవి. ఈ వదంతుల మూలముగా, నిజస్థితికొరకు కలెక్టరుకు అప్పీలుచేశారు. ఈ విషయములో enquiry జరుగుతున్నది 1150 రూపాయలు మొత్తము ఒక్కసారిగా గ్రాంటుక్రింద తెచ్చి, అందులోనుంచి 300 రూపాయలు ఖర్చుచేసి ఒక పెద్ద బ్రహ్మాండమైన మీటింగు, జరిపించారు మీటింగు సమయములో ఒకమైల్ తెచ్చి, రెండు మైల్ లు తెచ్చినట్లుగా లెక్కలలోవ్రాసి, దానికి నూరుపాయలు యిచ్చినట్లుగా తప్పుడు లెక్కలువ్రాశారు. ఈ విషయముగూడ కలెక్టరుకు తెలియపరిస్తే, ఆయన దీనిని విచారించటానికి C.I.D. కి ఎందుకు పంపించకూడదు అని సూచన చేసినట్లుగా తెలిసింది. కాబట్టి మంత్రిగారు యీ విషయములో తగు చర్య తీసుకోటానికి ఉత్తరువులు జారీచేయవలసిందిగా మనవిచేస్తున్నాను. ఈ విషయము నాకుతెలిసి, నేను స్వయముగావెళ్ళి లెక్కలుఅన్నీ తనిఖీచేస్తే, 1954-55 సంవత్సరమునకు Cash book సరిగా maintain చేయలేదు. కొన్ని కొన్ని items కు అసలు vouchers లేవు. పైగా ఆ సంవత్సరముఅంతా బిక్షము ఎత్తి హాస్టలు నడిపించినట్లుగా తెలిసింది. అలాంటిది 1150 రూపాయలు అనవసరంగా ఖర్చుచేసినట్లుగా వ్రాశారు. ఈ డబ్బు వాస్తవముగా ఖర్చుచేసినదికాదు. ఊరకనే లెక్కలు సృష్టించి, డబ్బువచ్చినతరువాత కాజేయాలని ఉద్దేశ్యముతో తప్పుడులెక్కలు సృష్టించారు. డబ్బుమాత్రము దుర్వినియోగము చేశారనకతప్పదు. కాని నేను మాత్రము ఒకసలహాయిచ్చాను. ప్రస్తుతం ఉన్నంతవరకు డబ్బును Savings Bank account లో వేయండి. ఇకమీదట దానిని ఖర్చుచేయవద్దు. తరువాత యీ విషయము ప్రభుత్వానికి తెలియపరచి, పై ఉద్యోగస్థులు పరిశీలించిన

తరువాత, వారు యీ హాస్టలును స్వాధీనము చేసుకుంటారు. ఆ ప్రకారము చేయండి అనిచెప్పాను. ఈ సూచనప్రకారము మంత్రిగారు కలెక్టరుకు ఉత్తరువులు పంపిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

Sri A. KALESWARA RAO :—ఉపాధ్యక్ష మహాశయా, మంత్రిగారు చేస్తున్నపనికి నేను వారిని అభినందిస్తున్నాను. వారు ప్రతిపాదించిన డిమాండును నేను బలపరస్తున్నాను. ఈ సందర్భములో కొన్ని ముఖ్యమైన విషయాలు ప్రభుత్వముయొక్క దృష్టికి తీసుకుని రావటానికి నేను ఒక Cut Motion మాదిరిగా ప్రతిపాదించాను నేను చెప్పబోయేది నా నియోజకవర్గమునకు సంబంధించినది. దానినిగురించి యిదివరకు ఎన్నోసార్లు మనవిచేశాను. కాని ప్రభుత్వము ఉపేక్షచేస్తూ ఊరకుంటున్నది. అందువల్ల యీ Cut Motion ద్వారా దాని విషయము మరల ప్రభుత్వదృష్టికితెచ్చి చెబుతున్నాను. ఈ తడవ అయినా మంత్రిగారు ఆ విషయములో శ్రద్ధతీసుకుంటారని ఆశిస్తున్నాను. ఈ విషయము పదిసంవత్సరాలుగా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను, కాని ప్రయోజనము కన్పించలేదు. మా బెజవాడ నా నియోజకవర్గమునకు సంబంధించినది. ఆప్రాంతపు ప్రజాప్రతినిధిని నేను. ఇదివరకు బందరుకు ప్రతినిధిని. ఇప్పుడు బెజవాడకు ప్రతినిధిని. బెజవాడ ఆంధ్రదేశములో ముఖ్యంగా పారిశ్రామికులకు, కార్మికులకు సమ్మర్దనలో ప్రధానస్థానమును ఆక్రమించియున్నది. అక్కడ అనేక చిన్న చిన్న Factories వగైరాలు ఉన్నవి. కొండలు కొట్టడము, యిళ్లుకట్టడము, యింకా అనేకపనులు ఉంటున్నవి. పేదవాళ్లు ఎక్కువగా పనులుచేసుకుని జీవించుచున్నారు. వాళ్లు అక్కడ ఎన్నో సంవత్సరాలుగా అక్కడక్కడ Groups గా గుడిశలు వేసుకొని ఉంటున్నారు. చుట్టుప్రక్కలయేబస్తీలో నూగూడ యింత మంది కార్మికులు లేరు. ఇప్పుడు వారికిఉన్న ప్రధానసమస్య యేమిటంటే, వాళ్లకు యిళ్లువేసుకోటానికి స్థలాలు కావాలి. ఇళ్లసమస్యయే వాళ్లదియిప్పుడు ముఖ్యంగా వుంటున్నది. వాళ్లకు యిళ్లువేసుకోవాలంటే, స్థలము స్వంతముగా వాళ్లకులేదు. ఇప్పుడుఉన్నచోటు ప్రభుత్వానిది. అందులో అది కాలవగట్లమీద వేసుకున్నారు. వాళ్లు పూరియిళ్లువేసుకుని ఉన్నారు. ఇప్పటికి ఎన్నోఏండ్లుఅయినది. ప్రస్తుతానికి వాళ్లకుఉన్న హక్కుయేమిటంటే, యిళ్లపై కప్పువరకే. కాని స్థలము వాళ్ళది కాదు. ఇప్పుడు దానిని స్వంతము కావటానికి పట్టాయివ్వమని కోరుతున్నారు. నేను వాళ్ల విషయము ఎందుకు చెబుతున్నానంటే, పోయిన ఎన్నికలలో వాళ్లుఅందరు నాకు కేలకొలది వచ్చి ఓట్లుయిచ్చి, నన్ను వాళ్ల ప్రతినిధిగా ఎన్నుకున్నారు. అందువల

... 1956-57—(contd.)

వాళ్ల యిళ్ల సమస్య యిప్పుడు నన్ను ఎక్కువగా బాధిస్తున్నది. ఈ గృహ సమస్య చాలా అంణ్యారోదనగా ఉంటున్నది. ఇక్కడ శాసనసభలో ఎన్నోసార్లు చెప్పాను. వచ్చిన మంత్రులందరికీ చెబుతూనే ఉన్నాను. మంత్రులు వస్తున్నారు. చూస్తున్నారు పూలదండలు వేసుకునిపోతున్నారు. ఆ పేదవాళ్లు అందరూ మంత్రులు వచ్చినప్పుడల్లా, పూలకుగాను చాలా డబ్బు ఖర్చుచేస్తున్నారు. కాని పూలు అప్పుడే పోతున్నవి. మంత్రులుగూడ అప్పుడే వెళ్ళిపోతున్నారు. (Interruption) నేను వాళ్లను పూలుకొనమని చెప్పలేదు. కాని వాళ్లకు గృహావసతి ఏర్పాటు చేయడమే నా ఆశయము. నా ఆశ నిరాశ అవుతున్నట్లుగా ఉన్నది. వాళ్లు అక్కడ వేలకొద్ది దినకూలి తెచ్చుకుని బ్రతుకుతున్నారు. కాలవగట్టుమీద గవర్నమెంటు స్థలమును ఆక్రమించుకుని పూరిగుడిశలు వేసుకుని ఉన్నారు. ఎన్నిసార్లు అడిగినా, ప్రభుత్వము వీళ్ళకు ఆ స్థలమునకు పట్టా యివ్వరు. ఎన్నోసార్లు చెప్పాము. అర్జీలు యిస్తూనే ఉన్నాము. అక్కడ రివిన్యూ ఉద్యోగస్థులకు వాళ్లమీద దయరాలేదు. ప్రభుత్వము వాళ్ళను వత్తిడిచేసి, మీరు ఫలానా తేదీలోగా వాళ్ళకు పట్టాలు యిచ్చి తీరాలి. అని ఒక సందేశము పంపితేగాని యీ సమస్య తీరేటట్లులేదు. మేము అక్కడ రెవిన్యూ డిపార్టుమెంటువారికి చెప్పడముకూడా అయింది. ఎన్నోసార్లు చెప్పాము. మాకుఉన్న ఆత్మగౌరవముకూడ పోయింది. ఈమధ్య అక్కడ Welfare Officer ను ఒకరిని వేశారు. ఆయన దగ్గర ఒక Revenue Inspector ను గూడ వేశారు. ఈ విషయము ఏమి అయిందోగూడ తెలియనివ్వడములేదు, ఈ కూలీలువుండే స్థలాలన్ని పోలీసువాళ్ళకుయిచ్చి పట్టాలు ఇస్తున్నట్లుగా తెలుస్తున్నది. అందులోఉన్న ముఖ్యమైనవిషయము యేమిటంటే, Baptistpalem, Brajonipet, Uddupeta, Israelpet, మొదలైన చోట్లలో గజము ఒకటింటికి 0-8-0, 0-12-0 చొప్పున వాళ్లు డబ్బు చెల్లించుకొన్నారు. ఆవిధముగా చెల్లించి యిప్పటికి 15 సంవత్సరాలు అయింది. "మాడబ్బు ఏమి అయింది" అని అడిగితే, జవాబు చెప్పే దిక్కు ఉండదు. ఈమధ్య కోఆపరేటివ్ వారు రెండు స్కీములు తెచ్చి, అందులో ఒక స్థలం 95 వేల రూపాయలకు కొని, అందులో మనిషికి 250 గజాల స్థలము ఇస్తామని అన్నారు. వాళ్ళవద్దనుంచికూడ డబ్బు వసూలుచేశారు. అది యిప్పటికి 14 సంవత్సరాలు అయింది. మరల వాళ్ళ డబ్బు వాళ్ళకు వాపసు యిచ్చివేశారు. ఇటువంటి దౌర్భాగ్యస్థితిలో ఉన్నది, అక్కడ వ్యవహారము అంతాకూడా. అక్కడ ఉండే ఉద్యోగస్థులకున్నూ యిక్కడ ఉండే ప్రభుత్వానికిన్నీ ఏలాంటి సంబంధము ఉన్నట్లు కన్పించదు. వాళ్లు యిష్టమువచ్చినట్లు జరుపుతున్నారు. ఒకసారి లచ్చన్న

గారు వచ్చి ఆ ప్రదేశము అంతా చూచారు. పాపము ఆయనకు హృదయములో మాత్రము వాళ్ళకు స్థలములు యిస్తేమంచిది అని అభిప్రాయము ఉన్నది. నిజంగా దయార్ద్ర హృదయము కలవారే. కాని క్రింది ఉద్యోగస్థులు మాత్రము దయార్ద్ర హృదయులు కారు. అక్కడ వాళ్లకు యింతవరకు ఆ స్థలాలకు పట్టాలు రాలేదు. నేను మరల వెళ్లితే నేను వాళ్లకు ఏమిచెప్పేది? వాళ్లుకోరేదల్లా, స్థలాలకు పట్టాలు యిస్తే, యిళ్లు బాగా కట్టుకుంటాము లేకపోతే సంవత్సరాలకొలది యిట్లా పూరి గుడిశెలలోనే ఉండవలసి వస్తున్నది. ప్రతి సంవత్సరము అవిత్తగలబడిపోవడమే. వాళ్ళకు రోడ్లులేవు. దీపాలు అంతకంటేలేవు. చీకటిగా అంధకారములో ఉంటున్నారు. నానాకాలమువస్తే, మోకాటిలోతు బురద, పోనీ మునిసిపాలిటీలో చేరిస్తేనైనా, దీపాలువస్తాయి అనుకుంటే, 'వాళ్లు చేర్చకుండా objection చేస్తున్నారు. ఈమధ్య వాళ్లకు కోఆపరేటివ్ సొసైటీ రిజిష్టరు చేయమని అంటే, యిళ్ల స్థలానికి స్వంత హక్కు లేదని, కోఆపరేటివ్ సొసైటీని పెట్టించటానికి నిరాకరించారు.

ఇళ్ళకు డబ్బుకూడా ఇచ్చుకున్నారు. మళ్ళీ ఎవరిడబ్బు వారికి ఇవ్వడంలోకి వచ్చింది. ఈ విషయాలు ఇన్నాళ్ళలోపల జరగాల నేటటువంటి నిబంధన ఉండాలి. ఇంకా క్రొత్తక్రొత్తసమస్యలు ఏర్పడుతున్నాయి. Railway స్థలం (విజయవాడలో) ఆక్రమించుకుని 300 కుటుంబాలు గుడిసెలు వేసుకున్నారు. ఆ స్థలంలోనుంచి వాళ్ళందరినీ లేచిపొమ్మని ఉత్తరువులు ఇచ్చారు. ఎక్కడికి పోతారువాళ్లు? అదీ కాకుండా P. W. D. స్థలాలన్నీ ఆక్రమించారు. కాలవగట్లన్నీ ఆక్రమించారు. పొమ్మంటే ఎక్కడికి పోతారువాళ్లు? కాబట్టి బెజవాడలోయున్న ఈ labour కు house sites ఇవ్వడమనే సమస్య చాలా క్లిష్టమైనది. ఇతర సహాయాలు ఎన్ని చెయ్యండి మీరు—న్యాక్లు పెట్టండి, వారిని బాగుచెయ్యండి, బాగుచెయ్యకపొండి-కాని వారికిముందు ఉన్న ఇళ్లస్థలాలు కొలిపించి పట్టాలివ్వండి. వారిని మ్యునిసిపాలిటీలో చేర్పించండి దానివల్ల వాళ్లకు చక్కనిరోడ్లు, electric దీపాలు, స్నీటికుళాయిలు రావడానికి అవకాశం ఉంటుంది. ఇళ్లస్థలాలు లేకపోతే, క్రొత్తగా భూములుకొని, వారికి ఇచ్చేటట్లయితే న్యాయంగా ఉంటుంది. 14 ఎకరాల scheme ఊరికే పోయింది. ఈ విషయం మంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఎన్నేళ్ల నుంచో Madras Government లో ఉన్నప్పుడు నేను ఆ మంత్రిగారికి వ్రాస్తే, నేను మళ్ళీ election లో మంత్రిగావస్తే తప్పకుండా ఇప్పిస్తానన్నారు ఆయన. ఆయన మళ్ళీ elections లో రాలేదు. ఉన్నసంగతి మనవిచేస్తున్నాను. మీరు తృప్తికరంగా జవాబు చెబుతారు అని నేను ఎరుగుదును. నేను cut motion

Sri A. Kaleswara Rao] [20th March 1956

ఎట్లాగా with raw చేశాను. ఈవిషయాలు తృప్తికరంగా పరిష్కారం చెయ్యాలనిమాత్రం మనవిచేస్తున్నాను. కొరవాన్, కురుబాన్ అనేవారిని షెడ్యూల్డు castes లో చేర్చితే బాగుంటుందని మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

[At this stage MR. Speaker resumed the Chair.]

SRI K. PUNNAYYA:—అధ్యక్షా! మంత్రిగారు ప్రతిపాదించిన సాంఘిక సంక్షేమపద్దును బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ఇటీవల ప్రభుత్వం హరిజనులు, ఇతర backward communities and tribes యొక్క పరిస్థితులను enquire చేసి నివేదిక సమర్పించవలసినదిగా Director of Public Instruction అధ్యక్షతను ఒక Committee ని ఏర్పాటుచేసినందులకు అభినందిస్తున్నాను. అటులనే షెడ్యూల్డు tribes అభివృద్ధికోసం finance Corporation ఏర్పాటుచేసి, వారి సమస్యలను సమగ్రంగా పరిశీలనచేయించి వారి అభివృద్ధికై ప్రయత్నించుచున్నందులకు సంతోషంగాఉంది. కొన్నిజిల్లాలలో హరిజన hostels లేనటువంటివిషయం గమనించి, ప్రతితాలూకాలోకూడా, హరిజన విద్యార్థుల సౌకర్యార్థమై hostels ఏర్పాటుచేసినందులకుకూడా మంత్రిగారిని అభినందిస్తున్నాను. ఈ సంవత్సరం చాలామంది విద్యార్థులకు residential scholarships విషయంలోగాని, non-residential scholarships విషయంలోగాని అన్యాయంజరిగిందని తెలియజేయడానికి విచారపడుతున్నాను. ఎందుచేతనంటే చాలామంది విద్యార్థులు చదువుకుందాం అనే కుతూహలంతో ప్రభుత్వం ఇచ్చే సౌకర్యాలు దృష్టిలోపెట్టుకునిచేరారు. గతసంవత్సరం మంజూరు అయినవారలకుమాత్రమే scholarships మంజూరుచేశారుగాని క్రొత్తగా ఆసంఖ్యలో నాల్గవవంతు students కి మాత్రమే ఇవ్వడం జరిగింది. అందులో poverty అనే consideration లేకుండా merit అనేదే basis గా పెట్టుకుని scholarships చాలామందికి నిరాకరించడం జరిగినది. ఈ సంవత్సరమైనా అటువంటిలోపం జరగకుండా చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నంచెయ్యాలని నాకోరిక. Hostels విషయమై చాలా ఎక్కువగా ప్రభుత్వం ఖర్చుచేస్తూ ఉన్నందుకు నాకు సంతోషంగా వేయున్నది. ప్రభుత్వం ఈ సంవత్సరం కొన్ని hostels తీసుకొన్నారు. దానికికూడా నా సంతోషం వెలిబుచ్చాను. ఈ hostels తీసుకున్న సందర్భంలో, కొంతమంది విద్యార్థులకు boarding facilities లభించడంలేదు. ఇక మీదట ఏ 20 మందో 30 మందో విద్యార్థులున్న hostel ప్రభుత్వం తీసుకునే సందర్భంలో ఆ 30 మంది విద్యార్థులకూకూడా బోర్డింగు

facilities ఇచ్చే పద్ధతిలోనే ఆ హాస్టల్సు తీసుకోవలెనని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. Boarding grants ఇచ్చే సందర్భంలో కూడా ఒక నిర్ణీతమైన పద్ధతి అనేటటువంటిది లేకుండా జరుగుతోందని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. చాలా hostels 1948, 1949 సంవత్సరంనుండీ స్థాపింపబడి నడుపబడుతున్నప్పటికీ, recognition ఇవ్వకుండా ఉన్నారనే report లు మాకు ప్రభుత్వానికి వస్తూనే ఉన్నాయి. కాని కొన్ని hostels గత సంవత్సరమే start చేసినా వాటికి grants ఇవ్వటం జరుగుతోంది. ఇటువంటి arbitrary పద్ధతి తొలగించి ఒక నిర్ణీతమైన, సరియైన పద్ధతి అనుసరించాలని కోరుతున్నాను. Anti-untouchability scheme క్రిందకూడా చాలా scholarships ఇవ్వడం జరిగింది. గత సంవత్సరం ఇచ్చినవారికి ఈ సంవత్సరం continue చేయడంలేదు. అట్టివారికి యీ సంవత్సరము ఏ కారణంచేత ఆపివేశారో నా కర్థం కావడంలేదు. ఇటువంటి అవకతవకలు చాలా ఉన్నాయి. గత సంవత్సరం శ్రీకాకుళం జిల్లాలో anti-untouchability scheme క్రింద కొన్ని scholarships ఇచ్చారు. కాని ఆ scholarships ఈ సంవత్సరం ఎందుకు మంజూరు చేయడంలేదో నాకర్థం కావడంలేదు. ఆ విద్యార్థుల గతి ఏమవుతుందో ఆలోచించకుండానే మరొకచోట యిట్టి scholarships ఇవ్వడం చాలా శోచనీయం. అట్టి వారలకు continue చేస్తూ క్రొత్తవాళ్లకు scholarships మంజూరుచేయవలెనని కోరుతున్నాను. చాలా hostels housing accommodation లేకుండా ఉన్నవి. Government hostels ఏవిధంగా run చేస్తున్నారో ఆవిధంగానే subsidised hostels కి కూడా సరియైన housing accommodation ఇప్పించే పరిస్థితి కల్పించాలని కోరుతున్నాను. Mid-day Meals కి బదులుగా parental allowance ఇవ్వాలని ఇదివరకే మేము కోరిఉంటిమి. 2 జిల్లాలలో అది అమలుపరచుటకు పూనుకుంటున్నారు. శ్రీకాకుళం జిల్లాలో రెండు సంవత్సరాలనుండీ Harijan Welfare Schools ఉన్నా Mid-day Meals సౌకర్యంవారికి లభించకపోవడం శోచనీయమని ప్రభుత్వ దృష్టికి తెచ్చినా ఇంతవఱకూ ఏమీ action తీసుకోలేదు.

ఈ సంవత్సరమైనా వాటికి mid-day meals ఇచ్చేదానికి ఒకవేళ contractor లేనప్పుడు ఆ జిల్లాకు ప్రత్యేకముగా parental allowance ఇవ్వవలెనని ప్రభుత్వాన్ని కోరుచున్నాను.

ఇండ్ల స్థలాల విషయములో తోడిమిత్రులు చెప్పిన సలహాలను ప్రభుత్వం గుర్తు పెట్టుకొనవలెను Land Acquisition Act ప్రతిబంధకముగా ఉన్నది.

Sri K. Punnayya] [20th March 1956

కాబట్టి దానిని amend చేయవలెను. ఈ land acquisitions ఒక క్రమ పద్ధతిలో జరుగుటలేదు. ప్రతి సంవత్సరము ఎంత progress సాధించబడినదో ప్రభుత్వం తెలుసుకోడానికి అవకాశములేదు. కనీసము ప్రతి సంవత్సరము ప్రతి తాలూకాలో 10 గ్రామాల చొప్పున ఇండ్ల స్థలాలు ఇచ్చే ఏర్పాటుచేయించినపుడు house sites మంజూరుచేసే కార్యక్రమములో substantial progress కనబడుతుందని నా అభిప్రాయము. ఇక మంచినీటి బావుల విషయము. ఇదివరకు rural water supply scheme ఉన్నప్పుడు హరిజనులకు బావుల సౌకర్యము లభిస్తూ యుండేది. Harijan Welfare Department కూడ బావులకు కొంత వరకు మంజూరీ చేస్తూయున్నారు. ఇపుడా స్కీములేదు. యే గ్రామ హరిజనులకు బావులు అవసరమో ఆ గ్రామాలు National Extension Scheme క్రిందకు వచ్చినపుడు ఆలోచిస్తామని చెప్పుతున్నారు. ప్లానింగు డిపార్టుమెంటువారు. ఈ 5 సంవత్సరాలలో extension scheme లోనికిరాని గ్రామాలలో బావుల స్కీము ఏమి కావలెను? వందలకొలది అప్లికేషన్లు పంపినాము. కనీసం తాలూకాలో 20 గ్రామాల హరిజనులకయినా బావులు త్రవ్వించే ఏర్పాటుచేయిస్తే substantial progress చూపించవచ్చును. త్రాగడానికి మంచినీరు లేని పరిస్థితులలో లక్షలకొలది హరిజనులు గ్రామాలలో బాధపడుచున్నపుడు యితరత్రా లక్షలు లక్షలు ఖర్చుపెటితే మాత్రము ఏమి ప్రయోజనము! అక్కడక్కడ ఎవరో కొంతమంది కొన్ని సౌకర్యాలు అనుభవించితే చాలదు. గ్రామ హరిజనులకు నీటి సౌకర్యము, నివేశ స్థలాల సౌకర్యం కలుగచేస్తే ఎంతో సంతృప్తికరముగా ఉంటుంది, కాబట్టి ప్రభుత్వము ఈ విషయాలపై ప్రత్యేక దృష్టి పెట్టుకొనవలెనని మనవిచేస్తున్నాను. అస్పృశ్యత నిర్మూలన విషయమై మంత్రిగారు చెప్పిన Central enactment, Civil disabilities Act ఉన్నది. అయితే Acts ప్యాసుచేసినంత మాత్రాన ప్రయోజనములేదు. వాటిని గట్టిగా అమలుచేయుటకు ప్రభుత్వం ఏమైనా చేసిందా? ఈ సంవత్సరపు Welfare Department Report లో చెప్పారు. చట్టాలు ప్యాసు చేసినంత మాత్రాన లాభంలేదని ప్రభుత్వము చెప్పేముందు చట్టాలను ఎంతవరకు అమలు చేసిరో ఆ విషయముగూడా చెప్పియుంటే బాగుండేది. ప్రభుత్వము వాటిని అమలుచేయుటకు పూనుకోవాలి. 20 మంది M.L.A. లము బడ్జటు ఉపన్యాసములలో ఇప్పుడున్న యీ చట్టములు ఎట్లుల అమలుచేయవలెనోయని పరిస్థితులు గురించి చెప్పియున్నాము. ప్రభుత్వానికి అనేకవిధముల అభ్యర్థనచేసియున్నాము. గాని ప్రభుత్వం ఒక సూచననైనా తీసుకొనకుండా చట్టాలవల్ల ప్రయోజనములేదని చెప్పడం ఆశ్చర్యకరముగా ఉన్నది. ఈ పద్ధతి కొనసాగిస్తే

హరిజన సభ్యులుగాని, ప్రజలుగాని సంతృప్తి పడరని నేను తెలియచేస్తున్నాను. ప్రతి గ్రామములో అస్పృశ్యత విలయతాండవము చేయుచున్నది. సంక్షోభమైన పరిస్థితులు ఉన్నవి. గ్రామ హరిజనుల మధ్య, సవర్ణులమధ్య tension prevail అయినపుడు R.D.O. లకు పోలీసు ఇన్స్పెక్టర్లకు రిపోర్టుచేసినా పరిస్థితులు చక్కబడలేదు. R. D. O. లు కాలయాపన చేయకుండా వెంటనే జోక్యం కల్పించుకొని సత్వర చర్యలు గైకొనేటట్లు చేయవలెను. హరిజన దినోత్సవం చేసినంత మాత్రమున లాభములేదు. ఆఫీసర్ల వద్దకు వెళ్ళి హరిజనులు రిపోర్టుచేస్తే action తీసుకొనక పోవడము శోచనీయము. కట్టుదిట్టమైన చర్యలతో చట్టములను సక్రమమైన పద్ధతులలో అమలుచేసినపుడే అస్పృశ్యతా నిర్మూలనా సమస్య పరిష్కారము అవుతుంది. అట్లాకానపుడు హరిజనులు సంతృప్తి పడజాలరని మనవిచేస్తున్నాను.

Sri S. SEETHARAMAYYA :—అధ్యక్షా, వెనుకబడినట్టి కొండ జాతి ప్రజలను అభివృద్ధిలోనికి తీసుకురావలెను. విద్యాసౌకర్యములు ఎక్కువగా కల్పించవలసిన అవసరం ఉన్నది. ఎలిమెంటరీ స్కూల్సు ఉన్నప్పటికి వారు చదువుకొన లేకుండా వున్నారు. ఆర్థికబాధలు చాలాఉన్నవి. వారికి మధ్యాన్నభోజన వసతి కల్పించవలెను. ఎక్కువగావారికి Night schools పెట్టడముద్వారా, హాస్టల్సునిర్మించడము ద్వారా ఎక్కువ మందిని చదివించవచ్చును చోడవరం, ఎల్లవరం తాలూకాలలో హైయ్యర ఎలిమెంటరీ స్కూల్సు మాత్రము ఉన్నవి. ఎనిమిదవ తరగతివరకు చదువుకొని మానివేసి వృత్తి చేసుకుంటు ఉన్నారు. ఏజన్సీ ప్రాంతాలలో 8-వ తరగతి వరకు చదువుకున్నవారికి Plains లో నాల్గవ తరవతి చదువుకున్నవారు సమానము అగుచున్నారు. అందుచేత Gokavaram, Eleswaram హైస్కూల్సులో hostels నిర్మించవలెను అని మంత్రిగారిని కోరుచున్నాము. కూనవరం హాస్టలు కప్పుకు గడ్డిలేదు. తాటాకు పాడుఅయిపోయి వర్షాకాలంలో చాలా అవస్థలు పడుతున్నారు. అందుచేత పక్కన building కట్టవలెను, ఆధారము ఏమీ లేనట్టి విద్యార్థులకు రు. 60 ఇస్తే clothing, books తదితర ఖర్చులకు చాలడము లేదు. కాబట్టి ఇది ఇంకా ఎక్కువ చెయ్యవలెనని ప్రభుత్వాన్ని కోరుచున్నాను.

తరువాత Agency ప్రాంతాలలో కొండజాతివారు నీటిసదుపాయాలకు రవాణా సౌకర్యాలకు అవస్థలు పడుతున్నారు. కొండలనుంచి పారుతున్న నీరు త్రాగి జబ్బులకు లోనవుతున్నారు. అందుచేత బావుల నిర్మాణానికి పూనుకొనవలెను. ఏజన్సీ ప్రాంతాలలో రహదారి సౌకర్యములు ఎంతైనా అవసరం. లేకపోతే బైలు ప్రాంతాలకు సంబంధము లేకుండా ఉన్నది. హాస్పిటల్సు చాలా తక్కువగా

Sri S. Seetharamayya] [20th March 1956

ఉన్నవి. ప్రజలు హాస్పిటల్స్ కు వెళ్ళితే మందులు లేకుండా వస్తున్నారు. 150 గ్రామాలకు ఒక హాస్పిటలు ఉంది. దానివల్ల ప్రయోజనములేదు. ప్రతి తాలూకాకు ఒక హాస్పిటలు పెట్టి touring డాక్టర్లను ఏర్పాటు చెయ్యవలెను. అట్లుచేస్తే ప్రతివారికి వైద్యసహాయం లభిస్తుంది.

వ్యవసాయదారులకు సహాయం చెయ్యవలసిన అవసరం వున్నది, చెరువుల ఆధారములేదు. ఎడ్లు లేక వ్యవసాయము చేసుకోలేకున్నారు. పాత చెరువులు మరామ్మత్తు చెయ్యడము ద్వారా, కొత్త చెరువులు త్రవ్వించడము ద్వారా ఏజన్సీ ప్రజలకు సహాయము చెయ్యవలెను. తప్పేరు, చలం, పదవాగు తొగిలేరు సీతపల్లి మొదలైన పెద్దవాగులకు dam లు కట్టడం ద్వారా వ్యవసాయాభివృద్ధి తీసుకురావచ్చును. గ్రామాలలో మంచి రకాల ఎడ్లను ఇచ్చి అభివృద్ధి చేయవలెను.

కొండప్రాంతాలలో నివశిస్తున్న రెడ్ల ఆరుమాసాలు తిండి ఆరుమాసాలు కాయగూరలు దుంపలు, తిని బ్రతుకుతారు, వారికి బుట్టలు అల్లడం వచ్చును. పోడుపెట్టుకు బ్రతుకుతారు. వారిని బలవంతంగా క్రిందకు దింపి, భూమి ఇచ్చి ఇళ్ల సదుపాయాలు కల్పించవలెను. వ్యవసాయ పద్ధతులు నేర్పించి రక్షణ కల్పించాలి. ఒక సంవత్సరానికి ఆధారము చూపిస్తే వారు వ్యవసాయము చేసుకొంటారు. వారి వృత్తులను చేసికొనివారు జీవిస్తారు. నల్లపల్లి చెరువద్ద క్రింద 1000 ఎకరాల భూమి సాగు అగుతుంది. ఆ చెరువు కట్ట పూర్తిగా నాశనం అయిపోయింది. అందుచేత 600 ఎకరాలకు కూడా నీరు రాలేదు. ప్రభుత్వం దానిని మరమ్మత్తు చెయ్యడానికి పూనుకొనవలెనని మనవి చేస్తున్నాను.

Sri M. POTHU RAJU:—అధ్యక్షా! మంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి Demand ను నేను బలపరుస్తూ వారికి అభివందనములు చేయుచున్నాను. కానీ హరిజన పురోభివృద్ధి విషయమై ప్రభుత్వం ఈ సంవత్సరం చాల తక్కువ సొమ్ము allot చేసినందులకు విచారకరముగనే ఉన్నది. హరిజనులను అభివృద్ధి చేయాలంటే అస్పృశ్యతా నివారణచేయాలంటే వారికి చదువు చాలముఖ్యమని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. అన్నిచోట్ల హరిజన విద్యార్థులకు scholarships ఇచ్చి చదివించాలని నేను మనవిచేస్తున్నాను. చాలచోట్ల హరిజన విద్యార్థులకు Scholarships అందలేదని చాలమంది సభ్యులు చెప్పుతున్నారు. అలాంటి లోపాలు లేకుండా ఎక్కడెక్కడచదివే హరిజనులకైనా scholarship లు ఎక్కువగా ఇప్పించవలసిందనిన్ని మిగత హరిజనుల విషయములో చేయవలసిన పనులు క్రమప్రకారం తర్వాత చేయవలసిందని నేను మనవిచేస్తున్నాను. మొన్న

20th March 1956] [Sri M. Pothu Raju

రాజమండ్రీకి వెళ్ళినప్పుడు రాజమండ్రీలోని చాలమంది హరిజనులకు వారి బిడ్డలకు విద్యార్థులకు ఇదివరకు ఎప్పుడుకూడ మునిసిపాలిటీవారు Scholorship లు ఇవ్వ లేదని అన్నారు. అలాంటి లోపములు లేకుండ చేయవలయునని నేను కోరు తున్నాను. తర్వాత హరిజన పురోభివృద్ధి విషయమై హరిజన శాసనసభ్యులగు సోదరులు చాలమంది మాట్లాడియున్నారు. వారు మాట్లాడిన విషయలతో నే నేకీ భవిస్తూ ఉన్నాను శ్రీ ఎన్. శ్రీనివాసరావు స్పీచ్ కుతప్ప, నర్సీపట్నం నియోజక వర్గము హరిజన గ్రామాదులతో మంచినీటికొరకు నూతులకు, నివేశన స్థలాలకు sanction అయిఉన్నప్పటికి ఇంకను పనిచేయించలేదని ప్రభుత్వానికి నేను మనవిచేస్తున్నాను బంజరుభూముల పంపక విషయములో ఎక్కడఉన్న హరిజనులకు అచ్చటఉన్న బంజరుభూములను వారికిచ్చి వాటిని వారు సాగుచేసు కొని, దున్ని అనుభవిస్తూ వారి పిల్లలను చదివించుకుంటూ అభివృద్ధి కాకలిగినప్పుడే అస్పృశ్యతకూడా నివారణకాగలదని ప్రభుత్వానికి నేను మనవిచేస్తున్నాను తర్వాత శ్రీకాకుళంజిల్లాలోను, విశాఖపట్టణంజిల్లాలోను ప్రభుత్వంవారు గోడవునులు కట్టిస్తున్నారు ఆ గోడవునులతో ఏజెన్సీవారికిన్నీ, హరిజనులకున్నూ నౌకరులు, ఉద్యోగములు ఇప్పించవల్సిందని ప్రభుత్వమునకు మనవిచేస్తున్నాను. మరొక ముఖ్యమైన విషయము హరిజనవర్గములలో నాలుగైదు రకాలవర్గములున్నవి. ఆ వర్గాలే వనగా, మాల, మాదిగ, రెల్ళి, శబరి అనేపేర్లతో ఉన్నవి. ఆ పేరులతో ఒక్కొక్కవర్గమునకు నాలుగైదుపేర్లు గలిగిఉన్నవి. ఈ మాలల్ని మాలలంటున్నారు, మాలదాసులంటున్నారు, డోంబోఅంటున్నారు, పైడా అంటున్నారు గశాడకూడ అంటున్నారు. మాదిగలను మాదిగ, చమార, జగ్గిలి, అరుంధతీయ, ఆది ద్రావిడ, గానీ మొదలగుపేర్లలతో పిలువబడుతున్నారు. అటులనే ఈరెల్లిల్లకు ప్రభుత్వోద్యోగులదగ్గఱనుండి శబరి, రెల్లి, చచ్చడీభంగీ—హడ్డీ—అనేటటువంటిపేర్లు మొదటినుంచి ఉన్నవి. ప్రస్తుతం హరిజనలిస్టులలో అలాంటిపేర్లు శబరివర్గమునకులేవని కొంత బోగట్టావింటున్నాను. కాబట్టి అది లేనియెడల వెంటనే సవరించి ఆపేర్లను మామూలులిస్టులలో పెట్టించవలెనని ప్రభు త్వాన్ని నేను కోరుతున్నాను. అలాగు చేయకపోయినట్లయితే ఈ వెనుకబడినట్టి శబరీ, చచ్చడీ, రెల్లి, హడ్డీ, భంగీఅనేవారికి ప్రభుత్వంవల్ల జరిగే సదుపాయాలు లభింపక కష్టనష్టములుమాత్రమతప్పక జరుగుతుందని ప్రభుత్వానికి మనవిచేస్తూ నేను విరమించుకుంటున్నాను.

Sri B. SUBBA RAO :—అధ్యక్షా ! హరిజనాభ్యుదయం కాగితాల్లోను, మాటలలోను ఉన్నంత విశేషంగా ఆచరణలో జరగటంలేదని మాత్రము నేను

Voting of Demand for Grant for the year 1956-57—(contd)

Demand No XXII—Welfare of Scheduled

Tribes, Castes and other Backward Classes.

[Sri B. Subba Rao] [20th March 1956

మనవిచేస్తున్నాను. స్వరాజ్యము వచ్చినతరువాత ప్రజాప్రభుత్వకాలంలో ప్రతి వానికీకూడా ఉండటానికి ఇల్లు, కడుపుకేతిండి, బట్ట ఏవియు కొదువఉండదని హరిజనులెంతో మురిశారు కాని అటువంటి మార్పేమియురాలేదని నేను భావిస్తున్నాను. హరిజనులు ఇండ్లస్థలాలనుగురించి వ్యవసాయస్థలాలను గురించి చాలకాలంనుంచి నానా బాధలుపడుతున్నారు. ఈ విషయాలను అనేకసభలద్వారా Harijan Welfare Committee ద్వారాను ఎక్కువశ్రద్ధ తీసుకొని దానికి ఎక్కువ డబ్బు కేటాయించవలసిందని అన్నివిధాల మనవిచేయుటం జరిగింది. కానీ ఈ Demand లో చూస్తే హరిజనులకు ఇండ్లస్థలాలగురించి ఎక్కువడబ్బు కేటాయించనట్టు కనబడుతుంది. అయితే దీనివల్ల ప్రభుత్వంవారు తగినశ్రద్ధ తీసుకోక వారిని చాల నిర్లక్ష్యము చేస్తారని నేను భావిస్తున్నాను. కేటాయించినడబ్బుకూడా మనస్ఫూర్తిగా కేటాయించబడలేదని నేననుకుంటున్నాను. ఈ ఇండ్లస్థలాలసమస్య చాలముఖ్యమైన సమస్యగా గుర్తించి దానికి ఎక్కువడబ్బు కేటాయించడం చాల అవసరమని నేను మంత్రిగారిని హెచ్చరించుచున్నాను. ఇకపోతే గ్రామాలలో 100 కి 75 మంది వ్యవసాయకూలీలుగ జీవిస్తున్నారు. ఈ హరిజనులు ఒక్క పర్ల కాలంలో తప్పితే తక్కినకాలాలలో ఏ విధమైన పనులు లేకుండా తినటానికి తిండిలేని పరిస్థితులతో ఉంటున్నారు. అందువల్ల వీరికి small scale cottage industries ను పెట్టి ఎక్కువ subsidies ఇచ్చి ప్రోత్సాహించవలసిందిగాకూడ నేను కోరుతున్నాను. అదేవిధంగా Harijans లో చదువుకున్న కుఱ్ఱవాళ్లు ఇటు V Form S.S.L.C. కి పోయి వ్యవసాయము చేయకుండా, ఉద్యోగము చేయకుండా ఉన్నవాళ్లు చాలమంది ఉన్నారు. అటువంటివాళ్ళకుగాను ప్రతితాలూకాకు ఒక Vocational school పెట్టి free grants ఇచ్చి stipends ఇచ్చే ఏర్పాట్లు చేయవలసిందిగాకూడా నేను కోరుతున్నాను. అదేవిధంగా hostels విషయంలోచూస్తే మా రాజమండ్రి తాలూకాకు ఒక్క రాజమండ్రి పట్టణం మినహా తక్కిన rural areas లో చాల middle schools ఉన్నాయి. కాని ఎక్కడకూడా rural areas లో recognised hostels లేవు. అయితే గతసంవత్సరంనుంచి రాజమండ్రితాలూకా గోకవరంలో ఒక hostel ను పెట్టి public funds తో maintain చెయ్యడం జరుగుతున్నది. కానీ నేటి వరకు దానిని recognise చేసి grant ఇవ్వడంమాత్రం జరుగలేదు. అందువలన rural areas కు hostel లేదు గాబట్టి కనీసం రాజమండ్రితాలూకాలోని గోకవరంలోవున్న hostel కైనా recognition ఇప్పిస్తారని కోరుతూ ఇంతటితో నేను విరమిస్తున్నాను.

20th March 1956]

SRI P. GUNNAYYA :—అధ్యక్షా, ఈడిమాండును నేను బలపరుస్తున్నాను. 51,18,000 రూపాయలు హరిజన Demand లో యిచ్చారు. ఈ డబ్బును జిల్లాలవారిగా పంచిపెట్టి Welfare Boards ద్వారా ఆ డబ్బు ప్రతితాలూకాకు, ప్రతిగ్రామానికి వినియోగపడేటట్టు చేయాలని నా సూచన. ఈ 51 లక్షల రూపాయల డబ్బును Director చేతిలో పెడితే యీ డబ్బు ఏమవుతుందో, రూపాయకు దమ్మిడీఅయినా గ్రామాలకు ముడుతుందో, లేదోఅని ప్రజలు ఆందోళనపడుతున్నారు. అదికాక ప్రస్తుతం వున్నటువంటి Director 5 సంవత్సరాలనుంచి వున్నందువల్ల ఎవరెవరు బాగాగట్టిగా మాట్లాడతారో వారికి పడేసి, యిరవైయేసి వేలు grant పారేసి వెనుకబడినటువంటి శ్రీకాకుళం, విశాఖపట్నంజిల్లాలకు ఏమీ యివ్వకుండా చేస్తున్నారు. ఇప్పుడు M. L. A. లు చాలమంది మాట్లాడారు. వారు ఏమీ అనలేకున్నారు. నేను బయటపడుతున్నాను. ఈ Director వల్ల చాలా mischief జరుగుతున్నది. ఈ Director ను మార్చి హరిజనుల కుపకారము చేయవలసినదిగా ప్రార్థిస్తున్నాను. తరువాత యిప్పుడు అస్పృశ్యతా నివారణగురించి చాలమంది శాసనసభ్యులు మాట్లాడారు. అస్పృశ్యత యిప్పుడు కనీసం 50 percent పోయింది. ఇంకా మార్చడానికి కాంగ్రెసు అభిమానులు, మిగతా అన్నిపార్టీలుకలిసి ప్రచారసంఘాలువేసి వానిమీద ఎక్కువ డబ్బుఖర్చుపెట్టి గ్రామ మునసబులు, కరణాలద్వారా హరిజన దినోత్సవాలుజరిపి అస్పృశ్యత పోగొట్టడానికి 196 గురు శాసనసభ్యులు సహకారంచేయాలని ప్రార్థిస్తున్నాను. మా జిల్లాలో Additional staff 2 welfare officers, 4 Inspectors 4 సర్వేయర్లు 4 బంట్రోతులును వేశారు. వీళ్లంతా ఏమిచేస్తారో తెలియదు. ఈ 4 సర్వేయర్లు మీ గ్రామంలో ఏమిచేశారో భోగట్టాచేయండి, Harijan Welfare Officer ఏ తాలూకాలో వెళ్ళినట్టు ఇంటిదగ్గర కూర్చుని T.A. లు రాసేస్తున్నారు. ఒక గ్రామంకూడా వెళ్ళలేదని నేను prove చేయగలను. అలాంటప్పుడు యింతమంది ఆఫీసర్లు ఎందుకు, వాళ్ళను Sub Collector క్రింద నేతెచ్చి యీ Inspector లను తీసివేస్తే బాగుంటుందని వినయపూర్వకంగా ప్రార్థిస్తూ యింతటితో విరమిస్తున్నాను. హరిజనులకు బంజరుభూముల పంపిణీలో అన్యాయము లేకుండా చూస్తారని కోరుచున్నాను.

SRI PILLALAMARRI VENKATESWARLU :—అధ్యక్షా, ఈ రోజు చాలమంది యీ demand మీద మాట్లాడారు. ముఖ్యంగా హరిజనుల

Sri Pillalamarri Venkateswarlu] [20th March 1956

నుండి వచ్చినటువంటివారు దాదాపు మాట్లాడారనుకుంటాను. ఎవరూకూడా యీ demand లో యిచ్చినటువంటి allotments గురించి తృప్తిపడినట్లు అగుపడడంలేదు. రాజేశ్వరరావుగారు చాలా ముఖ్యమైనటువంటి విషయాలు చెప్పారు. వారి ఆర్థికపరిస్థితులు బాగుపరచినప్పుడే untouchability పూర్తిగా నిర్మూలంచేయవచ్చునని విశదపరచారు. నేను వారితో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఆర్థికపరిస్థితులు బాగుపరచడానికి వెంటనే చర్యలు తీసుకోవలసిన అవసరం వున్నది. చర్యలుతీసుకోవాలని చెబుతాంగాని తీసుకోడం జరగడంలేదు. Minimum Wages Act గురించిచెప్పారు. మిగిలినకార్యక్రమాలకు డబ్బుకావాలని చెబుతూవుంటారు. కనీసం minimum wages act చేయడానికి ఎందుకు ఆలశ్యంజరుగుతుందో బోధపడడంలేదు. ఎందుకు అమలు జరపడంలేదు ? మంత్రిగారు యిచ్చినటువంటి ప్రారంభోపన్యాసంలో తృప్తికరమైన సమాధానం రాలేదు. తరువాత house sites విషయం మెట్టప్రాంతాలలో అనేకస్థలాలున్నాయి. భూములుకూడా ఎక్కువ కిమ్మత్తు కాదు. భూస్వాముల భూములు లాక్కోవాలని అనుకుంటున్నాం. కొన్ని భూములలో ప్రత్యేకంగా హరిజనులకు house sites కేటాయించి ముందు ఒక ప్రణాళికపెట్టి కనీసం minimum comforts అయినా provide చేయకపోతే యీ ద్వితీయ పంచవర్ష ప్రణాళిక హరిజనులపట్ల నిష్ప్రయోజనం. ఈ సంవత్సరం house sites కు 2 లక్షలు కేటాయించారు. గతసంవత్సరంలో 2,60,000 రూపాయలు కేటాయించారు. House sites ఎక్కువ అయిపోయినాయని కాబోలు 60,000 రూపాయలు తగ్గించారు. ఎందువల్ల తగ్గించారు ? ఎవ్వరికీ యీయలేక పోయినారా? మా నియోజకవర్గంలో అనేకచోట్ల petitions పెట్టాం. మంత్రిగారి దగ్గరనుంచి "మీ petition ముట్టిందని" ఒకకార్డువస్తుంది. Printed card అయినా వస్తున్నందుకు సంతోషం. అంతేగాని అమలుజరపడంలేదు. అందువల్ల house sites విషయంలో ఎక్కువశ్రద్ధ తీసుకోవలసిన అవసరం వున్నది. బావులకి శ్మశానములకు వాటన్నిటికి యీ సంవత్సరం లక్షలరూపాయలు కేటాయించారు. గత సంవత్సరంకంటే వాటికికూడా తగ్గించారు. గతసంవత్సరం 3,68,000 రూపాయలు కేటాయిస్తే యీ సంవత్సరం 3 లక్షలే. ఏదో ఒక demand లోనైనాసరే గాంధిగారి పేరుచెప్పి హరిజనులను ఉద్ధరిస్తాం అని చెబుతున్నారు. ఆ ఉద్ధరణలో అవకాశం వున్నప్పుడు చేతులో అధికారంవుండీ చేయడానికి ఎక్కువ అవకాశాలున్నటువంటి దాంట్లోకూడా చేయకుంటే చిన్నచిన్న వాట్లోకూడా దీనివి తగ్గిస్తే budget ను adjust చేయడానికి పూనుకుంటే దీనివల్ల చాల యిబ్బందిమాత్రం జరుగుతుంది. మంచినీళ్లబావులు త్రవ్వడానికి ఏ

గ్రామాలలోనయితే లేవో అక్కడ త్రవ్వించి వాళ్ళకు అవకాశం కల్పించినట్లయితే గ్రామాలకు కనీసం మంచినీటి బావయినా ఏర్పాటుచేయడానికి వీలుంటుంది. హరిజన పేటలలో పెట్టండి. చుట్టుప్రక్కల మిగిలినవాళ్లు త్రాగితే సంతోషిస్తాం. ఇందుకు ప్రోత్సాహం అవసరం. ఉద్యోగుల విషయంలో వేమయ్యగారు వందలాది questions వేశారు. Department లలో promotions చూస్తే హరిజనులకు ఎంతమందికిచ్చారు ? Nil, 1, 2 అంతకు ఎక్కువలేవు. Efficiency అంటారు. Efficiency ఇవన్నీ ఎవరు నిర్ణయించేది ? 10, 15 సంవత్సరాల అనుభవం వున్నయితనికి efficiency లేదని చెప్పడం, అతనికి promotion ఈయకుండా చేయడానికి మార్గం అవుతుందితప్ప మరేమీ కాదు. ఇప్పుడు చూస్తున్నాం. Efficiency అంటే ఏ రూపంలో ఎంత మోతాదులో వుంటుందో మనకు తెలుసును. Efficiency వంకపెట్టి Promotions లేకుండా చేయడం సబబు కాదని మంత్రివర్గం దృష్టికి తీసుకువస్తున్నాను. అదేవిధంగా విద్యార్థుల stipends విషయంలోవున్న అనేక యిబ్బందులను తొలగించి వాళ్ల stipends ను త్వరగా మంజూరు చేయాలని కోరుతున్నాను. Ex-Criminal Tribes గురించి 55, 56 లో 3,35,000 రూపాయల అంచనా వేశారు. ఈ సంవత్సర ఖర్చు 2,54,000 రూపాయలు పెడుతున్నారు. ఇంకో లక్ష రూపాయలు ఎందుకు ఖర్చు పెట్టలేదు ? అని నేను అడుగుతున్నాను. ఈ ఉద్యోగుల పటాటోపం ఎందుకు ? తక్కువదండగ. ఈ సంవత్సరం 3,16,000 రూపాయలు కేటాయించారు. అంటే తగ్గించిన మొత్తం తక్కువే అనుకోండి. ఏది ఏమయినా సరే మొత్తం దీంట్లో ఏవిధంగా తగ్గుతూ వస్తుందా, దీనిమీద ఏ Department అయితే దానికి ఎక్కువ ఖర్చు పెట్టాల్సిన అవసరం వున్నది. Ex-criminal tribes అనే పదంతీసివేస్తే బాగుంటుంది. పోలీసువాళ్లు ప్రతి రోజు హైరాన్ చేయడానికి ఉపయోగపడుతుందిగాని యింకో విధంగా ఉపయోగపడడం లేదు. Reclamation of sugalis గురించి 1,16,000 రూపాయల దగ్గరనుంచి 65,000 రూపాయలకు తగ్గించారు. వాళ్లు ఒక చోట ఉండరు. అనేక చోట్ల తిరుగుతూ వుంటారు. వారిని ముందుకు తీసుకురావలసిన అవసరం వున్నది. మనం ఎంత ఖర్చు పెడుతున్నాం ? గవర్నరు యింటికోసం ప్రతి సంవత్సరం 1,10,000 రూపాయలు ఖర్చు చేస్తున్నాం. కొన్ని లక్షలున్నటువంటి సుగాలీవారికికూడా 1,16,000 రూపాయల దగ్గరనుంచి 65,000 రూపాయలకు తగ్గించారు. గవర్నరుకు తగ్గించలేదు. ప్రతి సంవత్సరం లక్షా పదివేలు ఖచ్చితంగా వ్రాయాల్సిందే. ముఖ్యంగా ఇండ్ల దరఖాస్తుల విషయంలో చాలా ఆలస్యం అయిపోయింది. 47 సంవత్సరం

Sri Pillalamarri Venkateswarulu] [20th March 1956

నుంచి పెట్టిన యిండ్ల దరఖాస్తులు దరఖాస్తులుగానే ఉండిపోయాయి. నిన్ననే ఒక ఉత్తరం వచ్చింది. ఈ సంవత్సరంలో మంత్రిగారిని చూద్దాం అనుకుంటున్నాను, ఈ దరఖాస్తుదారులకు Post ఖర్చు దండగయిపోయింది. Land Acquisition Act ను amend చేస్తేనేగాని ఇది జరగదని పూర్వం సంజీవయ్యగారు చెప్పారు. సంవత్సరాలు గడచిపోతున్నాయి.

Land Acquisition Act ను amend చేయాలనే సమస్య అట్లాగే ఉండిపోయింది. ఏజన్సీ ప్రాంతమునుంచి వచ్చినవారంతాకూడా వారి కష్టాలను వివరంగా చెప్పుకున్నారు. వారు రోడ్డు సౌకర్యాలు లేక, మార్కెటింగు ఫెసిలిటీలు లేక బాగా ఇబ్బందులు పడుతున్నారు. ఏ విషయంలో అయినాసరే వారి దగ్గరకు వచ్చేప్పటికి బడ్జెటు కోత జరుగుతున్నది. వాళ్ళకు 38 లక్షలకు 25 లక్షలకు కేటాయింపు తగ్గించారు. అనేకమంది వ్యాపారస్తులు ఆ ఏజన్సీ ప్రాంతాలకుపోయి వారిని పీల్చి పిప్పి చేస్తున్నారు. ఏవిధంగాను వారికి రక్షణలులేవు. వారు ఈరోజున చెట్లవెంబడి అడవులలో నివసించవలసిన పరిస్థితికి తీసుకువచ్చారు వాటిని అరికట్టడానికి ఆ ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి తగిన చర్యలు తీసుకొన్నట్లుగా ముఖ్యమంత్రిగారి ఉపన్యాసములోగాని, ఈ మంత్రిగారి ఉపన్యాసంలోగాని కనిపించలేదు. మలయప్ప కమిటీ రిపోర్టు ఉన్నది. దానిని ఎంతవరకు అమలుజరిపారు? వీటినన్నింటిని ఆలోచించమని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

ఏజన్సీ ప్రాంతాలకు సంబంధించిన మలయప్పన్ కమిటీవారు బాగా ఆలోచించి రిపోర్టు తయారు చేశారు. వాటిని ఎప్పుడు అమలు జరుపుతారో నాకు బోధపడడములేదు. రోడ్ల విషయంలోను వారికి ఇదేవిధమైన అన్యాయములు జరుగుతున్నాయి. రోడ్లు ఏమీ వేయడములేదు. ఎక్కువ డబ్బు ఖర్చుఅవుతుంది అంటున్నారు, నిజమే వాటి విషయంలో మంత్రిగారు తగిన శ్రద్ధ తీసుకోవయును.

హరిజనాభ్యుదయము, హరిజనాభ్యుదయము అని కాశీశ్వరరావుగారి లాంటి వారి ఉపన్యాసాలలో నిండిపోయినాగాని, వారికి ఏమీ అభ్యుదయం కలుగలేదు. బస్తీలలోను, గ్రామాలలోనూకూడా ఒకేవిధంగా ఉన్నది. అంటరానితనం అనేది ఇప్పటికి బాగా దారుణంగా ఉన్నది. దీనికి తగిన చర్యలు తీసుకొనవలసి ఉన్నది. ఈ అంటరానితనం పోవాలంటే వారు ఆర్థికంగా అభివృద్ధి కావలసిన అవసరము ఉన్నది. రాజకీయ బాధితులకు ఏవిధంగా అయితే ముందు భూములు ఇస్తున్నారో, ఆదేవిధంగా ఈ హరిజనులకుకూడా ముందు అవకాశం ఇచ్చి భూములు ఇవ్వవయును. కాశీశ్వరరావుగారి లాంటివారందరూ ఈ అంటరాని తనమును నిర్మూలించుటకు

ప్రయత్నంచేయాలి. డిపార్టుమెంటులమీద డబ్బుబాగా దుర్వినియోగము అవుతున్నది. అంటె డిపార్టుమెంటులు తీసివేసి ఏమి చేయమంటారు అంటారు? హరిజన శాఖ క్రింద 50 వేలు కేటాయించినట్లయితే అందులో ఒక వేయి డిపార్టుమెంటుల క్రిందే ఖర్చుఅవుతున్నది. ఇంక హరిజనాభ్యుదయానికి కృషిచేయ కలిగింది ఏమిటి? దీనికి non-officials యొక్క co-operation తీసుకురావడానికి ఎక్కువగా కృషిచేయవలయునని నేను సూచిస్తున్నాను, ఇవన్నీకూడా మంత్రివర్గం పరిశీలిస్తుందని ఆశిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—అధ్యక్షా: గృహ సమస్య చాలా తీవ్రంగా ఉన్నది. దీనికి ప్రభుత్వంవారు కొంతడబ్బు ఇస్తాము అంటున్నారు. ఆడబ్బు మినహాయిస్తూ ఎక్కువగా మేము ఇండ్లను స్వాధీనము చేసుకొని వారికి డబ్బు ఇవ్వలేము కాబట్టి అది వీలులేదు అంటున్నారు. కాని అన్ని జిల్లాలకు కలిపి లక్ష రూపాయిలకంటే ఎక్కువ ఇవ్వలేదు. ప్రభుత్వము ఎంతవరకు ఇస్తుందో, అది పెట్టి వారి స్థలాలు తీసుకోమన్నారు. తరువాత ప్రజలు డబ్బు ఇస్తాము అని చెప్పినప్పుడు, వాటిని acquire చేసే position వస్తే ఇది discrimintions వదలి పెట్టేబదులు, ప్రభుత్వమువారే వారికి ఊళ్లకు అనుకొని ఉన్న ఇండ్ల స్థలము స్వాధీనము చేసుకొని వారికిఇస్తే బాగుంటుంది. ఈరోజున Constitution లో మార్పు వచ్చినది. ఆ మార్పునుబట్టి Land Acquisition మార్పు అవుతుందా లేదా అని ఒక చిక్కు ఏర్పడుతున్నది. Compensation ను మనంముందు deposit చేస్తే వాళ్ళ amount ఎంత అనే ప్రశ్న వస్తుంది. Compensation వెంటనే deposit చేసుకొని బీదలకు ఇస్తే స్థలముల సమస్య పరిష్కారము అవుతుంది. అందువల్ల ఈ విషయములన్నీ ప్రభుత్వంవారు ఆలోచించి వెంటనే తగిన చర్య తీసుకోవలసినదిగా కోరుతున్నారు.

SRI R. B. RAMAKIRSHNA RAJU:—అధ్యక్షా, హరిజనుల విషయములో త్రాగుటకు నీటిబావులు, ఇండ్లస్థలముల విషయంలో చాలా ఆలస్యము జరుగుతున్నది. పోయినసంవత్సరము ఏప్రియలు నెలలో మేముచేసిన సూచనలు ఇంతవరకు అమలులేకుండా ఉన్నాయి. ఏప్రియల్ నెలలో దరఖాస్తులుపెడితే నవంబరు, డిసెంబరునెలలో బావులు త్రవ్వకోవడానికి పర్మిషనులు ఇచ్చారు. అప్పుడు ఎటు చూచిన పుష్కలంగా నీరుఉండేరోజులు అప్పుడు బావులు త్రవ్వకోవడానికి వీలుండదు. మార్చి 31వ తేదీలలోపల బావులు త్రవ్వకోవడానికి వీలులేక

Sri R. B. Ramakrishna Raju] [20th March 1956

పోతున్నది. మార్చి 31 వ తేదీతో మీరుఇచ్చిన time అయిపోతోంది. వారు బావులు త్రవ్వుకోలేకుండా ఉన్నారు. ఇదివరకు శాంక్షనుచేసి, బావులు త్రవ్వుకోలేక ఉన్నపరిస్థితులలో మరుసటి సంవత్సరముకూడా దానికి శాంక్షన్ చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వారు త్రవ్వడానికి జాప్యము చేయడము లేదు. త్రవ్వేందుకు వీలుగాక ఎక్కడచూచినా నీరు ఉండడంవల్ల త్రవ్వుకోలేకపోయినారు.

ఏప్రియలులో మేము సిఫార్సుచేసినట్లు ఇండ్లస్థలములనుగురించి ఏమీపని జరుగలేదు. వాటి విషయమై కలెక్టర్లకుకూడా అనేకపర్యాయములు వ్రాసుకున్నాము. ఫలాన చర్యతీసుకున్నాము అనిగాని, ఫలానస్థితిలో అది ఉన్నదనిగాని, ఏమీ ప్రత్యుత్తరములు M.L.A ల ఉత్తరములకు రావడములేదు. అందువల్ల ఈ రెండు విషయములలోను ప్రభుత్వం వారు పరిశీలించి తాబేదార్లకు ఉత్తర్వులు ఇస్తారని ఆశిస్తున్నాను.

THE HON. SRI G. LATCHANNA —అధ్యక్షా, ఇరువదియిద్దరు గౌరవసభ్యులు ఈ డిమాండుమీద ప్రసంగించారు. చాలా ఉపయోగకరమైనటువంటి సలహాలు ఇచ్చినందుకు నేను వారిని అభినందిస్తున్నాను. గౌరవసభ్యుల ప్రసంగాలకు నేను సమాధానము చెప్పేముందు, జనరలుగా కొన్ని విషయములు మనవి చేయదలుచుకున్నాను.

హరిజనులపట్ల ఇది చేయలేదు, అది చేయలేదని కొంతమంది సభ్యులుచెప్పారు. హరిజనులలాంటి బీదవారు, బాధలుపడేవారు ఇంకెవ్వరూలేరా అని కొంతమంది చెప్పారు. వారినిగురించి ఎందుకు ఎవరూ చెప్పడములేదనికూడా కొందరు చెప్పారు. ఈ విషయంలో ప్రభుత్వముయొక్క దృక్పథముతోపాటుగా మన సాంఘికచరిత్ర కూడా మనం జ్ఞాపకము చేసుకుంటే ఈ విమర్శకు ఎలాంటితావులేదని తేలుతుంది. హరిజనులకు ఎంతజరుగుతున్నదో, తదితరులకు ఎంతజరుగుతున్నదో దానిని పోల్చుకొంటే దానిని విమర్శించే అవకాశం ఏమీలేదని నా విశ్వాసము. ఇది కొన్నివేల సంవత్సరములనుంచి వస్తున్నటువంటి సాంఘిక దుర్మార్గము అని నేను మనవి చేస్తున్నాను.

ఇది ఈనాటిదికాదు. నాగరికతా ప్రపంచం ప్రారంభమైన నాటినుంచీ వస్తున్న దుర్మార్గం. దీనిని గాంధిమహాత్ముడు మనందరిదృష్టికి తీసుకువచ్చారు. జాతీయకాంగ్రెసు స్వాతంత్ర్యపోరాట కార్యక్రమ విధానంలో ప్రధానంగా గాంధీగారు దీనిని ప్రత్యేకస్థితికి తెచ్చినారు. ఎన్నివేల సంవత్సరాలనుంచో వస్తున్న

అరాచకానికి, దుర్మార్గానికి ప్రాయశ్చిత్తంలేదని దానికి ఎంత సేవచేసినా జీవితాలను మనం సార్థకంచేసుకోలేమని గాంధీగారుచెప్పిన విషయాలనుగాని, సలహాలనుగాని పాటించినట్లయితే ఈ విమర్శకు ఎంతమాత్రం తావులేదు. ఇది ఎన్నోవేల సంవత్సరాలనుంచి వస్తున్నది. అయితే ఇతర కులాలలోకూడ బీదవారు ఉన్నారు. అన్నిటికంటె అగ్రజాతిగా ఎంచబడిన బ్రాహ్మణకులంలోకూడ బీదవారు, బజారుల వెంట ముష్టిఎత్తుకునేవారులేరని చెప్పటానికి వీలులేదు. అన్ని తెగలలోను ఈ సాంఘిక దుర్మార్గంఉన్నది. దేనితోడను సరిపోల్చి మాట్లాడుటకు వీలులేని సాంఘిక దుర్మార్గము అది. అటువంటి పోలికలవల్ల సాంఘిక సామరస్యంకంటే, సాంఘిక విద్వేషాలను, ఈర్ష్యలను స్పర్థలను కల్పించుకోడానికి అవకాశం ఉంటుందని నేను మనవిచేస్తున్నాను. అందుచేత ఇకనుంచి మనసభ్యులు కాని, పార్టీవారుగాని ఎక్కడ ఏమి మాట్లాడవలసివచ్చినా వారి వారికిఉన్నటువంటి సమస్యలను పరిష్కరించుకోడానికి "ఇప్పుడు జరుగుతున్నటువంటి కార్యకలాపం చాలదు. ఇంకా అదనంగా కృషిచేయాలి" అనిచెప్పి వారికున్న శక్తికొలది అవకాశాన్నిబట్టి ఆందోళనచేయుచూ, ప్రచారం చేసుకోవడం సబబేగాని హరిజనులతోపోల్చి చూమకొని వారికి అంతపని జరుగుతున్నది, మాకు ఏమీ జరగలేదు. ఇది అన్యాయంకాదా ? అనిచెప్పి విమర్శలకు దిగడం న్యాయంకాదు. ఇది సాంఘిక సౌష్టవానికి దోహదమిచ్చే మార్గంకాదని నేను మనవిచేస్తున్నాను. ఈ డిమాండు రోజురోజుకు దిగజారిపోతున్నది, తీసికట్టు పద్ధతిలో వున్నదని సభ్యులందరూ విమర్శచేశారు. గౌరవనీయ సభ్యులు కూర్మయ్యగారు « సాంఘిక సంక్షేమ శాఖామంత్రి గారు వెనుకబడిన జాతుల వారికి చెందినవారు. కాబట్టి వారంటే ఎక్కువ అభిమానం కలుగుతున్నదేమో ఇతరులంటే అభిమానం తగ్గుతున్నదేమో" అనే అనుమానాన్ని వెల్లడించారు. ఇది ఇప్పుడు మీకు కనబడుతున్న సంఖ్యలనుబట్టి తగ్గినట్లు కనబడవచ్చు. ఈ సంవత్సరం Rural Water Supply, Public Health Department కు ఇచ్చినారు. ఈ విధంగా గౌరవనీయ సభ్యులు అనుమాన పడతారని నాకు తెలిసినట్లయితే 100 కి 25 రూపాయలు ఖర్చు పెంచే యదార్థపు లెక్కలు సభ్యులకు అందజేసే వాడిని. ఇప్పుడయినా పెట్టడానికి సందేహంలేదు. పెట్టగలను. ఇప్పుడు జరిగిన విమర్శలనుబట్టి చూస్తే ఒక కరపత్రం ప్రకటించడం అవసరమేమో అనుకొంటున్నాను. Rural Water supplyని Public Health Department కు transfer చేశాము. Harijan Welfare పద్దులో మంచి నీటి సరఫరాచేసే పద్దులేదా అని సభ్యులు అడుగవచ్చును. ఆ పద్దుఉన్నది.

Voting of Demand for Grant for the year 1956-57—(contd.)

Demand No. XXII—Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes.

Sri G. Latchanna] [20th March 1956

ఎక్కడైనా ప్రత్యేకంగా హరిజనులుండి వారికి Harijan Welfare Department నుండి సహాయం అందనిచోట వారికి సహాయం చేయడంకోసం కొద్ది మొత్తం మాత్రం కేటాయించడం జరిగింది. 2 వ పంచవర్ష ప్రణాళికలో జరగవలసిన rural water supply కి సంబంధించిన పథకాలు హరిజనుల విషయంకూడా public health Department లో చేర్చడమైనది. హరిజనులకు గృహవసతులు గురించి ప్రతి సంవత్సరం 260 వేలు యిస్తున్నారు. ఈ సంవత్సరం, 2 లక్షలే యిస్తున్నారు. ఇది ఇట్లా జరిగితే ప్రమాదంకాదా, అని అనుకోవచ్చును 10 లక్షల గ్రాంటు ఉన్నది. అది ఏమి అయిందని వెంకట సుబ్బయ్యగారు ప్రశ్నించారు. అది సబబయిన ప్రశ్న. కాని ఇప్పుడు జిల్లావారీగా పూర్తి లెఖ్ఖలు ఇవ్వడానికి నా దగ్గర సిద్ధంగాలేవు. నేను Collectors కు telegrams యిచ్చాను, reminders ఇచ్చినాను. ఇంకా సమాధానం రాలేదు. వారి దగ్గరనుంచి లెఖ్ఖలు అందిన వెంటనే నేను ఒక కరపత్రం ద్వారా ప్రకటిస్తాను. ఈ సంవత్సరం హరిజనులకు గృహనిర్మాణ వసతులగురించి జరిగినంత ఖర్చు ఈ Harijan Welfare Department వచ్చిన తరువాత ఎప్పుడూ జరుగలేదు. ఇది అతిశయోక్తిఅనుకోడానికి వీలులేదని మనవి చేస్తున్నాను.

SRI P. SUNDARAYYA :—ఇంతకుముందు సంవత్సరాలలో మరీ అధ్వాన్నంగా ఉన్నదన్నమాట.

THE HON. Sri G. LATCHANNA :—

అలా అధ్వాన్నమనేది ప్రతిపక్ష సభ్యులు చెప్పక తప్పదు. చెప్పకపోతే అసలు ప్రతిపక్షమే లేదనుకొని ప్రజలు భయపడతారని వారి అనుమానం. అందుచేత సుందరయ్యాగారు చెప్పినమాట నిజమని చెప్పి అందరూ అనుకోవలసిన అవసరంలేదు.

ప్రకాశంగారి మంత్రివర్గం హయాంలో 10 లక్షల రూపాయలు కేటాయించారు. అందులో సుమారు 190 వేలు ఖర్చు అయినది. అందులో 8,25వేలు ఈఏడాది మిగిలి ఉన్నది. ఈ సంవత్సరం మన ప్రభుత్వం 2,60 వేలు ప్రత్యేకించినది. ఈ మధ్య మన ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువులవల్ల జిల్లాలో ఉన్న అధికారులంతా వారిదగ్గరవున్న cases అన్నీ త్వరగా finalise చేసి ప్రతిజిల్లాకు కేటాయించిన డబ్బు ఖర్చుపెట్టినారు. మాకు ఇంకా 2, 3, 5 లక్షలవరకు allotment కావాలని ప్రతి జిల్లా collector ల దగ్గరనుంచి రిపోర్టులు వచ్చాయి. Directors కూడా reports వ్రాస్తున్నారు. అంటే ఈ సంవత్సరం ఇదివరకు కంటె 3, 4

రెట్లు ఎక్కువ పని జరిగింది. అసలు పని జరగలేదని వ్యాఖ్యానించడం న్యాయమైన విమర్శ కాదని, సబబైన ధోరణి కాదని నేను మనవిచేస్తున్నాను. ఈ ఏడాది హరిజన గృహనిర్మాణవసతుల క్రింద 10,60 వేల రూపాయలు ఖర్చుపెట్టినాము. వచ్చే ఏడాది 2 లక్షలతో మీరు ఏమి చేస్తారు ? అని సభ్యులు ప్రశ్నవేయవచ్చు. ఈ 2 లక్షలను సగం గ్రాంటు క్రింద ఉపయోగించాలని Budget లో ఉన్నప్పటికీ Co-operative Department ద్వారా అయినా Social Welfare epartment ద్వారా అయినా గ్రామాలలో తక్కువ ఆదాయం కలిగినటువంటి కార్మికులకు గృహనిర్మాణ వసతులగురించి ప్రభుత్వంవారు కొన్ని స్కీములు పెట్టినారు. ఆ స్కీములు యింకా finalise కాలేదు. అందువల్ల నేను దానినిగురించి ఎక్కువగా మాట్లాడడం సబబు కాదనుకొంటాను. ప్రతిచోటకూడ ఇండ్లస్థలాలు, నిర్మాణ మయి ఆ colony కి కావలసిన మంచినీరు, రహదారులు విద్యావైద్య మున్నగుసౌకర్యాలన్నీ కలుగచేయడానికి co-operative పద్ధతిమీద colony లు ఏర్పాటుచేయాలని పంచవర్ష ప్రణాళికలో కొంతడబ్బు కేటాయించారు. ఈ Budget Demand మీద తక్కువ కవబడుటకు ప్రబల కారణం ఏమిటంటే ఈ budget ను finalise చేస్తున్న సమయంలోనే కేంద్రప్రభుత్వంనుండి ఒక ప్రత్యేకమైన తాఖీదువచ్చింది. మొన్న జరిగినటువంటి Social Welfare Board meeting లో నేను ఈ వివరాల నన్నింటిని తెలియచేసినాను. Hill tribes కు, scheduled tribes కు, హరిజనులకు దేశం మొత్తంమీద ప్రత్యేకమయిన అభివృద్ధి ప్రణాళికలు అమలు జరుపడానికిగాను కేంద్రప్రభుత్వంవారు 32 కోట్లరూపాయలు కేటాయించారు. దానిని పురస్కరించుకొని "అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు ద్వితీయ పంచవర్ష ప్రణాళికలతో నిమిత్తంలేకుండా వారువేసిన ప్రణాళికలను పంపవలసిందని కేంద్రప్రభుత్వం వారు కోరినసంగతి వారికి తెలియచేసినాను. ఈ సందర్భంలో కేంద్రప్రభుత్వం యిస్తున్నడబ్బు 32 కోట్లరూపాయలు.

ఇది 50% basis మీద రాష్ట్రప్రభుత్వాలు సగం భరించే స్థితిలోనే ప్రణాళికలు పంపవలసిన బాధ్యత ఉన్నది. అందువల్ల మనరాష్ట్రప్రభుత్వంకూడా మరి కొన్ని ప్రణాళికలు తయారుచేసి పంపించిన వివరములు, దాని స్థూలస్వరూపము ఈ మధ్య జరిగిన advisory board లో అందరికీ తెలియజేసినాను. ఇందుకు మనం కొంత డబ్బు కేటాయించడం జరిగింది. ఇది సుమారు 180 వేల రూపాయల విలువగల స్కీము. కొండజాతి ప్రజలకు 4 కోట్లనుండి 5 కోట్లవరకు, విలువగల్గి నటువంటి, స్కీములు తయారు చేయబడినాయి. ఈ స్కీముల విషయములో సగం

Sri G. Latchanna] [20th March 1956

ఖర్చు మనరాష్ట్రప్రభుత్వం భరించుకోవలసి ఉంటుంది. అంటే 50% భరించాలి. వీటి నన్నింటిని దృష్టిలో పెట్టుకొని అనేకరీతులుగా హరిజన అభ్యుదయమునుగురించి జరుగుతున్నటువంటి కార్యక్రమంలో departments ద్వారా అనేకపనులు చేయ వలసిన అవసరం ఏర్పడినందువల్ల ఇప్పుడు మీకు కనబడేటటువంటి మొత్తం తక్కువగా ఉన్నట్లు కనబడుతుందేగాని నిజంగా జరిగే ఖర్చు తక్కువ అని గాని, తగ్గించబడిందని గాని అనుకోవడానికి ఏమాత్రం అవకాశం లేదని మనవి చేస్తున్నాను.

Untouchability grants హరిజనులకు దక్కకుండా పోతున్నాయనే అపోహకూడా ప్రచురణ జరిగింది అది సరైనదికాదని మనవిచేస్తున్నాను. Untouchability grants యొక్క స్వభావం అందరికి తెలిసినదే, Schools లో గాని, hostels లోగాని, institutions లో గాని సవర్ణులు, అవర్ణులు అనే భేధం లేకుండా హరిజనులతో సమానంగా ఉండి వ్యవహారముచేయడానికిగాను ప్రోత్స హించి ఉద్దేశింపబడినవి untouchability grants. సవర్ణుల institution లో హరిజనలు చేరితే anti-untouchability grants హరిజనులకు ఇవ్వాలి. హరి జనుల institution లో సవర్ణులు చేరితే ఈ grants సవర్ణులకే ఇవ్వాలనేదిలేదు. Anti-untouchability grants యొక్క పంపక విధానం దానియొక్క లెక్కలు మీకు చెబితే అది నిజంగా వెనుకబడిన జాతులవారికే అవుతుందేమోనని సందేహపడడానికి ఏ మాత్రం అవకాశంలేదు. ఈ ఏడాది 1955-56 లో 802 Anti-untouchability grants ను Scheduled classes కు ఇవ్వడమైనది. Backward classes కు 809 grants ఇవ్వడం జరిగింది. అందుచేత సవర్ణులకే ఎక్కువగా ఈ grants చేయబోతున్నారేమోనని సందేహపడవలసిన పరిస్థితిలేదని నేను మనవిచేస్తున్నాను. ముఖ్యంగా house sites విషయంలో ప్రభుత్వం అశ్రద్ధ చేస్తున్నదనేభావానికి ఎంతమాత్రము అవకాశంలేదు. House sites విషయమే కాకుండా housing problem కూడా solve చేయాలనే ఆలోచనతో పథకాలు తయారుచేస్తున్నారు. హరిజనుల నిమిత్తం బెజవాడలో ఒక scheme ను ప్రారం భించాము. అక్కడ హరిజనులకుకూడా priority ఇవ్వబడుతోంది. చిన్నచిన్న పరిశ్రమలలో హరిజనులకు ప్రాధాన్యత ఇవ్వబడుతోంది. అది బస్తీలకు సంబం ధించిన కార్యక్రమము. హరిజనోద్ధరణ కార్యక్రమం కొనసాగాలి అంటె దానికి గాను ప్రతి ఏటా కొంత fund ను ఏర్పాటుచేసి, దానిని నిర్వహించేందుకు ఒక statutory committee ని వేస్తే బాగుంటుందని ఒక సూచనచేశారు. ఈ

20th March 1956] [Sri G. Latchnna

ఈ సూచనగురించి ప్రభుత్వము తప్పకుండా ఆలోచనచేస్తుంది. అది ఇంతకంటె ఎక్కువ ఉపయోగకరంగా ఉన్నప్పుడు దానిని అమలుపెట్టడానికి ప్రభుత్వానికేమి అభ్యంతరం ఉండదని నేను మనవిచేస్తున్నాను. హరిజనులపేరుతో ప్రత్యేకంగా schools, institutions, hostels పెట్టి నిర్వహించడం అనేది అంటరానితనాన్ని, హరిజనులనామ కరణాన్ని స్థిరపరచడమే అవుతుందనే విషయాన్ని సభ్యులు కొంతమంది చర్చించారు. సిద్ధాంతాల్లో ఎవరికి ఎలాటి అభిప్రాయ భేధం ఉండదనే నా విశ్వాసం. ఏవిధంగా అమలుజరపాలనే దాంట్లోనే కొంచెము బేధాభిప్రాయం ఉండవచ్చుననుకుంటున్నాను. ఆస్థితిలో ప్రభుత్వం చేసేటటువంటి పని సిద్ధాంత రీత్యామంచిది అయినా "సమానవియ్యం, సమానవియ్యం" అనే మన పల్లెటూరి సామెతను విస్మరిస్తే లాభంలేదు. సాంఘికంగా, ఆర్థికంగా, వైజ్ఞానికంగా సమానస్థాయి, సమాన స్థితిని సంపాదించుకొన్న వారినిద్దరిని ఒకచోటచేర్స్తే వారిద్దరు కలసిమెలసి వ్యవహారంచేసి అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది గాని, సాంఘిక ఆర్థిక, వైజ్ఞానిక స్థితులలో ఏ ఒకదానిలోనైనా తక్కువగా ఉన్న వారిని తీసుకొచ్చి మీరిద్దరు కలిసిపొండని చెప్పితే సిద్ధాంతరీత్యా సరిపోతుందిగాని ఆచరణరీత్యా సాధ్యంగాదు. అది హరిజనులు సవర్ణుల మధ్యనేకాదు. హరిజన నాయకులుగాని, హరిజన సభ్యులుగాని అన్యధా భావించకపోతే, హరిజన వర్గాలలోనే సమన్వయం చేసుకోలేకపోతున్నామని చెవుతున్నాను. హరిజనులను హరిజనేతరులను ఒక మారు ఒక చోట కూర్చో పెట్టాలనేది సిద్ధాంతరీత్యా న్యాయమైనా ఆచరణరీత్యా సాధ్యంగాదు. కాబట్టి సమానమైన మానసికతత్వాలు వారిలో ఏర్పాటుచేసి ఒకచోట చేర్చడం అనేది అవసరము.

ఆ దృక్పథంతోనే ప్రభుత్వం ఈ విషయములో ప్రయత్నంచేస్తున్నది. ప్రతీ Harijan hostel లోకూడా 10% హరిజనేతరులు ఉండాలని ఏర్పాటుచేస్తున్నారు. హరిజనులకుగాను ప్రత్యేకంగా నిర్ణయించేటటువంటి డబ్బు అందరిని సమానం చేయాలనే ప్రయత్నాలలో, పద్ధతులలో, కార్యక్రమాలలో హరిజనేతరులకు ఖర్చు అవుతుందేమోననే సందేహంకలగడం సహజమేకావచ్చు, గాని ఆవిధంగా ఖర్చు కాకుండా ప్రభుత్వం జాగ్రత్త తీసుకుంటుందని ప్రభుత్వంతరఫున నేను హామి ఇస్తున్నాను. హరిజనులకు కేటాయించినటువంటి డబ్బు హరిజనేతర విద్యార్థులకు గాని, హరిజనేతర ఉద్యమాలకుగాని హరిజనేతర వర్గాలకుగాని వినియోగం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం పూచీఇస్తున్నది. ఎలాటి సందేహంపడవలసిన అవసరంలేదు.

Voting of Demand for Grant for the year 1956-57—(contd.)

Demand No. XXII—Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes

[20th March 1956

SRI V. KURMAYYA :—మంత్రిగారు గత సంవత్సరంకూడా ఇదే హామీ ఇచ్చినారు. ఇంతవరకుకూడా దానిని అమలుజరపలేదు. అది జరిగేటట్లు చేయాలని మేము వారిని కోరుతున్నాము.

THE HON. SRI G. LATCHANNA :—అమలు జరగలేదనేది సందేహము మాత్రమేనని నేను చెప్పుతున్నాను. నేను త్వరలోనే అన్ని వివరాలతో లెక్కలు ప్రకటించబోతున్నాను. హరిజనులకు కేటాయించినడబ్బులో ఒక్క దమ్మిడీకూడా హరిజనేతరులకు ఖర్చుకాలేదు. కానివ్వము, కాకుండా చేస్తామని మనవిచేస్తున్నాను. నేను Accounts అన్నీకూడా పరిశీలన చేశాను. Backward classes కు ఇచ్చిన Grants backward classes కే చెందుతున్నాయిగాని, హరిజన accounts లోకి వెళ్లడంలేదు. Harijan schools లో Backward classes వారికి ఇస్తున్న scholarships హరిజనుల allotment నుండి వస్తుందేమోననే ఆలోచనమీదవచ్చిన సందేహంతప్ప మరేమీకాదు. Backward classes కు ఇస్తున్న Grants, Backward Classes యొక్క allotment నుంచి ఇస్తున్నారు. హరిజన విద్యార్థులకు ఇస్తున్న Grants హరిజన విద్యార్థుల accounts లోనే చేర్చుమని Orders, issue చేయుడమైనది. ఆ విధంగా accounts తయారు చేస్తున్నాము. హరిజనులకు కేటాయించినటువంటి 20 private hostelsను Government స్వాధీనంచేసుకొని 9 Government hostels ను ఏర్పాటుచేస్తున్నది. ఇదివరకు 20 private hostels కు అవుతున్నటువంటి ఖర్చు ఇప్పుడు ఈ 9 Hostels కు ఖర్చుఅవుతున్నదని మనవిచేస్తున్నాను. దానిలో డబ్బు ఏమీ మిగలలేదా అనవచ్చు. దానిలెక్కలుకూడా నేను తెప్పించి ఉన్నాను. అందులో మిగులుఉన్నది. కాని అదనంగా ఖర్చుపెట్టబడుతోందని మాత్రం నేను మనవిచేస్తున్నాను. Government స్వాధీనపరచుకొన్న 20 hostels క్రింద అయినఖర్చు 1,22,322 రూపాయలు. 20 hostels ను స్వాధీనంచేసుకొని 9 hostels ను Government ఏర్పాటుచేసినది.

9 Government hostels క్రింద అవుతున్నఖర్చు 1,57,080 రూపాయలు.

SRI V. KURMAYYA :—ఖర్చువిషయం మేమెప్పుడు అడగలేదు. ఇదివరకు Government వారి lump sum boarding grants క్రింద maintain చేయబడిన విద్యార్థులందరిని ఈ 9 Hostels లోను maintain చేస్తున్నారా ? దానిలో 50% తగ్గించారు, అనేదేమా complaint.

THE HON. SRI G. LATCHANNA :—ఇప్పుడు 9 Hostels లోను అంతమంది విద్యార్థులసంఖ్య ఉన్నదా లేదా అనేది సమస్య. 4,5 తరగతులవారికి Grants ఇచ్చేవిధానం ప్రభుత్వం రద్దుచేసిన సంగతి సభ్యులందరికి తెలిసినదే. అందువల్ల కొంతసంఖ్య తరుగుదలఅయింది. Accommodation లేక కొంతసంఖ్య తక్కువైంది. ఈ సంఖ్య తరుగుదల బెజవాడలో కొంచెము ఎక్కువగా జరిగింది. అక్కడ వసతి లేకపోవడంవల్ల క్రొత్తగా ఇల్లుతీసుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నం చేసినది. కాని ఆ ప్రయత్నం సఫలముకానందువల్ల అక్కడ కొంతసంఖ్య తరగడానికి కారణమైనది.

SRI V. KURMAYYA :—మంత్రిగారు మమ్మల్ని ఈ విషయంలోనే మభ్యపరుస్తున్నారు. అన్ని Hostels లోను తక్కువఅనే విషయం మాకు తెలుసును మళ్ళీ మీరు విచారించి చెప్పనవసరంలేదు. Correct figure తెప్పించాలని కోరుతున్నాం.

THE HON. SRI G. LATCHANNA :—బస్తీలలో ఇళ్ళవసతిలేక కొంతసంఖ్య తగ్గిందేగాని విద్యార్థులసంఖ్య తగ్గించాలని కాదు.

SRI PILLALAMARRI VENKATESWARLU :—ఇళ్ళవసతిలేక అంటె, ఇల్లుదొరకకనా ?

THE HON. SRI G. LATCHANNA :—అసలు Hostel ను స్వాధీనం చేసుకోవడంలో ఇల్లుదొరక్కనే కొంత జాగుజరిగింది. ఏదైనా Open చేయడంలో కూడ ఇళ్ళవసతి దొరక్కనే కొంత ఆలస్యమైంది. ఈ ఏడాది అటువంటి పరిస్థితి రాకుండా, ఇప్పటినుంచే జాగ్రత్తపడవలసిందిగా జిల్లా అధికారులకు హెచ్చరిక చేయడం జరిగింది.

SRI M. RAJESWARA RAO :—ఇందాక, ప్రభుత్వముయొక్క Policy గురించి మాట్లాడుతూ మళ్ళీ ఈ details లోకి వెళ్ళిపోయ్యారు. ఇదివరకువచ్చిన అనుభవమును పురస్కరించుకొని ఈ అస్పృశ్యతా నివారణకోసం ప్రభుత్వము ఇకముందు అవలంబించవలసిన పాలసీగురించి చెప్పుతారా ?

THE HON. SRI G. LATCHANNA :—ఆ పాలసీగురించి నేను మనవి చేశాను. మన వ్యవహారమంతా ఒకమాటలో చెప్పాలంటె, పిండికొలది రొట్టె ఉంటుంది అనే పల్లెటూరి సామెతగా ఉంటుందని చెప్పవలసియుంటుంది. అధోగతిలో పడినటువంటి ఒక విధానాన్ని బయటికి తీసుకురావాలంటె దానికి ప్రత్యేక

మైనదృష్టి, ప్రత్యేకమైనరూపము, కలిపిస్తేనేగాని దానికి ప్రత్యేకతరాదు. ఆ విధంగా హరిజనులుఅనే నామకరణము మహాత్ముడుచేయగా, హరిజనులకు ప్రత్యేకమైన వసతులు, సౌకర్యములు ఏర్పాటుచేస్తూ ఇంతవరకుకూడ ఆ వ్యవహారము సాగుతూ వస్తున్నది. ఈనాడు ఈ ప్రత్యేకసేవా విధానంవల్ల హరిజనులలో కలిగినటువంటి అభివృద్ధిని ఆధారంగాచేసుకొని హరిజనేతరులచే సమానత సాధించడానికి మనము ప్రయత్నంచేయడం మన ప్రధానమైన కర్తవ్యం.

SRI S. BRAHMAYYA :—మంత్రిగారు ఈ వివరాలన్నీ ఒక కరపత్రములో ఇస్తామన్నారు. ఆ విధంగా ఇస్తే బాగుంటుంది. ఇప్పటికి 5 గంటలకు పైగా కూర్చొన్నాము. దయచేసి ముగించేస్తే బాగుంటుంది.

THE HON. SRI G. LATCHANNA :—కాస్త ఓపిక పట్టాలని ప్రార్థన. అందుచేత నేను మనవిచేసేది, హరిజనులను ప్రత్యేకంగా ఉంచి, వారి అభివృద్ధిని ప్రత్యేకంగా చేయాలనే విధానం ప్రభుత్వానికి లేదు. వారు అందరితోకలిసే వ్యవహారం చేయాలనే విధానము అనుసరిస్తున్నదనేది సభ్యులు గమనించి ఉంటారని నా విశ్వాసము ఆ కార్యక్రమాన్ని అభివృద్ధి పరచవలెననే ప్రభుత్వముయొక్క policy గాని, వారిని ప్రత్యేకమైనటువంటి విధానములో ప్రభుత్వము లేదు. క్రమేపి ఆ అభివృద్ధి జరగాలని ప్రభుత్వముయొక్క ఆలోచన.

తరువాత ఈ ఉద్యోగాల విషయములోకూడ కొంత విమర్శ వచ్చింది. తగిన అర్హులైనటువంటి హరిజన అభ్యర్థులు ఉన్నా, వారిపట్ల శ్రద్ధ చూపడంలేదు అని ఒక విమర్శ వచ్చింది. ఇది సరియైనటువంటి, న్యాయమైనటువంటి విమర్శకాదు అని నేను చెప్పవలసియున్నది. ప్రభుత్వము ప్రతివారికి తగిన అవకాశము కల్పించాలనే ఉద్దేశంతోనే వ్యవహారం చేస్తున్నదని మాత్రము చెప్పక తప్పదు.

ఇక, untouchability గురించి general గా చాలామంది సభ్యులు విమర్శ చేశారు. ఈ untouchability కి సంబంధించిన శాసనాలు సరిగా అమలు జరుపబడుతున్నాయా, సరియైన ఫలితాలు ఇస్తున్నాయా, హరిజన దినోత్సవాల సార్థకత ఏమిటి అని అంటున్నారు. Untouchability శాసనాలు-సంపూర్ణంగా సక్రమంగా అమలు జరుపుతున్నాయని ప్రభుత్వము చెప్పలేదు కాని, అవి అమలు అయితేగాని లేక పోతే పోనీ అనే విధానములో ప్రభుత్వము వ్యవహారం చేస్తున్నది అనేది మాత్రము న్యాయమైన వాదనకాదు. దీనిలో సాధక బాధకాలు ఉన్నాయి. కొన్ని వేల సంవత్సరములనుండి వస్తున్నటువంటిది ఈ దుర్మార్గము. దీన్ని చక్క

బెట్టడానికి కొన్ని శాసనాలు చేసినా కొన్నిచోట్ల శ్రద్ధగలిగిన హరిజనేతరులు ఈ అంటరాని తనమును నిషేధం చేస్తామనే ఆతురతచేత హరిజనులతో కలిసి పనిచేసిన వారుకూడ అనేక చోట్ల చాలా నిర్బంధాలకు, బాధలకు గురియయిన సంఘటనలు ప్రభుత్వానికి తెలియకపోలేదు. అయితే, దీన్ని ఏవిధంగా సవరించడం అనేది ఆలోచించాలి. ఇది కొన్నివేల సంవత్సరముల నుండి వస్తున్నటువంటి మానసిక తత్వము, ఈ మానసిక తత్వములో క్రమేపి మార్పు తీసుకొని వచ్చే విధముగా వ్యవహారం చేయవలసి ఉంటుంది. శాసనం చేసినంత మాత్రాన దాన్ని సంపూర్ణంగా ఖచ్చితంగా అన్నిచోట్ల అమలు జరిపేది కష్టము, సంఘర్షనలు ఏర్పడుతాయి. దానికి సాక్షులు దొరకడానికికూడ అవకాశములేని ఇబ్బందులుకూడ కలుగుతున్నాయి. అందుచేత ప్రభుత్వము దీనిని తీవ్రంగానే ఆలోచిస్తున్నది. దీనిపట్ల ఏవిధమైన అశ్రద్ధకూడ ప్రభుత్వానికి లేదు. దీనిని ఇంకా ఎక్కువ పటుత్వంగా అమలుచేయాలంటే ఇప్పుడు జరిపే హరిజన దినోత్సవాలు అని చెప్పవచ్చునేమోగాని, హరిజన దినోత్సవాలు నిరుపయోగమని చెప్పడం సరియైనటువంటి భావన కాదని నేను చెప్పవలసివస్తున్నది. కనీసం ఆ మాత్రమైనా పని జరుగుతున్నందువలననే సామాన్య హరిజనేతర ప్రజలలో కొంత మానసిక పరివర్తన కలగడానికిని, హరిజనులలో కొంత ధైర్యము, ఉత్సాహము కలగడానికిని అవకాశము ఏర్పడుతున్నది. కనుక అది నిరర్థకమని చెప్పడం సరియైనదికాదని మాత్రం మనవి చేస్తున్నాను. తరువాత hostels management గురించి ఒక విమర్శవచ్చింది. వీటికి private agencies పనికిరాదని చెప్పుతున్నారు. కాని కొన్ని కొన్ని చోట్ల ప్రభుత్వము ఈ hostels ను తీసుకొంటె, వాటికి ఒక స్థిరత్వము ఏర్పడుతుంది అనేది తప్పితే, సాంఘిక సేవ private agency ద్వారా జరుగకూడదు అని ఏ ప్రభుత్వముగాని, ఏ సంఘముగాని, ఏ వ్యక్తిగాని అభిప్రాయపడడానికి వీలులేదు అని మనవిచేస్తున్నాను. Private agency ను మనము ఎంత ఎక్కువగా ప్రోత్సహిస్తే అంత ఎక్కువగా మనము సంఘ సంస్కరణ చేసుకోడానికి అవకాశముంటుందిగాని, ప్రభుత్వమే అంతా చేస్తుంది, ప్రభుత్వమువల్లనే అంతా జరగాలి అనేది సరియైనదికాదు. ప్రభుత్వమే అన్ని hostels తీసుకోవాలనే policy కాదు. కాని కొన్ని ప్రధానమైనచోట్ల, అటు గ్రామీణ ప్రాంతాలలోనేగాక, ఇటు పెద్ద పట్టణాలలోనేగాక, మధ్య తరగతిగా ఉండే పట్టణాలలోకూడ, కొన్ని చోట్ల ఈ వసతులు స్థిరముగా ఉండడానికని ప్రభుత్వమే ఇవి ఏర్పాటు చేయవలెననే ఆలోచన ఉన్నది. వచ్చే పంచవర్ష ప్రణాళికలో, colleges లో చదువుకొనే విద్యార్థులకు, high schools లో చదువుకొనే

Sri G. Latchanna] [20th March 1956

విద్యార్థులకుగాను, ఒక ఎనిమిది hostels ఏర్పాటు చేయాలనే ఒక స్కీము చేర్చడమయినది.

SRI P. GUNNAYYA:—ఇప్పుడున్న Harijan Welfare Director చాలా కాలంగా ఉంటున్నారు. ఆయనను మార్చే విషయం మంత్రిగారు ఆలోచిస్తారా ?

THE HON. SRI G. LATCHANNA :—చాలా కాలమున్నటువంటి ప్రభుత్వాలుకూడ మారుతున్నాయి. ఆఫీసర్లుకూడ మారుతున్నారు. ఇప్పుడు ఈ Director చాలా కాలంగా ఉండడంచేత, అతను ఏదో అశ్రద్ధ చేస్తున్నాడనేది ఏమిలేదు. నాకు ఉన్న ఈ యేడాది అనుభవములో, ప్రభుత్వమునుంచి వస్తున్నటువంటి లాకీదులు గాని, ఉత్తరువులు గాని అమలుపరచడంలో ఏలాటి అశ్రద్ధ చెయ్యడంలేదు. ఇతడు 5 ఏళ్లనుండి ఇక్కడే ఉంటున్నాడు. పాత Director అనే మానసిక భావము మీలో కలిగిఉంటే కలిగి ఉండవచ్చునుగాని పనిలో మాత్రము లోపాలున్నవనుకోడానికి అవకాశం లేదు. మామూలుగా అధికారులు అనేవారు ఒకే Department లో శాశ్వతంగా ఉండబోతారనే భావము సరియైనదికాదు. ప్రభుత్వ పరిపాలనా పద్ధతిలో అధికారులు మారడం అన్నది సహజమైనటువంటిది.

ఇక కొండ జాతులు గురించి కొంత మంది మిత్రులు చెప్పారు, వారికేమి జరుగలేదని, హరిజనుల గురించిగాని, కొండ జాతి ప్రజల గురించిగాని విముక్తి జనల గురించిగాని మొత్తంమీద జరుగుతున్న పని చాలదు అనే విమర్శ ఎవరూ కాదనడంలేదు. ఇప్పుడు చేస్తున్న సహాయంకూడ వీరికి తగినంతగా చేస్తున్నామని కూడ ప్రభుత్వము చెప్పడం లేదు ప్రభుత్వమునకు ఉన్నటువంటి స్తోమతులో వీరైనంత చేస్తున్నదా లేదా అనే దృష్టిలో పరిశీలన చేయాలని మనవిచేస్తున్నాను. కాని ఎన్నో సంవత్సరములనుంచి వస్తున్నటువంటి ఈ సమస్యలన్నీ, ఈ రోజే పూర్తిగా పరిష్కారం ఎందుకు కాలేదు అని ప్రశ్నించడం మాత్రం, అది సరియైనటువంటి ప్రశ్న కాదని నేను చెప్పవలసియుంటుంది. కొన్నివేల సంవత్సరముల నుంచి వస్తున్నటువంటిది వెంటనే పోవాలంటే, ఇంతకు పదిరెట్లు ఖర్చు పెట్టినా అది తీరేదికాదు. అందుచేత కొండ జాతుల గురించి కేంద్ర ప్రభుత్వంగాని, రాష్ట్ర ప్రభుత్వంగాని మలయప్పన్ కమిటి రిపోర్టు ఎక్కడో పారవేశారు అని వెంకటేశ్వర్లుగారు తెలియజేసినటువంటి భావన సరియైనదికాదని మనవి చేస్తున్నాను. దాన్ని ఆధారంగా చేసుకొనే ఈ నాడు స్కీము లన్నీ తయారు అవుతున్నాయి!

20th March 1956] [Sri G. Latchanna

ఆ రిపోర్టును ఆధారంగా చేసుకొనే కొండ ప్రాంతాల అభివృద్ధి ప్రణాళికలన్నిటిని పరిశీలన చేస్తున్నారు. మలయప్పన్ కమిటీ రిపోర్టులో సూచించిన కార్యక్రమమంతా ఒక ఏడాదిలో చేసేటటువంటిది కాదు. పది ఏళ్లలో చేయవలసి యుంటుంది వారు ఒక ప్రణాళికను ఇచ్చారు దాన్ని ఆధారంగా చేసుకొనే ఇప్పుడు స్కీములు తయారవుతున్నాయి. కనుక అది నిర్లక్ష్యం చేయబడింపనే భావన మాత్రం సరియైనది కాదని మనవి చేస్తున్నాను.

కొండ జాతులయొక్క యిబ్బందులగురించి రామనాయుడుగారు ముఖ్యంగా కరక్కాయలకు సంబంధించి చెప్పారు. "అక్కడ అడవిలో కరక్కాయలు ఎక్కువగా పండుతూ ఉంటవి. ప్రస్తుతము యిది monopoly system మీద contract కు యివ్వడమువల్ల కొండజాతి ప్రజలకు జీవనాధారముగా ఉంటున్న యీ పంట, వారికి లేకుండా తొలిగిపోయింది. ఈ system మీద వాళ్ళను కంట్రాక్టుదారులు దోపిడి చేస్తున్నారని" అంటున్నారు. ఆ system ను తొలిగించటానికి మన ప్రభుత్వము Financial Marketing Corporation అనే ఒక స్కీమును తయారు చేయడము దానిని కేంద్ర ప్రభుత్వంవారు ఆమోదించడము జరిగింది. బహుశ యీ సంవత్సరములోనే ఆస్కీమును విశాఖపట్టణము శ్రీకాకుళము జిల్లా కేంద్రములలో experiment చేయటానికి ప్రభుత్వము పూనుకొంటున్నది. ఈ స్కీము చెప్పటానికి చాలా తేలికగా ఉన్నప్పటికీనీ, ఆచరణలో పెట్టేటప్పటికి దానిలో చాలా సాధక బాధకములు ఉన్నవి. ఈ కొండజాతి ప్రజలకు యిదివరకు ఉండే మానసికతత్వము మన మిత్రులలో చాలామందికి తెలుసునని నా విశ్వాసము. వాళ్లకు యిప్పటివరకూ వంశపారంపర్యముగా ఏవరో ఒక సాహుకారే దేవుడుగా కనబడుతాడుగాని వారు ప్రభుత్వమును గుర్తించడము చాలా కష్టమైన విషయము. ప్రభుత్వము ఎన్ని విధములుగా బోధించినా, వాళ్లు నమ్మక మరల ఆ సాహుకారు వద్దకే పోతారు. ఆ సాహుకారు వాళ్లకు అవసరమువచ్చినప్పుడు అప్పులు యివ్వడము, ఋణములు తీర్చడము, యీవిధముగా చేస్తూ, వాళ్ళ యిబ్బందులు సమయానుకూలముగా గడుపుతూ ఉంటాడు. అందువల్ల వాళ్ళను ఒప్పించడమనేది చాలా కష్ట సాధ్యమైన పని. కేంద్ర ప్రభుత్వాధికారి, శ్రీకాంతగారు రేపు inaugurate చేయబోతున్నారు. కొండజాతి ప్రజలకు రహదార్లకుగాను సుమారు 30 లక్షలు విలువగల యీస్కీములను ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చబడినవి. ఇవి కాకుండా పారెస్టు డిపార్టుమెంటు వారిద్వారా, మరికొన్ని రోడ్ల నిర్మాణము జరగబోతున్నది. అందువల్ల యీ విషయములో ప్రభుత్వము అశ్రద్ధ చేయుడములేదు. మిత్రులు కొంతమంది వారికి హైస్కూల్సు ఏర్పాటునుగురించి చెప్పారు. వారు

చెప్పిన తాలూకాలలో రెండు హైస్కూల్సు పెట్టే పరిస్థితులు ఉన్నవి. అది బహుశ యీ ఏడాదిలోనే అమలులోకి రావచ్చుననుకొంటాను. చోడవరం, ఎల్లవరం తాలూకాలలో మరి రెండు హైస్కూల్సు ఏర్పాటు చేసేదానికి ప్రభుత్వము ఆలోచనలో ఉన్నది. అవి తప్పకుండా అమలులోనికి వస్తాయి.

తరువాత కాశేశ్వరరావుగారు బెజవాడ పట్టణములో ఉండే హరిజనులకు, తదితర జాతులకు చెందిన కార్మికులకు వెనుకబడిన జాతులకు, యిళ్ళ స్థలాలకు పట్టాలు యివ్వమనికోరారు. ఇది Social Welfare Department కు సంబంధించిన సమస్య గాని, అది నా నిర్వహణలో లేదు. ఈ విషయము కాశేశ్వరరావుగారికి తెలుసును. కాని యీబడ్జటు సందర్భములోనైనా ప్రభుత్వము మీద కొంత ఒత్తిడిచేస్తే, వారిపని సానుకూలమవుతుందని ఆలోచించి మాట్లాడారు. నేను బెజవాడ వెళ్ళి యీ విషయము చూచాను. అది Revenue Board వారికి తెలియజేయడమైంది. Revenue Board వారు యీ విషయమును పరిశీలిస్తున్నారు. కాని ఈ బెజవాడ సమస్య చాలా పెద్ద సమస్య. హరిజన సమస్య వంటిది. బెజవాడలో యీ కార్మికులందరు కాలవగట్లమీద చాలా చోట్లలో గుడిశెలు వేసుకుని ఉన్నారు. ఆ గుడిశలు, అక్కడవారి నివాసము చూస్తే, వారి ఆరోగ్యము ఏమి అవుతుందోననే భయము కలిగిస్తుంది. కాలవగట్లమీదనే వారియిళ్ల ప్రక్కనే వారియొక్క కాలకృత్యములుగూడ తీర్చుకొంటున్నారు. దానియొక్క చెడు ఫలితము అంతయు అంటు జాడ్యములలోనికి తెచ్చి, టౌనులో ప్రవేశిస్తుందని Health Department వారు భయపడుతున్నారు. అందువల్ల అది యిటువంటి సమస్య.

Sri P. SUNDARAYYA :—బెజవాడలో కాలవగట్ల మీద ఉన్న కార్మికులయొక్క మలమూత్రములవల్ల అంటువ్యాధి వస్తుందని ప్రభుత్వమునకు అతురోతగా ఉంటే యిక, బెజవాడలో ఉన్న ప్రతి యింటిలోనున్న జనముయొక్క మల మూత్రములు వాళ్ళ యిళ్లకు ప్రక్కన ఉన్న side canals లోనికే వస్తూ, టౌను అంతా అయోమయముగా ఉంటున్న విషయము తెలుసునా? అప్పుడు అంటు వ్యాధులు రావా? దీనికి ఏమి చెబుతారు?

THE HON. SRI G. LATCHANNA :—తెలుసును కాబట్టే, మనవి చేస్తున్నాను. అందుచేతనే యీ బెజవాడ సమస్య చాలా పెద్ద సమస్య అని అంటున్నాము. దానినిగురించి త్వరలోనే Revenue Board అధికార్లు, యిక్కడ సెక్రటేరియట్ అధికార్లు అందరూ కూడ సమాలోచనలు జరిపి, చర్చించవలెనని ప్రభుత్వము యొక్క ఆలోచనలో ఉన్నది.

ఇక boarding grants విషయముచూస్తే, scholarships క్రిందయిచ్చే గ్రాంట్లు వారికి బట్వాడా సరీగా కావడములేదని అంటున్నారు. కాలేజీలలో చదువుకుని ప్రతిసంవత్సరము తప్పకుండా ప్యాసుఅయ్యే విద్యార్థులందరికీ యీ గ్రాంటుచేరుతునే ఉన్నది. ఎవరో తప్పిపోయిన విద్యార్థులుఉంటే వారికి చెందటములేదని అంటే, అది నిజమై ఉండవచ్చు. తప్పిపోయిన విద్యార్థులకు scholarships ప్రభుత్వము యివ్వదు. ప్యాసు అయినవారికి బట్వాడాకావడము లేదని అంటే, అది జరగదు అని అంటున్నాను. ఇకపోతే, యితరరాష్ట్రములలో చదువుకునే విద్యార్థులనుగురించి, మన రంగనాథ మొదలియార్‌గారు చెప్పారు. ఇతర రాష్ట్రములలో చదువుకున్న విద్యార్థులు, ఇక్కడ ఆంధ్రరాష్ట్రములో ఏఏ subjects లేకుండా ఉన్నవో ఆ subjects యితరరాష్ట్రములో అంటే మద్రాసులో చదువుకుని రావటానికి అక్కడ ప్రత్యేకముగా కొన్నిసీట్లు మన ఆంధ్ర రాష్ట్రపు విద్యార్థులకోసము కేటాయించబడినవి. ఆ స్థానములలో చదువుతున్న హరిజనులకుగాని, వెనుకబడిన జాతులవారికిగాని scholorships ఇవ్వడమనేది జరుగుతూనే ఉన్నది. కాని అది జరగడములేదని అపోహపడుతున్నారను కుంటున్నాను.

Sri S RAGANATHA MUDALIAR : There are Tamil students whose optional language is Tamil. As such, they have no scope for admission in the universities of the Andhra State Therefore those students are obliged to go to Madras and among them some are scholarshipsholders. The Director of Public Instruction says that inasmuch as they have gone to a university in another State, they are not entitled to scholarships. Unless provision is made in this State for study of Tamil language by Arts students, this difficulty will continue to exist. Until then, I would ask, will the Government be pleased to do something for them ?

The Hon. Sri G. LATCHANNA :—ఇది ఒక ప్రత్యేకసమస్య. Tamil subject యీ రాష్ట్రములో లేకపోయినందువల్ల, మనరాష్ట్రానికిచెందిన Tamil students మద్రాసులో చదువుకోవలసి వస్తున్నది. ఆంధ్రరాష్ట్రములో ఉన్న తమిళసోదరులకు అక్కడ సహకారము ఉంటున్నదా, లేదా అనే సమస్యను సాధ్యమైనంత త్వరలోనే ప్రభుత్వము పరిశీలించి తుదినిర్ణయము చేస్తుందని ఆశిస్తున్నాను. ఆ తుదినిర్ణయము జరిగినప్పుడు యీ సమస్యలన్నీ పరిష్కారము అవుతాయి.

Voting of Demand for Grant for the year 1956-57—(contd)

Demand No XXII—Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes.

[20th March 1956

SRI A. KALESWARA RAO :—బెజవాడ సమస్యనుగురించి ఏ డిపార్టుమెంటువారికి చెప్పియున్నారు ?

THE HON. SRI G. LATCHANNA :—Revenue Department వారు దానినిగురించి పరిశీలిస్తున్నారు. ఆ సమస్య త్వరలోనే పరిష్కారమవుతుందని అనుకుంటున్నాను.

SRI V. KURMAYYA :—Scholarships విషయములో renewals ఎందుకుజరగలేదంటే, పూర్వము ప్రతిసంవత్సరముకూడ ప్యాసుఅయిన విద్యార్థులు వారంతట వారే scholarships renewal forms fill up చేసి Principal ద్వారా పంపుకునేవారు. అట్లాంటిది యీ సంవత్సరము Director of public Instruction గారు Heads of departments కు renewal forms అవసరములేదు, Head masters గాని, Principals గాని ఎవరెవరికి యిచ్చేది వ్రాస్తే, చాలు అని అన్నారు. వారు సరియైన టైములో యీ forms సప్లయి చేయకపోయినందువల్ల, వారు వ్రాయకపోవడముచేత, renewals ఆగిపోయినవి. అంతేకాని ప్రభుత్వానికి డబ్బులేక యివ్వడములేదని చెప్పడముకాదు. కాబట్టి యిదివరకువున్న forms fill up చేసి పంపుతునే పూర్వపువిధానమే అవలంభిస్తే బాగుంటుందేమో, ప్రయత్నిస్తారా ?

THE HON. SRI G. LATCHANNA :—Scholarships renewals జరగకపోవడములోగాని, జరిగేవిధానములోగాని ఏవేవో మార్పులు వచ్చినందువల్ల యీ అవకతవకలకు కారణములైతే అయియుండవచ్చు. అది ప్రభుత్వము సవరించటానికి ఏవిధముగాను అభ్యంతరముపెట్టదు.

తరువాత వెనుకబడిన జాతులవారికి scholarships అందడంలేదని ఒక విమర్శ వచ్చింది. అంటే, జనాభా ఎక్కువగా ఉన్నచోట్లలో యిది అందడములేదని అన్నారు. నిజమే. జనాభా ఎక్కువవున్నచోట కష్టములు కొంచెము ఎక్కువగానే ఉంటాయి. ఆవిధమైన కష్టాలురాకుండా ప్రభుత్వము సవరించటానికి ప్రయత్నించారు. పూర్వము మనము composite Madras state లో ఉన్నప్పుడు వెనుకబడిన జాతులకు యిచ్చే గ్రాంట్లువుండేవి. అవి మొత్తము మీద రెండులక్షలుమాత్రమే. అటువంటి పెద్దస్టేటులోనే మొత్తము 24 జిల్లాలలో ఉంటే వెనుకబడిన జాతులవారికందరికిచేరి రెండులక్షలు యిస్తూవస్తే, ఇక్కడ మనకు ఉన్నవి 11 జిల్లాలైనప్పుడు ఈ 11 జిల్లాలకు 5 లక్షలువరకూ యీ గ్రాం

టును ప్రభుత్వము పెంచిందంటే, దానికి మనకు ఉన్న వెనుకబడిన తరగతికి చెందిన సభ్యులుగాని, యితర పెద్దలుగాని, నిజముగా ప్రభుత్వాన్ని అభినందించ వలసియున్నది. ప్రభుత్వముమాత్రము యీ విషయములో ఏలాంటి అశ్రద్ధచేయ లేదని అంటున్నాను.

తరువాత హైస్కూల్సులో చదువుతున్న వెనుకబడినజాతుల బాలికలను కొంతవరకు ప్రోత్సహించటానికి ప్రభుత్వము కొన్నిలక్షలు ఖర్చుచేస్తున్నారు. దీనిని ఏదో సముద్రములో కాకి రెట్టవేసినట్టుగా ఉన్నదని విమర్శించారు. ప్రభుత్వము తన ఆర్థికస్థితిని దృష్టిలో ఉంచుకుని అన్నివిషయములు పరిశీలించిచేస్తున్నది. అందులో అశ్రద్ధ అనేదిలేదు. సభ్యులు చాలామంది ఎన్నో విమర్శనలు చేశారు గాని వాటి అన్నింటికి జవాబు చెప్పటానికి యిప్పుడు కాలవ్యవధిలేదు. ప్రభుత్వము అన్నివిషయములున్నూ శ్రద్ధతో పరిశీలించుతుందనిమాత్రము చెప్పుతున్నాను.

SRI P. VENKATASUBBAYYA :—Schedule castes కు కేటాయించిన యాభైఒక్కలక్షల పద్దులో 15 లక్షలవరకూ establishment క్రిందనే ఖర్చు అవుతున్నది, అది ఎక్కువకాదా ? ఎక్కువఅయితే, దానిని తగ్గించటానికి ప్రభుత్వము ఆలోచిస్తుందా ?

THE HON. SRI G. LATCHANNA :—Establishment క్రింద 15 లక్షలు ఖర్చు అవుతున్నది అని అంటే, యిందులో స్కూల్ మాస్టర్ల జీతాలుకూడ కలిపి Establishment క్రిందకు వచ్చిందని వెంకటసుబ్బయ్యగారు అంటున్నారని నేను అనుకుంటాను. social welfare department లోని establishment ఇతర డిపార్టుమెంట్లులో దానికన్న చాలా తక్కువగా ఉన్నది. దానికి ఉన్నంత తక్కువ establishment ప్రభుత్వడిపార్టుమెంట్లలో దేనిలోనూలేదు. ప్రతి జిల్లాలోను ఒకఆఫీసరు, రాష్ట్రానికి ఒకఆఫీసరు, ఆయనకు ఒకఆఫీసు ఇంతేఉంటోంది. ఈ డిపార్టుమెంటుకుఉన్న స్కీములు అమలుపరచటానికి యిప్పుడుఉన్న establishment చాలదనిన్నీ, ఎంతపనిఅని చేయగలము, అని యీ Department కు ఉన్న establishmentలో బాధపడుతున్నారని తెలుస్తున్నది. Advisory board సభ్యులుకూడ దీనిని ప్రకటించిఉన్నారు. అందుచేత establishment క్రింద ఖర్చు అంటే, యీ ఖర్చులో హరిజన స్కూలుటీచర్ల జీతాలు హరిజన వెల్ఫేర్ స్కూల్సులో ఉన్న టీచర్లజీతాలు వగైరాలుఅన్నీకూడచేర్చి establishment క్రిందచేర్చి అది చెబితే, అది సరియైన లెక్కకాదనిచెబుతున్నాను. Actual establishment కు ఎంతఖర్చు అయ్యేది లెక్కవేసిచూస్తే, నిజస్థితి తెలుస్తుందని అంటున్నాను.

SRI P. VENKATASUBBAYYA :—ప్రభుత్వము అందజేసిన budget లో ఉదహరించిన వివరాలు చదువుతాను వినండి.

Pay of officers	రు. 92,600
District staff	2,70,000
Developement schemes and establishment	12,03,100
మొత్తము	15,65,700

ఈ విధముగా ఉన్నది.

THE HON. SRI G. LATCHANNA :—Developement schemes దాని సంబంధించిఉండే establishment అని వున్నట్లయితే ఆ స్కీములక్రింద అక్కడఉన్న establishment అంతాకలిపి ఉండవచ్చు కాని అది కేవలము establishment ను గురించిన ఖర్చుమాత్రమే కాదు. అవిఅన్నీ independent schemes. కేంద్రప్రభుత్వంవారు వాటికి గ్రాంట్లుయిచ్చారు. ఆ గ్రాంట్లు అన్నికలిపి, ఆ schemes ను నడిపించటానికి, సిబ్బందిఖర్చుఅంతాకలిపి 12 లక్షలు సభ్యులు చదివిన మొదటి రెండుపద్దులు మాత్రము యిందులోనికి వస్తాయి, కాని మూడవపద్దు యిందులోనికిరాదు. కాబట్టి సభ్యులు యీ డిమాండుమీద చెప్పిన విషయాలన్నీ ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలించి, యింకనూ వీటియొక్క నిర్వహణ విధానములో ఏమైనా లోపాలుఉంటే, అవి అన్నీసర్దుబాటుచేసే అవకాశము ఉంటే, అవన్నీ ప్రభుత్వం సర్దుబాటుచేస్తుంది. కాబట్టి సభ్యులందరుకూడా తమ తమ cut motions అన్నీ withdraw చేసుకుని, యీ డిమాండును హృదయ పూర్వకముగా, ఏకగ్రీవంగా బలపరచవలసిందని కోరుతూ విరమిస్తున్నాను.

SRI V. KURMAYYA :—Subsidised hostels బోర్డర్సుయొక్క attendance ను పాఠశాలల Headmasters వ్రాయకుండా ఉన్నట్లయితే, అటువంటి హాస్టళ్లకు గ్రాంటు యివ్వకూడదు అని ప్రభుత్వము ఆర్డరు పంపించిందని తెలిసింది. ఈ సందర్భములో హెడ్‌మాష్టర్లవద్దకు hostel managers వెళ్ళి నప్పుడు కొంత అవమానము చేయడము జరుగుతున్నది. ఆవిధముగా జరగకుండా, దానికి కావలసిన information district welfare officer గారే తెప్పించు కుంటే బాగా ఉంటుంది. తేలిక గాకూడా వస్తుంది. ప్రభుత్వం ఆ విధంగా చేయటానికి చూస్తుందా అని అడుగుతున్నాను.

20th March 1956]

THE HON. SRI G. LATCHANNA — ఈ విషయము నోటుచేసు కున్నాను. కాని యీ విషయములో కొన్ని సాధక బాధకములు ఉన్నవి. కాబట్టి అవి సర్దుబాటు చేసుకోవలసి ఉంటుంది. అవి ఏ విధముగా సర్దటానికి వీలు అవుతుందో, రేపు జరగబోయే Advisory Board meeting లో చర్చించటానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

MR. SPEAKER. I will now put the cut motions to the vote of the House. I am now putting the cut motion (No 394) of Sri P. Sundarayya to the vote of the House

The question is:

"To reduce the allotment of Rs. 89,52,700 for Welfare of Seheduled Tribes, Castes and other Backward Classes by" ... Rs. 100.

(ఇండ్లవసతి కనీసవేతనాలు వ్యవసాయ కూలీలకు, హరిజనులకు గిరిజనులకు ఏర్పాటు చేయకుండా కనీసవిద్య, వైద్యసౌకర్యాలు కల్గించకుండా ఉండే ప్రభుత్వ విధానాన్ని చర్చించడానికి.)

The motion was lost.

MR. SPEAKER: I will now put the cut motion (No. 400) of Sri S. Vemayya to the vote of the House.

The question is:

"To reduce the allotment of Rs. 89,52,700 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by" ... Rs. 100.

(To urge Government not to demand any contribution from Harijans and other poorer backward Communities which was contemplated in G.O. Ms. No. 1436, dated 27—7—1955.)

The motion was lost.

SRI A. KALESWARA RAO. Sir, I beg leave of the House to withdraw my cut motion (No. 405).

SRI P. SUNDRAYYA. Sir, that cut motion also should be put to vote.

MR. SPEAKER . The question is :

"To reduce the allotemet of Rs 89,52,700 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by" ... Rs. 100.

("To criticise the Government for not making provision for giving pattas to the poor people who had been living in Government vacant sites and for granting house sites to the houseless poor in Vijayawada)

The motion was lost

MR SPEAKER I will now put the cut motion of Sri M. Nagi Reddi (No 420) to the vote of the House

The question is .

'To reduce the allotment of Rs, 89,52,700 for welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by ... Rs. 100

(మలయప్పన్ కమిటీ సిఫార్సులను ప్రభుత్వము అమలుపంచుటను గురించి ప్రభుత్వము చర్చించుటకు.)

The motion was lost.

MR. SPEAKER : I will now put the cut motion of Sri Vavilala Gopalakrishnayya (I will call it No. 424-A) to the vote of the House.

The question is :

"To reduce the allotment of 89,52,700 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by " ... Rs. 100

(To discuss the Government's policy regarding the grant of house-sites).

The motion was lost.

20th March 1956]

MR. SPEAKER : I will now put the cut motion of Sri G. Suryanarayana and Sri M. Satyanarayana (No. 428) to the vote of the House.

The question is .

"To reduce the allotment of Rs. 89,52,700 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by" .. Rs. 100

(హరిజనులకు యిండ్లస్థలములు సక్రమముగా యివ్వని విషయము గురించి.)

The motion was lost.

MR. SPEAKER I will now put the main Demand to vote.

The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 89,52,700 under Demand XXII—Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes."

The motion was carried and the Grant was made.

MR. SPEAKER . The House will now adjourn and meet again at 8-30 A.M. tomorrow.

The House then adjourned.

APPENDIX I.

[Vide Legislative Assembly Starred Question No. 798 By Sri P VENKATASUBBIAH, M L A, printed at page 131 supra].

Low-Income Group Housing Scheme.

The Government of India have sponsored a scheme of Low-Income Group Housing with a view to provide facilities to low-income groups for the construction of houses in urban areas and thereby, to relieve the present acute scarcity of dwelling houses The scheme is intended primarily for persons who do not already own a house and whose income does not exceed Rs 6,000 per annum. There will, however, be no objection to an individual seeking aid under the scheme even if he owned a house, provided the additional house is needed for his *bona fide* residential purposes.

2. The scheme deals essentially with the disbursement of loans by the Government of India through the State Government and Co-operative Housing Societies for the purpose of enabling persons to build and own their houses. The essential conditions under which loan assistance under the scheme would be available are—

(i) The loan will not exceed 80 per cent of the actual cost of the house including the value of the site. In other words, individuals seeking aid under the scheme will have to raise at least 20 per cent of the cost themselves, the cost of land already acquired by the individuals being taken into account in compating this.

(ii) Normally, houses built under the scheme should not cost more than Rs. 10,000 but there is no objection to houses being built at a higher cost. Assistance by Government will, however, in no case exceed Rs. 8,000.

(iii) The accommodation to be provided in each house built under the scheme, should not be less than 380 square feet of floor area and normally not more than 1,200 square feet of floor area. As far as possible, two-roomed houses at least are to be built and costly structures are discouraged.

(iv) The loan is recoverable in 30 annual equated instalments.

APPENDIX I—(contd)

(v) The loan will carry interest at 4½ per cent for 1955-56; the rate of interest for subsequent years will be announced later.

(vi) Individuals requiring aid under the scheme should enroll themselves as members of one of the local co-operative building or house building or house construction societies and agree to abide by its by-laws, rules and other usual conditions.

3. The scheme is for the present confined to all the municipal towns and to the major panchayats of Madanapalli (Chittoor District), Pakala (Chittoor district) Kavali (Nellore district), Tadepalligudem and Tanuku (West Godavari district) and Vinukonda (Guntur district),

S. G. APPARAO NAYUDU,
4—3—1956.